ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, జూలై 26, 2007

12 వ శా. స. XI స. వాల్యూం -- VIII నంబరు --3

శక సంవత్సరము - 1929, శ్రావణం - 4

**THURSDAY, THE 26th JULY, 2007**

**12 L.A. XI S. VOL-- VIII No. - 3**

4 - Sravan, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదకొండవ సమావేశము : తొమ్మిదవ రోజు)
గురువారము, జూలై 26, 2007
సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము (వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము –1)

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –2)

4. కమిటీ నివేదిక సమర్పణ

   సర్వశిక్ష అభయాన్ కార్యక్రమం, జిల్లా ప్రాథమిక విద్యాకార్యక్రమంలో అవకతవకలను విచారించుటకు ఏర్పాటు చేసిన సభాసంఘం మధ్యంతర నివేదిక సమర్పణ

5. సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

6. ప్రత్యేక ప్రస్తావన

   గృహ శాఖామంత్రి శ్రీకాకుళంలో సమీక్ష జరిపిన సందర్భంగా టిడిపి శాసన సభ్యులు శ్రీ జోగులుపై కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ కె. మురళీ మోహన్ దాడి చేసిన అంశం గురించి

7. సంతాప తీర్మానములు

   1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీకోట్ల సన్యాసప్పలనాయుడుగారి మృతిపట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణగారి మృతిపట్ల

8. లఘుచర్చ

   ప్రభుత్వ భూముల, శ్రీ కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై

9. ప్రకటన

   శాసన సభ్యులకు నియోజక వర్గ మేనేజ్‌మెంటు సాఫ్ట్‌వేరు మిద శిక్షణా కార్యక్రమం

------

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

The First Adjournment Motion given notice of by Sri Errabelli Dayakar Rao gar and others regarding the need to implement the recommendations of 8th Pay Commission for the employees of Singareni Collieries is disallowed.

The Second Adjournment Motion given notice of by Dr. G.Vijaya Rama Rao garu and others regarding alleged privatisationof Singareni Collieries is disallowed.

The Third Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding the need to discuss the issue of land distribution is disallowed.

The Fourth Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding illegal cases and arrests of Communist Party Leaders agitating against the issue of land distribution is disallowed.

The Fifth Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the implementation of Sachar Committee Report and the Prime Minister's 15 Point Programme for the welfare of Muslim Minorities is disallowed.

The Sixth Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the agitation for implementation of classification of SCs reservations in Educational Institutions and also to recommend the Central Government to introduce S.C. Classification Bill in ensuring Parliament Session is disallowed.

The Seventh and last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding establishment of hospital for Beedi workers in Metpally is disallowed.

All the Adjournment Motions are disallowed. Most of those issues are listed for today. So, there is no need to worry. Now let me go as per Agenda.

( ప్రతిపక్షాలకు చెందిన గౌరవ సభ్యులు లేచి వాయిదా తీర్మానాలను అనుమతించాలని గట్టిగా అభ్యర్థించసాగేరు.)

మిస్టర్ స్పీకర్ : ఇపుడు మీరు చెప్పిన సమస్యపై నిన్న చర్చ జరిగింది. ఈ రోజు పూర్తి అవుతుంది. దానిలో ఇబ్బంది లేదు. క్వశ్చన్ అవర్ కంప్లీట్ చేద్దాం.

(INTERRUPTIONS)

It is 08.35 now. By 10'O Clock, Question Hour will be closed and the land issue will be taken up.

( వామపక్షాలకు చెందిన పలువురు సభ్యులు తమ స్థానాలను విడిచి, భూ సమస్యను తక్షణమే చర్చించాలని, పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేస్తూ స్పీకరు పోడియం వద్దకు వచ్చారు. )

10 గంటలకు క్వశ్చన్ అవర్ పూర్తి కాగానే ల్యాండ్ సమస్య చర్చించుదాం. మీకు చర్చ కావాలా వద్దా? ఎప్పుడు చర్చించాలి? 10 గంటలకు చర్చించుదాము. నిన్న రూల్సు కమిటీలో కూడా చర్చించాము. Question Hour willbe closed by 10'O Clock. At 1"O Clock, land issue will be taken up.

( సభ్యులు డా. జి. విజయ రామారావు నుంచి అంతరాయం)

ఒక సబ్జెక్టు తర్వాత ఇంకొక సబ్జెక్టు. I am telling you that it will be taken up. ప్రశ్నోత్తరాలు కాగానే భూ సమస్య చర్చకు వస్తుంది. Please go back to your seats. Narasimhaiah garu, Venkata Reddy garu and Vijayarama Rao garu, my appeal to all of you. The matter is reserved. క్వశ్చనవర్ కాగానే భూ సమస్యపై రిప్లయ్ ఉంటుంది. ఈ రోజు క్లోజ్ చేద్దాము. Then next item will be taken up. హౌసు జరగాలా వద్దా?

(INTERRUPTIONS)

ఉ. 8 . 40

ఇప్పుడేమో ఒక గ్రూప్‌వారు భూమిపై, ఒక గ్రూప్ సింగరేణి, మరొక గ్రూప్ సచార్ కమిటీ, ఏమి జరుగుతుంది ? నేను ఫ్లోర్ లీడర్స్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను . నేను 10 గంటలకు టేకప్ చేస్తున్నాను అన్న తరువాత కూడా ఇదేమిటి ? వెళ్లి కూర్చోండి . 10 గంటలకు టైం ఇచ్చాను . అప్పుడు టేకప్ చేయకపోతే మీరు నిరసన తెలపండి . అప్పుడు చెప్పండి 10 గంటలు అన్నారు ఎందుకు రావడంలేదని అడగండి . దయచేసి కోపరేట్ చేయండి .

( వెంటనే చర్చ చేపట్టాలని సిపిఐ, సిపిఎం పార్టీల శాసన సభ్యులు గౌ . శాసన సభాపతితో వాగ్వాదానికి దిగారు )

(సిపిఐ, సిపిఎం సభ్యులు ' ప్రజా సమస్యలపై వెంటనే చర్చ జరపాలి . నిరాహార దీక్ష చేస్తున్న వారి ప్రాణాలు కాపాడండి ' అని నినాదాలు చేస్తూ, పోడియం వద్ద బైఠాయించారు )

10 గంటలకు టేకప్ చేద్దాము . అప్పుడు కాకపోతే మీ నిరసన తెలపండి .

( ఎంఐఎం పార్టీ గౌరవ సభ్యులు సచార్ కమిటీ రిపోర్టు వెంటనే అమలుచేయాలని కోరుతూ వెల్ వద్దకు వచ్చారు )

جناب سید احمد پاشاہ قادری۔ ہمارے issue کا کیا ہوا؟

جناب اسپیکر۔ آپ نے سچر کمیٹی and PM's 15 Point Programme کے بارے میں جو بتایا، immediately after یہ لینڈ کا issue ختم ہوتے ہی سچر کمیٹی رپورٹ take up کریئے۔ آج ہی کرنے کا ارادہ ہے لیکن ماحول آپ خود دیکھ رہے ہیں۔

(సిపిఐ, సిపిఎం సభ్యులు ' ప్రజా సమస్యలపై వెంటనే చర్చ జరపాలి . నిరాహార దీక్ష చేస్తున్న వారి ప్రాణాలు కాపాడండి అని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : చివరగా అప్పీల్ చేస్తున్నాను . ల్యాండ్స్ ఇస్యూ 10 గంటలకు టేకప్ చేద్దాము చేయకుంటే, అప్పుడు మీ నిరసన తెలపండి .

( చర్చ వెంటనే చేపట్టాలని సిపి ఐ, సిపిఎం పార్టీ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER: The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 08.42 AM)

(The House re-assembled at 9-37 am and the Hon'ble Speaker was in the Chair)

(INTERRUPTIONS)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)
## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -2)

MR.SPEAKER: All the Questions are deemed to have been answered. All the postponed questions are deemed to have been answered. All the SNQs are postponed. The House Committee Report listed in the agenda is deemed to have been presented.

## కమిటీ నివేదిక సమర్పణ

### సర్వశిక్ష అభయాన్ కార్యక్రమం, జిల్లా ప్రాధమిక విద్యాకార్యక్రమంలో అవకతవకలను విచారించుటకు ఏర్పాటు చేసిన సభాసంఘం మధ్యంతర నివేదిక సమర్పణ

SRI NADENDLA MANOHAR (Tenali)(CHAIRMAN, HOUSE COMMITTEE TO ENQUIRE INTO THE IRREGULARITIES IN SARVA SIKSHAR ABHIYAN PROGRAMME AND DISTRICT PRIMARY EDUCATION PROGRAMME): Mr. Speaker, Sir, I beg to present:

"That the Interim Report of the House Committee to enquire into the irrgularities in Sarva Siksha Abhiyan Programme and District Primary Education Programme".

MR. SPEAKER: Report presented.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House:

1. G.O.Ms.No.996, Revenue (Ex.-II) Department, dated 24.05.2005.

2. G.O.Ms.No.997, Revenue (Ex.-II) Department, dated 24.05.2005.

3. G.O.Ms.No.998, Revenue (Ex.-II) Department, dated 24.05.2005.

4. G.O.Ms.No.999, Revenue (Ex.-II) Department, dated 24.05.2005.

5. G.O.Ms.No.1002, Revenue (Ex.-II) Department, dated 25.05.2005.

6. G.O.Ms.No.1878, Revenue (Ex.-II) Department, dated 08.11.2005.

7. G.O.Ms.No.1879, Revenue (Ex.-II) Department, dated 08.11.2005.

8. G.O.Ms.No.1880, Revenue (Ex.-II) Department, dated 08.11.2005.

9. G.O.Ms.No.1881, Revenue (Ex.-II) Department, dated 08.11.2005.

10. G.O.Rt.No.2602, Revenue (Ex.-II) Department, dated 28.12.2005.

11. G.O.Ms.No.596, Revenue (Ex.-II) Department, dated 26.05.2006.

12. G.O.Ms.No.597, Revenue (Ex.-II) Department, dated 26.05.2006.

13. G.O.Ms.No.598, Revenue (Ex.-II) Department, dated 26.05.2006.

14. G.O.Ms.No.763, Revenue (Ex.-II) Department, dated 27.06.2006.

15. G.O.Ms.No.1509, Revenue (Ex.-II) Department, dated 13.10.2006.

16. G.O.Ms.No.868, Revenue (Ex.-II) Department, dated 21.06.2007.

17. G.O.Ms.No.90, Revenue (Ex.-III) Department, dated 27.01.2007.

18. G.O.Ms.No.91, Revenue (Ex.-III) Department, dated 27.01.2007.

19. G.O.Ms.No.92, Revenue (Ex.-III) Department, dated 27.01.2007.

20. G.O.Ms.No.93, Revenue (Ex.-III) Department, dated 27.01.2007.

21. G.O.Ms.No.414, Revenue (Ex.-III) Department, dated 02.04.2007.

22. G.O.Ms.No.415, Revenue (Ex.-III) Department, dated 02.04.2007.

23. G.O.Ms.No.416, Revenue (Ex.-III) Department, dated 02.04.2007.

1. A copy of the notifications as required under Section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968 (Act No. 17 of 1968).

2. A copy of the 30th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2003-04, in compliance with Section 619-A of the Companies Act, 1956.

MR. SPEAKER: Notices under Rule 74 are postponed. Now, we will take-up the discussion on the Government Lands. Regarding Adjournment Motion in connection with the Singareni Collieries, the Minister concerned will make a statement.

SRI MOHAMMAD ALI SHABBIR: The Government is ready to make the statement.

(Interruptions)

MR. SPEAKER: On the occasion of BirthDay of Sri Koneru Ranga Rao, Hon'ble Minister for Municipal Administration and Urban Development, the House congratulate him.

ఉ.9.40

## ప్రత్యేక ప్రస్తావన

## గృహ శాఖామంత్రి శ్రీకాకుళంలో సమీక్ష జరిపిన సందర్భంగా టిడిపి శాసన సభ్యులు శ్రీ జోగులుపై, కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ కె. మురళీ మోహన్ దాడి చేసిన అంశం గురించి

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి(సోంపేట) : అధ్యక్షా, తమరి దృష్టికి ఒక విషయం తీసుకురాదలచాను. చాలా దారుణమైన సంఘటన. దుర్మార్గమైన సంఘటన. 12వ తేది ఈ నెల, గృహ శాఖకి సంబంధించిన మంత్రిగారు మా శ్రీకాకుళం జిల్లాలో సమీక్ష నిర్వహిస్తున్నప్పుడు, అందరిని గౌరవ ప్రదంగా ఆహ్వానించడం జరిగింది. మేము అందరం కూడా ఎం.పీగారితోసహా పాల్గొన్నాము. నేను 1985 నుండి శాసనసభ్యుడిగా ఉన్నాను. ఎన్నో సమావేశాలో ్ల పాల్గొన్నాను. శ్రీకాకుళం జిల్లాలో మొన్న జరిగినటువంటి సంఘటన ఎప్పుడూ జరగలేదు. ఆ రోజు అధికార పార్టీ శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడిపై దాడి జరిపిన సందర్భంలో ప్రత్యక్ష సాక్షిని నేనే. అధికార పార్టీకి సంబంధించిన వారున్నారు. ఆ రోజు స్టేట్‌మెంట్ కూడా వచ్చింది. దాడి చేసిన సభ్యుడు తాను కొట్టలేదని స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. పత్రికలు పంపిస్తున్నాను. రెండు పత్రికలున్నాయనీ, వాటి గురించి మొన్ననే ముఖ్యమంత్రిగారు ప్రస్తావించారు. ఆ రెండు పత్రికలనూ గుర్తించమని చెప్పారు. వాటిని వదిలిపెట్టి, వారు గుర్తించే పత్రికలనే పంపిస్తాను. సి.డి., కూడా పంపిస్తాను. ఒక సి.డి ముఖ్యమంత్రిగారు నిన్న తమకు ప్రెజంట్ చేశారు. అందులో స్పష్టంగా ఉంది, అది చూసి అయినా చర్య తీసుకోమని అన్నారు. మేము కూడా ఇప్పుడు ఒక సి.డి పంపిస్తున్నాము. దానిని తమరు ఒకసారి చూడాలి. తెలుగుదేశం శాసనసభ్యులు జోగులుగారిపై అధికార పక్ష శాసనసభ్యులు మురళీమోహన్‌గారు దాడి చేశారు. 12వతేదీ పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ చేస్తే ఇంతవరకూ అతీ,గతీ లేదు. దాని గురించి ఎంక్వయిరీ చేస్తే మీటింగ్‌లోజరిగిన దానిని ఇంకా ఇన్వెస్టిగేషన్ అంటున్నారు. సమీక్షా సమావేశం 12వతేదీ జరిగింది. కలెక్టర్, మంత్రిగారి సమక్షంలో జరిగింది. ఇన్వెస్టిగేషన్ అంటున్నారు. మొన్నటికిమొన్న మా శాసనసభ్యుడు చేశారని అరెస్ట్‌కి అనుమతి అడిగినట్లు టి.విలో చూశాము. 12వతేదీ జరిగింది. ఈ రోజు 26వ తేదీ ఇంతవరకూ చర్య లేదు. ఇంకా సమీక్షా సమావేశాలు అవుతాయి. మేము వెళ్లవలసి ఉంటుంది. దాని మీద స్పష్టమైన డైరెక్షన్ ఇవ్వాలని తమరిని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని కాదు. తమరిని కోరుతున్నాను. ఎందుకంటే శాసనసభ్యులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత తమరిది. మా కంప్లయింట్ ఏమయ్యింది? శాసనసభ్యుడికి సంబంధించి అందరం కంప్లయింట్ ఇస్తే, చర్యలు తీసుకోలేదు. దీని మీద స్పష్టమైన యాక్షన్ తీసుకోవాలి. దీని మీద ఉన్న సీరియస్‌నెస్ అర్థం చేసుకోవాలని మరీ మరీ కోరుతున్నాను. మొన్న ముఖ్యమంత్రిగారు సి.డి. ప్రజెంట్ చేశారు. ఈ సి.డిని తప్పకుండా

పరిశీలించండి. ఈ సంఘటన చూసి న్యాయం కల్పించగలరనే ఆశతో ఉన్నాము. మా ఆశలను వమ్ము చేయరని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ కె. మురళీ మోహన్ (ఎచ్చర్ల ): 12వ తారీఖున జిల్లాపరిషత్ సమావేశంలో గౌరవ హౌజింగ్ మినిస్టర్ సత్యనారాయణగారు, అపోజిషన్ పార్టీ ఎం.ఎల్.ఏలు, ఎం.పిలు, మమ్ములను అక్కడకు పిలిచారు. సమీక్ష జరుగుతోంది. కొంచెం ఆలస్యంగా నేను వచ్చాను. తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ అచ్చంనాయుడు ప్రక్కన కూర్చున్నాను. సమీక్ష జరుగుతోంది. ప్రతిసారి ఇదే విధంగా కంటిన్యూస్‌గా సమావేశం జరుగుతున్నప్పుడు ప్రతీ సమీక్షలోనూ తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఏలు, ఎం.పీలు కావాలనే అల్లరి పెడుతున్నారు. ముఖ్యమంత్రిగారు చేసే కార్యక్రమాలు అన్నీ ప్రజలకు చేరువ అవుతున్నాయి, ఏదో విధంగా అల్లరి పెట్టాలని ముఖ్యమంత్రిగారు ఏమి చేస్తున్నారని ప్రతిసారీ అల్లరి పెడుతుంటారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడుతున్నారు )

పాలకొండ గౌరవ శాసనసభ్యులు శ్రీ జోగులు నాకు సన్నిహితులు. అటువంటి వ్యక్తి ఆ రోజు కావాలని హౌజింగ్ మినిస్టర్‌ని అడ్డుకుని ఆయన నియోజకవర్గంలో ఏదో అన్యాయం జరిగిందని చెప్పారు. అంతవరకూ బాగానే ఉంది. మంత్రిగారు స్పందించి, దానిని సాల్వ్ చేస్తామని సమాధానం చెప్పారు. ఆ సమయంలో నేను , జోగులుగారూ, మా నియోజకవర్గంలో జరిగిన విషయం గురించి మంత్రిగారికి చెప్పుకుంటాను అంటే, నువ్వు ఎవడివి అని వల్గర్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడారు. మంత్రిగారికి కంప్లయింట్ చేయడానికి వెళ్లడం జరుగుతుండగా, నేనేదో మీదకు వస్తున్నానని, నా మీద ఉన్న కండువాని లాగడం జరిగింది. ఈ విధంగా సమీక్షా సమావేశాన్ని కావాలని అడ్డుకొని వై.ఎస్. రాజశఖరరెడ్డిగారి ప్రభుత్వం ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తొందని, ప్రతీ సమీక్షా సమావేశంలో అడ్డుకుంటున్నారు. నేను కూడా పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ చేశాను. వారు వల్గర్‌గా మాట్లాడినది కంప్లయింట్ చేస్తే, ఇప్పటివరకూ శ్రీకాకుళం జిల్లా పోలీసులు జోగులుగారి మీద చర్య తీసుకోలేదు. వారిపై వెంటనే చర్య తీసుకోవాలని ఈ సభ ద్వారా న్యాయం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

( ఈ సందర్భంగా సభ్యులు శ్రీ కె. జోగులు పోడియం వద్దకు చేరుకున్నారు)

మిస్టర్ స్పీకర్: మీరు మీ సీట్లలో కూర్చోండి. స్పెషల్ మెన్షన్‌లో జరిగిన సంఘటన మీద సభ్యులు చెప్పారు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ మీరూ ఇచ్చారు. ఇద్దరు కూడా జరిగిన సంఘటనకి సంబంధించి సి.డిలు, క్లిప్పింగ్స్ పంపించారు. రెండు వైపులా పరిశీలించి, తగు చర్య తీసుకోవడం జరుగుతుంది. దీని మీద తగు చర్య తీసుకోబడుతుంది.

( సభ్యులు శ్రీ కె. జోగులు పోడియం వద్ద బైఠాయించారు )

శ్రీ జి.ఎస్. శివాజీ: అధ్యక్షా, మేము సమావేశంలో అల్లరిపెట్టామని చెప్పమనండి, వారిని చెప్పమనండి. ఊరుకుంటాము.

( సభ్యులు శ్రీ కె. జోగులు తమ స్థానానికి చేరుకున్నారు )

మిస్టర్ స్పీకర్: స్పెషల్ మెన్షన్‌లో మీరు చెప్పారు. ఆ మెంబర్ పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు. ఆ మ్యాటర్ అయిపోయింది.

( సభ్యులు శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి అక్కడ జరిగిందంతా మీడియా ముందు జరిగింది. అందరి ముందు జరిగింది. మేము అక్కడ అల్లరి పెట్టామని మంత్రిగారు చెబితే మేము కూర్చుంటాముఅని మాట్లాడసాగారు ) మీరు మెన్షన్ చేశారు. ఇష్యూ అయిపోయింది.

ఉ.9.50

(INTERRUPTIONS)

MR.SPEAKER: Please go back to your seats. I request the Members to go back to their seats. All the Members, kindly be seated. Necessary action in this regard will be taken. Please resume your seats.

(interruptions from sri nomula narasimhaiah and sri chada venkata reddy)

Nomula Narasimhaiah Garu and Chada Venkat Reddy Garu, I have to restore order in the House. We have to get the House into order. Please sit down. Let us not waste any further time. I have the Condolence Motions. I am moving the Condolence Motions.

## సంతాప తీర్మానములు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీకోట్ల సన్యాసప్పలనాయుడుగారి మృతిపట్ల

1. "This House places on record its deep sense of sorrow at the demise of Sri Kotla Sanyasappala Naidu, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Kotla Sanyasappala Naidu represented as M.L.A. from Chipurupally Assembly Constituency, Vizianagaram District during 1962 to 1967 and he always strived for the development of his Constituency.

He passed away on 26th April, 2007.

### 2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణగారి మృతిపట్ల

2. "This House places on record its deep sense of sorrow at the demise of Sri M.V.V. Satyanarayana, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri M.V.V.Satyanarayana was born on 2nd July, 1954 at Koyyuru, Visakhapatnam District. He represented as M.L.A from Chintapally Assembly Constituency during 1985-89. He strived for the development of his Constituency.

He passed away on 19th July, 2007 at the age of 53 years.

Let us observe silence for two minutes as a mark of respect to the departed souls.

(Then the House observed two minutes' silence.)

## లఘుచర్చ

## ప్రభుత్వ భూముల, శ్రీ కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై (కొనసాగింపు)

Now, let us take up Short Discussion on Government lands and related issues including the recommendations of Koneru Ranga Rao Committee.

(అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం ) :- ఆ రోజు మంత్రి గారు అక్కడే ఉన్నారు. అడగండి. ఏమి జరిగిందో ఆయనే చెపుతారు.

MR.SPEAKER: Please resume your seat. Yes, Chandra Babu Naidu Garu.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం ) :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. ప్రభుత్వ భూములు, కోనేరు రంగారావు గారి కమిటి సిఫార్సులతో సహా,తత్ సంబంధిత అంశాలన్ని చర్చిస్తున్నాము. రాష్ట్ర మంతటా పెద్ద ఎత్తున చాలా రోజుల నుండి ఆందోళనలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. భూముల సమస్య చాలా సున్నితమైంది. సెక్యూరిటీకి సంబంధించింది. ఒక వ్యక్తికి సొంత ఇల్లు ఉంటే, సొంత ఇంట్లో ఉన్నానన్న తృప్తి ఉంటుంది. సెక్యూర్డ్ భవిష్యత్తు ఉండే అవకాశం ఉంటుంది. పగలంతా కష్టపడి రాత్రికి సొంత ఇంట్లోఉన్నాననే తృప్తి కోసం,కొంత భూమి ఉండాలని కోరుకొంటారు. అటువంటి సందర్భంలో ఈ సమస్య ఇక్కడకు రావడం జరిగింది. సి.పి.ఐ. సి.ఎమ్. పార్టీల వారు ఈ అంశమై ఆందోళన చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ 'పేదల శంఖారావం' కార్యక్రమం చేసినప్పుడు ఈ సమస్యనే చేపట్టాము. మంత్రులు ఇచ్చిన సమాధానం చూస్తే చాలా లైట్‌గా ఇచ్చారు. ముఖ్యమైన అంశాలను ప్రస్తావించకుండా హిస్టిరీ చెప్పారు. 20 సూత్రాల పథకం గురించి చెప్పారు.As usualగా పది సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీని ఏమి చేయలేదని విమర్శించారు. రెండు, మూడు దశలుగా మూడు లక్షల 14వేల మందికి నాలుగు లక్షల 37 వేల ఎకరాలు అసైన్డ్ ల్యాండ్ భూమి ఇచ్చారని చెప్పారు. కోనేరు రంగారావు కమిటి విషయంలో ఆలోచిస్తాం, చేస్తాం, సాధ్యా సాధ్యాలను పరిశీలిస్తామన్నట్లు సమాధానం చెప్పారు.

(అంతరాయం)

నేను ఏమి చేశానో, మీరేమి చేశారో చెపుతాను. మీ ఘనకార్యం కూడా చెపుతాను. తొందరపడకండి. అందరి జాతకాలు ఉన్నాయి. పేదవారి ఆస్థులను ఎట్లా కబ్జా చేశారో అన్ని చెపుతాను.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- ఎవరి జాతకాలుచెపుతారండి? ఏమి మాట్లాడుతున్నారు?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అసైన్‌మెంట్ భూముల గురించి మాట్లాడుతూ, ఈ భూమి కూడా చాలా పటిష్టంగా అమలు పరచడానికి కొన్ని సవరణలు చేసినట్లు రిప్లై ఇచ్చారు. పేద వారికి ఇళ్ల స్థలం ఇస్తే ఆ

స్థలం వారికి వస్తాయి, కాబట్టి జాగా ఇవ్వకుండా ఇళ్లు కట్టించి ఇస్తామని అన్నారు. అసలు ఇళ్ల స్థలాలే ఇవ్వమని చెప్పడం జరిగింది. ఒక బృహత్తర కార్యక్రమాన్ని తీసుకొన్నామని చెపుతున్నారే తప్ప, ఇందులో మీరు ఏ మాత్రం పద్ధతి లేకుండా సమాధానం చెప్పారు. మీకు దీంట్లో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలియజేస్తున్నాను. రాష్ట్రం మొతంలో, హైదరాబాద్‌లో కూడా ప్రతి ఒక్క మండల హెడ్ క్వార్టర్స్‌లో ఆందోళనలు జరుగుతున్నాయి. సి.పి.ఐ. సి.పి.ఎమ్. అందోళనలుచేస్తుంటే కొన్ని వేల మంది వచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలకు తీవ్రమైన ఆందోళన ఉంది. కనీసం మాకు ఇంటి జాగా అయినా వదిలిపెడతారా, భవిష్యత్తులో ఇది నాకు దొరుకుతుందా, మొత్తం వీరే ఆక్యుపై చేసుకొనే పరిస్థితి వస్తుందా అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారని తెలియజేస్తున్నాను. చరిత్రలో ఎప్పుడూ ఇంత ఆందోళన రాలేదు. షెడ్యూల్డు కులాలు, తెగలు, మైనారిటీ వర్గాలు, వెనుకబడిన తరగతుల వారు, పేదవారు చాలా ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా చేసిన కార్యక్రమాలు ఏమీ లేవు. అదీ కాకుండా ఫీల్డులో వారు అనుభవించే కష్టాలు రెండూ కలిపి ఎక్కడికక్కడ తిరుగుబాటు చేసే పరిస్థితుల్లోకి వస్తున్నారు. మీరు లాఠీలతో కొడుతుంటే దౌర్జన్యంగా పోలీసులు స్టేషన్‌లో పెట్టినా భయపడకుండా మళ్లీ మళ్లీ రోడ్డుపైకి వస్తున్నారు. దీన్ని బట్టి సమస్య ఎంత జఠిలంగా ఉందో అర్థమౌతోంది. మళ్లీ వీరు మా తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 'ఇందిరమ్మ ఇళ్ల స్థలాల' గురించి, గడచిన రెండు సంవత్సరాల క్రింద, అంటే 2006-07, 2007-08వ సంవత్సరానికి, గ్రామీణ ప్రాంతాలో రెండు సంవత్సరాలకు గాను రూ. 400 కోట్ల చొప్పున 800 కోట్లు అని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో వంద కోట్ల చొప్పున చెప్పారు. సంవత్సరానికి 500 కోట్లు, 500కోట్లు పెడితే, రెండు సంవత్సరాల్లో వెయ్యి కోట్లు ఖర్చు పెట్టాలి.
ఉ.10.00

మీరు మొత్తం విడుదల చేసింది రు. 131 కోట్లు. ఖర్చు పెట్టింది రూ. 98 కోట్లు. దీనిని బట్టి మీరు ఆలోచించుకోవలసింది మీరు బడ్జెటులో కేటాయించిన లక్షలలో కనీసం 10 శాతం మొత్తాన్ని కూడా మీరు ఖర్చు పెట్టలేదు. నేను మిమ్మల్ని అడుగుతున్నాను పేదవారికి కేటాయించిన దానిలో మీరు కనీసం 10 శాతం కూడా ఖర్చు పెట్ట లేదు అంటే మీరు ఇంక ఏ విధంగా పేదవారిని ఆదుకుంటారని అడుగుతున్నాను. వారికి ఏ విధంగా ఇంటి జాగాలు కొనిస్తారు? అంటే దీనిని బట్టి మీరు ఈ ఖర్చు పెట్టడం అన్నది బడ్జెట్‌లో ఫిగర్సు పెట్టి కేవలం కాగితాల మీద ఉన్న ఫిగర్సు తప్ప , వారిని మోసం చేయడం తప్ప ఇంకోటి కాదని తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలని తెలియజేస్తున్నాను.

ఇంకో ప్రక్కన మీరు ఇందిరమ్మ ప్రభలో చాలా ఆర్భాటంగా నవంబర్ 14, 2004 లో దీనిని ప్రారంభించారు. దానిలో కూడా మీరు చూస్తే సాయిల్ అండ్ మాయిశ్చర్ కన్సర్వేషన్ కార్యక్రమం గానీ కాంప్రెహెన్సివ్ ల్యాండ్ డెవలెప్‌మెంట్ ప్రోగ్రాం అని పెద్ద ఎత్తున మాట్లాడారు. 3 లక్షల 94 హెక్టార్సు కోసం రూ. 500 కోట్ల ప్రాజెక్టు తయారు చేశామని చెప్పారు. దీనికి నబార్డ్ రూ. 450 కోట్లు ఇచ్చింది. మీరు రూ. 124 కోట్లు పెట్టాలి. మొత్తం కలిపి రూ. 550 కోట్లు. అయితే ఇందులో మీరు ఇంతవరకూ ఖర్చు పెటింది రూ.198 కోట్లు. మొత్తం నబార్డు ఇచ్చిన డబ్బులు, మీరు పెట్టవలసిన డబ్బులు మిగిలి పోయింది. మొత్తం రూ. 352 కోట్లు మిగిలి పోయాయి.

మీరు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఇది ఆర్ఐడిఎఫ్ - 9, ఆర్ఐడిఎఫ్ - 10 కింద వచ్చింది. వచ్చి 3 సంవత్సరాలు అయిపోయింది. ఈ 3 సంవత్సరాలలో మీరు ఖర్చు పెట్టలేదు కాబట్టి , తర్వాత

ఆర్ఐడిఎఫ్ – 11, ఆర్ఐడిఎఫ్ –12, ఆర్ఐడిఎఫ్ –13 వచ్చింది. కానీ మీరు ముందు ఇచ్చిన వాటిని ఖర్చు పెట్టలేదు కాబట్టి, మీరు ఖర్చు పెట్టలేరన్న ఉద్దేశ్యంతో వారు మీకు ఇవ్వడం మానేశారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మీరు ఒకసారి ఈ విషయాలను ఆలోచించుకోవాలి. నాకు అభ్యంతరం లేదు. మీరు నేను చెప్పే దాన్ని రాసుకోండి. తర్వాత రిప్లై ఇవ్వండి. ఇంకా చాలా ఉన్నాయి. మీ ప్రభుత్వం చేసే అవకతవకలను చెప్పవలసిన అవసరం నాకు ఉంది. పేద వారి పైన, అందులో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారిపై మీకు ఎంత అభిమానం ఉందో దీనిని చూస్తేనే అందరికీ అర్థం అవుతున్నదని నేను తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జి. చిన్నా రెడ్డి : అధ్యక్షా,

Mr. SPEAKER: Let him complete వారు మాట్లాడిన తర్వాత మీరు క్లారిఫై చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : నా వద్ద కరెక్టు సమాచారం ఉందా లేదా నా దగ్గర ఉన్న డాక్యుమెంట్సు అన్నీ ఇస్తాను. చూడండి, తర్వాత మీరు సమాధానం చెప్పండి. మీకు ధైర్యం ఉంటే. ఈ రోజు మీరు చూస్తే 3 విడతలలో ఈ ప్రభుత్వం 4లక్షల 37 వేల ఎకరాల భూమి పంచారు అన్నారు. ఇవన్నీ కాగితాల మీదే ఉన్నాయి. ఆధీనంలో ఉన్న భూములనే తిరిగి పంచారు. ఒకరికి ఇచ్చిన భూములను తిరిగి లాగేసుకుని మరొకరికి పంచారు. తండ్రుల భూమలను పిల్లలకు ఇచ్చారు. ట్రాన్స్‌ఫర్ చేశారు. పట్టాలు ఇచ్చారు. భూములు చూపించలేదు. రాళ్లూ రప్పలతోకూడిన భూములు ఇచ్చారు. ఆక్రమణలుండే అన్ని భూమలను ఇచ్చి చేతులు దులుపుకునే పరిస్థితి వచ్చింది. నేనీ ప్రభుత్వాన్ని ఒకటి అడుగుతున్నాను. మీకు ఎంత శాంక్టిటీ ఉంది? ఎంతవరకు మీరు చేస్తున్నారో ఒక ఉదాహరణ మీరు చెప్పండి. నిన్న కూడా అసెంబ్లీకి వచ్చి ఆల్ పార్టీ వారూ కలిసారు.

2006 ఆగస్టులో మెదక్ జిల్లాలో ప్రధాన మంత్రి ఈ భూపంపిణీ కార్యక్రమం పెట్టారు. ఆ కార్యక్రమం పెడితే రెండవ విడత భూపంపిణీ ఎంతో ఆర్భాటంగా బ్రహ్మాండంగా చేయించారు. మద్దళి గ్రామం 20 వేల దళిత కుటుంబాలు. 40 వేల ఎకరాల భూమిని పంచారు. అక్కడ ఉండేది 9 ఎకరాల భూమి. ఆ 9 ఎకరాలూ ఇచ్చి, వేరే వారికి 40 ఎకరాలూ ఇచ్చారు. అక్కడ పెద్ద గొడవ అయితే ఇంతవరకూ కూడా మీరు అక్కడ భూమి చూపించే స్థితిలో మీరు లేరు. ఇది వాస్తవం అవునా కాదా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఇక రెండవ ప్రక్క, కొండపాక మండలం తిరిశన్నగండిలో 100 ఎకరాల భూమి ఉంటే, ప్రధాన మంత్రిచే పంపిణీ చేయించారు. భూమి ఉన్న వారికే భూమిచ్చారు. అభయారణ్యాలు సైతం ఈరోజు ప్రజలతో వివాదాస్పదం అయింది. మీరు కామినీ బాయ్ అనే ఆమెకు మీరు భూమి ఇచ్చారు. ఆమెకు 5 ఎకరాల భూమి ఉంది. మీరు ఆ విధంగా భూమి ఉన్న వారికే భూమి ఇస్తున్నారు తప్ప, పేద వారికి భూమి పంచే పరిస్థితి లేదని , ఈ విషయాన్ని గురించి మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రోజు పేదవాళ్లలో ఎంత రియాక్షన్ వచ్చింది అంటే, ఈ రోజు వారు ఎంత పెద్ద ఎత్తున నిరశన తెలియజేస్తున్నారంటే దానికి ఒక చరిత్ర ఉంది. ఈ రోజు వాళ్లలో ఉన్న సమస్యలన్నీ బయటపడే పరిస్థితులు వస్తున్నాయి కాబట్టి ఈ విధంగా జరుగుతున్నాయి.

ఈ రోజు మీరు, మంత్రి గారు ఆలోచించినట్లయితే, హైదరాబాదు వరంగల్ రూట్‌లో సమరగమ్లు విలేజ్ ఉంది. హైదరాబాదుకు 20 కి. మీ దూరంలో ఉంది. ఇందిరా క్రాంతి పథకంలో దీనిని ఇచ్చారు. డెవెలప్ చేశారు. మొత్తం మనం దీనిని చూస్తే ఇది భూ దాన ఉద్యమంలో వచ్చిన భూమి, పేదవాళ్లకు చెందవలసిన భూమి ఇది. వాళ్లే దానిని డెవలెప్ చేసుకున్నారు. కావాలని దౌర్జన్యంతో ఆ ఊర్లో ఉపేందర్ రెడ్డి పట్వారి, సంజీవ రెడ్డి ఈ ఇద్దరూ కలసి ఆ భూములన్నీ లాక్కున్నారు. అందులో ఎల్ఐ లిప్టు 30 సంవత్సరాల నుంచి నా వద్ద వుంది, నేను బాధ పడుతున్నాను, అనుభవిస్తున్నాను ఆల్ ఆఫ్ సడన్ లాక్కున్నారు. దానిని తిరిగి ఇమ్మని అందరినీ అడిగాను. వాళ్ల చుట్టూ తిరిగాను. కానీ ఎవరూ సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు అని అతను బాధపడుతూ చెప్పారు. ఇంకోతను గిడ్డం నాగయ్య నేను చదును చేశాను అన్నీ రెడీ చేశాను, ఆ విధంగా రెడీ చేస్తే కావాలని లాక్కుని నాకు ఇవ్వకుండా చేస్తున్నారని వాపోయే పరిస్థితి వస్తున్నదని తెలియజేస్తున్నాను.

చిట్యాల మండలం, మైలాలపల్లి గ్రామం ముఖ్యమంత్రి ఎస్టేట్ ప్రక్కనుండే ప్రదేశం అక్కడ 400 ఎకరాలు గవర్నమెంటు ల్యాండు ఉంది. అందులో ఒక్క సెంటు భూమి కూడా మాకు ఇవ్వలేదని శ్రీరాములు బాధపడుతున్నాడు. ఏ ఆధారం లేని ఈశ్వరమ్మయితే మాకు చెందవలసిన భూస్వాములు అనుభవిస్తున్నారని వారు బాధపడటం జరిగింది. ఇంకోరు సుబ్బారాయుడు అయితే ఈ భూమంతా కాళ్లరిగేలా తిరిగాం ఇంతవరకూ భూమి ఇవ్వలేదని అంటున్నారు. మూడు సార్లు తిరిగారు. మీరు 3 సార్లు కార్యక్రమం పెట్టారు మరి ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను.

ఈ విధంగా నేను చెప్పినవి కొన్ని ఎగ్జాంపిల్స్ మాత్రమే. ఇంకా కోకొల్లలు ఉన్నాయి. దానియొక్క పర్యవసానం , రియాక్షన్ రాష్ట్రం మొత్తంలో ఉందని నేను తెలియజేస్తున్నాను. ఇంకో విషయం ఈ ప్రభుత్వం తీసుకున్న అస్తవ్యస్థ విధానాల వల్ల ఎంత దారుణంగా తయారైంది అంటే అవుటర్ రింగ్‌రోడ్‌లో , హిమాయత్ నగర్, హయత్ నగర్, పెద్ద అంబర్ పేట పెసరకాయల సత్తెమ్మ, ఈవిడ అయితే వాళ్లు చేసిన ఘన కార్యానికి దిగులుతో, హార్ట్ ఎటాక్ వచ్చి మొత్తం చనిపోయే పరిస్థితి వచ్చింది. మీరు చేసిన కార్యక్రమాల వల్ల వారు చనిపోయే పరిస్థితి వచ్చింది. మీరు ఇళ్లు కట్టాము అంటున్నారు. ఎక్కడకట్టారు? మీరు కట్టిన ఇళ్లన్నీ పేద వారికి దక్కలేదు. మీ వారికి దక్కాయి. ఈ రోజు ఈ ఇళ్ల కార్యక్రమం చాలా దారుణమైన ప్రహసనంగా తయారైంది. మీరు ఈ ఇళ్లు కట్టే కార్యక్రమంలో కేవలం కాగితాల మీద ఉంది తప్ప మరొకటి కాదు. మా ఎమ్మెల్యే చెప్పారు. అక్కడ జిల్లా సమీక్షా సమావేశంలో అక్కడ హౌసింగ్ మినిష్టర్ ఉన్నారు. జిల్లా మంత్రి ఉన్నారు. వారి సమక్షంలోనే ఇందిరమ్మ గ్రామాలలో ఇళ్లుకట్టడంలో చాలా అవకతవకలు జరిగాయి అని జోగులు గారు చెబితే, ఆయన పైన దౌర్జన్యం చేసే పరిస్థితి వచ్చింది. వారు చెప్పడమే కాదు, జిల్లా సమీక్షా సమావేశాలకు మీ ముఖ్యమంత్రి గారు పోతే ఇందిరమ్మ కాకిలెక్కలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే శ్రీకాకుళంలో ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యకం చేశారు. కర్నూలు డిడిఆర్ఎస్ మీటింగ్‌లో, ఎమ్‌పిలు, ఎమ్మెల్యేలు అందరూ చాలా బాధపడిపోయి ఈ లెక్కలన్నీ మనమే ఇచ్చాం, ఇళ్లన్నీ మనమే శాంక్షన్ చేశాం, ఇప్పుడు అధికారులను మీరు సస్పెండ్ చేస్తున్నారు. ఆ విధంగా సస్పెండు చేయవద్దని ప్లానింగ్ బోర్డు ఛైర్ పైన ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ రోజు రాష్ట్రంలో మీరే చాలామందిని సస్పెండ్ చేశారు. అవకతవకలు జరిగాయని మీరే ఒప్పుకున్నారు. ఎమ్మెల్యే కాదు అక్కడ కొంత మంది మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల ఒత్తిడి మూలంగానే హౌసింగ్ అధికారులు తప్పు చేశారని , కాబట్టి వారి మీద యాక్షన్ తీసుకోవద్దని మీ వాళ్లే చెప్పే పరిస్థితి ఉంది.

ఈ రోజు ఇందిరమ్మ గ్రామాలలో ....... మీరే చెప్పారు ఇళ్లు కూడా కట్టిస్తున్నామని. అందుకే రెఫరెన్సు ఇస్తున్నాను. మీ మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో మేము ఇంటి జాగాలు ఇవ్వడం లేదు ఇళ్లే కట్టిస్తున్నామని చెప్పారు. మీ మంత్రి గారే చెప్పారు కాబట్టి ఆ విషయాన్ని రెఫరెన్సు ఇస్తున్నాను.
ఉ.10.10

మీరు ఇళ్లకు సంబంధించి కాకి లెక్కలు చూపించి ప్రజలకు అందకుండా చేస్తున్నారు. బినామీ పేర్లతో లెక్కలు చూపిస్తున్నారు. ఇందిరమ్మ గ్రామాలతో విసిగి పోయారని మీ ఎమ్‌ఎల్‌ఏలే చెప్పే పరిస్థితి వచ్చింది. ఇందిర ఆవాస్ యోజనలో 1, 33, 914 ఇళ్లు వచ్చాయి. వాటిని అందులో కలిపి వేశారు. కొన్ని గ్రామాలలో ఇళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. గైడ్‌లైన్సును వాయిలేట్ చేసి ఇళ్లు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇంటికి రు.25 వేలు ఇస్తున్నారు. సిమెంటు, స్టీలు, ఇటుక, కూలీల రేట్సు బాగా పెరిగాయి. మీరు ఇచ్చే డబ్బులు సరిపోవు. పేదవాళ్లంతా అప్పుల వలయంలో చిక్కుకుంటున్నారు. ఇళ్లు కట్టకుండా దొంగ లెక్కలు తీసుకునే పరిస్థితి వస్తుంది. ముందు కట్టిన ఇళ్లకు బిల్లులు తీసుకుంటున్నారు. రెండు , మూడు ఇళ్లు తీసి ఐస్ ఫ్యాక్టరీలు, బంగళాలు కట్టుకుంటున్నారు. అందుకని 35 మందిని సస్పెండ్ చేశారు. ఇంకా చాలామందిని సస్పెండ్ చేసే పరిస్థితికి వచ్చారు. దీనికి స్వచ్ఛంద అవినీతి వెల్లడి పథకం పెట్టారు. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు. అక్రమాలు జరిగాయి. స్వచ్ఛందంగా ఒప్పుకుంటే యాక్షన్ లేదని ఒక జిఒ ఇచ్చారు. మెమో నెం .5612 జూలై-5, ఇఅండ్‌పి ఇందిరమ్మ ఫేజ్ క్రింద 1/2006లో సర్క్యులర్ జారీ చేశారు. 8 రకాల అక్రమాలను తెలుపుతూ జూలై 13 ఆఖరి తేది పెట్టారు. తరువాత జూలై 25 వతేదికి పెంచారు.. థర్డ్ పార్టీ వెరిఫికేషన్ ఎంతవరకు వచ్చింది? మీరు కట్టిన ఇళ్లలో నిజాయితీగా ఎంతమంది పేదవారికి అందాయి? బినామీ పేర్లతో ఎంతమందికి ఇచ్చారు? ఖద్దరు చొక్కాలు వేసుకొని ఖద్దరు టోపీలు పెట్టుకొని పేదవారిని మోసం చేశారు. దీనిని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మీకు ధైర్యం ఉందా? ఇళ్లు అన్నీ ఫార్సులాగా తయారయ్యాయి. వారు కట్టే ఇళ్లు లెక్కల వరకే పరిమితం అవుతున్నాయి. వారి పేరుతో 2, 3 ఇళ్లు కట్టడం, పశువుల దొడ్లు , బంగళాలు కట్టడం వల్ల పేదలలో రియాక్షన్ వచ్చింది. భూమికి ఎందుకింత గిరాకీ వచ్చిందో ఆలోచించాలి. హైదరాబాదు పట్టణంలో ఇటీవల ఆర్థిక సమస్యలు మొదలయ్యాయి. ఏదైనా పెంచగలం కాని, భూమిని పెంచే అవకాశం లేదు. దానికి విలువ పెరుగుతుంది. పేదవారి ఇంటి ముందు భూమి కనిపిస్తుంది. ఇతనికి ఇంటి జాగా లేదు. ఆ భూమి కోటీశ్వరులకు ఇస్తున్నారు. నాకు రెండు సెంట్సు భూమి ఇవ్వమంటే ఇవ్వడం లేదని బాధ పడుతున్నారు. తెలుగుదేశం హయాంలో భూమి పట్టాలు ఇస్తే మీరు రాగానే అవన్నీ క్యాన్సిల్ చేశారు. వాళ్లు పేదవారు కాదా? అవన్నీ ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

(అంతరాయం)

హైదరాబాదు పరిసర ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో పేదవారికి ఇంటి జాగా ఇస్తే ఆ ఇంటి జాగా క్యాన్సిల్ చేసే పరిస్థితికి వచ్చారు. పేద వారికి ఇంటి జాగా ఉండవలసిన అవసరం లేదా? దానిని రాజీవ్ గృహకల్ప క్రింద ఇళ్లు కట్టిస్తామని కావాలని, పేదవారి ఇంటి జాగా కూడా లాక్కునే పరిస్థితి వచ్చింది. నేను ప్రూవ్ చేస్తాను. చాలమందికి పాత ఇంటి జాగాలు తీసివేసి ఇళ్లు ఇస్తామనే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో భూమి విలువ పెరిగింది. దానికి అనేక కారణాలున్నాయి. ఆర్థికంగా చాలామందికి డబ్బులు వచ్చాయి. ఎక్కడ ఇన్‌వెస్ట్ చేయాలో తెలియక వారు భూములు కొంటున్నారు. ఆటోమాటిక్‌గా రేట్లు పెరిగే పరిస్థితి వచ్చింది. సామాన్య ప్రజలు రెండు, మూడు సెంట్సు ఉంటే రు.1.5 లక్ష వస్తే , మీరు చూసి ఓర్వలేకపోతున్నారు. అందువల్ల ఆ భూమిని లాక్కునే పరిస్థితి వచ్చింది. కొన్ని జిల్లాలో కడప మిగిలి ప్రాంతాలలో ఈ భూమి అంతా ప్రభుత్వ భూమి అని

మరల మీరు కొనుక్కోండని చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుంది. దీని వల్ల ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. అసైండ్ భూములను ప్రభుత్వం లాక్కుంటుంది లేదంటే మీ పార్టీ వాళ్ల లాక్కుని రెగ్యులరైజ్ చేసుకునే పరిస్థితి వచ్చింది. అందువల్ల పేదలలో పెద్ద రియాక్షన్ ఉంది. అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్స్ ఉన్నారు. మూడున్న సంవత్సరాలైంది. మీ టర్మ్ పూర్తి అవుతుంది ఇంతవరకు ఛైర్మన్స్‌ను వేశారు కాని డైరెక్టర్సును ఎందుకు వేయలేదు. వారిని వేస్తే చర్చలు జరుగుతాయి. అందుకని వేయలేదు. వారు ఎన్నో అవకతవకలకు పాల్పడుతున్నారు. హౌసింగ్ ప్రాజెక్ట్ కావాలంటే ల్యాండ్ కొనాలని అంటారు. రోడ్డు వేయడానికి భూమి కొని రోడ్డు వేస్తారు. ఏదో ఒక విధంగా డబబ్బులు సంపాదించాలని ధ్యాస తప్ప పేదవారికి మెరుగైన సదుపాయాలు కల్పించాలని లేదు. ప్రాజెక్టు రాకముందే ఎక్కడ ప్రాజెక్ట్ వస్తుందో ముందే ఊహించుకొని భూములు కొని తరువాత ప్రాజెక్ట్ అనౌన్స్ చేస్తున్నారు. ఇలాంటివి చాలా ఉన్నాయి. అవన్నీ మీ ముందు పెడతాను. ఇంకా చాల ఉన్నాయి. లాస్ట్‌లో చెప్పింది మీరు వింటే ఈ హౌస్‌లో ఉండే వారు ఎంత దారుణం జరుగుతుందో అన్నీ చెబుతాను. ఆ డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఇస్తాను. మీలో ఒకరిద్దరు నిజాయితీగా ఉంటే మీరే ఆలోచించుకునే పరిస్థితి వస్తుంది. అదే ఇప్పుడు చెప్పబోతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): మేము చంద్రబాబు దగ్గర నీతి వాక్యాలు నేర్చుకోవలసిన అవసరం లేదు.

(అంతరాయం)

ఉ.10.20

శ్రీ నారా చంద్రబాబు నాయుడు :ఎవరు, ఎవరి దగ్గర నీతి నేర్చుకోవాలో ఈ రోజు తేల్తుంది, దాని గురించి బాధ లేదు.

( కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

ఎవరు మాట్లాడాలో, వారు మాట్లాడితే బాగుంటుంది, హుందాగా వుంటుంది. ఈ రోజు రాష్ట్రంలో మీరు చూస్తే ఎందుకు పేద వాళ్ల కడుపు కాలుతుందో మీరు ఆలోచించుకోవాలి.

( అంతరాయం )

నేను ఇచ్చే సజెషన్స్ ప్రకారం ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలి, ప్రభుత్వం మార్చుకోలేకపోతే ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు. ఈరోజు మీరు చూస్తే మొన్నటి వరకూ సిపిఐ., సిపియం ఉద్యమాలు స్టార్ట్ అయినవి. ప్రజా సంఘాలు, అఖిల పక్షాల పార్టీలు అన్నీ కలిసే పరిస్థితి వస్తుంది. రేపు కూడా మీ ఎంఎల్ఏ లు ఊర్లకు పోతే మిమ్ములను కూడా వదిలిపెట్టరు. ప్రతి వారికీ న్యాయం జరిగే వరకూ పేద వారు వదిలిపెట్టే పరిస్థితి లేదు. మీకు ఏమీ బాధ లేదు. ఒక ఇస్యూ మీద నేను మాట్లాడుతున్నాను. ఈసమస్యకు ఎంత ప్రాధాన్యత వుందో, ఆ సమస్య పైన నేను మాట్లాడుతున్నాను. ఈరోజు మీరు చూస్తే వీళ్లు చేసే పనులు అధ్యక్షా, ల్యాండ్ ఎక్విజిషన్ కోసం ముందు నోటిఫికేషన్ ఇవ్వడం, నోటిఫికేషన్ వచ్చిన తరువాత వాళ్లు వస్తే మరలా నోటిఫికేషన్ మార్చడం, ఈ విధంగా ల్యాండ్ ఎక్విజిషన్ కోసం అనేక డిపార్టుమెంట్‌లు నోటిఫికేషన్‌లు పెట్టి ఎన్ని మార్చారు. ఆ డీటైల్స్ అన్నీ కావాలంటే ఇస్తాము. ఆ విధంగా వీళ్లు పేదవాళ్ల బ్రతుకులతో, పేదవాళ్ల భూమితో వాళ్ల జీవితం ముడిపడే

పరిస్థితి వచ్చింది.చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు. అదే మాదిరిగా ఇంకొక ప్రక్కన మీరు చూస్తే ఈ ల్యాండ్స్ అన్నీ కూడా ముందు ఎక్విజిషన్‌కు పెట్టడం, మరలా వాళ్లు వచ్చి మాట్లాడితే దాని ఎక్విజిషన్‌ను డిలేట్ చేయడం ఇలాంటివి చాలా జరిగాయి. ఇంకొక పక్క చూస్తే ఈ రోజు సెటిల్‌మెంట్ భూములు వీళ్లు సొంతానికి సెటిల్ చేసుకొనే పరిస్థితి వచ్చింది. ఎండోమెంట్ భూములను కబ్జా చేసుకొనే పరిస్థితి వచ్చింది. ఇంకొక ప్రక్క వక్ఫ్ ప్రాపర్టీస్ అయితే మామూలుగా ముందు ఇచ్చేసెయ్యడం, ఇచ్చిన తరువాత వాళ్లు పోరాడితే మరలా క్యాన్సిల్ చేయడం, వాళ్లు కోర్టుకు పోయి ఇదొక లిటిగేషన్‌గా తయారయ్యి, ఎప్పుడో ఒకసారి వాళ్లకు ఫేవరబుల్‌గా వాళ్లే చేసుకొనే పరిస్థితి వస్తుంది. ఇంకొక ప్రక్క డిస్ప్యూట్ ల్యాండ్స్ అన్నీ కూడా వీళ్లే చేసుకొనే పరిస్థితి వస్తుంది. కొంతమంది జన్యూన్‌గా ఎవరైనా కట్టుకున్నా వాళ్లను బెదిరించే పరిస్థితి వచ్చింది. ఏపిఐఐసి., గాని, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ గాని, హౌసింగ్ బోర్డు గాని, ట్రస్ట్ బోర్డ్స్ గాని, వక్ఫ్ బోర్డు గాని, అర్బన్ సీలింగ్ గాని ఇవన్నీ కూడా మీరు మిస్‌యూజ్ చేస్తున్నారు. ఈ రోజున యస్‌ఈజెడ్ లను మీరు మిస్ యూజ్ చేశారు. పేదవాళ్ల ఆస్తులు ఇవి. పేదవాళ్ల ఆస్తులు ఇవి. పేదవాళ్ల ఆస్తులను మీ ఇష్టం ప్రకారం మిసయూజ్ చేసి, పేదవాళ్ల ఆస్తులను, కొంతమంది రైతులను మోసం, దగా చేసి కొంతమంది అనుభవించే పరిస్థితి వచ్చింది. హౌసింగ్ బోర్డు ఎందుకు పెట్టారని ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను? హౌసింగ్ బోర్డు పెట్టిన ముఖ్య ఉద్దేశ్యము మధ్య తరగతి వాళ్లు గాని, పేదవాళ్లు గాని, లో ఇన్‌కం గ్రూపు కోసం ఇళ్లు కట్టియ్యాలని పెట్టారు. మీరు వచ్చిన తరువాత ఎప్పుడో కొన్న ల్యాండ్స్‌కు ఇప్పుడు విలువ పెరిగింది. ఈ రోజున విలువ పెరిగితే ఇటీవలి కాలంలో దాని కోసం దిల్ అని పెట్టారు. దిల్ అని చెప్పి ప్రయివేటు, పబ్లిక్ పార్టనర్ షిప్ అధ్యక్షా. అవతలివాడికి ఏ మాత్రం ఇది లేకపోయినా బుక్ వ్యాల్యూ కోసం, లేకపోతే ఏదో ఒకటి మ్యానిప్యులేషన్ చేసి కొన్ని వేల కోట్ల రూపాయల ఆస్తులను ప్రయివేటు వాళ్లకు అప్పజెప్పే పరిస్థితి వచ్చింది. హౌసింగ్ బోర్డును ఇంకా స్ట్రీమ్‌లైన్ చేయండి. మీరు వచ్చిన తరువాత అది పెట్టింది కాదు, అది ఎప్పుడో పెట్టింది. ఎప్పుడో పెట్టిన హౌసింగ్ బోర్డును ఎందుకు మీరు డైల్యూట్ చేశారు. ఎందుకు మీరు ప్రయివేటు పార్టీని తీసుకు వచ్చారని అడుగుతున్నాను. ఆ విధంగా చూస్తే ఈ రోజు దీనితో చాలా దారుణం. ఒక ఎగ్జాంపుల్ ఇస్తాను దీనిలో. ఇలాంటి కొన్ని వేల ఎకరాలు వీళ్లకు ఇచ్చారు. అదే మాదిరిగా చాలా మంది దగ్గర అన్యాయం చేసే పరిస్థితి వచ్చింది. నల్గొండ జిల్లా, పోచారం గ్రామంలో 1730 ఎకరాలు వుంది. 732 ఎకరాలు ఈ హౌసింగ్ బోర్డుకు వుండేది. ఇది 82 నుండి వుంది. ఈ రోజు అక్కడ సింగపూర్ టౌన్‌షిప్ కోసం వంద ఎకరాలు ఇచ్చారు. ఆ సింగపూర్ టౌన్‌షిప్ వచ్చిన తరువాత రేట్లు పెరిగాయి. పక్కనే వీళ్లు వచ్చిన తరువాత రెహజీ కోసం 104 ఎకరాలు ఇచ్చారు. ఇంకా 520 ఎకరాలు అక్కడ వుంది. 50 ఎకరాలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ల్యాండ్ వుంది. ఈ 500 ఎకరాలు దిల్‌కు అప్పజెప్పి, దానినే కాకుండా 390 ఎకరాల ప్రయివేటు భూమిని ఎక్విజిషన్‌కి ఇచ్చారు మీరు. ప్రయివేటు భూమిని ఎక్విజిషన్‌కు పెట్టి, ఈ ప్రయివేటు భూమిని ఎందుకు మీరు ప్రోత్సహిస్తున్నారని అడుగుతున్నాను. ఆ రైతుల కడుపు కాలదా అని అడుగుతున్నాను. ఎందుకు మీరు తీసుకుంటున్నారని అడుగుతున్నాను. మీరు వెళ్లిన తరువాత అక్కడ పెద్ద ఆందోళన జరిగితే ఇప్పుడు పెండింగ్ పెట్టారు. దాని పక్కనే 100 ఎకరాలు వుంది. ఆ వంద ఎకరాలు మీరు చూస్తే కాంగ్రెస్ ఎంఎల్‌ఏ, కడపకు చెందిన ఎంఎల్‌ఏ ఒకరు వున్నారు. ఇది మాత్రం ఎగ్జెంప్ట్ చేశారు. ఒక ఎకరా, అర ఎకరా, రెండు ఎకరాలు వుండే ఇవన్నీ ల్యాండ్ ఎక్విజిషన్‌కి పెట్టే పరిస్థితి వచ్చింది. వాళ్లు ఏమి చేయాలని అడుగుతున్నాను. ఇలాంటి సందర్భాలు వచ్చినప్పుడు తప్పకుండా వాళ్లు రోడ్డుమీద పడుతున్నారు. ఆందోళనలో వున్నారు. కోపంలో వున్నారు. దాని వల్లనే ఈ రోజు రాష్ట్రం మొత్తం మీద ఇలాంటి ఆందోళనలు జరిగే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా ఈరోజు ఏపిఐఐసి వుంది. ఏపిఐఐసి ఎందుకు పెట్టారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టేషన్‌ని ఒకప్పుడు క్రియేట్ చేయడం కోసం పెట్టారు. ఈ రోజున హైదరాబాదు చుట్టుపక్కల భూముల విలువలు పెరిగాయి. దానికి కారణం కాంగ్రెస్ నాయకులు వున్నారు. మీరు ఆలోచించుకోవాలి. మొట్టమొదట

ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నారు. దానిలో బాగా అడ్వాన్సులు ఇచ్చారు. డబ్బులు మీ దగ్గర పెట్టుకున్నారు. ఆ డబ్బులు తీసుకువచ్చి రియల్ ఎస్టేట్‌లో పెట్టారు. మీరు సంపాదించిన డబ్బులను రియల్ ఎస్టేట్ అయితే గోప్యంగా వుంటుందని రియల్ ఎస్టేట్‌లో పెట్టే పరిస్థితి వచ్చింది. దాని వల్ల కూడా భూముల విలువలు పెరిగాయి. ఇదే ఏపిఐఐసి 5,577 ఎకరాలు భూ సేకరణకు పెట్టారు. ఎవరున్నారండీ వీళ్లందరూ? ఎకరా, రెండు ఎకరాలు, అర ఎకరా భూమి వుండే పేద వాళ్లు. ఆ విధంగా పెట్టి 1500 ఎకరాలు మినహాయింపు ఇచ్చారు. మినహాయింపు ఏ రూల్‌లో ఇచ్చారని నేను అడుగుతున్నాను. మీరు మినహాయింపు ఇచ్చిన ఈ భూమి వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసేది. వెయ్యి కోట్ల రూపాయలు ఎవరి చేతులు మారాయో మీరు చెప్పవలసిన అవసరం వుంది. అక్కడ దగాపడ్డ రైతులు బాధపడే పరిస్థితి వచ్చింది. పట్టణాలలో భూ గరిష్ట పరిమితి అంటే అర్బన్ ల్యాండ్ సీలింగ్. ఈ అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో అవినీతి పెరిగింది. మేము వున్నప్పుడే రెగ్యులరైజ్ చేయమని అన్నాము. కాని అప్పటి కంటే ఇప్పుడు భూముల విలువలు పెరిగాయి. ఈరోజున భూముల విలువలు పెరిగితే మీరు అవన్నీ రెగ్యులరైజ్ చేయడం కోసం కావాలని మీదగ్గర పెట్టుకున్నారు. ఎవరైతే డబ్బులు ఇస్తారో వారికి ఇచ్చేయడం, లేకపోతే వాళ్లను వేధింపులకు గురి చెయ్యడం ఇవన్నీ జరిగాయి. ఒకవేళ కావాలంటే ప్రూవ్ చేయడానికి మేము సిద్ధముగా వున్నాము. దానికి మీ ప్రభుత్వం సిద్ధంగా వుందా అని అడుగుతున్నాను. ఇంకొక పక్కన ఎంత ఇచ్చారో చెప్పండి. ఈయొక్క అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఎన్ని కోట్ల రూపాయలు ఎంతమందికి ఇచ్చారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల రెండు వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆధారాలు వున్నాయి. ఆ విధంగా మీరంతా కూడా ఎవరైతే మీ దగ్గరకు వచ్చి డబ్బులు ఇస్తారో, వాళ్లకు రెగ్యులరైజ్ చేస్తున్నారు. ఎవరైతే డబ్బులు ఇవ్వరో వాళ్లకు రెగ్యులరైజ్ చేసే పరిస్థితి లేదు. ఆ రోజున మేము ఒక ట్రాన్స్‌పరెంట్ ప్రొసీజర్‌ను పెట్టాము. సి.యం గారికి రావాల్సిన పనిలేదు, మంత్రి గారికి రావాల్సిన పనిలేదు. ఆ ప్రొసీజర్ ప్రకారంగా ఎక్కడికక్కడ రెగ్యులరైజ్ చేసుకొనే అవకాశం పెడితే అప్పటికప్పుడు రేట్లు పెరిగాయి. కావాలంటే మీరు ఎన్‌హేన్స్ చేయండి. మీ దగ్గరకు ఎందుకు రావాలని అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదు. ఎక్కడ చూసినా డబ్బులు ఇస్తే తప్ప అవి క్లియర్ చేసే పరిస్థితి లేదు. దానివల్ల కూడా ప్రజలు ఆందోళనకు వచ్చే పరిస్థితి వచ్చింది. మీరు వచ్చిన తరువాత ఎన్ని ఎండోమెంట్ భూములు పోయాయి. ఆ రోజున మంత్రిని మీరు ట్రాన్స్‌ఫర్ చేశారు. దాని పైన ఒక విజిలెన్స్ కమీషన్ వేశారు. ఇంకొక మంత్రి అయితే అధ్యక్షా, ఎండోమెంట్ ఇన్‌ఛార్జ్ ఇస్తూనే బాంబేలో భూములు వుంటే వాటికి రెక్కలు వచ్చి వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. ఎన్నో సంవత్సరాలుగా అర్బన్ ఏరియాలో ఎండోమెంట్ భూములు వున్నాయి. ఆ భూములను కాపాడే పరిస్థితి వస్తుంది. మీరు వచ్చిన తరువాత ఎండోమెంట్ భూములన్నీ కూడా మొత్తం ప్రయివేటు వ్యక్తుల హస్తగతమవుతున్నాయి. చాలా దారుణం అయ్యే పరిస్థితి వస్తుంది. అలాగే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్‌ను ఒకసారి చూస్తే 25 సార్లు జోనల్ రెగ్యులేషన్స్ మార్చారు. ఎందుకు మార్చారని నేను అడుగుతున్నాను. మీకు ధైర్యం వుంటే ఈ జోనల్ రెగ్యులేషన్స్ అన్నీ ప్రజల ముందు పెట్టండి, రీజన్ చెప్పండి, అప్పుడే ప్రజలకు అర్థమవుతుంది. ఆ విధంగా మీరు మార్చారు.

ఉ.10.30

అదే మాదిరిగా ఇక చెప్పవలసిన పని లేదు ఔటర్ రింగు రోడ్డు గురించి. ఎన్ని వంకర, టింకర్లు అధ్యక్షా. అది రింగ్ రోడ్డేనా. మీరు సిబిఐ ఎంక్వయిరీ వేశారు. మీకు ఒక నమ్మకం వుంది. సిబిఐ ఎంక్వయిరీ అంటే ఇది క్రైం బ్రాంచ్ కాదు. కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ అయిపోయింది. అందుకనే మీరు ఏది మాట్లాడినా సిబిఐ కి రెఫర్ చేస్తామని అంటారు. సిబిఐ అయితే సేఫ్‌గా కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టండి. సుబ్బరంగా కోల్డ్ స్టోరేజ్‌లో పడేశారు. కనీసం దాని వల్ల ఏమీ ఎంక్వయిరీ లేదని నేను అడుగుతున్నాను. ఇన్నేళ్లయింది,

కనీసం వాళ్లకు కళ్లు కనబడడం లేదా? మొత్తం డాక్యుమెంట్స్ అన్నీ కూడా మేము ప్రొడ్యూస్ చేశాము. పేపర్లో ఇచ్చాము. ఎవరెవరు, ఏ విధంగా మంజూరు చేశారో టోటల్ డాక్యుమెంట్స్ ఇస్తే, ఇంత వరకూ ఎంక్వయిరీ చేసే శక్తి ఈ సిబిఐ కి లేదంటే ఏమి చెప్పాలని నేను అడుగుతున్నాను. క్యాష్ అండ్ క్యారీ, హైదరాబాద్ అధ్యక్షా. ట్రక్‌నర్ల కోసం నేను ఆ రోజు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హుడా ఇచ్చిన ఆ భూమిని ఏ విధంగా అయినా కాపాడాలని చెప్పి ఆ భూమిని ట్రక్‌నర్‌లో పెడితే మీరు వస్తూనే బ్రహ్మాండంగా దొరికిందని క్యాష్ అండ్ క్యారీ సంస్థకు ఇచ్చారు. వాళ్లు చేసింది ఏమిటి? క్యాష్ అండ్ క్యారీ కంపెనీకి మీరు ఎందుకు ఇచ్చారని అడుగుతున్నాను. టెక్స్‌టైల్ పార్కు కోసం ఉప్పల్‌లో 35 ఎకరాలు ఇచ్చారు. టెక్స్‌టైల్ పార్కు ఎక్కడ కావాలి? గ్రామాలలో పెడతారు తప్ప ఇక్కడ కావాలని పెట్టి, కొన్ని కోట్ల రూపాయల విలువ చేసే భూమిని వాళ్లకు ఇస్తారా? పేదవాడు ఒక్క సెంటు భూమి అడిగితే వాళ్లను ఉప్పు పాతర పైన తొక్కేసే పరిస్థితి వస్తుంది. అందుకనే ఈ రియాక్షన్స్ వస్తున్నాయి. ముప్పాలగూడ కాందిశీకుల భూమి ఎంత వ్యాల్యూ అధ్యక్షా. 15 కోట్ల రూపాయలకు పక్కన ఇచ్చారు. అలాంటిది 300 ఎకరాలు ఇది. ఈ 300 ఎకరాలు చూస్తే నాలుగు వేల కోట్ల రూపాయలు చేసే ఆస్తి. ఆ రోజున మేము యాక్షన్ తీసుకున్నాము. మీరు వచ్చిన తరువాత 5,6 రోజులు పోరాడితే కోర్టుకు వేస్తామని అన్నారు. మీకు అధికారం లేదు అన్నారు. ఫైనల్‌గా ఎవరైతే ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారో ఆ ఆఫీసర్‌ను ప్రమోట్ చేసుకోవడం, కాపాడుకోవడం మీరు ఇవన్నీ చేసే పరిస్థితి వచ్చింది. ఈ రోజున ముఖ్యమంత్రి గారు ఆలోచించుకోవాలి. ఈ రోజు రాష్ట్రంలో చూస్తే మీరు చేసే పనుల వల్ల ప్రతి ఒక్కరికీ ధైర్యం వస్తుంది. ఈ ప్రభుత్వం అవినీతిపరులకు అండగా వుంటుందని, అక్రమాలు చేస్తే ఏ చర్యా తీసుకోలేదని ప్రతి ఒక్కరూ ఆలోచించి బరితెగించే పరిస్థితి వస్తుంది. ఇవి వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అదే విధంగా రంగారెడ్డి జిల్లా అమీనాపూర్‌లో 343 సర్వేలో 50 ఎకరాల భూమి స్వాతంత్ర్య సమరయోధుల పేరిట కబ్జా జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదు. అలాంటివి జరిగినప్పుడు ఇంకా ఎక్కువ చేసే పరిస్థితి వస్తుంది. అలాగే కొత్త పరిశ్రమ పేరుతో మీరు ఎక్కడికక్కడ ఫ్యాబ్ సిటీ పేరుతో 1200 ఎకరాలు పేదవాళ్ల ల్యాండ్ తీసుకున్నారు. ఆ అగర్వాల్ అనే వ్యక్తి అయితే ఏమి చేస్తున్నారో తెలిసే పరిస్థితి లేదు. మరలా వంద ఎకరాలు ఆయనకే ఇచ్చారు. వంద ఎకరాలు మీరు ఎందుకు ఇచ్చారని నేను అడుగుతున్నాను. ఆ చుట్టుప్రక్కల ఎన్నో సంవత్సరముల నుండి వ్యవసాయం చేసుకుంటున్న రైతుల భూములున్నాయి. వాటిని మీరు లాక్కొని ఈ రోజున అవన్నీ మీరు ప్రయివేటు వాళ్లకు ఇస్తే వాళ్లు ఏ విధంగా ఫీల్ అవుతారనేది మీరు ఆలోచించుకోవలసిన పరిస్థితి వుంది. అదే మాదిరిగా ఇకపోతే ఎలక్ట్రానిక్ సిటి. ఇదొక పెద్ద ఫార్స్. ఆ ఎలక్ట్రానిక్ సిటీ అయితే చాలా దారుణంగా, అక్కడ ఎలక్ట్రానిక్ సిటీ వస్తుందని చెప్పి, ఇది రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని ఆలూరు గ్రామం సమీపంలో వుంది. ఈ ఊరు చూస్తే ఎంతో దారుణంగా వుంది. అక్కడకు కొంతమంది మంత్రులు, వాళ్ల పుత్రరత్నాలు వాళ్లంతా కలసి ఇక్కడ ఎలక్ట్రానిక్ సిటీ వస్తుంది కాబట్టి ల్యాండ్ వ్యాల్యూ పెరుగుతుందని హెలికాప్టర్స్ వేసుకొని తిరిగి మొత్తం ల్యాండ్ వ్యాల్యూ పెంచి, నలభై లక్షల చొప్పున అమ్మేసుకున్నారు. వీళ్ల భూముల కోసమని రేట్లు వచ్చాయి. వీళ్లకు మాత్రం కోట్ల రూపాయలు వచ్చాయి. అక్కడ ఎలక్ట్రానిక్ సిటీ రాలేదు. రైతులు మాత్రం ఆందోళన పడే, చాలా బాధపడే పరిస్థితి వస్తుంది. ఇలాంటి అవకతవకలన్నీ ఎన్ని చేశారంటే అన్ని చేసే పరిస్థితికి వచ్చారు. అక్కడ డాక్యుమెంటరీ ఎవిడెన్స్ వుండే పరిస్థితి వచ్చింది. ఇంకొక ప్రక్కన నాదర్‌గుల్ గ్రామం. నాదర్‌గుల్ గ్రామం ఇదొక మాయ. అక్కడయితే ఎన్నో సంవత్సరములుగా 50 నుండి వాళ్ల అనుభవంలో ఈ భూమి వుంది. 50 నుంచి వాళ్లు ఈ భూమి చేసుకుంటే అక్కడ వున్న రాళ్లు కొట్టి, మొత్తం అనుభవించుకొనే పరిస్థితికి వచ్చారు. 664, 721 సర్వే నెంబర్లలోని 392 ఎకరాల ఈ భూమిని రాత్రికి రాత్రే కొంతమంది రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. ఆ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులందరూ ముఖ్యమంత్రి గారికి బాగా తెలుసు. ఆ విధంగా వీళ్లు రిజిస్ట్రేషన్ చేసుకొని, ఒకే ఇంటి నెంబరు

ఇచ్చి ఈ భూములన్నీ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మేము అక్కడకు వెళ్లాము. వాళ్లు వాస్తవాలు చెప్పారు. ఆ వాస్తవాలు చెప్పిన తరువాత కూడా ఈ ప్రభుత్వం ఎంత బాగా పనిచేస్తుందో చూస్తే, అదే ఊరిని తాకట్టు పెట్టి విదేశీ బ్యాంకులలో 800 కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకున్నారు. వాళ్ల పైన ఏమీ చర్య తీసుకోలేదంటే మీకు, వాళ్లకు వుండే యాక్సెస్ చాలా స్పష్టంగా అర్థమవుతుంది. అందుకనే ఈ ధైర్యంతోనే పేదవాళ్ల భూములను లూటీ చేసే పరిస్థితికి వచ్చారు. ఉన్న పళంగా వాళ్లను బయటకు పంపించారు. మేము పోయినప్పుడు చెప్పారు. సాక్షాత్తూ మేము కూడా చూశాము అక్కడ. ముఖ్యమంత్రి గారి జిల్లా నుండి కొంతమంది మనుషులను అక్కడ పెట్టారు. అక్కడ చూడడానికి మేము పోయాము. వాళ్లు పారిపోయే పరిస్థితికి వచ్చారు. కుక్కలు పెట్టుకున్నారు. చుట్టూరా ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ వేశారు. గుర్రాలు పెట్టుకొని వాళ్లు ఎంత దారుణంగా కొట్టే పరిస్థితి వచ్చింది. పోలీస్ స్టేషనుకు పోతే దిక్కు లేదు. ఒక పక్క రౌడీలు, పోలీసులు కొల్యూడ్ కావడం, ఇద్దరూ కలసి పేదవారి జీవితాలతో ఆడుకొనే పరిస్థితి వచ్చింది. దాని పర్యవసానం నాదర్‌గుల్ గ్రామం. ఇంత దారుణం జరిగితే నాదర్‌గుల్ గ్రామంలో, వేల కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ఎందుకు మీరు పేదవాళ్లకు ఇప్పించలేదని అడుగుతున్నాను. మేము మీకు అండగా వుంటామని, మీరు తిరుగుబాటు చేయండని, అవసరమయితే జైలుకు పోవడానికి సిద్ధముగా వుండండని ఆ రోజున మేము అక్కడి వారికి చెప్పాము. మీరు జైలుకు పోకపోతే ఈ ప్రభుత్వం మీమాట వినే పరిస్థితి లేదు. ఈ భూమిని లాగేసుకుంటారు, జీవితాంతం బాధపడతారు కాబట్టి ఏలాంటి త్యాగాలకైనా సిద్ధంగా వుండమని మేము పిలిపించాము. ఈ రోజున మిమ్ములను మేము పిలిపించాము. ఇప్పటికైనా సరే మీరు ఆ భూమిని వాళ్లకు ఇచ్చారా అని అడుగుతున్నాను. వీళ్లకు ఆనందముగా వుంటుంది అధ్యక్షా. పేదవాళ్ల జీవితాలు మాత్రం, వాళ్ల బ్రతుకులు మాత్రం కారుచీకట్లలో వున్నాయి. వారు బాధ పడుతున్నారు. వీళ్లకు ఏ మాత్రం కూడా నేను చెప్పినవి చెవికి ఎక్కే పరిస్థితి లేదు, బాధ లేదు కాని వీళ్లందరూ ఆనందపడే పరిస్థితి వస్తుంది. అదే విధంగా అమీనాపూర్‌లో ప్లాట్లు అమ్మారు. మెదక్ జిల్లా రామచంద్రాపురం మండలంలోని అమీన్‌పురా గ్రామంలో 15 ఎకరాల చెరువు భూములు, 16 ఎకరాలు ప్లాట్స్‌ని కర్నూలు నుండి వచ్చిన ఎంఎల్ఏ కి మొత్తం ప్లాట్స్ ఇచ్చివేశారు. నేను ఇక్కడ కావాలని పేర్లను డెలిబరేట్‌గా చెప్పడం లేదు. నా దగ్గర డీటైల్స్ అన్నీ వున్నాయి. వాళ్ల భూమి దగ్గరకు వెళ్లేందుకు ఎంట్రన్స్ లేదు. వాళ్లను కొట్టి బయటకు పంపించి, వాళ్ల భూములు కూడా వీళ్లు ఆక్యుపై చేసుకొనే పరిస్థితి వచ్చింది. ఈ రోజున ఇంత దారుణం జరుగుతూ వుంటే ముఖ్యమంత్రి గారు యాక్షన్ తీసుకొనే పరిస్థితి లేదు. చీఫ్ విప్ ఎట్లా ప్రవర్తించారో మీరే చూశారు. ఏ విధంగా జరిగింది వాళ్లు ఒప్పుకోని పరిస్థితి వచ్చింది. అనకాపల్లి అయితే, అక్కడ ఎండోమెంట్ భూమి వుంది. ఆ భూమిని అక్కడ వుండే మంత్రులు వాళ్లంతా ఆక్యుపై చేసుకొనే పరిస్థితి వచ్చింది. ఇది వందకోట్ల రూపాయల విలువ చేసే భూమి. ఎందుకు ఈ రియాక్షన్ వచ్చిందో మనం ఆలోచించుకోవలసిన అవసరముంది. జనగాంలో అయితే ప్రభుత్వ భూమిని చాలా తక్కువ రేటుతో అమ్మేసుకున్న పరిస్థితి వచ్చింది. ఈ రోజు తిరుపతి ...

( కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

నేను ఎవరి పేర్లూ చదవలేదు. వాళ్లను చెప్పుకోమను, నాకు ఏమీ బాధ లేదు. నేను ఎవరి పేర్లూ చెప్పడం లేదు. I am not mentioning any name. తిరుపతిలో అయితే, ప్రభుత్వ భూమిని, సెటిల్‌మెంట్ భూమిని కాపాడాలి. మీరు ఒకసారి చూస్తే తెలుగుదేశం గాని, ముందు వున్న ప్రభుత్వాలు గాని భూములను కాపాడారు కాబట్టి మీ ఇష్టప్రకారం అన్యాక్రాంతం చేసే పరిస్థితి వచ్చింది.

ఉ.10-40

ఈ రోజు వారు ఒక్క ఎకరా ప్రభుత్వ భూమి కూడా కనపడకూడదని ధ్యేయంగా పెట్టుకున్నారు. ఎక్కడ వివాదమున్నా దానిని కోర్టు బయట సెటిల్‌మెంట్లు, పంచాయితీలు చేసి ఆ భూములు లాగేయాలని చూస్తున్నారు. తిరుపతి పట్టణంలో ఇటువంటి సంఘటనలు జరిగినాయి. తిరుపతి పట్టణంలో రెండు వేల మందికి మా ప్రభుత్వం ఇంటి స్థలాలకోసం పట్టాలు ఇస్తే వాటిని రద్దుచేశారు. సెటిల్‌మెంట్ పట్టాలు మీరు చేసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న భూముల్ని సెటిల్‌మెంట్ పట్టాలు చేసుకొని శాసనసభ్యులు గానీ, అర్బన్ డెవలప్‌మెంట్ వారు కాని స్వాధీనం చేసుకొనే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణమైన పరిస్థితులున్నాయో మీరు ఒకసారి ఆలోచించుకోవాలి. అదే మాదిరిగా 1500 కోట్ల రూపాయల భూములను మొత్తం మీద అన్యాక్రాంతం చేసే పరిస్థితి వచ్చింది. తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయభ్రాంతులయ్యే పరిస్థితి వచ్చింది. పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత

(బెల్)

అధ్యక్షా, ఒక గంట సమయమివ్వండి. వీలుకాకపోతే కనీసం ఇరవై నిమిషాల సమయమివ్వండి. విజయనగరంలో కాళీమాత దేవాలయ భూమిని కూడా ఒక మంత్రి ఆక్రమించిన పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వాన్ని నేను నేరుగా అడుగుతున్నాను. అసైన్‌మెంట్ ఎందుకిచ్చారని అడుగుతున్నాను. అసైన్‌మెంట్ భూములు పేదలకిచ్చిన భూములు. కానీ ఆ భూములను డబ్బులున్నవారు లాక్కోగూడదని అసైన్‌మెంట్ భూములిచ్చాం. కానీ ఇప్పుడు ఏమి జరుగుతున్నది? అలా అసైన్డ్ భూములను మీరు లాక్కుంటున్నారు. పేదవారి భూమిని ఇతరులకిచ్చి ఉన్న పక్షంలో వారి నుంచి తీసుకొని మరలా పేదవారికి ఇవ్వండి. వారి మీద మీకేమైనా అనుమానం ఉంటే వారికి రెగ్యులర్ పట్టా ఇవ్వండి. వారు అమ్ముకుంటామంటే వారిని అమ్ముకోనివ్వండి. పేదవారు ఒక ఎకరా భూమి అమ్మి పది లక్షల రూపాయలు వచ్చినచో మీరు ఓర్చుకోలేరా అని అడుగుతున్నాను.

(శ్రీ వై.కిష్టారెడ్డి నుంచి అంతరాయం)

పేదవారి భూముల్ని మీరు లాగేసుకొని ప్రభుత్వ భూములను పెద్ద పెద్దవారికి అప్పగిస్తున్నారు. అందుకే మీరు చట్టానికి సవరణ తీసుకొచ్చారు. మీరు తీసుకొచ్చిన ఆ అమెండ్‌మెంట్ ఎంత దారుణంగా ఉందంటే పేదవారి భూముల్ని మీరు తీసుకొని పెద్దవారికి ఇవ్వడం జరుగుతున్నది. అదే మాదిరిగా పేదవారి భూముల్ని మీరు తీసుకోవడమే కాకుండా పెద్దవారి స్వాధీనంలో ఉన్న పేదల భూములను నామినల్‌గా రేటు నిర్ణయించి వారికే పట్టాలిస్తున్నారు. పేదవారి భూములు పేదవారికి మాత్రమే ఇవ్వాలి తప్ప పెద్దవారికి కేటాయించరాదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఆ విషయాన్ని మీరు గుర్తించాలి. ఈ విషయంపైన హైకోర్టు జడ్జిమెంట్ ఇస్తే ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ విషయంలొ మీరెందుకు సవరణ తీసుకవచ్చారో మాకు తెలుసు. ముఖ్యమంత్రిగారి ఆధీనంలో అసైన్డ్ భూములున్నాయి కాబట్టి వాటిని కాపాడేందుకు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో సవరణ తీసుకొచ్చారు. ప్రధానంగా ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడానికి అక్రమంగా స్వాధీనం చేసుకున్న భూములను రెగ్యులరైజ్ చేసుకున్నారు తప్ప ఇంకొకటి కాదు. పేదవారి భూములు వారికే చెందాలి. రాజధాని శివార్లలో ఉన్న మెదక్ జిల్లా పటాన్‌చెరు మండలంలోని అమీన్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిని స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు చెప్పి ఒక శాసనసభ్యుడు నలభై ఎకరాలు ఆక్రమించారు. ముఖ్యమంత్రిగారి వ్యవహారం

ఎలా ఉందంటే నేను కంఫర్టబుల్‌గా చేసుకుంటున్నాను, మీరు కూడా చేసుకోండనే పద్ధతిలో తనకు ఏ బాధా లేదు అన్నట్లుగా వారికి అనుమతిచ్చినట్లుగా కనిపిస్తుంది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అలాగే గురుకుల్ ట్రస్టుకు చెందిన సుమారు 650 ఎకరాల భూమిని కొంతమంది ఆక్రమించారు. అందరికీ ఒక రూలు, ముఖ్యమంత్రికి, ఆయన కుటుంబ సభ్యులకు ఒక రూలా అని అడుగుతున్నాను. చట్టం అందరికీ సమానమే. మనకు ఒక చట్టం, ఇతరులకు ఒక చట్టమంటే సమస్యలు వస్తాయి. ముఖ్యమంత్రిగారి సోదరుడు పార్లమెంటు సభ్యునిగా ఉండి గురుకుల్ ట్రస్టుకు చెందిన భూమిని ఆక్రమించి అక్రమంగా ఇల్లు కట్టుకుంటే, మీరు ఆ ఇంటిని ముట్టరు కానీ పక్కనున్న ఇండ్లు మాత్రం కూలుస్తామని కూల్చుతున్నారు. మీకు అసలు నైతిక హక్కు ఉందా అని అడుగుతున్నాను. అక్కడ ఇళ్లు నిర్మించుకున్న పేదల ఇళ్లు కూల్చి, మీ సోదరుని ఇల్లు కూల్చకపోతే ఎట్లా అని అడుగుతున్నాను. ఆ ప్రాంతంలోనివారు వేస్తున్న ప్రశ్నలను ఒకసారి మీరు ఆలోచించుకోవాలి. పేదవారి ఇళ్లు కూల్చి, మీ సోదరుని ఇల్లు కూల్చకపోతే ఎలా? ముందు ముఖ్యమంత్రి సంబంధీకుల ఇల్లు కూల్చి తరువాత మా ఇండ్లకు రండి, లేకపోతే ఈ పక్కకు రానీయమని తరిమికొట్టే పరిస్థితి వచ్చిందంటే వారి గుండె మంట ఎలా ఉందో అర్థం చేసుకోండి. అధ్యక్షా, ఫ్యాబ్ సిటీ గురించి ఇంతకు ముందే చెప్పాను. కొత్తగా ఇది స్టార్ట్ చేశారు.

హైదరాబాదుకు త్రాగు నీరందించే జలాశయాల చుట్టూ పది కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి నిర్మాణాలు చేయడానికి వీలులేదు. ఆ విషయాన్ని సుప్రీంకోర్టు కూడా ధృవీకరించింది. వీరి సంబంధీకులు నిషేధించిన పరిధిలోని భూములను తక్కువ ధరకు కొని ఆ భూముల రేట్లు పెంచుకోవడానికి కొత్త నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ నోటిఫికేషన్ ప్రకారం జలాశయాలకు పది కిలోమీటర్ల పరిధిలోపు ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతిస్తున్నారు. దీనిలో కొన్ని వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది.

ఇక ప్రత్యేక ఆర్థిక మండళ్ల గురించి చెబుతాను. మీ పార్టీ నాయకులు శ్రీమతి సోనియా గాంధీగారు, ప్రధాని మన్మోహన్‌సింగ్‌గారు ఏమి చెప్పారు? మీరేమి చేస్తున్నారు? ఈరోజు దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా రాష్ట్రానికి 65 ప్రత్యేక ఆర్థిక మండళ్లు మంజూరు చేశారు. ఇందులో ఒకటిన్నర లక్షల ఎకరాల భూమి వీటికి కేటాయిస్తున్నారు. ఇప్పుడు హైదరాబాదు నగరానికి చుట్టుపక్కల ప్రత్యేక ఆర్థిక మండళ్లు ఇచ్చారు. అది కూడా రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఇచ్చారు. బ్రహ్మణి సంస్థకు 250 ఎకరాలు, ఇందూ ప్రాజెక్టుకు 200 ఎకరాలు, ఇలా వందల, వందల ఎకరాలు కేటాయించారు. ఇంకొక పక్క చూస్తే ఇంత భూమి ఇచ్చి ప్రత్యేక ఆర్థిక మండళ్లు పెట్టిస్తున్నారు. ప్రభుత్వం ఇన్ని ప్రత్యేక ఆర్థిక మండళ్లు ఎందుకు క్రియేట్ చేయాలి. ఆర్థిక మండళ్లు ఏర్పాటుచేసిన ప్రాంతంలో ఎకరా లక్ష రూపాయలు ఉంటే కొద్ది రోజుల్లో నాలుగు లక్షలు, 5 లక్షలు, ఇరవై లక్షలు, యాభై లక్షలు ఆ తరువాత కోటి రూపాయలవుతుంది. ఆ పక్కనున్న భూమి మాత్రం ఎకరా కోటి రూపాయలకు అమ్ముకొనే పరిస్థితి ఉంది. కానీ ఆర్థిక మండళ్లకు ప్రభుత్వం ఎకరా రెండు లక్షల రూపాయలకు మాత్రమే ఎందుకు కేటాయిస్తున్నారు.

ఇక ఔటర్ రింగ్ రోడ్డు విషయానికొస్తే దాని ద్వారా భూములు కోల్పోతున్నవారు తాము భూముల్ని కోల్పోతున్నామని కావున ప్రభుత్వ పోరంబోకు భూమిని ఇవ్వమని కోరితే ప్రభుత్వం భూమిని కేటాయించకపోవడం శోచనీయం. ఔటర్ రింగ్ రోడ్డులో భూమిని కోల్పోయిన ఎకరా, రెండెకరాలు ఉన్న చిన్న,

సన్నకారు రైతు ఆ ఊరిలో ఇంటి స్థలం కూడా కొనుక్కునే పరిస్థితి లేదు. ఇటువంటి సంఘటనలు చూసినపుడు ప్రభుత్వం ఇంత దారుణంగా చేస్తుందా అని తెలుస్తుంది. వీటన్నింటి వల్లన ప్రజలలో విపరీతంగా రియాక్షన్ వచ్చింది.

ఇక మంత్రుల విషయానికొస్తే మంత్రులు చాలా సోషలిస్టిక్ మంత్రులు. ఒక మంత్రి అయితే తన డ్రైవర్, సేవకుడు, మేనేజర్, ఈ ముగ్గురికోసం 1625 ఎకరాలు లీజుకు తీసుకొని సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టిస్తున్నారు. ఎంత కమ్యూనిజం? మావో గానీ, కార్ల్ మార్క్స్ గానీ బతికి ఉంటే వీరిని చూసి బ్రహ్మాండంగా ప్రజలకు సేవలు చేస్తున్నారని అభినందించేవారు. మంత్రులు ఇటువంటి కార్యక్రమాలు చేస్తుంటే పేదవారు చూస్తూ గమ్మునుంటారా అని అడుగుతున్నాను. ఈరోజు రాష్ట్రంలో ఎన్ని కంపెనీలకు భూములిచ్చారు? హైదరాబాదు చుటుపక్కల ఐటీ సంస్థలకు భూములు విచ్చలవిడిగా కేటాయించారు. నేను కూడా అధికారంలో ఉన్నప్పుడు ఐటీ సంస్థలకు భూములు కేటాయించాను గానీ ఈ విధంగా కాదు. మైక్రోసాఫ్ట్‌కు 25 ఎకరాలు, ఇన్ఫోసిస్‌కు 25 ఎకరాలు ఇచ్చి కనీసం 25 వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని నిబంధనలు పెట్టాం. మేం చాలా పారదర్శకంగా కేటాయింపులు చేశాం. ఇన్ని ఉద్యోగాలు కల్పిస్తే ఇంత భూమి ఇస్తాం అని చెప్పాం. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఇన్ఫోసిస్‌కు 500 ఎకరాలు కేటాయించారు. అక్కడ ఎకరం ధర రెండు, మూడు కోట్ల రూపాయలు ఉంది. కానీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వచ్చిన తరువాత ఎకరం ధర 6,7 కోట్ల రూపాయలకు చేరింది. మేం ఐటీ కంపెనీలకు ఇచ్చినప్పుడు భూముల విలువ బాగా తక్కువ ఉన్నప్పుడే మేం 25, 30 ఎకరాలు కేటాయించి భూముల విలువ పెరిగేట్లుగా చూశాం. కానీ ఇప్పుడు కోట్లాది రూపాయల విలువ చేసే భూమిని బడా కంపెనీలకు ఇచ్చి పేదవారికి అన్యాయం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హైదరాబాదు చుట్టుపక్కల ఏ ఏ సంస్థలకు, వ్యక్తులకు భూములిచ్చారో చెప్పండి.
ఉ.10.50

ఎవరెవరికి ఇంటి జాగాలు ఇచ్చారో చెప్పమంటున్నాను. ప్రయివేట్ వ్యక్తులకు వందల వేల కోట్ల రూపాయల విలువ చేసే భూముల్ని మీరు అప్పజెప్పారు. ఐ.టి.లో స్పెషల్ ఎకనామిక్ జోన్లు పెట్టారు. కాని అక్కడ ఐ.టి. పరిశ్రమలు పెట్టడం లేదు. ఈ ఎస్.ఇ.జెడ్‌లన్నీ కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారంగా తయారయిపోతున్నది. అవినీతి కూపాలుగా తయారయిపోతున్నాయి. మీకు డబ్బులు వస్తున్నాయి. రైతులు మాత్రం దగా పడుతున్నారు. చాలా దారుణాలు జరుగుతున్నాయని కూడా మీకు తెలియచేసుకుంటున్నాను. ఇదే అసెంబ్లీలో ఎమ్.ఎల్.ఏ.లు అందరూ అడిగారు హైదరాబాద్ కలెక్టరేట్ ఆఫీసు కొరకు గాంధీ ఆసుపత్రి స్థలం ఇవ్వమని. కాని వీళ్లకు మనసు రాలేదు. కమర్షియల్ కాంప్లెక్‌కు అమ్ముకున్నారు....

(కాంగ్రెస్ పక్షం నుండి అంతరాయం)

ఎస్......సెంట్రల్ జైల్ స్థలంలోని 30 ఎకరాల స్థలంలో రూ.100 కోట్లు ఖర్చు పెట్టి బ్రహ్మాండంగా గాంధీ ఆసుపత్రిని కట్టిన ఘనత మాదే. ఆ రోజున పబ్లిక్ పర్పస్ కోసం స్థలం ఇచ్చాము. దానికి కట్టిన తర్వాతే మిగిలిన భూమిని పేద వాళ్లకు ఇవ్వాలని ఆలోచించాము. కాని మీరు ఆ పేద వాళ్లకు ఇవ్వకుండా ఇతరులకు అమ్ముకోవడం కరెక్టు కాదని కూడా మీకు తెలియచేసుకుంటున్నాను.

ఇంకొక ప్రక్క శంకర్‌పల్లిలో జెన్‌కో సంస్థకు 200 ఎకరాలు ఇవ్వాలని ఆనాడు మేము నిర్ణయం తీసుకుంటే, దాన్ని కూడా మీరు ఈనాడు అమ్ముకోవాలని చూస్తున్నారు. అంటే ఎక్కడ ల్యాండ్ కనిపిస్తుందో

అక్కడకు వెళ్లిపోతున్నారు. ఎంత దారుణం అంటే అధ్యక్షా, దేశంలోనే one of the best training centres in the country పోలీసులకు మంచి ట్రైనింగ్ ఇచ్చే అప్పా సెంటర్‌కు చెందిన స్థలాన్ని కూడా అమ్ముకోవాలని ప్రయత్నించారు. ....

(షేమ్ షేమ్ అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అన్నారు)

అదే విధంగా ఇంకొక ప్రక్కన చూస్తే, వ్యవసాయం గురించి మీరు ఎప్పుడూ మాట్లాడుతారు. వ్యవసాయం కోసం మాట్లాడే మీరు అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన ల్యాండ్స్‌ను కూడా అమ్ముకోవాలని చూస్తే, అక్కడి విద్యార్థులు, అధ్యాపకులు, వాళ్లకు మేము సహకరిసే మీరు తోక ముడిచారు. ఆ విధంగా మీకు ఎక్కడా చిత్తశుద్ధి కనపడటం లేదు. ఆ విధంగా ముఖ్యమంత్రిగా మీరు ఆలోచించుకోవాలి. మీరే కాదు, మీ ఎమ్.ఎల్.ఏ.లు, మీ మంత్రులు పెద్ద ఎత్తున ల్యాండ్ స్కాండిల్స్‌లో ఇన్‌వాల్వ్ అయ్యారు. ఒకరిద్దరు కాదు, చాలా మంది ఇన్‌వాల్వ్ అయ్యారు.......

(పాలకపక్షం నుండి తీవ్ర అంతరాయం)

ఈరోజున దీన్ని అంత ఈజీగా వదిలిపెట్టే సమస్యే లేదు. రాబోయే రోజుల్లో మీరు చూస్తే ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తాము. మీ వాళ్లను వదిలిపెట్టే సమస్య అంత ఈజీగా రాదని మీకు తెలియచేసుకుంటున్నాను. ఎంత దారుణం అంటే అధ్యక్షా, ఈ ఇళ్లు కట్టే దాంట్లో, " ప్లీజ్ ఈసారికి వదిలివేయండి, ఇందిరమ్మ పథకంలో తప్పు చేసింది మనం శిక్ష అధికారులకా " కర్నూలు డిడిఆర్‌సి మీటింగ్‌లో కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏ.ల వేడుకోలు. అంటే మీరు ఎన్ని తప్పులు చేశారో దీన్ని బట్టే అర్థమవుతోంది. నేను అందుకే అడుగుతున్నాను. ఇప్పటికైనా మీరు మారండి. ప్రజల ఆవేదనను అర్థం చేసుకోండి. పేద వాళ్ల ఆవేదనను అర్థం చేసుకోండి. వాళ్లకు ఇంటి జాగాలు ఇద్దాము. సిపిఐ, సిపిఎంలు ఈరోజున ఆందోళన చేస్తున్నారు. వారికి మేము కూడా సంఘీభావం తెలియచేశాము. మేము కూడా వాళ్లతో కలిసి పని చేస్తామంటున్నాము. మీరు కూడా రండి. అందరం కలిసి పని చేద్దాము. ఎక్కడ ఎవరు ఆపుకున్నా ఆ భూముల్ని తీసి, పేద వాళ్లకు పంపిణీ చేద్దామని మీకు తెలియచేసుకుంటున్నాము.

అందుకే ఈ సందర్భంగా నేను కొన్ని నిర్దిష్టమైన డిమాండ్స్ మీ ముందు పెడుతున్నాను.

పోయిన ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలన్నింటిని యాజ్ ఇట్ ఈజ్‌గా మీరు ఇవ్వాలి. వాటిని క్యాన్సిల్ చేయకుండా అవసరమయితే మీరు వెరిఫై చేయండి. పేదలకు పట్టాలు ఇవ్వాలని మిమ్మల్ని కోరుతున్నాను.

అసైన్డ్ భూములున్నాయి. నేను ఒకటే మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాను. అసైన్డ్ భూములన్నీ పేద వాళ్లకే చెందాలి. అవసరమయితే రెగ్యులర్ పట్టాలు ఇద్దాము. వేరే వాళ్లకు ఎవరికైనా ఇస్తే వాళ్ల నుండి తీసుకుని మళ్లీ పేద వాళ్లకే ఇవ్వండి. ఆ విధంగా రెగ్యులరైజ్ చేద్దాం. ఆ విధంగా ఆ భూమిని పేద వాళ్లు అమ్ముకుంటే వాళ్ల జీవితాలు బాగుపడతాయి. ఇన్ని సంవత్సరాల పాటు ఆ భూమిని నమ్ముకున్నారు. అలాంటి వాళ్లను దగా చేయవద్దండీ. మోసం చేయవద్దండీ. ఒకవేళ ప్రజా అవసరాల కొరకు అవసరమయితే, ఆ భూమికి మార్కెట్ రేటు ఇచ్చి తీసుకొందాము తప్పా, వాళ్ల వద్ద నుండి లాగేసుకోవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇంటి జాగా ఇవ్వాలి. ఇళ్లు కట్టి ఇవ్వాలి. దీన్ని మనం చూస్తే ఒక entitlement కింద వీళ్లందరికీ ఇవ్వవలసిన అవసరం ఉంది. మధ్య తరగతి వాళ్లు ఈరోజున ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి ఉంది. స్వంత ఇల్లు ఒక కల మాదిరిగా మారిపోయే పరిస్థితి వచ్చింది. అందుకే నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను--మధ్య తరగతి ప్రజలకు ఇంటి జాగాలు ఇవ్వాలి. పేద వాళ్లకు ఇంటి జాగాలు ఇవ్వాలి, ఇళ్లు కట్టి ఇవ్వాలి. ఇళ్లు లేని కుంటుంబాలు రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయో అన్ని కుటుంబాలకు ఇళ్లు ఇచ్చే విధంగా మనం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. దానికి కూడా ప్రభుత్వం ముందుకు రావాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఇవన్నీ అమలు చేయాలంటే సర్వాధికారాలు కల్గిన ఒక స్వతంత్ర భూసంస్కరణల కమీషన్‌ను ఏర్పాటు చేయండి. ఇంటిపెండెంటు అథారిటీని పెట్టి ఈ కార్యక్రమాల్ని సూపర్‌వైజ్ చేయమని చెప్పవలసిన అవసరం ఉంది. కోనేరు రంగారావు గారు ఇచ్చిన రికమండేషన్స్‌ను మీరు యాక్సెప్ట్ చేయండి. యాక్సెప్ట్ చేసి వాటన్నింటిని అమలు చేయమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వ స్థలాలు కాని, ప్రయివేటు స్థలాలు కాని, ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన స్థలాల్లో కాని ఎక్కడెక్కడ గుడిసెలు వేసుకున్నారో వాటన్నింటిని రెగ్యులరైజ్ చేయండి. గతంలో నేను సి.ఎం.గా ఉన్నప్పుడు విశాఖపట్టణంలో గుడిసెలు వేసుకున్నారు. వాళ్లందరికీ పట్టాలు ఇచ్చాము. మీరు కూడా అది చేయండి. ఎవరయితే ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్నారో వారందరికీ మీరు పర్మిషన్ ఇచ్చి, రెగ్యులరైజ్ చేయండి. ఇళ్లు లేని వారికి ఆ విధంగా ఇంటి జాగా ఇద్దాము. అది ఇచ్చిన తర్వాతే మిగిలిన భూమిని ఇతరులకు అమ్మాలి. ఈరోజున రేట్లు పెరిగిపోయాయి కాబట్టి తిరిగి లాక్కొందామని చెప్పి, పేద వాళ్ల గుండె కోత కోయడం కరెక్టు కాదు. అది కూడా ఆలోచించుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

భూ ఉద్యమంలో పేద వాళ్ల భూముల్ని ఏవయితే ఐడెంటిఫై చేశారో ఆ భూములన్నింటికి పట్టాలు ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాను. చాలా మంది దరఖాస్తులు పెట్టుకున్నారు వాటిని ఎగ్జామిన్ చేయండి. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని, దాని ప్రకారం మొత్తం అన్నీ కూడా డిస్పోజ్ చేయండి. వాళ్లకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అదే మాదిరిగా ఈ రోజు ఇందిరమ్మ పథకంలో అవకతవకలు జరిగాయి. వాటిని విచారించి యాక్షన్ తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అసైన్డ్ పట్టా భూములకు సంబంధించి కమిటీ సిఫార్సులకు వ్యతిరేకంగా ఉన్న సవరణలు ఉపసంహరించుకోవాలి. ఇదే అసెంబ్లీలో చెప్పడం జరిగింది. ఏవయితే పేద వాళ్లు భూములు తీసుకున్నారో ఉన్నాయో వాటిని రెగ్యులరైజ్ చేస్తామన్నారు. కాని దాని మీద హైకోర్టు స్టే ఇచ్చింది. మళ్లీ మీరు సుప్రీంకోర్టుకు పోయారు. అలా వెళ్లడం కరెక్టు కాదు. వెంటనే ఆ భూముల్ని తిరిగి పేద వాళ్లకు ఇచ్చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఈరోజు పేద వాళ్లు ఆందోళన చేస్తున్నారు. వారి మీద మీరు పెట్టిన కేసులు చూస్తే చాలా దారుణం. రాజద్రోహం కేసులు పెట్టారు. ముఖ్యమంత్రిగారు ఇంకా తాను రాజే అనుకుంటున్నాడేమో నాక అర్థం కావడం లేదు. నియంతలు పోయారు, రాజ్యాలు పోయాయి, సామ్రాజ్యాలు పోయాయి. ఈ రోజు ప్రజాస్వామ్యంలో ఉన్నాము. సిపిఐ జనరల్ సెక్రటరీ మీద రాజద్రోహం కేసు పెట్టారు. తొమ్మిది సంవత్సరాల పాటు నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. కాని ఇలాంటి చట్టం ఉందని కూడా నాకు తెలియనే తెలియదు. ముఖ్యమంత్రిగారికి ఎంత కక్ష ఉందో దీని బట్టి అర్థమవుతోంది. నేను అందుకే ముఖ్యమంత్రిని

అడుగుతున్నాను ఇలాంటి అవుట్ డేటెడ్ పద్ధతుల్లో ముందుకు పోవద్దని. ప్రభుత్వ భూముల్ని పేదలు అమ్ముకుంటున్నారని ముఖ్యమంత్రిగారు గేలి చేస్తున్నారు. అది కరెక్టు కాదు. అందుకే బేషరతుగా ఎవరయితే పేద వాళ్ల పైన కేసులు పెట్టారో వాటన్నింటిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

నేను ఈ హౌజ్ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు నుండి ప్రభుత్వం భూముల్ని అమ్ముకోవడం మానాలి. పేదలకు ఇళ్ల జాగాలు ఇవ్వాలి. పేద వాళ్లకు ఇచ్చిన తర్వాతే మిగిలిన స్థలాల్ని అమ్ముకోవాలని తెలియచేసుకుంటున్నాను. తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా చెపుతోంది -- ఈ ఉద్యమం ఇంతటితో ఆగదు. ఇంకా ఉధృతంగా ముందుకు తీసుకుని వెళతాము.

ఇంకా ఒకటి, రెండు విషయాలు చూస్తే, ముఖ్యమంత్రిగారు తనకు ఉన్న ల్యాండ్స్ అన్నీ ఇచ్చేశాను అంటారు. అసలు ఆయనకు ఎక్కడెక్కడ భూములు ఉన్నాయో ఆయనకే తెలియని పరిస్థితి ఉంది. ఆ భూములన్నింటిని పేద వాళ్లకు పంచి పెడితే బాగుంటుంది. ఇక మీదట భూమిని కబ్జా చేసుకోవడం మంచిది కాదు.

ఉ. 11 .00

చాలాసార్లు చర్చ జరిగింది కానీ చెప్పడంలేదు . ఇడుపుల పాయలో ఇంకా ఎక్కడెక్కడో భూములు ఉన్నాయి . సుమారు 4 వేల ఎకరాలు వారు వారి బంధువుల పేరుతో వచ్చింది . ఇవన్నీ ప్రజలలో చాలా ఆందోళన ఉంది . ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ దీనిపై నిర్దిష్టమైన విధానాన్ని ప్రభుత్వం ఎనౌన్స్ చేయాలని కోరుకుంటున్నాను . అన్నింటికంటే ముఖ్యమైన ఒక విషయం చెప్పాలి . ముఖ్యమంత్రిగారు ఉన్నారు ఆయనకు కూడా చెప్పాలి . ఈ హౌస్‌లో నాలుగయిదు రోజుల నుండి ఓబుళాపురం మైన్స్ గురించి చాలా చర్చ జరిగింది . ఓబుళాపురం మైన్స్‌కు సంబంధించి ప్రభుత్వ మిస్‌లీడ్ చేశారు . అది ఆలోచిస్తే ఈ ఓబుళాపురంలో ఇది కూడా భూములకు సంబంధించి విషయమే మాట్లాడుతున్నాను .

MR.SPEAKER: My earnest appeal to all of you is that the issue is on the lands. దీనిని జనరలైజ్ చేయకండి . If you are able to confine to the subject, it will facilitate the Government to reply on the subject itself. You please confine only to the specific clarifications.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ల్యాండ్స్ విషయమే మాట్లాడుతున్నాను వేరే విషయానికి పోలేదు . ఎసైన్‌మెంట్ ల్యాండ్స్ ఉన్నాయి . వన్ మినిట్ కన్‌క్లూడ్ చేస్తున్నాను . ఇదే హౌస్‌లో చర్చ జరిగినపుడు 25 . 98 హెక్టార్ల భూమి ఏదైతే ఆ కంపెనీ రామమోహన్ రెడ్డిగారికి ఇచ్చారు . టిడిపి హయాములో జరిగింది . అవకాశం వచ్చింది కాబట్టి చెబుతున్నాను 64 లో లీజుకు ఇచ్చారు . 84 లో రెన్యువల్ అయింది . 2004 లో రెన్యువల్ కావాలి కానీ 2002 లో కంపెని ట్రాన్స్‌ఫర్‌కు తెలుగుదేశం ఉన్నపుడు వచ్చింది . కంపెనీ ట్రాన్స్‌ఫర్ చేశారు . ఈ రోజు రెన్యువల్‌కు వచ్చింది, ఈ విషయాన్ని కావాలని డెలిబరేట్‌గా ప్రభుత్వం చెప్పలేదు . చాలా ముఖ్యమైన విషయం . మీద్వారా రికార్డుకు వెళ్లాలని తెలియజేస్తున్నాను .

MR.SPEAKER: I request you to please seek only specific clarifications. Don't deviate from the subject of lands.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : వినండి . రికార్డుకు వెళ్లనివ్వండి . ఇక్కడ ఎసైన్‌మెంట్ భూములు ఉన్నాయి . ఆ భూములు కూడా ఎవరైతే ఓబుళాపురం మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఆపుకున్నారు . ముఖ్యమంత్రిగారూ, నేను మిమ్ములను అడిగేది 2004 కు ఇది ఎక్స్‌పైర్ అయింది ఇంతవరకు రెన్యువల్ చేయలేదు . ఇది రు . 50 వేల కోట్ల విలువచేసే భూమి, ప్రజల ఆస్థి . ఖనిజ సంపద ఉంది . దీనిని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉంది .దీనిని ఆక్షన్ చేస్తే ఓపెన్ కాంపిటీషన్‌లో దీంటో టెండర్లు వేస్తే చాలా డబ్బులు వస్తాయి . టిడిపి ఛేంజ్ ఆఫ్ మైన్ చేశాము . కాన ఈ రోజు రెన్యువల్‌కు వచ్చింది . రెన్యువల్ చేయలేదని మంత్రిగారు చెప్పారు . నిన్న 19వ తేదీ మీకు వచ్చింది . అనంతపూర్ నుండి ఇక్కడకు పంపారు . మీరు ఆఘమేఘాల మీద బెంగుళూరు పంపబోతున్నారు, ఎంత బ్రహ్మాండంగా జరుగుతుందందటే బెంగుళూరు నుండి లెటరు వస్తే మరుసటిరోజు 18 న లెటరు వస్తే 19 న లెటరు రాస్తూ అన్ని కండిషన్స్ కంప్లై చేయాలని అన్నారు . మూడు నాలుగు రోజుల నుండి జరుగుతున్నది . కనీసం డిపార్ట్‌మెంట్‌లో ఇలాంటివి జరుగుతున్నాయని మీరు చెప్పలేదు . మీరు ఆలోచించండి మీరు అంత ఈజీగా తప్పించుకోవాలంటే మంచిది కాదు . నవ్వండి . మీకు నాన్ సీరియస్ . వేల కోట్లు విలువ చేసే ఆస్తులు భూమి ఉంది, జివో ఉంది మీ గవర్నమెంట్‌లొ పెండింగ్ ఉంది . దయచేసి ఆలోచించండి . దీనిని క్యాన్సిల్ చేయండి . రెన్యువల్ వద్దు . దీనిని ఓపెన్ కాంపిటీషన్‌లో గ్లోబల్ టెండర్స్‌కు పోతే రు . 40, 50 వేల కోట్లు వస్తుంది . ఈ 25 హెక్టార్ల విలువ రు . 50 వేల కోట్లు . దయచేసి మీరు ఆనందపడుతున్నారు . మీరు నవ్వుతుండవచ్చు గానీ దయచేసి నిర్దిష్టంగా ఈ అసెంబ్లీలో దానిని ఆపుతాము, రెన్యువల్‌కు ఇవ్వడంలేదు అని చెప్పాల్సిన బాధ్యత మీకు ఉంది . మీవాళ్లయితే వార్ పుట్టింగ్ బేసిస్‌లో ఫ్లయిట్‌లో ఇవన్నీ తీసుకుని పోవాలని అనుకుంటున్నారు .

MR.SPEAKER: This issue has already been debated thoroughly.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఇది భూమి విషయమే

MR.SPEAKER: If you want to discuss the other issues, we will fix-up some other time. Let us not club the other issues with this subject.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఇవ్వకుండా ఆపమనండి . ఇది ఆపమనండి . నేను చెప్పింది విని మీరు మాట్లాడండి .

MR.SPEAKER: Now the question is only about the mining lands. By clubbing this issue with other issues, let us not create any confusion. మీరు చెప్పింది ముఖ్యమైనదే . ల్యాండ్‌పైన చర్చకు, కోనేరు రంగారావుగారి నివేదికకు సంబంధించి వివరాలు ఇప్పుడు చర్చించాలి . దీనికి ఆల్‌రడీ డిస్కషన్ ఐపోయింది . ఈ అంశం పైన ఆల్‌పార్టీ డెలిగేషన్‌కు అంగీకరించారు . ఈ విధంగా సబ్జక్టు డీవియేట్ అయితే మెయిన్ ఇష్యూ కు సమాధానం సరిగా రావడం కష్టం అవుతుంది .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఆల్‌పార్టీ సంతకాలు పెట్టిన లెటరు మీకు ఇచ్చాను . మీరు ఒప్పుకున్నారు . మమ్ములను ఆల్‌పార్టీ డెలిగేషన్‌గా పంపుతామని అన్నారు . మాకు సంతోషం .

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి : ఏమిటి సార్ ఇది, అది క్లోజ్ అయింది .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : సార్, వీళ్లు భోంచేస్తుంటే మేము చూస్తూ వూరుకోవాలా . పిచ్చిపిచ్చిగా ఉంది . ఈ గవర్నమెంట్ ఒక్క సెకండ్ కూడా , మీరు చేసేపనులకు కంటిన్యూ కావడానికి నైతికంగా వీలులేదు .

MR.SPEAKER: I have a suggestion on that. Yesterday, during the course of the reply, the Hon'ble Chief Minister has already announced that the Government would be sending an All-Party Delegation to that spot. మీరు మైన్‌కు పోయి చూడండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అంతలోపల ఇచ్చేస్తారు . రికార్డుకు వెళ్లనివ్వండి . నేను రిక్వెస్ట్ చేసేది ..........

MR.SPEAKER: Please don't club all the issues here.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : రు. 5 వేల కోట్ల విలువచేసే భూమి . ఇల్లీగల్‌గా మైనింగ్ చేస్తున్నారు . ఇప్పటికీ జరుగుతోంది . మళ్లీ రెన్యువల్ ఎక్స్‌టెండ్ చేయబోతున్నారు . గవర్నమెంట్‌ను లేచి ఒక మాట చెప్పమనండి . లేకపోతే మీరు ఒక డైరెక్షన్ ఇచ్చి గవర్నమెంట్, మేము చూచే వరకు రెన్యువల్ చేయవద్దని చెప్పండి . హౌసా సార్ ఇది ? రెన్యువల్ ఎందుకు ఇస్తారు ?

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడుగారు , please confine to the subject. You please seek only specific clarifications.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఈ రోజే నేను రెండు మూడు డి మాండ్స్ చెప్పి కూర్చుంటాను . ఓబుళాపురం మైనింగ్‌కు సంబంధించి.......

MR.SPEAKER: As I told you already, the Government has committed to send All-Party Delegation to the spot. మీరు ఈ అంశం మాట్లాడాలంటే you please come in a different form. నేను మీకు అవకాశం ఇస్తాను . దయచేసి వినండి . ఇంకా ఎట్లా మాట్లాడుతారు ? భూముల విషయం అని మీరు మాట్లాడితే ఎక్కడో ప్రాజెక్టు కడుతున్నారు ల్యాండ్ ఎక్విజిషన్ భూసమస్య ఉందని ఇంకొకరు మాట్లాడుతారు . ఇంకొక విషయం ఇంకొకరు మాట్లాడుతారు . మెయిన్ ఇష్యూ కె . రంగారావు గారి కమిటీ . You have already taken more than one hour.

(అంతరాయం )

ఇంకా వేరే అంశాలు అంటే you please come in some other form. ఇంకొక అంశం మాట్లాడే సమస్య లేదు . How can you club the other issues here? You are putting too many questions and diverting the main issue.

(Interruptions)

When the subject is being diverted, how can you expect me to allow you to continue. Please conclude by confining to the specific clarifications.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఏదయితే నేను ఇప్పుడు చెప్పానో ఓబుళాపురం దగ్గర డికెటి పట్టాలు ఆపుతున్నారు . అది గవర్నమెంట్ టేకోవర్ చేయాలి . చేసి భూములు ఇవ్వాలి .
ఉ.11.10

వ్యవసాయానికి అనువుగా ఉంటే పేదవారికి ఇవ్వాలి. ఇది చాలా ఖరీదైన భూమి. దాని వల్ల ఆదాయం వస్తుంది. ఆ డబ్బులతో పేదవారి సంక్షేమానికి ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. 2004 నుండి ఇల్లీగల్‌గా మైనింగ్ చేస్తున్నారు. ఈ రోజు ప్రభుత్వ రెన్యువల్ చేయబోతున్నారు. ఆల్‌పార్టీ వాళ్లు వెళ్లి వచ్చే వరకు పెండింగ్ పెట్టమనండి. ఆ డైరెక్షన్ మీరు ఇవ్వండి. లేదంటే కావాలని పంపించి రు.50వేల కోట్లు విలువ చేసే ఆస్తిని అన్యాక్రాంతం చేయబోతున్నారు. ఇప్పుడు ఫ్లైట్‌లో పంపించబోతున్నారు. అందుకని ఆందోళనగా ఉన్నాను. ఆల్ పార్టీస్ సంతకం పెట్టి ఇచ్చాము. మీ ఎమ్.ఎల్.ఎ.లు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

అంతరాయం

MR.SPEAKER: Now you have to conclude please. Will you please listen to me? నేను ఛెయిర్ నుండి రిపీటెడ్లీ అప్పీల్ చేశాను. మీరు మాట్లాడే సమయంలో ఆపి అప్పీల్ చేశాను. You have said whatever you want to say. Yes, now please conclude.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:ప్రభుత్వానికి మీరు డైరెక్షన్ ఇస్తారని అనుకున్నాము. మీరు ఇవ్వలేకపోయారు. ఈ డిస్కషన్ అప్పుడు వారు సమాధానం చెప్పాలి. కోనేరు రంగారావుగారి కమిటీని యాక్సెప్ట్ చేయడం జరిగింది. భూములు ఆక్షన్ వేయడం పూర్తిగా ఆపాలి. ఎప్పటికప్పుడు పేదవారికి ఇంటి జాగాలు, ఇళ్లు ఇవ్వడం అదే విధంగా వ్యవసాయ యోగ్యంగా ఉన్న భూములను వారికి ఇవ్వవలసిన అవసరం ఉంది. కేసులన్నీ విత్‌డ్రా చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా చేయాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI N. KIRAN KUMAR REDDY: I want a ruling from the Chair. నిన్న మొన్న రెండు రోజులలో సబ్జెక్ట్ అయిపోయిన తరువాత మరల మీరు పర్మిషన్ ఇచ్చారు. పర్మిషన్ లేకలే కొన్ని విషయాలు చెప్పారు. వాటిని రికార్డ్సు నుండి తొలగించండి. ఎప్పుడో అయిపోయిన సమస్యలను తీసుకువచ్చి దానిపైన సమాధానం కావాలి రికార్డ్‌లలోకి పోవలంటే it is not right. This cannot become a precedent. I want a ruling from the Chair. సబ్జెక్ట్‌కు లిమిట్ అయి ఉండాలి. అంటే నిన్న ఆ సబ్జెక్ట్ అయిపోయింది. అయినా మాకు ఇష్టం వచ్చినట్టు మాట్లాడడానికి అధికారం ఉందంటే ఎట్లా. సబ్‌మిషన్ సర్. It is for the information of the House and outside. చంద్రబాబుగారి కుప్పం కానిస్టిట్యుయెన్సీలో వినండి

మహానుభావా, ముఖ్యమంత్రిగా తొమ్మిది సంవత్సరాలుండి కుప్పంలో 18,019 మాత్రమే ఇళ్లు కట్టించారు. కాని మేము ఈ నాలుగు సంవత్సరాలలో మూడు ఫేజులలో 21, 800 ఇళ్లు కట్టించాము. ఈ విషయం ఆయనకు తెలుసా, తెలియదా? ఆయన ముఖ్యమంత్రిగా ఉండీ కుప్పంలో కట్టించిన దానికంటే ఎక్కువే కట్టాము. వాస్తవమా , కాదా?

శ్రీ వై. రామకృష్ణుడు (తుని)ః అయామ్ రెస్పాండింగ్. మన ఎజెండాలో ఏడిబేటు జరుగుతుందోదాని గురించి తెలుసుకోవాలి. ల్యాండ్స్ రిలేటెడ్ ఇష్యూ డిస్కస్ చేస్తున్నాము. భూములు లేకుండా మైనింగ్ ఎలా చేస్తారు? భూములున్నాయి. వాటి చుట్టు డికెటి పట్టాలు ఉన్నాయి. ఇవన్నీ ఆక్రమించుకుంటున్నారు. ఇదంతా ల్యాండ్ రిలేటెడ్ ఇష్యూ స్పెసిఫిక్ ఈ సందర్భంలో మా లీడరుగారు రెయిజ్ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాకముందు 27 సంవత్సరాల పాలనలో 53 వేల గుడిసెలు, పట్టాలు ఇవ్వడం జరిగింది. అంటే 53 వేలు ఇళ్లు మాత్రమే ఇవ్వగలిగారు. అంటే ఇదేనా మీ పేదల ప్రభుత్వం పనిచేసే తీరు?

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, కేవలం ఒక ప్రతిపక్ష నాయకుల దగ్గర నుండి చిన్న క్లారిఫికేషన్ కోరుతున్నాను. వారి ప్రసంగం మొత్తం వినలేదు. ఇప్పుడే వచ్చాను. ఒకసారి రు.5వేల కోట్లని అన్నారు. ఒకసారి రు.50 వేల కోట్లని అన్నారు. ఐదుకి, 50కి చాలా తేడా ఉంది. దయచేసి తెలపాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మీరు మంచి ప్రశ్న అడిగారు. ఫైనాన్సు మినిస్టరుగారికి , మీ ఖజానా కోసం ఒక సజెషన్. పేదల భూములు అమ్ముతున్నారు. ఈ రోజు ఐరన్ ఓర్ రు.1500ల నుండి రు.2000ల వరకు ఒక టన్ను అమ్ముతున్నారు. ఇప్పుడు దానికి మంచి డిమాండ్ ఉంది. అక్కడ ఉండే భూమి లోనిది అంతా రు.5వేలకు ఇప్పటికే తీసుకుపోయారు. రు.5వేలకోట్లకు ఇప్పటికే ఎక్స్ప్లోర్ చేశారు. 2004 నుండి పర్మిషన్ ఇవ్వలేదు. రెన్యువల్ ఇవ్వలేదు. దాని మీద 13 రెట్లు వేస్తే రు. 5వేల కోట్లు ఖనిజం వస్తుంది. మీకు రు.25 కోట్లు వచ్చిందన్నారు. అది కూడా కోర్టుకు వెళ్లారు. రు.100లు సెస్ వేస్తే సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగింది. దాని మీద కాంటెస్ట్ చేయండి. మీరు మీ మనుష్యులను పంపించి వెరిఫై చేయిస్తే ఇల్లీగల్ మైనింగ్ క్రింద 13 సార్లు ఫైన్ వేయవచ్చు. దానికి రు.5వేల కోట్లు మినిమమ్ వస్తుంది. ఈ భూమిలో రు.50వేల కోట్లు విలువ చేసే ఐరన్ ఓర్ ఉంది. గ్లోబల్ టెండర్ పిలవండి. ఆయన ఇన్వాల్వ్ అయ్యాడు. ఆయన కొట్టేవేస్తున్నాడు. కాబట్టి ఆయన మాట వినవద్దు. ఫైనాన్స్ మినిస్టర్గా మీ సత్తా చూపించండి. ఈ రోజు రెన్యువల్ చేసి ఆగమేఘాల మీద ఫ్లైట్లో తీసుకుపోతున్నారు. 18వ తేదిన బెంగుళూరు నుండి ఈ నెలలో ఒక ఆర్డర్ పంపించారు. ఈచర్చలో కూడా మాట్లాడారు. 19వ తేదిన మీ ప్రిన్సిపల్ సెక్రటరి ఇమ్మీడియట్గా కన్విన్స్ చేయమని డిపార్ట్మెంట్కు పంపించారు. ఇక్కడ డిబేటు జరుగుతుంటే ప్రాసెస్ అవుతుంది. ఇప్పుడు రెన్యువల్ చేయబోతున్నారు. అది ఇస్తే 20 సంవత్సరాల వరకూ ఏమి చేయలేము. రు.50వేల కోట్లు 20 సంవత్సరాలు అంటే రాబోయే జనరేషన్ అంతా బాధపడే పరిస్థితి వస్తుంది. రికమండ్ చేయకుండా స్టాప్ చేయండి. రెన్యువల్ చేయవద్దు. రోశయ్యగారు ఇవ్వమని హామీ ఇస్తే ఎంత డబ్బులు వస్తాయో మీరే చూడండి. అలా చేస్తే మేము హర్షిస్తాము.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు )ః అధ్యక్షా, ఈ రోజు క్వశ్చన్ అవర్ రద్దు చేసుకొని భూమి హక్కులకు సంబంధించిన ఇష్యూ మీద చర్చను ప్రారంభించాము.

ఉ. 11.20

భూమి విషయం చాలా కీలకమైంది. దీనిని ప్రభుత్వం గుర్తించింది. విప్లవకారులతో చర్చలు జరిపింది. ఈ విషయమై కోనేరు రంగారావు గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేయడం జరిగింది. మునిసిపల్ శాఖా మంత్రి గారు చేసిన సిఫారసులు చాలా లోతైనవి పరిశీలనలు. ఆ సిఫారసులను పరిగణనలోకి తీసుకుని వాటిని ఖచ్చితంగా అమలు చేసే ప్రక్రియ ప్రారంభించాలన్నది మా డిమాండు.

ఇప్పటికే ఈ మూడు మాసాల నుంచి ఇక్కడ భూ పోరాటాలు మొదలయ్యాయి. ఎక్కడెక్కడైతే భూములు ఉన్నాయో వాటిని చూపిస్తూ ప్రజలకు పంచమని డిమాండు చేస్తూ ఉంటే, తీవ్రమైన విచ్చలవిడి పద్ధతులలో ఉద్యమాన్ని అణచడానికి మీరు ఆలోచిస్తున్నారు తప్ప, సమస్యను పరిష్కరించాలనే ప్రయత్నం చేయడం లేదు. అందువల్ల సిపిఐ, సిపిఎమ్ పార్టీల కార్యకర్తలు 5 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ రోజు గట్టిగా పట్టుపట్టకపోతే ఈ చర్చకు అవకాశం రాని పరిస్థితి. ఒక ప్రక్క ప్రభుత్వం భూమి పంచుతామని అంటున్నారు. బాగుంది. ఇప్పటికే 3.14 లక్షల లబ్ధిదారులకు 4 లక్షల 37 వేల ఎకరాల భూమిని పంచాము 3 విడతలుగా అని చెబుతున్నారు. మరి కోనేరు రంగారావు గారి ఆధ్వర్యంలో పరిశీలన చేసినటువంటి రిపోర్టులో 47 లక్షల 96 వేల ఎకరాలను గుర్తించామని చెప్పారు. దానిలో 5 లక్షల 15 వేల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు చూపారు. దానిని ఎప్పుడు బయటకు తీస్తారు? దానిని ఎప్పుడు పంచుతారు? మీరు పంచామని చెప్పిన భూములలో ఈ 5 లక్షల ఎకరాల భూమి ఉందా? లేదా మీరు పంచామని చెబుతున్న 4 లక్షల 37 వేల ఎకరాలే కాకుండా ఇవి అదనంగా ఉన్నాయా? మా పరిగణనలోకి వచ్చింది, మేము పరిశీలన చేసిన మేరకు భూమి కోటి ఎకరాలండీ. దేవాదాయ, గవర్నమెంటు, పోరంబోకు ఇంకా సీలింగ్ భూములు అన్నీ కలిసి కోటి ఎకరాల భూమి ఉందని మా పార్టీ పరిశీలనలో ఉంది.

గవర్నమెంటు చెప్పిన లెక్కలను పూర్తిగా చేస్తారని మేము ఆశించాము. ఈ కమిటీ మంచి సిఫారసులు చేసింది. కమిటీ చేసిన సిఫారసులను అమలు చేస్తే పేద ప్రజలకు కొంత న్యాయం జరుగుతుందని మేము అనుకున్నాం . కానీ ఇప్పుడు ఈ రోజు మీరు ఇచ్చిన వివరణ గానీ, జరుగుతున్న పరిస్థితిని గానీ చూస్తే ఎలా ఉందంటే ఈ ప్రభుత్వం పూర్తిగా దీనిని అవాయిడ్ చేయాలని ఆలోచిస్తున్నట్లుంది. దీనిలో పెద్ద కుట్ర జరుగుతున్నట్లుగా నేను భావిస్తున్నాను

అధ్యక్షా. ఈ రోజు చిన్న చిన్న వారి దగ్గర భూములు తీసుకుంటున్నారు. చిన్నచిన్న వాళ్లకు భూములు పంచుతున్నామంటున్నారు. చిన్న చిన్న వారి వద్ద భూములను కొని కంపెనీలకు, ఫ్యాక్టరీలకు ఇస్తున్నారు. అసలు ఏమి చేస్తున్నారు అధ్యక్షా, నిన్న పేపర్లో ఒక 36 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని వచ్చింది. అంతకు ముందే ఒక 180 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారని రాశారు. ఆ 180 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటే వారు కోర్టుకు వెళ్లారని వచ్చింది. మరి మీరు ఈ 36 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని దానిని పేదలకు పంచుతారా? లేక వారు కోర్టుకు వెళ్లే అవకాశం ఇస్తారా? ఇదంతా కూడా స్వాధీనం చేసుకున్నామని చెప్పడం, కోర్టుకు పోయారని చెబుతూ దాటవేయడానికి చేస్తున్న ప్రయత్నాలా అని అనుమానం కలుగుతోంది.

ప్రభుత్వం విప్లవ కారులతో చర్చలు జరిపినప్పుడు వాళ్లు చేసిన డిమాండు భూ సమస్య. ఈ సమస్య కీలకమైన సమస్యగా పరిగణనలోకి తీసుకున్నారు. మరి దీనిలో చాలా లోతు అయిన పరిశీలనతో ప్రభుత్వం ఈ కమిటీ తెచ్చింది అనుకుంటే , కమిటీ పరిశీలన చేసి తెచ్చిన సిఫారసులను ఎందుకు అమలు చేయకుండా కింద పెట్టారో మాకు అర్థం కావడం లేదు. మొన్న పోయిన బడ్జెటు సమావేశాల్లో ఈ విషయంలో మళ్లీ ఆందోళన వస్తుందన్న దృష్టితో మొత్తానికి ఇప్పటికైనా దీనిని బయటకు తీసుకువచ్చారు.

అధ్యక్షా, ఈ రోజు సభ మొదలు కాగానే మన మునిసిపల్ శాఖ మంత్రి గారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఈ శుభాకాంక్షల సందర్భంలో , నేపథ్యంలో మొత్తం కమిటీ సిఫారసులను అమలు చేయడం కోసం ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక పోతే కాంగ్రెసు పార్టీ గవర్నమెంటు వచ్చిన తర్వాత భూ సంస్కరణల , భూ సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చింది ఈ ప్రభుత్వం . ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నది అంటే భూమిని చూపేందుకు, భూమి ఇక్కడుందని చెప్పేందుకు ప్రయత్నం చేస్తే , ఆక్రమించుకోవడానికి వచ్చారని తప్పుడు కేసులు పెడుతున్నారు. ఆ సందర్భంలో మా పార్టీ అఖిల భారత రైతు సంక్షేమం కోసం చేసే పోరాటాలలో పెరిగింది మా పార్టీ.

అధ్యక్షా, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, పశ్చిమ గోదావరి, నల్గొండ, మహబూబ్‌నగర్, గుంటూరు, కర్నూలు , ప్రకాశం, శ్రీకాకుళం , విజయనగరం తదితర జిల్లాలలో ఈ పోరాటాలను నడిపేటువంటి ప్రయత్నంలో నిజామాబాద్‌లో ఇ. ప్రభాకర్ అండీ మా రాష్ట్ర నాయకుడు. తూర్పు గోదావరి జిల్లాలో ఎస్. రాజారావు అండీ మా రాష్ట్ర నాయకులు. అలాగే ఈ జిల్లాలలో పని చేస్తున్న అందరి మీదా తప్పుడు కేసులు పెట్టి వందల మందిని జైలుకు పంపించారు అధ్యక్షా.

ఇక ఇప్పుడు నిరాహార దీక్షలు చేస్తున్న నాయకుల నాయకత్వంలో పెరిగిన వారిని కూడా విపరీతమైనటువంటి టార్చర్ చేసి , తప్పుడు కేసులు పెడుతున్నారు. మీరు భూములు పంచుతున్నారు కదా. ఇది వరకే 4 లక్షల ఎకరాల భూమిని పంచారు కదా? మరి ఫలానా చోట భూమి ఉంది, దానిని పంచండని డిమాండు చేస్తే ఈ విధంగా ఎందుకు చేస్తున్నారు? ఈ తీరును ఏమని భావించాలి అధ్యక్షా? నేను అడుగుతున్నాను, అధ్యక్షా, మొన్న పేపర్లో వచ్చిన 36 ఎకరాల భూమిని ఎప్పుడు పంచుతారు? ఎవరికి పంచుతారు? ఆ విషయాన్ని మాకు క్లియర్‌గా చెబితే మేము కొంత నివృత్తి పొందుతాము. ఎందుకంటే అటువంటి వాళ్లంతా ఒక్క సెంటు భూమి ఎక్కడ బయటకు తీసినా కోర్టుకు పోతున్నారు, అలా కోర్టుకు పోతున్న వారిని బయటకు తీసుకు రావడం కోసం ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. కాబట్టి ఎవరైతే మోసపూరితంగా భూమిని పొందారో వారి నుండి ఆ భూమిని తిరిగి తీసుకోవడంతోబాటు అతని స్వాధీనంలో ఉన్న తేదీ నుంచి ఆ భూమిలో అతను పొందుతున్న ఆదాయానికి రెట్టింపు చెల్లించాలని అంటున్నారు .

ఈ విధంగా చూస్తే మనం వేల ఎకరాలను మనం పరిగణనలోకి తీసుకున్నాం . సి.ఎమ్ గారి వద్ద 3 వేల ఎకరాల భూమి, ఇంకోరి వద్ద మరి కొంత భూమి మనం పరిగణనలోకి తీసుకున్నాం . నేను మా జిల్లాలో కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు సుల్తాన్ గారి వద్ద ఉన్న భూమిని చూపించాను. ఇంకా ఇతరుల దగ్గరది చూపించాను. నా నియోజక వర్గంలో రాఘవేంద్రా రావు గారిది చూపించాను. ఇంకా ఇతరత్రా భూములు వేలాది ఎకరాలు

ఉన్నాయి కదా సార్. వాటిని ఎప్పుడు స్వాధీనం చేసుకుంటారు? వారి నుండి ఈ రకమైన నష్టపరిహారాన్ని ఎప్పుడు వసూలు చేస్తారు? ఇప్పుడు కమిటీ చూపిని ఈ రిపోర్టులను ఎప్పుడు అమలు చేస్తారు? అసలు అమలు చేస్తారా? అమలు చేస్తారనేటువంటి హామీ మీరు ఇవ్వగలరా? 1860 వ సంవత్సరంలో గుంటూరు జిల్లాలో, పశుమర్రు గ్రామంలో సర్వే నెంబరు 40 లో ఆ ఊరికి సంబంధించి న ఒక వ్యక్తి తన సొంత భూమిని , చెరువు దగ్గర ఉన్న భూమిని ఆ ఊరికి ఇనాముగా ఇచ్చాడట సార్.

ఉ.11.30

కొంత చెరువు కట్టి, ఆ చెరువులోని నీటిని ఊరువాళ్లు తాగడానికి, బట్టలు ఉతకడానికి, పశువులకు ఉపయోగించుకోవడానికి ఇచ్చారు. ఆ భూమిని ఇప్పుడు ఎవరో మాజీ సర్పంచ్ ఒకరు ఆక్యుపై చేసుకున్నారట. దాన్ని బయటకు తీయకుండా, అక్కడి ఎమ్మార్వో, ఆర్డీఓలు కూడా ఆయన తరపున వకాల్తా పుచ్చుకుంటున్నారు గానీ, ఇది తెలిసిన ప్రజలు చెబితే పట్టించుకోలేదు. మొన్న గుంటూరు నుంచి మాజీ ఎంపీ, మా రాష్ట్ర నాయకులు, 95 సంవత్సరాల వృద్ధులు ఈ విషయం గురించి పోతే ఆయనను కూడా అరెస్ట్ చేసి కేసులు పెట్టారు. పేదలకు భూములు ఇచ్చే ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు, పేదలకు భూములు ఇస్తున్నామని చెబుతున్నారు, బ్రహ్మాండంగా వుంది. కానీ ఇలా ఎందుకు జరుగుతోంది? వెంటనే ఈ సమస్యలను తగినటువంటి పద్ధతుల్లో పరిష్కారం చేయడానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని, స్పష్టమైన పద్ధతిలో పరిష్కారం మార్గం చూడాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఇకపోతే, ఈరోజు ఇళ్లు పంచుతున్నాం, పెన్షన్లు ఇస్తున్నామని చెబుతున్నారు. ఇంతకు ముందు చంద్రబాబు నాయుడుగారు గుర్తు చేశారు. ఈ ఇళ్లు కట్టే డిపార్టుమెంటులో పని చేసే ఎ.ఇ లు గానీ ఎవరైనా తప్పులు చేస్తే రాసి ఇవ్వాలని నిన్న ఒక పేపర్లో వచ్చింది. దానికి సంబంధించి ఎంఎల్ఏ లు – బాబూ బాబూ, ఈ పని చేయొద్దు, ఆ తప్పులు మేమే చేయమన్నామంటూ బతిమాలుకుంటున్నట్లు తెలిసింది. ఈవిధంగా కొన్ని జిల్లాలలోనే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా వుంది. మా జిల్లాలో కొత్తగూడెం, సత్తుపల్లి పరిధిలో చాలా బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. సత్తుపల్లిలో ఒక ఎ.ఇ. గారు తప్పుడు పద్ధతిలో రికార్డు చేయకపోతే ఆయన మీద దాడి చేశారు. ఆయన వెళ్లి ఎంఎల్ఏ కు చెబితే, నాకెందుకు చెబుతున్నావు,ఎక్కడికైనా వెళ్లి చెప్పుకోమన్నారట . ఈ పద్ధతిలో వారితో తప్పులు చేయిస్తున్నారు. బెనిఫీషరీస్ ఏమంటున్నారంటే, ఏమయ్యా, నీవిస్తున్నావా, గవర్నమెంట్ ఇస్తోంది ఇళ్లు, రికార్డు చెయ్యి, లేకపోతే నీ సంగతి చూస్తాం, మినిష్టర్‌గారికి చెబుతాం, కలెక్టర్‌గారికి చెబుతామంటున్నారు. ఈవిధంగా తప్పులు చేస్తూ అనవసరంగా అధికారులను బలి చేస్తుంటే ఏమన్నట్లు? ఇందిరమ్మ పథకం క్రింద ఇళ్లు ఇస్తున్నామని చాలా గొప్పగా చెబుతున్నారు. మా ప్రాంతంలో చాలా ఇళ్లు మంజూరు అయ్యాయి. ఇంతకు ముందు ఎమ్మెల్యే కోటా క్రింద వెయ్యి ఇళ్లు ఇస్తే, గ్రామాలలో వాటిని పంచడానికి ఇబ్బంది పడేవాళ్లం . ఇప్పుడు బ్రహ్మాండంగా ఇస్తున్నారు గానీ దీంట్లో ఒక చిన్న తతంగం వుంది. మీరు తెల్చి చెప్పవలసిన అవసరం వుంది. ఇందిరమ్మ పేరుతో వచ్చే ఇళ్లను కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు మాకు సమాచారం వుంది. కేంద్రప్రభుతవం ఈ ఇళ్లకు ఒక్కొక్క దానికి రూ. 40 వేలు వస్తున్నాయి. ఈ డబ్బు సరిపోక పేద వాళ్లు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. ఈ రేటును పెంచాలని మేము ఇక్కడ అసెంబ్లీలో అడిగితే దాన్ని పట్టించుకోవడం లేదు. రెండు ఇళ్ల డబ్బులను మూడు ఇళ్లకు ఇస్తూ ఏవిధంగా అందరికీ ఇస్తున్నామో చూడండని అంటున్నారు. రెండు ఇళ్లకు రూ. 80 వేలు అవుతున్నాయి, వాటిని మూడు ఇళ్లకు, ముగ్గురికి ఇస్తున్నారు, ఈవిధంగా తగ్గించి ఇస్తున్నారు.

ఇప్పటికీ ఇందిరమ్మ పథకం క్రింద పేదలు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు, మీరు ఉపాధి క్రింద రూ. 3500 ఇచ్చినా లాభం లేకుండా పోతోంది. దానికి కావలసిన డబ్బులు సరిపోక అవి మొండి గోడలుగా మిగిలిపోతున్నాయి. దానికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. పట్టణ పరిధిలో, మండల హెడ్ క్వార్టర్ పరిధిలో ఈనాడు జనాభా పెరిగింది. వారికి కూడా ఇళ్ల స్థలాలు కావాలి. ఈరోజు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారు . కాని తండ్రి, నలుగురు కొడుకులుంటే వారికి ఒక ఇంటిసే ఇవ్వడానికి నమోదు చేసుకుంటున్నారు. స్థలాలు లేవనే పేరుతో ఇవ్వడం లేదు. నా ఇల్లెందు నియోజకవర్గంలో ఆరువేల మంది ఇంటి స్థలాలు కావాలని దరఖాస్తులు పెట్టుకుంటే, ఆ టౌను చుట్టూ వున్న 12 వందల ఎకరాల భూమిని చూపిస్తే, మేము అది కావాలని ఆందోళన చేస్తే, దాన్ని బయటకు తీయరు, ఇళ్లస్థలాలు చేయరు. ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కారం చేయరు. ఆరువేల మంది ఇళ్లకు దరఖాస్తు చేసుకుంటే 800 మందికి ఇళ్లు మంజూరు చేశారు. వాళ్లు అక్కడ గుడిసెలు వేసుకుని గృహ నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తే, అది సింగరేణీ కాలరీస్ భూమి అంటూ అడ్డుతగులుతున్నారు. ఊరు చుట్టూ వున్న ఆ 12వందల ఎకరాలను పంచకపోగా అది సింగరేణి భూమి అని అంటున్నారు. ఇల్లెందు పట్టణాన్ని కూలగొట్టి అక్కడ వున్న భూమిలో ఆగస్ట్ 15 తారీఖున ఓపెన్ మైనింగ్ స్టార్ట్ చేస్తారని సింగరేణి మైనింగ్ వాళ్లు ప్రాపగాండా చేస్తున్నారు. అక్కడ వున్న జనాభా ఆందోళన చేస్తున్నారు. దాన్ని ఏ గవర్నమెంటు కూడా పట్టించుకోలేదు. ఇక్కడ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆ ప్రాంతం నుంచి ఒక డెలిగేషన్ వచ్చి ముఖ్యమంత్రిగారిని, మైనింగ్ శాఖా మంత్రిని కలిసి విషయాన్ని రెప్రజెంట్ చేయడం జరిగింది. అక్కడ ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదు, 800 మందికి ఇస్తే సింగరేణి స్థలం అంటూ అడ్డు వస్తున్నారు. ఇల్లెందు పట్టణాన్ని కూలగొట్టి 20వేల మందిలో 8వేల మంది జనాభాకు ఇళ్లు ఎక్కడ ఇస్తారు? మేము ఆందోళన చేస్తే మామీద తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు, లాఠీ ఛార్జీ చేయడం తప్ప పరిష్కార మార్గం ఎక్కడా కనబడడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో పేద ప్రజలను ప్రభుత్వం ఎలా ఆదుకుంటుంది? ప్రభుత్వం చెప్పే మాటలను ప్రజలు నమ్ముతారా? దేవాదాయ, ధర్మాదాయ, పోరంబోకు, గవర్నమెంటు ల్యాండ్స్ చాలా వున్నాయి. అసైన్ చేసిన భూములు కూడా వున్నాయి. మా ఇల్లెందులో ఎపి రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని చెబుతూ అసైన్ చేసిన భూములను తీసుకుంటున్నారు. పేద గిరిజనులకు ఇచ్చిన 30 ఎకరాల అసైన్ భూములను తీసుకున్నారు. ఈరోజు ఫ్యాక్టరీలు, పరిశ్రమలు పెట్టాలంటే సంబంధిత వ్యక్తుల నుంచి ఎకరం రూ. 6 లక్షలు అంతకంటె ఎక్కువ ఇచ్చి ఆభూములను తీసుకుంటున్నారు . ఇక్కడ గిరిజనులకు మాత్రం నయా పైసా కూడా ఇవ్వలేదు.ఆ స్కూల్‌లో ఒక చప్రాసి లేక అటెండర్, కుక్ లేక కామాటి వంటి చిన్న ఉద్యోగాలు దొరుకుతాయని ఆగిరిజనులు అనుకుంట్నూరు. వారి ఇళ్లలో చదువుకున్న వారు కూడా వున్నారు. గిరిజనుల భూములు తీసుకున్నారు, అక్కడ స్కూల్ బిల్డింగు కట్టారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎలా పరిష్కారం చేస్తారు? గిరిజనులకు సంబంధించిన భూములను ఎంతోమంది ఆక్యుపై చేసుకున్నారు. ఆవిధంగా ఆక్యుపై చేసుకున్న వారికి సంబంధించి ఎంత మంది మీద యల్‌టిఆర్ కేసులు నమోదు చేశారు? ఎన్ని పరిష్కారం చేశారు? కేసులన్నీ పెండింగులో వున్నాయి. అవి పెండింగు ప్రాజెక్టుల క్రిందకు వచ్చాయి. ఈ విధమైన పద్ధతుల్లో ప్రభుత్వ నిర్వాహకం వుంది. వాళ్లు 9 సంవత్సరాలు, అంతకు ముందు వీళ్లు 25 సంవత్సరాలు, ఇప్పుడు మూడు సంవత్సరాలు, ఎవరు అధికారంలో వున్నా మొదటి నుంచీ పేదలకు అన్యాయం జరుగుతూ వచ్చింది. మొదటి నుంచీ పేదలకు భూమి లేకుండా పోతోంది .

ఉ.11.40

దేశం బాగు పడాలంటే, భూమంతా దున్నేవాడి చేతిలో, పంటలు పండించే వాడి చేతుల్లో ఉండాలి. భూదాహంతో పేదలున్నారు. భూస్వాముల దగ్గర వేలాది ఎకరాల భూమి కుప్ప పడి ఉంది. ఆ విధంగా ఉంటే, ఆ భూముల వల్ల ఫలితం రాదు. ఈ రాష్ట్రం , ఈ దేశం అభివృద్ధి చెందదు. మనం ఉద్యోగాలిప్పిస్తున్నాము. ఉద్యోగం చేస్తున్నవాడికి జీతం వేలకి వేలు ఇవ్వొచ్చు. ఆ డబ్బు పెట్టి తిండిగింజలు కొనుక్కోవాలి. తిండిగింజలు పుష్కలంగా ఉండాలంటే, కష్టపడి పంట పండించే, దున్నగలిగే రైతాంగం చేతిలో ఉండాలి. అప్పుడే, ఈ రైతాంగానికి, పేదలకి కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఇక్కడ మెరుగైన అభివృద్ధి జరుగుతుంది. ఆ పద్ధతులలో ఆలోచించాలి. అంతేగాని, భూమి నా దగ్గర లేదని తప్పుడు రెకార్డులు పెట్టుకోవడం మంచిది కాదు. భూస్వాముల దగ్గర కుప్ప పడి ఉన్న భూములను బయటకి తియ్యమనండి. నా నియోజకవర్గంలో, నా జిల్లాలో కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన జరుగుతుంది. అటువంటివన్నీ బయటకు తియ్యమనండి. మొన్న పోటీకి వెళ్లి ఒకరి దగ్గరున్న భూములు ఒకరు బయటపెట్టుకున్నారు. అంత భూమి వారి దగ్గర ఉండడానికి వీలు లేదు. భూ గరిష్ట పరిమితి చట్టం ఉంది. ఆ చట్ట ప్రకారం ఎంతెంత భూమి ఉండాలో ఇప్పటికైన నిర్ణయం తీసుకోండి. ఆ భూములను భూమిలేని పేదవారికి, ఇళ్ల స్థలాలకు పంచండి. 1200 వందల ఎకరాలు ఇళ్ల స్థలాలకు పంచండి. మా దగ్గర ఆరు వేల మంది, ఏడు వేల మంది ఇళ్ల స్థలాలు కావాలని అంటున్నారు. సమస్య పరిష్కారానికి హామి ఇవ్వాలని, సమస్యను పరిష్కరించడానికి గ్యారెంటీ ఇవ్వాలని ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మేడం డిప్యూటి స్పీకర్: ఒక ప్రభుత్వ ప్రకటన.

## ప్రకటన

## శాసన సభ్యులకు నియోజక వర్గ మేనేజ్‌మెంటు సాఫ్ట్‌వేరు మిద శిక్షణా కార్యక్రమం

**MADAM DY.SPEAKER:**I am to announce to the House that a Training Programme on the Constituency Management Software for the Members is being organised in the Committee Hall No.4, Assembly Buildings, from today till 31.07.2007.

All the Members are requested to attend the Programme.

## లఘుచర్చ

## ప్రభుత్వ భూముల, శ్రీ కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై (కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు, వారు ఒక మాట చెప్పారు. ఏమయ్యిందంటే, వెంటనే రియాక్ట్ అవ్వడానికి నాకు అవకాశం రాలేదు. మధ్యలో గుమ్మడి నర్సయ్య గారు సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చారు. ఇప్పుడు అవకాశం కలిగింది. ప్రతిపక్షనాయకులు ఒక సలహా ఇచ్చారు. మొట్టమొదట వారికి ధన్యవాదాలు చెబుతున్నాను. రాష్ట్ర ఖజానాకి కావలసినంత డబ్బు రావడానికి మార్గాలు ఉన్నాయి, మీరు ఆలోచించండనే మాట చెప్పారు. నేను ఎప్పుడైనా వారిని కలిసి ఆ సలహాలు తీసుకుంటాను. నాకు సందేహం

ఏమిటంటే, వారు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసారు, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కూడా చేసారు, ఖజానాకి అంత ఆదాయం వచ్చే మార్గాన్ని ఆ రోజులలో వారు ఆలోచించకుండా, ఎందుకని వదిలిపెట్టి రాష్ట్రాన్ని అప్పుల మయం చేసారో వారితో మాట్లాడుతాను. రెండవ మాట, ఈ ఉత్తర్వులను మీరు ఆపేస్తారా అని నన్ను అడిగారు. అలా మంత్రి వర్గంలో పనిచేసారు. వారికి అనుభవం ఉంది. నేను కాదు ఆపేది.

(అంతరాయం)

ప్రతిపక్ష నాయకులు లాంటి వారు ఒక సూచన చేసినప్పుడు , జాగ్రత్త సుమా అని హెచ్చరిక చేసినప్పుడు, రాష్ట్రప్రభుత్వానికి నష్టదాయకంగా కాకుండా వ్యవహరించాలని చెప్పినప్పుడు, తప్పకుండా మనసులో పెట్టుకొని అప్రాప్రియేట్ టైంలో, అప్రాప్రియేట్ డెసిషన్ తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. వారు ఒక సలహా చెబితే, ఇక్కడ ఆర్డర్ వెయ్యడం కాని, మరొకరు మరొక సలహా చెబితే దానికి కూడా ఇక్కడ ఆర్డర్ వెయ్యడం, దానిని కాదనడం రెండూ సాధ్యం కాదు. Government with all responsibility in the interest of the State Government and State people-- ప్రజలను దృష్టిలో పెట్టుకొని తగు సమయంలో తగు నిర్ణయం తీసుకుంటుంది. దేవేందర్ గౌడ్ గారు మరొక మాట. మీరు హోం మినిస్టర్‌గా చేశారు కాబట్టి మీకు బాగా తెలుసు. ఇందాక చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, నారాయణ గారిని రాజ ద్రోహం క్రింద అరెస్ట్ చేశారని చెప్పారు. నారాయణ గారు అందరికీ తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీ అంటేనే అనేక పోరాటాలు. బ్రిటీష్ కాలం నుండి కూడా ఈ విధమైన పోరాటాలు చేసి ఎన్నో జైళ్లకు వెళ్లి, క్రిందపడి, పైన పడ ప్రజలకు సేవచేస్తున్న పార్టీగా మనందరికీ గౌరవం ఉంది. ప్రతిపక్ష నాయకులు ఏమన్నారంటే, రాజద్రోహ నేరం అని అన్నారు. నేను తెలుసుకోవడానికి అడుగుతున్నాను. వారు చెప్పినా నాకు అభ్యంతరం లేదు. 124 చదివి వినిపిస్తున్నాను.

**Section 124 of I.P.C.: "Assaulting President, Governor etc., with intent to compel or restrain the exercise of any lawful power:** Whoever with the intention of inducing or compelling the President of India or the Governor of any State to exercise or refrain from exercising in any manner any of the lawful powers of such President or Governor,

assaults or wrongfully restrains or attempts wrongfully to restrain or overawes by means of criminal force or the show of criminal force or attempts so as to overawe such President or Governor

shall be punished with imprisonment of either description for a term which may extend to seven years and shall also be liable to fine."

124(a) కూడా ఉంది. 124, 124(a) క్రింద పెట్టారు. 124(a) కూడా చదివి వినిపిస్తాను.

**124 Sedition:** Whoever by words either spoken or written or by signs or by visible representation or otherwise brings or attempts to bring into hatred or contempt or excites or attempts to excite disaffection towards the Government established by law, shall be punished with imprisonment for life to which fine may be added or with imprisonment which may extend to three years to which fine may be added or with fine.

124, 124(a) క్రింద కేసు పెట్టారు. దీంట్లో రాజ ద్రోహం ఎట్లాగో నాకు తెలియడం లేదు. తెలుగు ట్రాన్స్‌లేషన్ ఎట్లాగో నాకు తెలియక చెబుతున్నానమ్మా. దీంట్లో ఉన్నటువంటి భాష తెలుగులో, ఒకొక్కరి పరిజ్ఞానాన్ని బట్టి, పైత్యాన్ని బట్టి ట్రాన్స్‌లేషన్ ఉంటుందేమో గాని దీంట్లో ఎక్కడా రాజద్రోహం లేదు. నారారుణ గారి మీద కేసు పెట్టారని తెలియగానే, ముఖ్యమంత్రి గారు , స్థానికంగా ఉన్నటువంటి వారు పెట్టిన కేసును సరిదిద్దుకోండని సూచన చేసారు. ఆ సెక్షన్స్ కరెక్ట్ కాదు. 323 క్రింద కేసును మార్చారు. కనుక నేను బాబు గారికి సవినయంగా మనవి చేసేదేమిటంటే, దీంట్లో రాజద్రోహం అనే పదానికి ఏ రకంగా అర్థం వస్తుందో వారు చెబితే తెలుసుకుంటాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): మేడం డెప్యూటి స్పీకర్ గారు, డిబేట్ సందర్భంగా ఒక ప్రధానమైన అంశానికి సంబంధించి మాకు సమాచారం వచ్చింది. ఈరోజే వచ్చింది. ఈ సమాచారం ప్రకారం, గవర్నమెంట్ అఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ వాళ్లు స్టేట్ గవర్నమెంటు ఆఘమేఘాల మీద, 18 నాడు అంటే మొన్న శుక్రవారం నాడు ఒక లెటర్ పంపించారు. మీరెందుకు అప్పుడు చెయ్యలేదని ఫైనాన్స్ మినిస్టర్ గారు అడిగారు. 2002లో వచ్చింది రెన్యువల్ కోసం కాదు. It was only a transfer. Today it is a renewal. 18వ తేదీన, రెన్యువల్‌కు, మాకు అభ్యంతరం లేదని మినిస్ట్రీ నుండి ఇక్కడికి వచ్చింది. 19 నాడు గవర్నమెంట్‌లో మూవ్ చేసారు. ఈరోజు రెన్యువల్ చెయ్యబోతున్నారు. రెన్యువల్ ఒకసారి చేస్తే, next 10 years వరకూ మనం ఏమి చెయ్యజాలము. కనుక, ఫైనాన్స్ మినిస్టర్ గారు ! మేము యాభై వేల కోట్ల రూపాయలు అంటున్నాము. దానికి సంబంధించి, 2000 లో కాదు, 2002 లో అది. కంపల్‌సరీగా మీరు చెయ్యవలసిందే దానికి ఆప్షన్ లేదని అన్నారు. కనుక రెన్యువల్ రెఫ్యూజ్ చెయ్యవచ్చు. రెన్యువల్ ఇమ్మీడియేట్‌గా ఆపెయ్యవచ్చు. మీరు గ్లోబల్ టెండర్ పిలవండి. ఎన్ని వేల కోట్ల రూపాయలు వస్తుందో చూడండి. ఆ వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు తీసుకెళ్లమని చెప్పడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము.
ఉ.11.50

ఎ విధంగా ఒక్క రోజులోనే కాగితాలు నడుస్తున్నాయో మేము కాపీస్ మాకు ఫ్యాక్స్‌లో వస్తే తీసుకొనివచ్చాము. ఈ రోజు రెన్యువల్ చేయవద్దు, ప్రభుత్వం హ్యాండఓవర్ చేసుకోండి, మనకు అధికారం వున్నది. రెన్యువల్ రిపీట్ చేసుకోడానికి, హ్యాండ్ఓవర్ చేసుకొని గ్లోబల్ టెండర్లు పిలవండి. ఐరన్ వర్క్‌లో మీకు వచ్చిన డబ్బును ప్రభుత్వ ఖజానాకు తీసుకోండి. పేదలకు ఇచ్చిన భూములను అమ్మి ఖజానా నింపుకోకండి. ఇది హాయగా ఒకేఒక దాంట్లో మాకు వేల కోట్ల రూపాయలు వస్తాయని చెప్పి చెబుతున్నారు. ఆ ప్రయత్నమే వారు సలహా అడిగారు, ఒక సలహా ఇచ్చినాము. ఖచ్చితంగా రెన్యువల్ చేయవద్దు అని మాత్రము మరొకసారి డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారికి నేను కృతజ్ఞతులు చెబుతున్నాను. వారు లోతుగా కొంత సలహా చెప్పారు. వారి సలహా కూడ పరిశీలించడం జరుగుతుంది. నిర్లక్ష్యం చేయం . కాని నేను మనవిచేసేది ఒకటి. వారు కూడా ఆలోచించాలి. రెన్యువల్‌కి వచ్చింది రెన్యువల్ చేయవలసిన పని లేదా, రెన్యువల్ చేయకుండా మీరు రిజక్టు చేయండి, రాష్ట్రానికి ఆదాయం మిగులుతుంది, రాష్ట్రానికి బాగుంటుంది మంచిదే. ఇలాంటి ప్రమాదకరమైనటువంటి, నష్టదాయకం అయినటువంటి ట్రాన్‌జాక్షన్‌లో ట్రాన్సుఫర్ అడిగినప్పుడు మీరు ఎందుకు ట్రాన్సుఫర్ అంగీకరించారు. ఆరోజు కూడా రిజక్టు చేసి వుండవచ్చు కదా? ట్రాన్సుఫర్ రిజక్టు

చేయకుండా మీరు ఇచ్చారు, నేను మరల చెబుతున్నాను. మీరు చెప్పిన సూచనను ప్రభుత్వం పరిశీలన చేసి తగు సమయంలో తగు విధమైనటువంటి నిర్ణయం తీసుకుంటుంది.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారికి ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. ఫారెస్టు కన్జర్వేషన్ యాక్ట్ 1988, 1984లో ఎప్పుడు రెన్యువల్ చేసినారు, అప్పుడు ఫారెస్టు ఎన్విరాన్‌మెంటు క్లియరెన్సు అవసరం లేకున్నది. ఈ ఓర్ విలువ చాలా తక్కువగా వున్నది. ఈరోజు చాలా విపరీతంగా పెరిగిపోయింది. టన్నుకు ఆరోజు కేవలం 27 రూపాయలకు తీసుకుంటే ఈరోజు 2 వేల రూపాయలు పర్ టన్ను అమ్ముకుంటన్న పరిస్థితి వున్నది. వేల కోట్ల రూపాయలు ఇన్‌వాల్వు అయివున్నాయి. ఇవాళ ఆఘమేఘాల మీద 18వ తేదీన బెంగుళూరువెళ్లి ఢిల్లీకి పోయింది. ఢిలీకెళ్లి హైద్రాబాదుకు వచ్చింది. ఇవాళ హైద్రాబాదు నుంచి బెంగుళూరుకు తీసుకొని వెళుతున్నారు. తక్షణమే ఆపమని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు (తాడికొండ): అధ్యక్షా, భూ సమస్య మీద గౌరవ ప్రతిపక్ష నాయుకులు చంద్రబాబునాయుడుగారు 1.15 నిముషములు అనర్గళంగా మాట్లాడారు. చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతున్నంతసేపు నాకు ఒక సామెత గుర్తుకు వచ్చింది. దయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయని గ్రామాల్లో చెబుతూవుంటారు. దెయ్యాలు వేదాలు వల్లించడం అంటే ఏమిటో ఈ రోజు నిండు సభలో చంద్రబాబునాయుడుగారు చెబుతూ వుంటే నాకు అదే గుర్తుకు వచ్చింది. ఆయన 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 25,30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎప్పుడు కూడా మనస్సులో కూడా భూమి సమస్యల మీద భూసంస్కరణలు కాని భూసమస్యలు ఎట్లా పరిష్కరించాలని విషయంలో కాని ఆయన ఎప్పుడు ఆలోచించలేదు. ఆయన మెదడులో కూడా ఆ సమస్య మీద ఆలోచన లేదు. తెలుగుదేశం పార్టీ భూసంస్కరణలకు వ్యతిరేకమైన పుట్టుక ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు '' మనస్సులో మాట ''అనే పుస్తకం రాశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చదివారో లేదో నాకు తెలియదు కాని మీరు అంతా చదవండి. చంద్రబాబునాయుడుగారు ఎంత మోసం చేస్తున్నాడో, మీ పార్టీ నాయకత్వం రాష్ట్ర ప్రజలను ఎలా మోసగిస్తున్నారా తెలుసుకోవలసిందిగా ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఆ పుస్తకంలో కథ అంతా ఏమంటే పేద ప్రజలకు సహాయం చేయకూడదు, సబ్సిడీలు ఉండకూడదు, భూసంస్కరణలు చేయకూడదు, ఇళ్లు కట్టించకూడదని ఆయన చెబుతున్నాడు. ఆయన జీవిత చరిత్ర ఇది, మరి అలాంటి ఆయన ఈ రోజు భూసంస్కరణల మీద సభలో చెబుతూవుంటే మనం చెవులు అప్పగించి వినాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఆయన సృష్టించాడు. అంటే మరి ఆయన గొప్పతనం ఏమిటో తెలుసుకోవచ్చు మనం . ఆయన నిన్న రాఘవులు, నారాయణ దీక్షచేస్తావుంటే వెళ్లి పలకరించి వచ్చాడు. ఏమి చెప్పాడంటే వాళ్లకి, నేను భూ సమస్య మీద బల్లగుద్ది మాట్లాడుతాను, కోనేరు రంగారావు కమిటి సూచనల పట్ల నేను చాలా బల్లగుద్ది మాట్లాడుతానని పాపం వెళ్లి చెప్పివచ్చారు. వెళ్లి 24 గంటలు కాకముందే వాళ్లని మోసగించాడు. సభలోకి వచ్చి భూసమస్య మీద కాని భూసంస్కరణల మీద కానిప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం కోనేరు రంగారావు కమిటి మీద ఎలాంటి ఆలోచన చేయాలి? ఒక్క సూచన కూడా చేయకుండా తన ప్రసంగం మొత్తం కూడా రాజకీయాలను, అనవసరమైన విషయాలను ప్రస్తావిస్తూ తన టైమ్ అంతా వృధా చేసి సభను రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించిన ఘనత చంద్రబాబునాయుడుగారిదేనని ఈసందర్భంగా తెలియచేస్తున్నాను. కాంగ్రేస్ పార్టీకి ఒక చరిత్ర వున్నది. భూ సమస్య మీద ఏదైనా మాట్లాడితే కాంగ్రేస్ పార్టీ మాట్లాడాలి, కమ్యునిష్టులే మాట్లాడాలి, ఇంకా ఎవరికి ఈ సభలో మాట్లాడే హక్కు లేదని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఏ రాజకీయ పార్టీకి ఈ దేశంలో ఆ సమస్య మీద మాట్లాడే హక్కులేదని తెలియచేస్తున్నాను. 1956 ఆవడి

సెషన్‌లో భూసంస్కరణలు తేవాలి, సోషలిజం తేవాలి ఈ దేశంలో చెప్పి, కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చిన పరిస్థితిని కమ్యునిస్టులు గుర్తించాలని తెలియచేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పుట్టిందో తెలుసా అండీ, 1957లో నాగపూర్ సెషన్‌లో భూసంస్కరణలు తేవాలని జహర్‌లాల్‌నెహ్రు ఒక తీర్మానం పెడితే, తీర్మానంలో కొంతమంది భూస్వాములు ఆ తీర్మానాన్ని వ్యతిరేకించి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చారు. వాళ్ల ఆలోచనల మేరకే రూపకల్పనే తెలుగుదేశం పార్టీ పుట్టుక అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ పుట్టకలో ఎక్కడ కూడా భూసంస్కరణల ఆలోచన లేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఏదైనా భూమి గురించి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీకి మాత్రమే హక్కు వుంటుదని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

చంద్రబాబునాయుడుగారు 9 సంవత్సరాలు అధికారంలో వుండి ఒక్క సెంటు భూమి అయినా పంచారా ఎక్కడైనా ఇల్లు కట్టించినారా, పేదల ప్రజలకు స్థలం పంచినారా, ఎక్కడైనా వుంటే చెప్పమనండి మేము తెలుసుకుంటాము. నీవు అధికారంలో వున్నప్పుడు ఏమి చేసినావు, ప్రతిపక్షనాయుకుడుగా అధికారపక్షానికి సరైనా సూచనలు చేయకుండా నీవు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు అని చెప్పి సభా ముఖంగా తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో భూసంస్కరణలు అనేది దేశంలో తెచ్చాము అంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే తెచ్చింది. పేద ప్రజలకు భూమి పంచడం జరిగింది. అది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని చెప్పి చెబుతున్నాను. దేశంలో కమ్యునిస్టులు కూడా ఇందిరాగాంధిగారు భూసంస్కరణలు తెస్తుందని చెప్పి కమ్యునిస్టులు మొత్తం కూడా ఇందిరాగాంధీగారితో ఫాలో అయినారు. ఇందిరాగాంధీగారియొక్క ఆలోచనలు మొత్తం దేశం మొత్తం కూడా పేద ప్రజలందరు కూడా ఆమెతోఫాలో అయ్యారు. ఇందిరాగాంధీగారి ఆలోచనల నుంచి రాజశేఖరరెడ్డిగారు ఈ రోజు మళ్లీ భూ సమస్య ఏజండాగా తీసుకొన్న వ్యక్తి వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మీరు ఆలోచించండి రాజశేఖరరెడ్డిగారు భూమిని పంచిన తరువాతనే , రాజశేఖరరెడ్డిగారు సంఘ సంస్కర్తగా ఈ దేశంలో ఒక చారిత్రాత్మకమైన వ్యక్తిగా భూ సమస్యలను ముందుకు తెస్తున్నారు. అందరు భూమిని గురించి మాట్లాడుతున్నారు కాని మీరు ఎప్పుడైనా గతంలో భూమిని పంచారా?దాని గురించి చెప్పే అర్హత మీకు లేదని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ.12.00

అధ్యక్షా, ప్రపంచలో ఒక సూత్రం ఉంది. అది ప్రపంచ న్యాయ సూత్రం. ప్రతి ఒక్కరికి ఎంతో కొంత భూమి ఉంటే గాని ప్రపంచ శాంతి సాధ్యం కాదని ఒక మహానుభావుడు అన్నాడు. ప్రపంచ శాంతి సమాజంలో నెలకొల్పాలంటే భూ సంస్కరణలు అమలు జరగాలని ఆ మహానుభావుడి ఆలోచన. అలాంటి ఆలోచన ఇప్పుడు మన వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు చేస్తున్నారు. సమాజంలో భూ పంపకం జరగాలి. పేదవాడికి భూమి అంది, పేదవాడు ఇల్లు నిర్మించుకున్నపుడు అతడికి ఒక స్టేటస్ వస్తుంది. ఆ స్టేటస్ ద్వారా సమాజంలో అతడు గౌరవంగా బ్రతుకుతాడని రాజశేఖర రెడ్డి గారి ఉద్దేశ్యం. ఈ ఉద్దేశ్యాన్ని మనం ఎలా ముందుకు తీసుకురావాలి, సరైన ఆలోచనతో ప్రభుత్వం యొక్క ఆలోచనను ముందుకు తీసుకువచ్చి పేద ప్రజలకు ఎలా సహాయం చేయాలన్నది ఆలోచించాల్సింది పోయి, రాజకీయాలు తవ్వుకోవడం, కేవలం అధికారం కోసమే మాట్లాడటం సభ్యతగా లేదని తెలుగుదేశం మిత్రులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను శాసన సభ్యుడిగానే కాక, ఒక స్టూడెంటుగా చెబుతున్నాను. ఈ దేశంలో అన్ని రాష్ట్రాలలో సంస్కరణలు చేపట్టిన గొప్ప ముఖ్యమంత్రి ఎవరని అంటే, అది మన డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారే. జలయజ్ఞం, భూయజ్ఞం వంటి అనేక యజ్ఞాల పేరుతో పేద ప్రజలకు సహాయం చేస్తున్నారు. కోనేరు రంగారావు కమిషన్ వేశారు. 104 ప్రపోజల్సుతో కొన్ని సూచనలు చేసింది ఆ కమిషన్. అలాంటి కమిషన్ వేయాలన్న ఆలోచన మీ 9 ఏళ్లలో మీకు ఎప్పుడైనా గుర్తుకు వచ్చిందా? మీ హయాములో ఏమైనా చేశారా కనీసం ? ఆ ఆలోచన రాజశేఖర రెడ్డి గారు చేశారు. చేసి, తన మంత్రి ఇచ్చిన గొప్ప సంస్కరణలను ఎలా ఇంప్లిమెంటు చేయాలా అని తీవ్రంగా ఆలోచిస్తున్నారు. దీనికి సరైన సూచనలు ఇవ్వండి. ముందుకు తీసుకువెళ్లండి. ప్రజలకు ఎలా ఉపయోగం జరుగుతుందో అలా సూచనలు చేద్దాము.

అధ్యక్షా, ఈ దేశంలో సెక్యులర్ అండ్ గ్రీన్ చీఫ్ మినిస్టర్ అంటే అది రాజశేఖర రెడ్డి గారే. He is a great Chief Minister. భూసంస్కరణలు, జలయజ్ఞం వంటి అనేక విషయాలను పేదల కొరకు తెచ్చిన వ్యక్తి రాజశేఖర రెడ్డి గారు. అందుకే చెబుతున్నాను. రాజశేఖర రెడ్డి గారి హయాములో సుమారు 4 లక్షలకు పైగా ఎకరాల భూములను పంచడం జరిగింది. ఈ సంవత్సరం కూడా 30 వేల ఎకరాలను పంచాలని ఆయన నిర్ణయించారు. ఇంత భూమిని 9 సంవత్సరాల కాలంలో మీరు పంచాలన్న ఆలోచన మీకు వచ్చిందా? రాలేదు. మీరు భూ సంస్కరణలకు వ్యతిరేకం. పేదలకు వ్యతిరేకం. సమస్య ఏదైనా మీ ముందుకు తీసుకువస్తే, లాఠీలతో కొట్టించి, గుర్రాలతో తొక్కిస్తారు. విద్యుత్ సమస్య తీసుకువెడితే మీరు తుపాకులతో కాల్పించి ముగ్గుర్ని చంపించారు. అది కమ్యూనిస్టు సోదరులు గుర్తుంచుకోవాలి. కమ్యూనిస్టు సోదరులను పిట్టలను కాల్చినట్లు కాలిస్తే, అటువంటి మనిషితో మాట్లాడటం అంటే ఆత్మహత్యా సదృశ్యం వంటిది. చంద్రబాబు నాయుడికి పేద ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదు. తెలుగుదేశం వాళ్లకు పేద ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదని చెబుతున్నాను.

అనేక ఇళ్లు కట్టేరు కమ్యూనిస్టులు అని చెబుతూ వుంటారు. బెంగాల్ చాలా ఆదర్శం అని చెబుతారు. బెంగాల్ గురించి నేను చదివేను. నాకు అర్థం కాలేదు. అంత ఆదర్శంగా సంస్కరణలు చేస్తే, నందిగామ్‌లో ఎందుకు రైతులను చంపేరు? అంత ఆదర్శవంతంగా పరిపాలిస్తే ప్రజలకు భూములను ఎందుకు ఇవ్వలేదు? రైతాంగాన్ని చంపాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఎక్కడా ఒక రక్తం బొట్టు లేకుండా, హింస జరగకుండా రాజశేఖర రెడ్డి గారు సంస్కరణలు తీసుకువస్తున్నారు. మొత్తం కాంగ్రెసు పార్టీ హయాములో 50 లక్షల ఎకరాల భూమిని పంచితే మీ కమ్యూనిస్టుల హయాములో వెస్టు బెంగాల్‌లో పంచింది మొత్తం 4.36 లక్షల ఎకరాలు మాత్రమే అని గుర్తుంచుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో 50 లక్షల ఎకరాల భూపంపకం జరిగితే, మీ హయాములో వెస్టు బెంగాల్‌లో కేవలం 4 లక్షల ఎకరాలు మాత్రమే చేశారు. అలాంటి మీరు రాజశేఖర రెడ్డి గారికి చెప్పడం చాలా ఆశ్చర్యకరం.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) : అధ్యక్షా, దయచేసి నిశ్శబ్దంగా సభలో ఉన్న కాంగ్రెసు పెద్దలు, కమ్యూనిస్టులపై అక్కసం పెంచుకున్న పెద్దలూ వినాలని మనవి చేస్తున్నాను. ఒకే మాట. బెంగాల్ గురించి మాట్లాడే ముందు ఒక్క మాట. పది మంది ఉన్న ఇంట్లో 2 కేజీలు వండి, ఇద్దరు ఉన్న ఇంట్లో కూడా 2 కేజీలు వండి, ఆ విధంగా మనసులో కంపేర్ చేసుకోండి. ఆంధ్రప్రదేశ్‌లో భూమి గురించి, దళితులకు సంబంధించి పాపం వరప్రసాద్ అంతో ఇంతో ఆలోచనాపరుడనుకున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో భూమి 2 లక్షల 75 వేల హెక్టార్లు ఉంది. కాని బెంగాల్‌లో 88 వేలే వుంది మిత్రమా. మన జనాభా 7 కోట్ల 62 లక్షలైతే వాళ్ల జనాభా 8 కోట్ల

పైచిలుకు. అది మరిచిపోతే ఎలా? మీకు ఇక్కడ ఎంత భూమి వుందో తెలియదు. అక్కడెంత వుందో తెలియదు. అక్కడి జనసాంద్రత గురించి కూడా అర్థం చేసుకోవాలి. మనకి చదరపు కిలోమీటరుకి 275 మంది అయితే, అక్కడ 904 మంది. అంటే మూడింతలు ఎక్కువ. కనీసం ఇవేమీ ఆలోచించకుండా మాట్లాడితే ఎట్లా?

శ్రీ డి. మాణిక్య వరప్రసాద్ : ఒక జ్ఞానపీఠ్ ఎవార్డు గ్రహీత .. ..

( శ్రీ నోముల నర్సింహయ్య నుంచి అభ్యంతరాలు)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : క్లారిఫికేషన్సులో మాట్లాడండి. కంపేరిటివ్ స్టడీ చేయడానికి కాదు కదా సమయం ఇచ్చింది. మంత్రి గారు రిప్లయి ఇచ్చేక మీరు క్లారిఫికేషన్సు అడగండి.

శ్రీ నోముల నర్సింహయ్య : రికార్డుల్లోకి పోవాలండి. ఆయన నందిగామ్ గురించి చెబుతున్నాడు. అధ్యక్షా, పాపం వరప్రసాద్ నందిగామ్‌లో కాల్పులు, రక్తం, హింసలకు సంబంధించి చెప్పేముందు అక్కడ మీ కాంగ్రెసు వారు చాలా మంది ఉన్నారు. వాళ్ల ముఖాలకు మసి లేదు. మళ్లీ ఎన్నికలు పెడితే థంపింగ్ మెజారిటీతో గెలిచారు. ముక్కూ మొహమూ వాచిపోయింది మీకు పోలవరంలో. ఎన్ని ఎన్‌కౌంటర్లు? ఎన్ని బూటకపు ఎన్‌కౌంటర్లు? ఎన్ని ఘోరాలు? ఎన్ని దాడులు? వీటి రేషియో చూసి పార్లమెంటులో ఒకసారి చెప్పారు. మీ ఆంధ్రప్రదేశ్‌లో ఎంతమంది దళితులపై ఊచకోతలు, దాడులు చేశారని.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద్ : సిపిఎం సోదరులంటే, కమ్యూనిస్టు సోదరులంటే నాకు వ్యక్తిగతంగా చాలా అభిమానం. వాళ్లు చాలా భూ సంస్కరణలు తెచ్చి, పోరాటాలు చేశారు. వారిపై గౌరవం ఉంది. కాని బెంగాల్‌లో ఏం జరిగిందో తెలుసుకోవలసిన బాధ్యత కూడా ఉంది.

మ.12.10

( కమ్యూనిస్టు సభ్యులచే తీవ్ర అంతరాయం )

అక్కడ మన జ్ఞానపీఠ్ అవార్డ్ గ్రహీత, ఒక మహా రచయిత్రి మీలాగే ఒకావిడ వున్నారు. ఆవిడ పేరు మహా శ్వేతాదేవి. చాలా డెగ్నిఫైడ్ పర్సన్. బెంగాల్‌లో ఏమి జరుగుతోంది ? బెంగాల్ రాష్ట్రంలో ఎటువంటి హింస జరుగుతోంది, రైతాంగాన్ని ఎట్లా కాల్చి చంపుతున్నారు, అక్కడ ఏ రకంగానూ డవలప్‌మెంట్ జరగడం లేదని ఆవిడ చెప్పారు. మరి మీరు చెప్పండి, బెంగాల్ రాష్ట్రంలో చనిపోయిన రైతాంగానికి కంపెన్సేషన్ ఏమిచ్చారో చెప్పండి.

( కమ్యూనిస్టు సభ్యులచే తీవ్ర అంతరాయం )

గృహ నిర్మాణానికి సంబంధించి, రాజశేఖర రెడ్డి గారి హయాంలో ఈ రాష్ట్రంలో 3 సంవత్సరాలలో సుమారు 17 లక్షల ఇళ్లు కడితే, తెలుగుదేశం హయాంలో ఎన్ని కట్టారో చెప్పమనండి. పేద వారికి భూమి కావాలి, వారికి ఇళ్లు కావాలి. వారికి భూమి వున్నపుడే, ఇల్లు వున్నపుడే సోషల్ స్టేటస్ వుంటుంది, సెక్యూరిటీ వుంటుంది. మరి మనం ఇళ్లు కావాలి, భూమి కావాలి అని ఇప్పుడు అడుగుతున్నామే, తెలుగుదేశం హయాంలో మీరు ఎన్ని ఇళ్లు కట్టారో, ఎన్ని భూములు పంచారో చెప్పాలని కోరుతున్నాను. ప్రతి ఒక్క పేదవాడికీ ఇల్లు వుండాలని చెప్పి ఎక్కువ ఇళ్లను రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో కట్టడం జరిగింది. రాజశేఖర రెడ్డి

గారి ప్రభుత్వ హయాంలో, ఈ ఒక్క రాష్ట్రంలో హౌజ్ సైట్స్ కోసం, క్యాటగిరీ 3 క్రింద దాదాపు 4.30 లక్షల మంది అప్లయ్ చేస్తే, దాదాపు 3.43 లక్షల మందికి పంపిణీ చేయడం జరిగింది, ఇంకా మిగిలిన వారికి కూడా త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుంది.

అదే విధంగా గృహ నిర్మాణం కోసం, ల్యాండ్ అక్విజిషన్ కోసం రు.500 కోట్లను కేటాయించిన ఘనత ఈ రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కింది. మీరు ఏమి చేసారో చెప్పాలని కోరుతున్నాను. ఎన్ని ఇళ్లు కట్టారో చెప్పాలని కోరుతున్నాను. తెలుగుదేశానికి ఈ విషయాల మీద మాట్లాడే నైతిక హక్కు లేదు. బొజ్జా తారకం గారని, ఒక అడ్వొకేటు, దళిత నాయకుడు, ఆయన చీఫ్ మినిస్టర్ గారికి ఒక లేఖ వ్రాసారు. అందులో ' చంద్రబాబు నాయుడు గారు నా దగ్గర ల్యాండ్ వుంటే తీసుకోండని అంటున్నారు, మాకు తెలిసిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా బాలాయపల్లి మండలంలో వందల ఎకరాల ల్యాండ్ వుంది, నేను ప్రూవ్ చేస్తానని అంటున్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండలోనూ, చిత్తూరు జిల్లా మంగలిపేట రోడ్డులోనూ వేలాది ఎకరాల భూములు చంద్రబాబు నాయుడు గారి చేతులలో వున్నాయని అంటున్నారు. మీరు చూసుకోండి, వుంటే ఇచ్చేయండి. రాజశేఖరరెడ్డి గారు తనకు వున్న ఎక్సెస్ ల్యాండ్ ను త్యాగం చేసారు. ఆయన త్యాగం మీకు ఎందుకు స్ఫూర్తి కాలేదు ?

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

చంద్రబాబు నాయుడు గారికి నిజాయితీ వుంటే రమ్మనండి, భూమిని పంచమనండి.

( తిరిగి అంతరాయం )

రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో 4,793 కోట్ల రూపాయలను ఇందిరమ్మ గృహాల పేరిట గృహ నిర్మాణం కోసం కేటాయించారు. ఇటువంటి బడ్జెట్ గురించి ఎప్పుడైనా ఆలోచించారా ? ఆ ఘనత రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుంది. మరి మీరెందుకు ఆ విధంగా చేయలేకపోయారని అడుగుతున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

మనకు చరిత్ర వుంది. ఆ చరిత్రను చదువుకుంటూ వుంటాము. అశోకుడు చెట్లను నాటెనని చదువుతూ వుంటాము. దానిని ఈనాటికీ ఎవరూ మార్చలేరు. అట్లాగే భవిష్యత్తు తరాల వారు, వారి చరిత్ర పుస్తకాలలో రాజశేఖర రెడ్డి ఇళ్లను కట్టించెను అని చదువుకునే పరిస్థితి వస్తుంది ఈ దేశంలో.

నేను ఈ మధ్య నా నియోజకవర్గానికి వెళ్లినపుడు ఒక రైతు చెప్పాడు, రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో భూమి పులకరించిందని చెప్పాడు. అంటే, పాడి పంటలు బాగా అభివృద్ధి చెందుతున్నాయి, ల్యాండ్‌ను యుటిలైజ్ చేసుకుంటున్నాము, వై.ఎస్. గారి పాదం అటువంటిది, వర్షాలు బాగా వస్తున్నాయి, పంటలు బాగా పండుతున్నాయని చెప్పాడు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు, రైతు కూలీలు చాలా సంతోషంగా వున్నారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో చాలా కష్టాలు పడ్డామని చెప్పారు.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో ఒక సైలెంట్ రివొల్యూషన్ జరుగుతోంది. గ్రామాలలో ఇళ్లు కడుతున్నారు, గ్రామాలలో భూమి పంపిణీ జరుగుతోంది, గ్రామాలలో నిశ్శబ్ద యుద్ధం జరుగుతోంది, ఒక గొప్ప చరిత్ర పురుషుడు రాజశేఖర రెడ్డి గారని చెబుతున్నాను.

మరి చంద్రబాబు నాయుడు గారికి ఒక ప్రశ్న వేస్తున్నాను. సోమశేఖర కమిషన్ అనే ఒక కమిషన్‌ను వేసారు ఏలేరు స్కామ్‌కు సంబంధించి. సోమశేఖర కమిషన్‌ను వేసింది ఆయనే. దానిని రివైవ్ చేసినపుడు మరి ఆయనే దానిపై కోర్టుకు ఎందుకు వెళ్లారు ? ఆ భూమి కుంభకోణంలో మీకు పాత్ర వుందా అని అడుగుతున్నాను. మీకు ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు వుందా ? మీకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు వుందా అని అడుగుతున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ఈ రోజు రాజశేఖర రెడ్డి గారికి చిత్తశుద్ధి వుంది. ఆ చిత్తశుద్ధి ఏ విధంగానంటే, క్యాబినెట్‌లో సీనియర్ మంత్రిగా వున్న కోనేరు రంగారావు గారితో ఒక కమిటీ వేసారు. మా సీనియర్ మంత్రి గారైన కోనేరు రంగారావు గారి పేరు చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుంది. ఆయన నేతృత్వంలో ఒక కమిటీని వేసారు. ఈ రాష్ట్రంలో పేద వాడికి న్యాయం జరగడం కోసం, భూమిని పంపిణీ చేయడం కోసం, ఎఫెక్టివ్ సూచనలతో ఒక రిపోర్టును ఇచ్చారు. ఆ రిపోర్టులో కనీసం 74 సూచనలను అమలు జరుపవచ్చునని ఎక్స్‌పర్ట్‌లు చెబుతున్నారు.

నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కోనేరు రంగారావు గారి కమిషన్‌ను రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఇన్ టోటో అమలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దాని వల్ల పేద ప్రజానీకానికి ఒక విశ్వాసాన్ని కల్పించాలి. ఇందిరమ్మ రాజ్యం తెస్తామన్న రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో మాత్రమే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని రుజువు చేయాలి. అది మా ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మాత్రమే సాధ్యమవుతుందని మనవి చేస్తున్నాను.

చాలా మంది ఎక్స్‌పర్ట్‌లు చెప్పారు. అమర్త్యసేన్ అనే నోబుల్ బహుమతి గ్రహీత చెప్పారు. ఒక్క భూ సంస్కరణల ద్వారానే ఈ దేశంలో ఆర్థికాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. అంబేద్కర్ గారు, ఈ దేశంలో బాక్‌వర్డ్ ఎకానమీకి కారణం, ల్యాండ్ సిస్టమ్‌లో ఛేంజ్ రాకపోవడమేనని చెప్పారు.

మ.12.20

కోనేరు రంగారావుగారి సూచనలమేరకు అమలుచేయండని తమద్వారా కోరుతున్నాను. దాని ఫలితంగా పేద ప్రజలకు భూసంస్కరణలు అమలుచేయండి. ఈ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీలాంటి పార్టీలు ఎన్ని ఆటంకాలు సృష్టించినా పేద ప్రజలకు ఈ ' ఇందిరమ్మ రాజ్యం ' తేవాలనీ, దానిని అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. బెంగాల్‌లో ఒక ఇండస్ట్రీ పెట్టాలంటే, ల్యాండ్ అక్విజిషన్ కోసం ప్రజలంతా అపోజ్ చేశారు. 14 మంది చనిపోయిన సంగతి అందరికి తెలుసు. ల్యాండ్‌కి సంబంధించి ఇబ్బందులు ఉన్నాయి. ఇండస్ట్రియలైజేషన్ జరగవలసినదే. వ్యవసాయరంగం అభివృద్ధి చెంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలి. ఈ రెండు అబ్జెక్టివ్స్ ఉన్నాయి కాబట్టి వాటిని అచీవ్ చేయాలంటే, ప్రభుత్వ ఆలోచనే కాకుండా, అంబేద్కర్ సూచన ఏమంటే, lands should be under the control of the Government. ప్రభుత్వ ఆధీనంలో భూమి ఉన్నప్పుడు ఆ భూమికి సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కేటాయించాలా, వ్యవసాయానికి

సంబంధించి కేటాయించాలా, ప్రాజెక్టులకి కేటాయించాలా అనేది ప్రభుత్వం ఆలోచించడానికి వీలుంటుంది. ఇది నా ఆలోచన. ఇది ఈ రోజు కొంత కష్టంగా ఉండవచ్చు.

10,15 సంవత్సరాలయినా ఆలోచన చేయవలసి ఉంటుంది. మనందరం ఆలోచన చేయాలి. అంబేద్కర్ ఏ దూరదృష్టితో చెప్పారో, శాసన సభ, పార్లమెంట్ పటిష్టంగా ఉండాలంటే, భూమిని జాతీయం చేయాలన్నారు. అప్పుడే, ల్యాండ్ అక్విజిషన్ సమస్య, ప్రజల పోరాటమూ తగ్గుతుంది. ప్రజాస్వామ్యం పటిష్టం అవుతుందని తెలియచేస్తున్నాను. కోనేరు రంగారావు కమీషన్ సమ సమాజ స్థాపన. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి ఉద్దేశ్యం ఇందిరమ్మ రాజ్యం తేవాలనేదే. రాజశేఖరరెడ్డిగారి హయాంలో ఆంధ్ర రాష్ట్రం, దేశ చరిత్రలో గొప్పగా ఉంది. రాజశేఖరరెడ్డిగారి లాంటి ముఖ్యమంత్రి లేరని అందరూ చెబుతున్నారు. ఈ దేశ ప్రధానమంత్రికూడా చెప్పారు. రాజశేఖరరెడ్డిగారిని చూసి మిగతా వారు నేర్చుకుని, మిగతా రాష్ట్రాలు ఆదర్శవంతంగా తీసుకోండని ప్రధానమంత్రి చెబుతున్నారు. రాజకీయపార్టీలందరికీ చెబుతున్నారు. వారు చేసే మంచి పనులను ఎంకరేజ్ చేసి, ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాలి. కోనేరు రంగారావుగారి కమిటి ద్వారా పేద ప్రజలకు మంచి జరిగేటట్లు, ఇందిరమ్మ రాజ్యం అయ్యేటట్లు చేయాలని ఈ సభాముఖంగా రాజశేఖరరెడ్డిగారి నాయకత్వం పటిష్టం చేసి కోనేరు రంగారావుగారి కమిటిని అమలుచేయాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః మేడమ్ డెప్యూటీ స్పీకర్, గడచిన 8 రోజులుగా, శాసనసభలో ఒక ప్రధానమైన విషయాన్ని చర్చించే అవకాశం చాలా కాలం తరువాత వచ్చింది. నేను కూడా గడచిన 15 సంవత్సరాలుగా చూశాను. భూమి పంపకానికి సంబంధించిన అంశాల మీద ఈనాడు ఇంత పెద్ద చర్చ జరగడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ చర్చలో గౌరవ దేవేందర్‌గౌడ్, పాటూరి రామయ్య, మిత్రులు కిరణ్‌కుమార్, చాడా వెంకటరెడ్డి, నోముల నర్సింహయ్య, అక్బరుద్దీన్, కిషన్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు, గుమ్మడి నర్సయ్య, మాణిక్యవరప్రసాదరావు, టిఆర్ఎస్ నుండి నాయిని నర్సింహారెడ్డిగార్లు ఈ చర్చలో పాల్గొన్నారు. మొత్తం మీద గంటల తరబడి సమయం దీని మీద తీసుకున్నారు. అన్ని విషయాలు వారు మాట్లాడడం జరిగింది. చాలా కాలం నుండి జరుగుతున్న చర్చ. ఈ ప్రభుత్వం దృష్టి సారించిన ఒక ప్రధానమైన సమస్య. కొన్ని సూచనలు చేసి మరింతగా బీద ప్రజలకు ప్రయోజనం కలిగే అంశాల మీద చర్చ వస్తుంది, దాని వల్ల మూడు సంవత్సరాల క్రిందట చేస్తున్న ఈ కార్యక్రమం, మిగిలిన రెండు సంవత్సరాల కాలంలో పెద్ద ఎత్తున ఆ దిశగా ఇంకా ప్రయత్నం చేద్దామనే ఆశ నాకూ, ప్రభుత్వానికి ఉండింది. దురదృష్టవశాత్తు అతి కొద్ది మంది తప్ప మిగతా సభ్యులు దీనిని ఇతర ప్రయోజనాల కోసం వాడుకునే విధంగా వారికి ఈ చర్చ అవకాశాన్ని కల్పించింది. చాలా నిరుత్సాహం కలిగించింది. ఈరోజు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర చూస్తే, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరుణంలో ఈ దేశంలో ఉన్న భూమి ఏ కొద్ది మంది వ్యక్తుల దగ్గరో ఉంది. దీని వల్ల ఏమీ ప్రయోజనం లేదని నాడు పోరాటం చేసిన స్వాతంత్ర్యసమరయోధులు, స్వాతంత్ర్యానంతరం వచ్చిన ప్రభుత్వాలు పెద్దగా ఆలోచించిన తరుణంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. నాటి నుండి చూస్తే, ఈ దేశంలో అతి కొద్ది మంది వ్యక్తుల దగ్గర ఉన్న భూమితో బీద ప్రజల అవసరాలు తీర్చాలంటే, ఈ పెద్దల చేతుల నుండి కొద్ది మంది వ్యక్తుల నుండి ఈ పేదలకు చేర్చాలనే స్ట్రాటజి కాంగ్రెస్‌పార్టీ ప్రధానంగా తీసుకుంది. దేశ వ్యాప్తంగా రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సిద్ధాంతపరంగా కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని చెప్పడానికి మాత్రమే ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో దేశంలో వచ్చిన చట్టాలు కాంగ్రెస్ పార్టీ హయాంలో వచ్చిన భూమిని పేదవారికి చేర్చడానికి చేసిన ప్రయత్నాలు తీసుకుంటే, ఈ దేశంలో చేసిన చట్టాలు చూసినట్లయితే, ఒక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు మాత్రమే

ఈచట్టాలన్నీ రాబడ్డాయితప్ప ఇతర రాజకీయ పార్టీలు అప్పుడప్పుడూ అధికారంలోకి వచ్చినా ఎందుకో ఇటువంటి అంశాల మీద వారు శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల నాడు అటువంటి చట్టాలు ఏమీ కూడా వెలుగుచూడలేదని నాకు అనిపిస్తోంది. ఈ విధంగా మాట్లాడుతున్న పార్టీలు, వ్యక్తులు మధ్య కాలంలో, దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు. ఆ పార్టీలు మూడు సంవత్సరాలు, రెండు సంవత్సరాలు కాదు. ఈ రాష్ట్రంలో 16 సంవత్సరాల కాలం అధికారంలరో ఉన్న పార్టీలు ఉన్నాయి. నేను చూశాను. వారు 16 సంవత్సరాల కాలంలో ఏనాడైనా పేదలకు సంబంధించి చట్టం చేశారేమో అంటే చేయలేదు.
మ. 12.30

భూమితో ముడిపడి ఉన్న చట్టం వలన ప్రయోజనాలు ఉన్నప్పుడు, కొంత మందికి ప్రయోజనం కల్గించే కార్యక్రమాలు చేశారా అని చూస్తే, నాకు ఎక్కడా అది కనిపించడం లేదు. 'దున్నేవాడిదే భూమి' చట్టం 1970లో తీసుకు వచ్చి, గిరిజన భూములను రక్షించే చట్టంగానీ, 1972 వచ్చిన ల్యాండ్ సీలింగ్ యాక్ట్ కానీ, అలాగే 1977లో వచ్చిన బి.ఓ.టి. యాక్ట్, తెలంగాణాలో టెనెన్సీ యాక్ట్, ధనవంతుల చేతుల్లో, పెద్ద పెద్ద భూస్వాముల చేతుల్లో ఉన్న భూములను పేద రైతాంగానికి తరలించే కార్యక్రమాన్ని, ఒక స్ట్రాటజీ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ గడచిన 55 సంవత్సరాలుగా చేసిందని చెప్పడానికే ఇవి చెపుతున్నాను. దేశంలో, రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వాలు వచ్చాయి. ఇటువంటి చట్టాలను ఎందుకు మీరు ఒక్కటి కూడా చేయలేదని అడుగుతున్నాను. ప్రధానంగా, కాంగ్రెస్ పార్టీ పేద వారికి భూమితో ముడిపడి ఉన్నటువంటి అనుబంధాన్ని అర్థంచేసుకొని, తద్వారా వారి స్థితిగతులు పెంచవచ్చు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తారతమ్యాలు తగ్గించడానికి, భూమిప్రధానమైన ఆయుధం అవుతుంది. ఆ భూమిని పంపిణీ చేసే ప్రక్రియను చేపట్టాలనే ఒక సిద్ధాంతపరమైన స్ట్రాటజీతో వెళ్లడం వల్లే ఇది సాధ్యమయింది. చాలా మంది నిరుత్సాహంగా మాట్లాడుతుంటారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లైనా ఏమి ప్రయోజనం ఒరిగిందేమే లేదని అంటారు. అది కరెక్టు కాదు. కొట్లాది మంది రైతుల చేతికి, పేదల చేతుల్లోకి భూమి వచ్చిందంటే, అది స్వాతంత్ర్యం తరువాత, కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిన చట్టాల ఫలితమని మనవి చేస్తున్నాను. ఈ అంశం ఎవరు ప్రస్తావించినా, సూచనలు ఇచ్చిన, నేను స్వీకరించడానికి సిద్ధంగా ఉంటాను. ఎవరు దీని విషయంలో సూచనలు ఇచ్చినా మేమెప్పుడూ అహ్వానిస్తుంటాము. కాంగ్రేసేతర ప్రభుత్వం, పది సంవత్సరాలకు పైగా ఆంధ్ర ప్రదేశ్‌లో పరిపాలించిన తరువాత, రాజశేఖరరెడ్డి గారి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఏ ప్రాంతానికి వెళ్లినా, పేదల సమస్యలు పట్టించుకొనే పరిస్థితి ఉంది. ఎక్కడకు వెళ్లినా, ఇళ్లు లేదనే వారు, పెన్షన్ రావడం లేదనే వారు, ఇతరత్రా ప్రాంతాల్లోకి వెళ్లిన వారు, ఆందోళనకరమైన పరిస్థితి ఉంది. ముఖ్యంగా బీద బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. ఆయన మనస్సులో మాట గురించి వరప్రసాద్ గారు చెప్పారు. ఒక ప్రభుత్వం తాలుక ఆలోచనను పుస్తకము చూసి చదవక్కరలేదు. 9 సంవత్సరాల పరిపాలనలో స్పష్టంగా కనిపిస్తున్నది. రాష్ట్రంలో ఆ ప్రభుత్వంలో ఉన్న పరిస్థితులను ప్రజలు అధ్యయనం చేసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం తీసుకొంటే, భూమికి సంబంధించి ఎవరో వత్తిడి చేస్తే, చేశామనే భావన కొంత వరకు ఉంది. అది కరెక్ట్ కాదు. మే మాసంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్దఎత్తున భూ పంపిణీ కార్యక్రమం చేశాము. ఒక లక్షా,60 వేల ఎకరాలను పంచాము. ఒక పండుగలా ప్రభుత్వం చేసిందంటే దాని అర్థమేమిటి? ఆరు మాసాల్లోనే ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పేద వారికి భూమి ఇచ్చే కార్యక్రమం చేయాలనే నిర్ణయం తీసుకొన్నట్లు లెఖ్ఖ. మీరు యాజీటేషన్ చేస్తే మేముఆహ్వానిస్తున్నాము. కానీ, ప్రభుత్వం తాలుకా ఆలోచనలు, ప్రాధాన్యతలను మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ప్రమాణం చేసిన మరు క్షణం నుండే, భూ పంపిణీ చేసే అంశం మనది.

ఈ రాష్ట్రం పది సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేసింది. ఈ కార్యక్రమాన్ని చేయాలన్న అభిప్రాయం నిర్ణయం తీసుకోవడం వల్లే ఇది సాధ్యమయిందని మనవి చేస్తున్నాను. రెండవ సారి , ముడవ సారి కలిపి నాలుగు లక్షల 37వేల ఎకరాల భూమిని పంపిణీ చేశాము. ప్రతిపక్ష నాయకులు, మిగతా వారు మాట్లాడుతూ, పనికి మాలిన భూములు, ఇప్పటికే సాగులో ఉన్న భూములు, ఇచ్చారని అన్నారు. లీగల్ హెయిర్స్‌కి ఇచ్చారని అన్నారు. ఈ రోజు శాసనసభలో చెపుతున్నాను. భూ పంపిణీ అంటే కేవలం భూమి సాగు చేసుకోవడం కాదు. భూమి పంపిణి అంటే, ఆ భూమిపై యాజమాన్య హక్కు కలిగి ఉండడం. ఈ దేశంలో పుట్టిన ప్రతి భారతీయుడు ఏమనుకొంటాడంటే, అయ్యో పేదవాడిగా పుట్టాను, చనిపోయే లోపు నాకంటూ ఒక ఎకరం భూమి ఉంటే చాలు, భూమి లేని వాడుగా చనిపోతే ఆ గౌరవం హోదా భిన్నంగా ఉంటుందని కలలు కంటూ ఉంటాడు. అలాంటి భూమి కల వాడుగా చేయాలంటే, కేవలం ఆ భూమి ఉంటే సరిపోదు. ఆ భూమికి యాజమాన్య హక్కులు కలిగే కార్యక్రమం చేయాలి. మీ కాలంలో ఆ కార్యక్రమాలు చేయలేదు. ఈ వేళ అది చిన్న విషయం క్రింద చూపించాలని అనుకొంటున్నారు. మీకు అది జ్ఞాపకం కూడా లేకుండా పోయింది. ఆసక్తి లేకుండా పోయింది. నాలుగు లక్షల 37 వేల ఎకరాలు పంపిణి చేసినప్పుడు ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ, ఎల్లమ్మ గారిది మూడు ఎకరాలు, అప్పన్న గారిది రెండు ఎకరాలు, అటువంటి కంప్లైంట్స్ చేస్తున్నారు. ఇది ధర్మమా అని అడుగుతున్నాను. ఇదేనా ఒక ప్రతిపక్ష నాయకులు చెప్పేటటువంటి సందర్భంలో మాట్లాడే అంశం. 4లక్షల 37వేల ఎకరాలు పంపిణీ చేసేప్పుడు, ముఖ్యమంత్రి గారు ఇక్కడ స్క్రూటినీచేసి పంపణీ చేస్తారా లేక ఒక రెవెన్యూ మంత్రి స్క్రూటినీచేసి పంపిస్తాడా అని అడుగుతున్నాను. ఒక విధానం, పారదర్శకమైన పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. దాన్ని అధికారులు యింప్లిమెంట్ చేస్తారు. గతంలో ఉన్న పద్ధతికి భిన్నమైన పద్ధతిని ప్రవేశపెట్టాము. ఒకసారి భూమి ఇస్తే, ఆ భూమి రికార్డుల్లో నమోదు కాకపోతే , కొన్ని సంవత్సరాల తరువాత ఆ భూమిని బలవంతంగా లాక్కునే పరిస్థితులు ఉత్పన్నమైతే, నాది అని ఋజువు చేసుకోడానికి బాధ పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. భూమి ఇస్తే సర్వే స్టోన్స్ వేసి అప్పజెప్పడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ఉన్నాయి. టైటిల్ డీడ్, పాస్ బుక్ ఇవ్వడానికి ఇబ్బంది పెట్టే పరిస్థితులు ఉన్నాయి. ఇవన్నీ పుచ్చుకొంటే, భూమిని అభివృద్ధి చేయడానికి నిదులు లేక అభివృద్ధి చేసుకోలేకపోయారు. అందుకని, మన ముఖ్యమంత్రి గారు సమగ్రంగా అధ్యయనం చేసి ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు. భూమిని పంపిణీ చేసేప్పుడు, మనం ఎంపిక చేసే విధానం, ఆ నియోజక వర్గం నుండి ఎంపికైన శాసన సభ్యుల అధ్యక్షతన ఎంపిక చేసే విధానాన్ని మేము అమలు చేశాము. అన్ని పార్టీల సభ్యులు ఉంటారు. సోషల్ వర్కర్స్ ఉంటారు. మార్గదర్శకాలు ఇక్కడ నుండి జారీచేసి తద్వారా ఎంపిక చేశాము. ఎంపిక చేసిన వారికి మేమేమి చెప్పామంటె, తహశీల్దారు కార్యాలయం నుండి సి.సి.ఎల్.ఏ. కార్యాలయం వరకు, పంపిణి చేసిన ముందు రోజునే వెబ్‌సైట్ లో వారి పేరు, అడ్రసు, ఎంత విస్తీర్ణం ఇస్తున్నాం, ఏ సర్వే నెంబరు వంటి వివరాలు పెట్టాలని పెట్టాము. ఎందుకంటే ఏనాడైనా ఆ భూమికి ప్రమాదం వస్తే, అన్ని కార్యాలయాల్లో పూర్తి వివరాలు ఉండాలని, అందరికి యాక్సెప్టబుల్‌గా ఉండాలని ఆ నిర్ణయం తీసుకొన్నాం. భూమి ఇస్తే, సర్వే స్టోన్ ఫిక్స్ చేసి, టైటిల్ డీడ్ ఇచ్చి, పాస్ బుక్స్ ఇచ్చి పండుగ మాదిరిగా ఈ కార్యక్రమాన్ని చేయాలని అనుకొన్నాము. పేదలకు భూ పంపిణీచేసే కార్యక్రమం ఈ ప్రభుత్వానికి ఒక పండుగ. పండుగ వాతావరణంలో ఒకే రోజున అందరికి పెద్ద ఎత్తున పంపిణీ చేసే కార్యక్రమం గత మూడు సంవత్సరాలుగా చేపట్టామని తెలియజేస్తున్నాను. దీనిని విమర్శిస్తున్నారు. తెలియక అంటున్నారు. ఎక్కడైనా ఆ శాసనసభ్యులు, తహశీల్దారు పొరపాటున సాగు యోగ్యంకాని భూమి ఇచ్చి ఉంటే, ఎంపిక జరిగేప్పుడు పొరపాటు జరిగి ఉంటే, అది మోసగించడం కాదు కదా. వ్యవసాయంలో అనేక రకాలైన మార్పులు వచ్చాయి. సాంకేతిక విజ్ఞానం పెరిగింది. అనేక రకాలైన పంటలు వచ్చాయి. ఏక్కడేది వినియోగించాలో అది చేయమంటున్నాము. సాగుకు ఉపయోగం కాని భూమి, తాహశీల్దారో, శాసనసభ్యులో

సంబంధిత కమిటీలో ఉన్న వారో సూచిస్తే, పంపిణీ చేస్తే అది విడిచిపెట్టాలని కోరుతున్నాను. దాని స్థానే అర్హమైన భూమి ఏదైనా ఉంటే అది ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. దీంట్లో ఒక లబ్దిదారుని మోసగించడానికి, ప్రభుత్వం చేసిన ప్రయత్నమేమిటో చెప్పాలని కోరుతున్నాను. ఎక్కడైన భూ పంపిణీలో చిన్న పొరపాట్లు జరిగితే, ముఖ్యమంత్రి గారు, మంత్రిగారు, సిసిఎల్ఏ కి సంబంధమేమిటని అడుగుతున్నాను. ఒక విధానం ప్రభుత్వం ప్రకటిస్తుంది. దాని అవసరమైన మార్గదర్శకాలు ప్రభుత్వం చేస్తుంది. దాని పరిధిలో యంత్రాంగం పనిచేస్తుంది. నేటి విధానంలో అందరూ పార్టిసిపేట్ చేస్తున్నారు. ఇంకా కొంతమంది శాసనసభ్యులు కరుడుగట్టిన తనం, ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, ఏమిటో వారి వారి ప్రాంతాల్లో నియోజకవర్గ భూ పంపిణీ క మిటీకి అధ్యక్షులుగా ఉన్నవారు, భూ పంపిణీ చేయడానికి అవకాశం ఉన్న పరిస్థితులు నా దృష్టికి వచ్చాయి. శ్రీకాకుళం జిల్లా నుండి అన్ని ప్రాంతాల్లో ఇది కనిపించింది. ముఖ్యంగా కాంగ్రెస్‌కి వ్యతిరేకమైన శాసనసభ్యులు అవి చేయకపోగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేస్తుంటే.

మ.12.40

చాలా ప్రాంతాలలో, శ్రీకాకుళం జిల్లాల నుండి అన్ని ప్రాంతాలలో వచ్చినట్లు నాకు కనిపించాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌కు వ్యతిరేకమైనటువంటివి ఇవి. వారు చేయకపోగా, కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని పెద్దయెత్తున చేస్తూ వుంటే, అధ్యక్షులుగా ఆ సమావేశాన్ని పెట్టకుండా, బీదవాడికి భూమి చెందకుండా అడ్డుపెట్టే సందర్భాలు నా దృష్టికి వచ్చాయి. ఇది చాలా విచారకరం. ఈ పరిస్థితులలో నన్ను కూడా ఒక సామాన్యుడు అయ్యా, ప్రభుత్వం భూమి నిర్ణయించింది. గడచిన అనేక దశాబ్దాలుగా ఇట్లాంటి కార్యక్రమాలు నోచుకోలేదు. నేడు అయితే భూమి ఇచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. ఈనాడు కూడా ఈ భూమి రాకపోతే మరలా ఈ భూమి వచ్చే అవకాశం లేదు. అందుచేత ఈనాడు భూమి ఇచ్చే కార్యక్రమం చేయాలండీ అన్నాడు. తప్పనిసరి పరిస్థితులలో నేను మా అధికారులను అడిగాను. ఒకవేళ శాసనసభలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాన్ని వ్యక్తిగతంగా, స్వతహాగా వ్యతిరేకులు అయివుంటే, పేదవాళ్లకు భూమి అందడం అనేది వాళ్లకు ఆసక్తి లేని అంశం అయితే అలాంటి సందర్భాలలో ఇన్‌ఛార్జ్ మినిష్టరును పెట్టో, ఇంకొకరిని పెట్టి ఇప్పించే ప్రయత్నాన్ని ఆలోచించి, మాడిఫై ఆర్డర్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోమని చెబుతున్నాను. ఇంకా ఎవరైనా శాసనసభలో మీరు ఆలోచన చేయండి. మీరు ఇప్పటికైనా మీ ప్రాంతాలలో వున్నటువంటి భూమి పంపిణీ చేసే కార్యక్రమం నాలుగో విడతలో అలాంటి భూములన్నీ తీసివేయడం జరిగింది. ఈ శాసన సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. భూమి పంపిణీ చేసే కార్యక్రమం, పేద వాడికి భూమి ఇచ్చి ఆ గ్రామంలో భూమి కలిగినవాడిగా, వారికి ఒక హోదా ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వ ఎజెండా. దాని ద్వారా పేదరికం, తారతమ్యాలు గ్రామాలలో తొలగించాలనే ప్రయత్నం ఈ ప్రభుత్వ లక్ష్యం. దీనికి ఎవరు అడ్డు వచ్చినా ఆ కార్యక్రమాన్ని ఆపేది లేదు. దానికి అనుగుణంగా ఆర్డరును విడుదల చేసే కార్యక్రమాన్ని చేస్తాము. శాసన సభలో వున్నటువంటి గౌరవసభ్యులకు, రాష్ట్రంలోని ప్రజలకు కూడా చెబుతున్నాను. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా ఇట్లాంటివి ఆగిపోతే సంబంధిత ఇన్‌ఛార్జ్ మినిష్టరును, శాసన సభ్యులను అప్రోచ్ అయిన తరువాత కాదంటే మీరు ఇన్‌ఛార్జ్ మినిష్టరును కలవండి. భూ పంపిణీ చేసే కార్యక్రమానికి ఎవరు అడ్డు వచ్చినా ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిలుపుకొనేది లేదు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లి కార్యక్రమం చివరి క్షణం వరకూ, ఈ ప్రభుత్వం వున్నటువంటి చివరి క్షణం వరకూ, ఈ రాష్ట్రంలో సాగుకు యోగ్యం వున్నటువంటి భూమి చివరి ఎకరం వరకూ చట్టపరమైనటువంటి అవరోధం వున్నా, పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధముగా వుంది. ఇదొక విధానపరమైనటువంటి నిర్ణయమని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. కొంతమంది మిత్రులు 60 వేల ఎకరాలు అంటున్నారు. 60 లక్షల ఎకరాలు అంటున్నారు. ఇంకొక మిత్రులు కోటి ఎకరాలు

అన్నారు. నిజం, మాకు చాలా సంతోషకరమైన విషయం. నిజంగా 60 లక్షల ఎకరాలు వుంటే సరదాపడి మూడు సార్లు కాదు, ముప్పయి సార్లు భూ పంపిణీ పెట్టి చేసే కార్యక్రమం చేస్తున్నాము. లేదు, కోటి ఎకరాలంటే పందసార్లు భూ పంపిణీ చేసే కార్యక్రమం చేస్తాము. ఈ ఐడియాలజీ మాది. దీనిలో మీరు కూడా భాగస్వాములు అయితే మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. భూమి పేదవారికి చేరాలనే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీది. అందుకే ఇన్ని చట్టాలు ఈ రాష్ట్రంలో తీసుకోవడం జరిగింది. ఈ చర్యలు తీసుకోవడం జరిగింది. స్వాతంత్ర్యం తరువాత ఇన్ని లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసే కార్యక్రమం జరిగిందంటే అది కేవలం ఈ ప్రభుత్వాలు తీసుకువచ్చిన చట్టాలు. కాంగ్రెస్ పార్టీకి దీని పట్ల చిత్తశుద్ధి కలిగి వుండడం మాత్రమేనని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఈ సందర్భముగా మీకు ఒకటి మనవి చేస్తున్నాను. దేశంలో పంపిణీ చేసినటువంటి భూమిని మీరు చూస్తే కేవలం ప్రభుత్వ భూమి ఒక కోటీ నలభై ఏడు లక్షలు మాత్రమే దేశంలో భూమి పంపిణీ జరిగింది. రాష్ట్రంలో భూ పంపిణీకి సంబంధించి ఒకసారి స్టాటిస్టిక్స్ చూస్తే వ్యవస్థలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసినటువంటి కృషిని నేడు కూడా మనం విస్మరించలేము. వారిని అభినందించకుండా వుండలేమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో 49 లక్షల ఎకరాల భూమి, ఇప్పటికే మూడు సార్లు పంపిణీ చేసిన 4 లక్షల 37 వేల ఎకరాలతో కలుపుకొని 48 లక్షల చిల్లర ఎకరాల భూమిని పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. అంటే ఈ దేశంలో పేదవాళ్లకు పంపిణీ చేసినటువంటి భూమిలో మూడోవంతు భూమి ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే పంపిణీ జరిగిందంటే ఇదొక గొప్ప విషయం. దీనిని ఎవరూ మభ్యపెట్టలేరని మనవి చేస్తున్నాను. అందుచేతనే మిత్రులు, ఉద్యమాలు చేస్తున్నటువంటి మిత్రులతో కిరణ్ కుమార్ గారు మాట్లాడినప్పుడు గాని, ఇతరులు మాట్లాడినప్పుడు గాని అంటున్నాం. ఇతర ప్రాంతాలలో ఇంకా ఆదర్శంగా వున్నటువంటి ఎగ్జాంపుల్స్‌ను మీరు చెప్పినప్పుడు మేము తప్పకుండా స్వీకరించుతామని, స్వీకరించడానికి సిద్ధముగా వున్నామని చెబుతున్నాము. నిర్ణయాలు చేయడానికి ఏదైనా సందర్భం వస్తే దానికి అవసరమైనటువంటి ఆర్డర్స్ మార్చుకోడానికి సిద్ధముగా వున్నాము. అలాంటివి ఏవైనా వుంటే చెప్పాలన్నాం. ఆంధ్ర ప్రదేశ్ నేను ఆదర్శంగా వుందని అనడంలో, దానిలో ఏలాంటి, ఏలాంటి సందేహం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను అడుగుతున్నాను. గడచిన తొమ్మిది సంవత్సరాలలో ఇట్లాంటి కార్యక్రమాల మీద ఆసక్తి లేనప్పుడు, అట్లాంటి ప్రభుత్వాలు వున్నప్పుడు ఎందుకు ఆనాటి ప్రతిపక్షాలు దీని మీద పెద్దయెత్తున ఉద్యమం చేయలేకపోయిందని పరిశీలించినప్పుడు చాలామంది పెద్దలు నాకు చెప్పారు. ఎప్పుడైనా కాచిన చెట్లకు రాళ్లతో కొడితే కాయలు పడతాయి తప్ప, వట్టి చెట్లను రాళ్లతో కొడితే ఏమి ప్రయోజనమని చాలా క్లియర్‌గా ఒక వృద్ధ కమ్యూనిస్ట్ నాకు శ్రీకాకుళంలో చెప్పడం జరిగింది. అలాగే మా ప్రాంతములో, మా వూళ్లలో నేను చిన్నప్పుడు మా వీధి వెంబడి ఆహారం కోసం బిచ్చగాళ్లు మధ్యాహ్నం వీధి వెంబడి వస్తే, ఎప్పుడూ మీరు ఈ వీధి ఎందుకు వస్తారని నా పక్కనున్న పెద్దాయన ఒకరు అడిగితే అయ్యా, వేసిన చేయి ఎక్కడుంటే అక్కడికి వస్తాము కాని వెయ్యని చేతులకు వెళ్లి కాళ్లు విరగ్గొట్టుకోవడం ఎందుకు అని అనడం జరిగింది. ఇవన్నీ చూసి నాకు తెలిసిందేమిటంటే ఏ ప్రభుత్వం అయితే ఏ విషయాల మీద శ్రద్ధ వహిస్తుందో, ఆ ప్రభుత్వానికి సూచనలు ఇవ్వడానికి ఎవరైనా ముందుకు వస్తారు. అలాగే కమ్యూనిస్ట్ మిత్రులు సిపిఐ గాని, సిపిఐ(యం) గాని, ఇతర మిత్రులు ముఖ్యమంత్రి గారిని కలసి భూ పంపిణీ చేసినప్పుడు వారు సంతోషించి, అభినందించారు. నేను కూడా వున్నాను ఆ మీటింగులో. గడచిన పది సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేసిన అంశాన్ని మీరు టేకప్ చేశారని ముఖ్యమంత్రి గారితో అన్నారు. పెద్దయెత్తున చేస్తున్నారు, ఇందులో మరింత పెద్దయెత్తున భూమి పంపిణీ చేయడానికి అవకాశం వుంది. మీరు దానిని టేకప్ చేస్తే, సూచన ఇస్తే, ముఖ్యమంత్రి గారు అధికారులతో మాట్లాడి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మరింత భూమికి యజమానులుగా చేయడానికి ఏదైనా అవకాశం వుంటే దానిని పరిశీలించమని కోరితే, ఇదే క్యాబినెట్‌లో వుండేటటువంటి

మిత్రులు అన్నారు. రంగారావు గారి అధ్యక్షతన ఒక కమిటీ వేసే కార్యక్రమం జరిగింది. ఇది కేవలం ఈ ప్రభుత్వం ఐడియా. మీకు కూడా ఈ అంశాల పట్ల ఆసక్తి వుండడం చేత మీరు కూడా చెప్పారు. చేస్తున్న కార్యక్రమాన్ని మీరు అభినందించారు. ఆవేళ నేను కూడా వున్నాను. రంగారావు గారి నివేదిక ప్రభుత్వానికి అందింది. రంగారావు గారి కమిటీ నివేదికను చంద్రబాబు నాయుడు గారు కూడా అడుగుతున్నారు. నాకు చాలా ఆశ్చర్యం వేసింది. రంగారావు గారి కమిటీ, రంగారావు గారి కమిటీలో వున్న అంశాలు గానీ, అందులో దానికి సంబంధించిన అంశాలు గానీ టిడిపి ఎప్పుడైనా, గడచిన తొమ్మిది సంవత్సరాలలో ఎప్పుడైనా చూసిందా అని అడుగుతున్నాను. ఎప్పుడైనా మీకు ఆలోచన వచ్చిందా అని అడుగుతున్నాను. రంగారావు గారి కమిటీ గురించి మీరు కూడా అంటున్నారు. ఇటీవల కొద్దిగా కోపం వచ్చినటువంటి కమ్యూనిస్ట్ మిత్రులు, వారు కూడా అనగా నాకు చాలా ఆశ్చర్యం వేస్తుంది అధ్యక్షా. నేను ఒకసారి ఒక పేరు చూశాను. ఎందుకంటే ఎవరైతే శంకరాన్ని గురించి రిఫర్ చేశారో, ఆ శంకరన్ గారు ఒక లేఖ రాశారు. లేఖ రాసేటప్పుడు ఆ లేఖలో అన్నారు. చంద్రబాబు నాయుడు గారు భూమికి సంబంధించిన అంశాలు వెంటనే టేకప్ చేస్తామని అన్నారు. నాలుగు సంవత్సరాలు అయింది కాని మీరు శ్రద్ధ తీసుకోలేదు. మీరు కూడా శాసనసభలో ఒక సందర్భంలో నాలుగు సంవత్సరాలుగా ఏ కార్యక్రమం చేపట్టలేదని అంగీకరించారు. అట్లాంటి చంద్రబాబు నాయుడు గారిని ఇప్పుడు పోరాటానికి రమ్మనమని రాఘవులు గారు పిలుస్తున్నారు. పోనీ ఆయన రమ్మంటే రమ్మన్నాడు, ఎందుకంటే వాళ్లు మద్దతు ఇచ్చి చేసే కార్యక్రమం. చంద్రబాబు నాయుడు గారు తందానా, తానా అని ఇప్పుడు పోరాటానికి వస్తామని అన్నారు. ఇది ఎంత ఆశ్చర్యం అంటే చంద్రబాబు నాయుడు గారు, టిడిపి పార్టీ భూ పోరాటం. ఇది కేవలం రాజకీయాల కోసం మాట్లాడే మాటలు తప్ప ఈ శాసన సభలో ఇలాంటి మాటలు మాట్లాడడం ద్వారా ఏమైనా వుందా అని అడుగుతున్నాను. ఇది ఎంత అన్యాయం? ఆయన పిలవడం బాగుంది, ఈయన తందానా, తానా అని పోరాటం. రాష్ట్రం అంతటా పోరాటం చేస్తున్నారు. ఎక్కడ పోరాటం చేస్తున్నారండీ? మీరు పెద్ద అధ్యయనం చేసి, 2020 అనేటటువంటి నివేదికను మీరు అధికారంలో వున్నప్పుడే విడుదల చేశారు. ఆ నివేదికలో, రిపోర్టులో ఎక్కడైనా పేదవాడికి ఇచ్చే భూమికి సంబంధించినటువంటి ప్రస్తావన, అంశాలను ఏనాడైనా దానిలో మీరు ప్రస్తావన చేశారా? అని అడుగుతున్నాను. ఒకవేళ 2020 వరకూ ఈ రాష్ట్రంలో మీ ప్రభుత్వం వుండి వుంటే పేదవాళ్లు పూర్తిగా సఫా అయిపోతారని మీకు మనవి చేస్తున్నాను. పేదవాళ్ల కార్యక్రమాల పట్ల మీరు మాట్లాడేది ఏమిటని అడుగుతున్నాను. భూమికి సంబంధించిన అంశాలలో మీరు కాంగ్రెస్ పార్టీకి సలహాలు ఇచ్చేవాళ్లా, మీరు సలహాలు ఇస్తారా అని అడుగుతున్నాను. రామయ్య గారు మాట్లాడారు. వాళ్లు మొదటి నుండీ ఆ అంశాల మీద పని చేస్తున్నారు. ఆయనంటే కూడా నాకు గౌరవం వుంది. కాని ఆయన ఒక మాట, చాలా బాధాకరమైన మాట మాట్లాడారు. చాలా సలహాలు ఇస్తూనే ఒక విషయం చెప్పారు. మీరు ఇళ్లు కడుతున్నారు, ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఇచ్చేస్తున్నారని చెబుతున్నారు. చాలా బాధపడ్డామని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వాలు, ప్రజా ప్రభుత్వాలు ఏర్పడిన నాటి నుండీ చూస్తే, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినప్పుడు ప్రతి బీదవాడు ముఖ్యం అనుకుంటే, ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ కార్యక్రమానికి అడ్డుకుంటే, అయ్యో ధనం లేకా, కులం లేకా, బలపరిచే రాజకీయ దన్ను లేకా, లేదా నేను ప్రేమించినటువంటి రాజకీయ పార్టీ అధికారంలో లేకా, లేదా నాలుగు ఓట్లు వేయించే కండబలం నాకు లేకా, ఇలాంటి అర్హత వున్నప్పటికీ కూడా నాకు పథకం అందకుండా వుందే అని ఆవేదన చెందినటువంటి సందర్భాలు గడచిన 50 సంవత్సరాలుగా అన్ని రాష్ట్రాలలో వున్నాయి, దేశం అంతా వుంది.

మ.12.50

దేశం అంతా ఉంది. మన రాష్ట్రంలోనే అని లేదు. రాష్ట్రంలో ప్రజలు అధ్యయనం చేసిన తరువాత ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసిన విధానాన్ని గౌరవ సభ్యులు ఆలోచించాలి. ఇళ్లు కావలసిన వారు ధరఖాస్తు పెట్టక్కరలేదు. ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ పథకం క్రింద ఎంపిక చేసిన గ్రామాలకు వెళ్లి అర్హత కలవారిని ఎంపిక చేసి వారికి ఇదిగో మీకు ఇల్లు కట్టుకోవడానికి పట్టా ఇచ్చే విధంగా చేశాము. పెన్షన్ కోసం ధరఖాస్తు పెట్టక్కరలేదు. ఎమ్ఎల్ఏ వద్దకు, అధికారుల వద్దకు, మంత్రి చుట్టూ తిరగనక్కర లేదు. ఇంటికి వచ్చిన అధికారి ఒంటి మీద పచ్చ చొక్కా ఉందని, ఇంటి మీద పచ్చ జండా ఉందనో ఈ ప్రభుత్వం చూడదు. నిష్పక్షపాతంగా ఎంపిక చేసే ప్రక్రియ ఈ ఒక్క రాష్ట్రంలోనే ప్రవేశపెట్టింది. రామయ్యగారికి మనవి చేసేదేమంటే ఒక్క అధికారి ఆశపడి పొరపాటు చేయవచ్చు. కాని ప్రభుత్వం ప్రకటించిన ఎంపిక చేసే విధానాన్ని మీరు ప్రశంసించకుండా ఉండలేదు. ఈ ఎంపిక విధానం ఏ రాష్ట్రంలో లేదు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ఇటువంటి ప్రకటన చేయలేదు. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మరల అధికారంలోకి రావడానికి కేవలం సంక్షేమ పథకాలు వల వేసి, మరల ఎలా కుర్చీ నిలబెట్టుకోవాలనే ఆలోచన చేస్తారు తప్ప రాజశేఖర్ రెడ్డిగారి మాదిరిగా ధైర్యంగా అర్హులైన పేద వారిని ఎంపిక చేసే విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మునుపెన్నడూ లేని విధంగా చేయడం జరిగింది. పిరికి పందలు , ధైర్యం లేని వారు, కుర్చీ కోసం చేసే వారు ఇలాంటి పనులు చేయలేరు. పెద్దలు రామయ్యగారు ఇటువంటి వాటిని చూసి హర్షించకపోతే కష్టం . ప్రభుత్వంలో ఉన్న వారు ధైర్యంగా ఇలాంటి ప్రకటనలు చేసిన వారు ఇటువంటి విధాన నిర్ణయాలు తీసుకున్నప్పుడు ప్రశంసించాలి. కండలు తిరిగిన వారికి పెన్షన్ ఇచ్చే పరిస్థితి ఉండేది. ఒంటి మీద పచ్చ చొక్కా ఉందా, ఇంటి మీద పచ్చ జెండా ఉందా అని చూసి ఎంపిక చేసే పద్ధతి ఉండేది. ఏ రాజకీయ పార్టీ అయినా అర్హత గల వారు ఉంటే సంబంధిత అధికారులకు అందించండి. దానిలో వెనుకంజ వేసే ప్రయత్నం లేదనే మా చెబుతున్నాము. ఇలాంటి సందర్భాలలో మీరు ఇలాంటి మాట అనడం ధర్మమా? పేదల సమస్యల పట్ల మీరు స్పందించిన తీరును సహజంగా ప్రజలు గౌరవిస్తారు. ఈ సందర్భంలో ఎందుకిలాంటి నిర్ణయం తీసుకున్నారు? గడచిన కాలంలో ఇళ్లకు సంబంధించి ఈకార్యక్రమాలు చేయలేదు. మూడు సంవత్సరాలుగా ఒక విధాన ప్రకటన చేసింది. రాష్ట్రంలోని పేదవారందరికి ఇళ్లు కట్టాలని భూమి అక్వైర్ చేసి ఇల్లు ఇవ్వాలని మీ ముందుకు వచ్చాము. స్థలాల అక్విజిషన్ కోసం రు.500కోట్లు ప్రొవిజన్ 20 లక్షల ఇళ్ల కోసం పెట్టాము. ఇళ్లు శాంక్షన్ చేసిన తరువాత ఈ యాజిటేషన్ చేస్తున్నారు. ఇతరత్రా ప్రయోజనాల కోసం చేస్తున్నారని కొంతమంది విమర్శిస్తే మీరు కొంతమంది బాధ పడవచ్చు. రాష్ట్రంలో మూడవ వంతు గ్రామాలకు మారు మూల ప్రాంతాలకు ఇళ్లు లేని వారికి స్థలం లేని వారికి సర్వే చేసి ఇస్తున్నారు. ఆ గ్రామంలో ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వ భూమి, లేదంటే ప్రయివేటు భూమి అక్వైర్ చేసే కార్యక్రమాన్ని ఆర్థిక సంవత్సరంలో అమలు చేస్తున్నాము. అయినా యాజిటేషన్ చేస్తామంటే ఎలా? మొదటి సంవత్సరంలో 20 లక్షలు శాంక్షన్ ఇచ్చాము. రెండవ సంవత్సరంలో ప్రవేశించాము. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు చెబుతున్నారు.

(అంతరాయం)

రాష్ట్రంలో 50 లక్షల మంది ఉన్నారని అంచనాకు వస్తే , ఆ విధంగా ప్రభుత్వం ముందుకు పోతుంటే చంద్రబాబుగారు ఒక మాటన్నారు. సుదీర్ఘమైన తొమ్మిది సంవత్సరాలు అధికారం ఇస్తే అంటే మా ప్రభుత్వ కాలానికి మూడు రెట్లు కాలం ఇస్తే అప్పుడు మీరు ఆలోచన చేయలేదా? అటువంటి ఆలోచన ఎందుకు రాలేదు. పట్టా ఇచ్చి ఇల్లు ఇవ్వకుండా వదలి వేయడం కాని , ఇల్లు ఇచ్చి భూమి ఇవ్వకుండా ఉండడం కాని మేము చేయలేదు. భూమి ఇస్తే భూమికి అవసరమైన అన్ని హద్దులను ఇచ్చి పంపిణీ చేసి తరతరాలుగా ఉన్న

రికార్డులను ఇచ్చి అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులను సమకూర్చే కార్యక్రమం చేస్తున్నాము. ఇల్లు లేకపోతే ఇల్లు, స్థలం లేకపోతే స్థలం ఇచ్చే విధానం మాది. ఒక ఆర్థిక సంవత్సరంలో అప్పుడే అమలు చేశాము. రు.500 కోట్లలో రు.98 కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. అంటే మొదటి దశలో రు.98కోట్లు మాత్రమే సరిపోయింది. ఈ సంవత్సరం ఎంత అవసరమైతే అంత ఖర్చు పెడతాము. రు.200 కోట్లు అయినా ఖర్చు పెట్టి భూమి సేకరించే కార్యక్రమం చేస్తున్నాము. ఈ సంవత్సరం 50 లక్షల ఇళ్లు అవసరమైన భూమి ఇస్తాము. అవసరమైతే కంపెన్సేషన్ గవర్నమెంట్ పే చేస్తుంది. రు. 500 కోట్లు పేద వారికి ఖర్చు చేయడం లేదు, అన్యాయం చేస్తున్నారని అంటున్నారు. అటువంటి అపోహలు అవసరం లేదని కమ్యూనిస్టు వారికి మనవి చేస్తున్నాము. ఈ సందర్భంలో యాజిటేషన్ చేస్తే ప్రజలలో కొంత అయోమయంగా ఉంది. కేవలం మిమ్ములను ఒప్పించడానికి , కన్‌విన్స్ చేయడానికి మాత్రమే జనం వస్తున్నారని అంటున్నారు. పట్టణాలలో ఇళ్లు లేని వారున్నారనేది వాస్తవం . 60 లక్షల మందికి ఇళ్లు కట్టించే కార్యక్రమం చేస్తున్నామని అంటే మేము ఉద్యమం చేస్తే మా వెనుక వస్తున్నారని అంటున్నారు. ఇళ్లు ఉన్న వారికి కూడా ఇళ్లు ఇస్తామని చెబుతున్నారు. ఇది సాధ్యమా? అది ప్రభుత్వ విధానం కాదు. ఇళ్లున్నవారికి ఇల్లు ఇచ్చే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేయదు. ఇల్లు లేని వారికి నిరుపేదలకు ఇల్లు ఇస్తామని అంగీకరిస్తున్నాము. ఇల్లు లేని వారు ఈ రాష్ట్రంలో 60 లక్షల మంది ఉన్నారు. వారికోసం ఈ కార్యక్రమం తీసుకుంది. ఏదైనా సందర్భం వచ్చినప్పుడు ఈటివి, ఈనాడు పేపర్సు కూడా వారి గెజిట్ క్రింద భావించిన సర్వే చేస్తున్నాయి.

(అంతరాయం)

ఇది సమర్థనీయం కాదు. నేడు రాజశేఖర్ రెడ్డిగారు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకుంటున్నారు.

మ. 1.00

అజిటేట్ చెయ్యడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఇతర రాష్ట్రాలలో నిరుపేదలు లేకుండా, ఇళ్లు కట్టిన సందర్భాలున్నాయి, మీరు ఆదర్శంగా తీసుకోండి అని చెప్పవచ్చు. ఇంతకు ముందు ప్రభుత్వాలు, ఇంత కంటే ఘనంగా చేసాయి, ఆ పద్ధతులను అనుసరించండని కూడా చెప్పవచ్చు. ఏవీ లేకుండా, ఊరికే అజిటేట్ చేస్తే, మీ పట్ల అనుమానం వస్తుంది. బీద ప్రజల సమస్య కాకుండా, ఇది ఒక రాజకీయ సమస్య అనే అపోహ వచ్చే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను. నిన్న ఈటీవీలో వచ్చినటువంటి అంశం పై ప్రజలు 75 శాతం వ్యతిరేకించారని మనవిచేస్తున్నాను. కేవలం ఇరవై అయిదు శాతమే భూ పోరాటం సమర్థనీయం అని సమర్థించారు. ఇది కేవలం మన ఒక్కరి సమస్య కాదు. ఒక ప్రభుత్వం, బీద వాళ్లకు పనిచెయ్యాలని, బీద వారి సమస్యల మీద పనిచెయ్యాలని ఒక ఒపినీయన్ మీద అడిగినటువంటి పోల్. మీరిచ్చిన సమస్యల పై కూడా ప్రభుత్వం స్పందించింది. దీనిని సమర్థించాలి. ఘర్షణ వాతావరణం క్రియేట్ చెయ్యాలని ప్రయత్నం చెయ్యడం మంచిది కాదు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలు ప్రశాంతమైనా జీవనాన్ని కోరుకుంటున్నారని, ఘర్షణ వాతావరణాన్ని కోరుకోవడం లేదని మనవిచేస్తున్నాను. ఎక్కడైతే భూములు పంపిణీ చెయ్యడానికి ఉన్నాయో, ఆ వివరాలు ఇవ్వండి. ఉన్న చట్టాలలో ఏవి చెయ్యగలమో అవి చేద్దామని చెబుతున్నాను. బి.ఒ.టి యాక్ట్ ఉంది. బి.ఒ.టి యాక్ట్ ఎందుకు సవరించారని అడుగుతున్నారు. వారు మాట్లాడినప్పుడు అభియోగాలు చేశారు. వాటి గురించి నేను మాట్లాడడం లేదు. ఈ ప్రభుత్వ ఆలోచనలను చెబుతున్నాను. క్లారిఫికేషన్స్‌లో స్పెసిఫిక్‌గా అడిగినప్పుడు తప్పకుండా నేను సమాచారం ఇస్తాను. బి.ఒ.టి చట్టంలో ఒక రకమైన ప్రొవిజన్ ఉంది. ఈ చట్టంలో ఈ చట్టం క్రింద అసైన్డ్ చేయబడ్డ భూమి అన్యాక్రాంతం అయితే, అనర్హులకు

అందిన సందర్భం ఉంటే, ఆ భూమిని ప్రభుత్వం తీసుకొని మళ్లీ అదే కుటుంబానికి చెందిన లీగల్ హెయిర్స్‌కి గాని ఆ వ్యక్తికి ఇవ్వాలనే ప్రొవిజన్ ఉంది.

అధ్యక్షా, రాష్ట్రంలో పరిస్థితులు మారాయి. నాడు ఆ ప్రొవిజన్ ఎందుకు పెట్టారంటే, రాష్ట్రంలో పెత్తందారుల పరిస్థితి, భూస్వాముల అజమాయిషీ ఎదుర్కోలేని పరిస్థితులలో ఇదే శాసనసభ ఆ ప్రొవిజన్ పెట్టింది. ఎక్కడైనా ఒకరు బలాత్కారంతో అమ్మేస్తే మళ్లీ ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు అదే లబ్ధిదారుడికి ఉండడం బాగుంటుందని అది పెట్టారు. అలాంటి ప్రొవిజన్ ఉండడం వల్ల ధనవంతులు, పేదల దగ్గరనుండి భూములను వెనక్కి తీసుకోకుండా ఉండే అవకాశం ఉంటుందని నాడు ఆలోచన చేసి ఈ కార్యక్రమం పెట్టారు. నలభై సంవత్సరాల క్రితం, హైదరాబాద్ చుట్టూ కొంత భూమిని అసైన్డ్ చెయ్యబడడం జరిగింది. బి.ఒ.టి యాక్ట్ క్రింద వయిలేషన్ ఉన్నటువంటి భూములను తీసుకోవాలనే నిర్ణయించడం జరిగింది. హైదరాబాద్ కలెక్టర్ రెండు వేల ఎకరాలు ఐడెంటిఫై చేసి, ఈ భూమిని నేను తీసుకొని ఇప్పుడు ఏమి చెయ్యాలో చెప్పండి అనంటే, ఏమి చెయ్యడం ఏమిటి ఈ భూమిని పేదలకివ్వాలని అన్నాము. ఇప్పటికే అక్కడ, అన్ని ప్రాంతాలలో కట్టడాలు, కాలనీలు వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో బ్రతుకు కష్టం అయ్యింది. అందరూ ఇక్కడికి వచ్చే పరిస్థితి వచ్చింది. విలాసాల కోసం, వినోదాల కోసం, చదువుల కోసం ఈ ప్రాంతాలకు వచ్చినటువంటి సంఖ్య పెరుగుతుంది. వారు ఈ ప్రాంతాలలో ఉపాధి కోసం వస్తే, అలాంటి వారి దగ్గర నుండి ఇలాంటి భూములు కొని, మధ్యవర్తులు కొంత మంది ఇన్నోసెంట్‌గా వాళ్ల చేత కొనిపిస్తున్నారు. ఇట్లాంటి వాటి దగ్గర కట్టడాలు వచ్చాయి. ఇళ్లే కాదు, ఒక ప్రాంతంలో అపార్ట్‌మెంట్స్ కూడా వచ్చాయి. ఒకొక్క ఎకరంలో అనేక కుటుంబాలు నివసించే పరిస్థితి ఉంది. రెండు వేల ఎకరాల భూమి ఉంది. బి.ఒ.టి యాక్ట్ ప్రకారం పేద వాడికి మళ్లీ సేద్యం చేసుకోడానికి, పూర్వం ఎవరైతే ఆ భూమిని సేద్యం చేసాడో, వారికి ఇచ్చే ప్రొవిజన్ ఉంది. వారిని వెతికి ఇవ్వమంటారా లేక అథర్ ఎలిజిబుల్ బెనిఫిషరీస్‌కి ఇవ్వమంటారా లేదా ఇతర ప్రయోజనాలకు ఉపయోగించమంటారా అని కలెక్టర్ అడిగారు. చట్టం అయితే చెబుతుంది, నాకు సాధ్యం కావడం లేదు ఏమి చెయ్యాలో, ఒక వేళ ఈ భూమిని మళ్లీ సాగుకి ఇస్తే, నీళ్లు లేవని, ఇళ్లు వచ్చాయని, కట్టడాలు పడగొట్టే కార్యక్రమం చెయ్యాలా, లేక ఇంకో పర్పస్‌లో ఇవ్వాలంటే నాకు చట్టంలో అవకాశం లేదు, ఏమి చెయ్యాలని ప్రభుత్వాన్ని అడిగితే, లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో, సీనియర్ అధికారులతో, అడ్వొకేట్ జనరల్‌తో ఈ విధంగా అనేక మంది పెద్దలతో కూర్చొని కొన్ని మార్పులు చెయ్యాలనే నిర్ణయానికి రావడం జరిగింది. నిజంగా ధైర్యవంతుడే ఇట్లాంటి పనులు చెయ్యగలరు. ఏదో మభ్య పెడుతూ కాలక్షేపం చేస్తే ఇలాంటి పనులు చెయ్యలేరని మనవిచేస్తున్నాను. దీనిని అభినందించాలని కోరుతున్నాను. వారు దానిని వక్రీకరించి చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు గారు చాలా సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్నారు. వారు బి.ఒ.టి గురించి పట్టించుకున్నారా అని అడుగుతున్నాను. ఎందుకంటే, అతనికి భయం. ఏనాడు ఈ పెద్దల జోలికి అతను వెళ్లలేదు. మేము వెళ్లాము. ఈ కార్యక్రమం చేసాము. భూములను వినియోగంలోకి పెట్టాలి. అర్బన్ ప్రాంతాలు విస్తరించాయి, ప్రభుత్వావసరాలు పెరిగాయి. ఆ ప్రాంతాలలో ఒక హాస్పిటల్ కట్టాలన్నా, హాస్టల్ కట్టాలన్నా, హౌసింగ్ కాలనీస్ టేకప్ చెయ్యాలన్నా ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఇవ్వాలన్నా లేదా ఇతర ప్రయోజనకరమైనటువంటి ఇండస్ట్రీస్‌కి ఇవ్వాలన్నా భూమి లేకుండాపోతుంది. ఈ భూమి ఏమో అనర్హులైన పెద్దల చేతుల్లోకి వెళ్లిపోతుంది. మళ్లీ తీసుకుంటే ఇతరులకి ఇవ్వలేని పరిస్థితులు చట్టంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి అనుకూలంగా, బీదలకు అనుకూలంగా ఉండేలా ఒక నిర్ణయం తీసుకోవాలని అమెండ్‌మెంట్‌కి ప్రపోజ్ చెయ్యడం జరిగింది.

అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్‌లో ఉన్నటువంటి సారం ఏమిటంటే, ప్రభుత్వం ప్రకటించిన ఏరియాస్ ఉంటే, అర్బన్ ప్రాంతాలు తీసుకోండి , డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌కు దగ్గరలో ఉన్నటువంటి భూములు, ఖరీదైనటువంటి భూములు, యోగ్యం కానటువంటివి ఉంటే, బి.ఒ.టి చట్టానికి వ్యతిరేకంగా ఉందో, వయెలేషన్ ఉంటే అట్లాంటి భూములు తీసుకునేటప్పుడు, ఆ భూములను నోటిఫై చేసిన ప్రాంతాలలో ప్రభుత్వ ప్రయోజనాల కోసం ఉంచాలని, ప్రభుత్వ అవసరాలకు ఉంచాలని, మిగతా ప్రాంతాలలో ఎక్కడైనా వయెలేషన్ జరిగితే మళ్లీ వెనక్కి తీసుకొని మళ్లీ బీదలకు ఇవ్వాలనే కార్యక్రమం దీంట్లో పెట్టడం జరిగింది. ఇది స్థూలంగా ఉంది. దీనిని ఎలా వక్రీకరిస్తున్నారంటే, ప్రభుత్వం ఈ చట్టం తెచ్చి భూములు తీసుకునే కార్యక్రమం చేస్తున్నారని చెబుతున్నారు. ఈ అమెండ్‌మెంట్ తీసుకురాకుండా, ఈ భూములను హైదరాబాద్ చట్టూ ఉన్న ధనవంతుల చేతుల్లో ఉంచాలని కోరుకుంటున్నారా? లేదు పొరపాటున అమాయకంగా ఇళ్లు కట్టుకున్నటువంటి మధ్య తరగతి, బీద తరగతి కుటుంబాలుంటే ఆ ఇళ్లను నేల మట్టం చెయ్యాలని కోరుకుంటున్నారా అని అడుగుతున్నాను. ప్రభుత్వం ఇందులో తప్పు చేసింది ఏమిటని అడుగుతున్నాను. భూములు లాక్కుంటున్నారని చెప్పారు.

ఎక్కడైతే మేము ఎస్యూమరేషనే చేసామో, అయిదు లక్షల ఎకరాలు ఎక్కడైతే మా దృష్టికి వచ్చాయో, ఈ భూములలో 98 శాతం మళ్లీ బీద వాళ్లకు చేరవేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుంది. నోటిఫై చేసిన ప్రాంతాలలో ఎక్కడైతే సాగుకు యోగ్యంగా లేదో, ప్రభుత్వ అవసరాల కోసం అవసరం ఉందో రెండు, మూడు శాతం భూములు ప్రభుత్వానికి అవసరం ఉన్న చోట్ల తీసుకోవడం జరుగుతుందని చెప్పాము. దీనిని వక్రీకరించి, ప్రభుత్వం తప్పు చేస్తుందని చెబుతున్నారు. ఇది తప్పు కాదా అని అడుగుతున్నాను. 9 సంవత్సరాలలో ఏనాడైనా బి.ఒ.టి యాక్ట్ గురించి వారు పట్టించుకున్నారా? గడచిన 50 సంవత్సరాలలో ఎప్పుడైనా ఈ చట్టం గురించి ఎక్సర్‌సైజ్ చెయ్యడానికి ఏ ప్రభుత్వమైనా ఆలోచించిందా అని అడుగుతున్నాను. ఇది ధైర్యవంతులు చెయ్యవలసిన పని. లక్షలాది ఎకరాల భూమి పెద్దల చేతుల్లోకి వెళ్లిపోతుంటే, వారితో పోరాటం చెయ్యడానికి రాజశేఖర రెడ్డి గారి లాంటి ముఖ్యమంత్రి తొడ గొట్టి దానికోసం గట్టిగా నిలబడ్డారు తప్ప ఏ ముఖ్యమంత్రి నిలబడ్డారని అడుగుతున్నాను.

పత్రికలలో, వార్తలలో వస్తే, భయపడి పారిపోయిన పరిస్థితులున్నాయి. పత్రికల కొమ్ము కాచి, వారు లేకపోతే మా పార్టీలే ఉండవని భయపడినటువంటి పరిస్థితులున్నాయి. పేదల కోసం చేసినటువంటి రాజశేఖర రెడ్డి గారినా ఈ చట్టంలో అమెండ్‌మెంట్ చేసినప్పుడు తప్పు పడుతున్నారా? ఇది కరెక్ట్ కాదు. ఈ చట్టం లో ఎక్కడైనా వయొలేషన్ ఉంటే అది ప్రజల అవసరాలకు ఉపయోగం అని భావించిన రోజున, నోటిఫై చేసిన ప్రాంతాలలో మాత్రమే ఆ వయొలేషన్ ఉన్నటువంటి భూమిని వెనక్కు తీసుకున్నప్పుడు రైతుకి, బీదవాడికి ఇవ్వకుండా ప్రభుత్వ అవసరాల కోసం ఉంచడం అవుతుంది. దానిని వారు ఎలా చెబుతున్నారంటే, భూములన్నీ తీసుకోవడం, భూములన్నీ ఇతరులకి ఇచ్చేయడం అని చెబుతున్నారు. అది తప్పు కదా. కేవలం ప్రజలను మభ్యపెడుతున్నారు. నిజంగా వాళ్లు పాటుపడితే, దీని మీద ఏమి చెయ్యాలో చెప్పమని అడుగుతున్నాను. హైదరాబాద్ లో ఇట్లాంటి ఇళ్లు కూలగొట్టమని దేవేందర్ గౌడ్ గారు చెబుతారా? ఎందుకు ఇటువంటి ఆలోచన చెయ్యలేదని మనవి చేస్తున్నాను. వారు రెవెన్యూ మంత్రిగా కూడా ఉన్నారు. అప్పుడు మీ దృష్టికి ఈ విషయం రాలేదా? బి.ఒ.టి యాక్ట్ వయొలేషన్ అయ్యిందని ఆలోచించి కూడా ఎందుకు ఊరుకున్నారు, వారికి ధైర్యం లేదని మనవి చేస్తున్నాను. డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి ధైర్యం ఉందని మనవిచేస్తున్నాను. బి.ఒ.టి యాక్ట్‌ను ముట్టుకుంటే అపోహలు వస్తాయని భయపడ్డారు. అతను అలా

వెళ్లలేదు. దీనికి శాశ్వతమైన పరిష్కారం , ప్రాక్టికల్ పరిష్కారం చూడాలని చేసారు. దీనిని తప్పుపడుతున్నారు. దీంట్లో తప్పు ఏమిటని అడుగుతున్నాను. ఇలాంటి చిన్న చిన్న విషయాలను వక్రీకరించడం వల్ల ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో వెనక్కి తీసుకున్న భూమి, 98 పర్సెంట్ మళ్లీ బీదలకే వెళ్తుంది. ఒకటి, అర శాతం అర్బన్ ప్రాంతాలలో ఉన్న భూమి తప్పనిసరి పరిస్థితులలో ప్రభుత్వ అవసరాలకు ఉంటుంది. పేదల వద్ద ఉన్న భూమిని తీసుకునే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఇది మా కార్యక్రమం. పేదలకు భూమి అందాలన్నది యాభై సంవత్సరాలుగా మేము చేస్తున్న ప్రయత్నం. అటువంటిది కాంగ్రెస్ పార్టీ వారి దగ్గర నుండి ఎందుకు తీసుకుంటుంది. భూమి ఇవ్వాలన్న ప్రయత్నం చేస్తున్నాము.
మ.1.10

భూమి ఇవ్వాలని ప్రయత్నం జరుగుతావుంటే దాని కోసం కోనేరు రంగారావుతో, మీరు అధ్యయనం చేయండి మరింత బీదలకు హక్కుదారులను చేసేటటువంటి అంశాన్ని సూచించమని ఒక కమిటి వేశాము. దానికి అవసరమైనటువంటి ఎన్యుమరేషన్ చేసి ఈ రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలలో వైలేషన్ జరిగింది. దానిని తీసుకోవాలని చెప్పి గడిచిన 6 మాసాలుగా ఒక పెద్ద ఎన్యూమరేషన్ రాష్ట్రంలో చేయిస్తావుంటే అది అమలుచేస్తాము. మీరు అనుకుంటున్నారు, ఇది ప్రజలను తప్పుదోవ పట్టిస్తే దానివల్ల బీద ప్రజలు నష్టపోతారని మనవిచేస్తున్నాను. బీదల కోసం పనిచేసేటటువంటి ఈ ప్రభుత్వానికి మీరు మచ్చ తెచ్చే ప్రయత్నం చేస్తే బీదల కోసం పనిచేయకుండా ఉండే ప్రభుత్వాలను ప్రోత్సహించనట్టు అయిపోతుందని మనవిచేస్తున్నాను. ఈ ప్రక్రియలో మీరు తెలుగుదేశం పార్టీని భూపోరాటానికి పిలుస్తున్నారంటే చాలా ఆశ్చర్యకరంగా వున్నది చాలా బాధాకరంగా వుందని మనవిచేస్తున్నాను. గడచిన 8 మాసాలుగా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కోనేరు రంగారావుగారి కమిటి రిపోర్టు గురించి అడిగారు. నేను కాని అధికారులు కాని దీని మీద కొంత ఎక్సర్‌సైజ్ చేయడం జరిగింది. ఇది ఆలశ్యం చేశారని అంటారు, ఆలశ్యం కాదు కోనేరు రంగారావు కమిటిలో సిఫార్సులు వరకు ఈ ప్రభుత్వం బీద వారికి సంబంధించిన పట్టించుకోకుండా వుంటే మీ ఆరోపణ కరెక్టు అని నేను అంగీకరిస్తాను. ఒక వైపు ఇప్పటికే బీదలకు సంబంధించిన సమస్యల మీద పెద్ద ఎత్తున స్పందించినటువంటి విషయాన్ని మీరు కాదనలేరు. ఎన్యూమరేషన్ చేయించడంతో బిఒటి యాక్ట్‌ని ఇంపోజ్ చేయడం అలాగే బీదలకు అవసరమైన భూమిని ఎక్వైర్ చేసే కార్యక్రమం చేయడం కాని భూములు పంపిణీ చేసే విషయం కాని 4 లక్షల ఎకరాలు పంపిణీ చేయడం కాని ఇవి అన్ని ఇన్షియేట్ అయిపోతున్నాయి. ఏమి మేము అడిగాము రిపోర్టు సారం ఏమిటి రాదు. ముఖ్యమంత్రిగారు అడిగింది ఏమంటే ఇంకా మరింత మందికి ప్రయోజనం కల్గే చట్టాలన్నిటిని పరిశీలించండి సూచనలను ఇవ్వండని కమిటిని వేయడం జరిగింది. ఈకమిటి ఒక రిపోర్టు ఇచ్చింది. ఈ రిపోర్టు మీరు కావాలని ఆపివేస్తున్నారు అంటున్నారు. ఇది ధర్మమా అని అడుగుతున్నాను. ప్రభుత్వంలో ఒక పద్ధతి ఉన్నప్పుడు రిపోర్టు ఇస్తే సాంప్రదాయంగా డిపార్టుమెంటుకి పంపించి డిపార్టుమెంటు నుంచి తెప్పించుకొని సాధ్యాసాధ్యాలను అమలు చేసే కార్యక్రమం చేస్తున్నాము. దీనికి మీరు వ్యతిరేకంగా వుంటాము. ఈ కమిటి ఎవరు నియమించారు, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు నియమించినటువంటి కమిటి. ఒక ప్రత్యేకమైన ప్రయోజనం కోసం నియమించిన కమిటి, ఇది మేము వదులుకుంటామా, మేము వదులుకొనే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఖచ్చితంగా ఇది అమలు చేసి తీరుతాము. మేము నియమించిన కమిటి మరింత మెరుగైనటువంటి నిర్ణయాలు తీసుకోడానికి సూచనలు ఇవ్వమని కోరినటువంటి కమిటి . చాలా మంచి రిపోర్టు ఇచ్చినారు. సభ్యులందరు కూడా దీనిని అప్రిషియేట్ చేసినారు. ఎప్పటిలోగా చేస్తారని కొంత ఆంధోళన చేసినారు. మా కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పినట్టు మా వల్లనే వచ్చిందని ప్రయత్నం కోసం మీరు చేస్తున్నారు, అది మాకు అభ్యంతరం లేదు. మేము మొదటే చెప్పాము, భూములు కోసం పోరాటం చేసే ప్రయత్నం, మీరు

స్వాతంత్ర్యం ముందు స్వాతంత్ర్యం వచ్చిన కమ్యునిస్టులు పోరాటలు చేస్తున్నారు. ఇప్పుడు కూడా ఇది మీరు కోరితే మాకు ఏమి అభ్యంతరం లేదు. మేము అనుకున్నటువంటి కార్యక్రమాలు మీరు కూడా కోరారు. ఇప్పుడు ఈ రికమెండేషన్సు 104 వచ్చాయి. దాంట్లో ఎలా ఉన్నాయి అంటే చట్టాలని మార్పు చేయాల్సి వుంది. కొన్ని ఎగ్జిక్యూటివ్ ఆర్డర్సు ఇవ్వవలసి వుంది. కొన్ని విధాన పరంగా నిర్ణయాలు తీసుకోవలసినవి ఉన్నాయి. దీంట్లో మేము అధ్యనం చేసినప్పుడు ఒక 74 సిఫార్సులను నేరుగా అమలు చేయడానికి అవకాశం ఉన్న వాటిని మాకు డిపార్టుమెంటు నుంచి సీనియర్ అధికారులు పరిశీలన చేసిన తరువాత మా దృష్టికి తీసుకొచ్చారు. అందుచేత ఇచ్చిన 104 రికమెండేషన్సును నేను కొన్ని ఉదాహరణలతో చదువుతాను. 74 సిఫార్సులను యధాతదంగా అమలుచేసి రేపు జి.ఒ. విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా హౌస్‌కి తెలియచేస్తున్నాను. ఒక రికమెండేషన్ చదువుతాను (2.2) చాలా కేసులలో, సాదా బినామీ లావాదేవీల మూలంగా భూముల స్వాదీనంలో పెట్టుకొన్న భూముల యజమానులు, రెవిన్యూ రికార్డులలో స్వాదీనదార్లుగానైనా రికార్డు కాకుండా లేదా ఏవైనా లింకు డాక్యుమెంట్లనైన కలిగివుండ నందున, స్థానిక విచారణకు ఇరుగు పొరుగు రైతుల, గ్రామంలోని పెద్దల కొర్రోరేటివ్ సాక్ష్యాన్ని భూముల బౌతిక స్వాధీనాన్ని రుజువు చేయడానికి పరిగణనలోకి తీసుకోవాలి ఒక రికమెండేషన్ ఇచ్చారు. ఇలాంటి రికమెండేషన్సు మేము యాక్సెప్టు చేసి మళ్లీ ఒక అపర్చ్యునిటి ఇచ్చి ప్రయత్నం చేస్తాము, ఇది ఒక ఉదాహరణ చెబుతున్నాను. ఆర్ఒఆర్ రికార్డు తాజాపర్చిన తరువాత పట్టాదారు పాస్ పుస్తకాలు టైటిల్ డీడ్సును జారీ చేయాలి. ఆర్ఒఆర్ రికార్డులలో ఏవైనా నమోదులు చేసినప్పుడు, అట్టి నమోదును చట్ట పరమైన ప్రాతిపదికగల అడంగల్ పహాణి వంటి గ్రామ రికార్డులలో వ్రాయాలి. ఇట్లాంటి సిఫార్సులన్ని అంగీకరించడం జరిగింది. కౌలుదారి తనాన్ని రికార్డు చేసినట్లయితే మనం చాలా సందర్భాలలో, చాలా సార్లు ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో చాలామంది ధనవంతులు పట్టణాలలోవుండి వారి భూమిని గ్రామాల్లో ఇతరులు కౌలికి చేస్తున్నారు. వారికేమో ఫైనాన్సు ఇన్స్యూరెన్సు క్రెడిట్ ఫెసిలిటి ఇవ్వడం లేదు. ఈ సమస్య ఎప్పటికి పరిష్కారం అవుంది అంటే జయతీఘోష్ రికమెండేషన్సులో కూడా ఇది ఉన్నది. ఇప్పుడు కూడా కొనేరు రంగారావు కమిటిలో ఈరికమెండేషన్ ఇచ్చారు. ఏమి అంటారు దీంట్లో కౌలుదారితనాన్ని రికార్డు చేసినట్లయితే అంటే ఏ రైతైనా భూమి ఇచ్చినప్పుడు రికార్డు పరంగా ఉండడానికి అంగీకరించరు. రికార్డు పరంగా వుంటే కౌలుదారి చట్టం వచ్చేస్తుందిందీ అందుచేత భూమిని తొలగిస్తారు. అందు చేత సాగుచేస్తున్న రైతు కూడా ఇది కౌలుదారి తనాన్ని వద్దులే బాబు అని గ్రామల్లో అడుగుతారు. అందుచేత అది అడ్డం రాకుండా ఉండడానికి కోసం ఒక చిన్న రికమెండేషన్ ఇచ్చారు. కౌలుదార్లు వారి భూములను కోల్పోవడం విషయం వారు బాధపడకుండా వారు చేస్తున్న వ్యవసాయ భుముల నుండి, భూ యజమానుల మరి కొంత మేలు పొందేందుకు వీలుగా వారి సంస్థాగత రుణాలు పొందేందుకు వీలు కల్పిస్తూ వారికి రుణ అర్హత కార్డును జారీ చేయాలని సిఫార్సు చేసింది. ఇది ప్రభుత్వం అమలు చేస్తుంది. దీనికి కొద్దిగా పరిశీలన అవసరం . ఇలాంటివి చేసి రాష్ట్రంలో లక్షలాదిమంది రైతుల రికార్డులలో కౌలుదారులుగా నమోదుకాకుండా ఉన్నా కూడా వారికి రుణ ఫెసిలిటి ఇప్పించడానికి ఒక ప్రయత్నం చేయాలని ఈ సిఫార్సు వుంది. ఈ సిఫార్సుకి ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తున్నాను. అలాగే భూములు స్వాధీనంలో వుంచుకొన్న రక్షిత కౌలుదార్లుగా ప్రకటింపబడనట్టి తెలంగాణా ప్రాంతంలోని వ్యక్తులందరూ, ఓనరు పట్టాదారు కలిగివున్న కుటుంబ కమతం విస్తీర్ణతో సంబంధం లేకుండా 38-ఇ ధృవ పత్రాన్ని ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణా టెనెన్సీ యాక్ట్‌కి సంబంధించి లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం కల్గుతుంది. దీని ద్వారా ఏమంటే వారికి 2 యూనిట్సే వరకు, తెలంగాణా టెనెన్సీ యాక్ట్‌లో ఉన్నటువంటి రెండు యూనిట్సే భూమి పరిధిలో కల్గినటువంటి కొంతమంది కౌలుదార్లకు భూమి హక్కు కల్గినటువంటి వారు వుంటే అలాంటి వాటి పట్ల ఇప్పటికి ఆయోమయం వుంది.

అది క్లారిటి లేదు , కనుక 38 (ఎ) సర్టిఫికెట్ ఇచ్చివేసి వాళ్లకి హక్కుదారులుగా చేసే ప్రయత్నం చేస్తోంది. తెలంగాణా ప్రాంతంలో లక్షలాదిమంది బీద రైతులకు కూడా ప్రభుత్వం ఇవాళ తీసుకున్న నిర్ణయం ద్వారా వారికి ఆస్థి కల్గుతుందని విషయాన్ని ఈసందర్భంగా మనవిచేస్తున్నాను.అలాగే బిఒటి చట్టం కేసులో బదలాయింపు షరుతుని ఉల్లఘించి కేసులు సీలింగ్ మిగులు భూములను స్వాదీనం చేసుకొనేందుకు తాసీల్దార్‌కు అధికారం ఇవ్వాలని రికమెండేషన్ ఇది కూడా అంగీకరిస్తాము. కేవలం బిఒటి యాక్ట్ కాదు సీలింగ్ ఎక్సస్ ఈ రాష్ట్రంలో 5 లక్షల 85 వేల ఎకరాలు భూమి పంపిణి చేశాము. ఈ భూమిలో కూడా వైలేషన్ వుంటే ఇకముందు తాసీల్దార్ దానిని వెంటనే స్వాదీనం పర్చుకొనేందుకు రికమెండేషన్ అంగీకరించడంవల్ల వస్తుందని మనవిచేస్తున్నాను. సీలింగ్ మిగులు భూమిని భూమిలేని పేదలకు, ప్రభుత్వ భూముల అసైన్‌మెంటు కేసులోవలే ఉచితంగా కేటాయించాలి, దీనిని కూడా అంగీకరించామని మనవిచేస్తున్నాను. అలాగే 10 రికమెండేషన్సు చదవి మిగతావి చెప్పాలి. 1970 సంవత్సరానికి పూర్వం గిరిజనేతరులకు జారీ చేసిన పట్టాలను సంపూర్ణంగా పరిశీలించాలి. వాటి యధార్ధత గురించి విచారణ జరపాలి. ఈపట్టాలు ప్రాధిమికంగా చెల్లుబాటు అయినవిగా చేయడానికి కలక్టరు పూర్వానుమతి పొందారా అనే విషయాన్ని తనిఖీ చేస్తున్నాము. అట్లాగే ల్యాండ్ సీలింగ్ భూమి ఎక్సెస్ డిస్ట్రిబ్యూషన్ చేసినప్పుడు ఆ ప్రాంతంలో ఆ భూమికి శిస్తుకి 50 రెట్లు వారి దగ్గర నుంచి వసూలు చేసి వారికి టైటల్‌డీడ్ ఇచ్చే సాంప్రదాయం రూల్సు ఉన్నాయి. నేడు ఇట్లాంటి భూములలో పేద వాళ్లు కట్టలేకపోయినారు. చాలా ప్రాంతాలలో సరెండర్ చేసిన భూమి అభివృద్ధి చేసిన సందర్బం కూడా గడచిన 50 సంవత్సరాలలో కనిపించలేదు. అలాంటి సందర్బాలలో ప్రభుత్వానికి డబ్బు కట్టడం కూడా కష్టంగా ఉన్నటువంటి రైతులు టైటల్ డీడ్ పుచ్చుకోలేదు. కేవలం 50 రెట్లు భూమి శిస్తు నామినల్ ఎమౌంటు అయినప్పటికి ప్రిమియం కట్టడానికి స్థోమత లేని వాళ్లు టైటల్ డీడ్ తీసుకోకుండా వదిలి వేసినారు. ఇలాంటి 3 లక్షల ఎకరాలు భూమి ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దీనిని ఏమి చేయలేమని అనుకుంటున్నాము. ప్రిమియం రద్దుచేసేసి 3 లక్షల ఎకరాలు ఎవరైతే అర్హులో గడచిన కాలంలో సీలింగ్ భూములు ఎక్సెస్‌ను పంపిణి చేసినామో టైటిల్‌డీడ్ పాస్‌బుక్ ఇవ్వాలి అట్లాంటి వారి అందరికి కూడా ప్రిమియంను రద్దుచేసి వారికి టైటిల్‌డీడ్ ఇవ్వాలని సిఫార్సును అంగీకరించడం ద్వారా 3 లక్షల ఎకరాలకు సంబంధించి అటువంటి భూమికి టైటిల్‌డీడ్ ఇచ్చే వంటి కార్యక్రమం దీని ద్వారా జరుగుతుందని మనవిచేస్తున్నాను.

మ.1.20

అలాగే గిరిజన రక్షణ భూమి చట్టాలు అమలు చేయడానికి ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇవ్వడానికి గిరిజనుల వివాదాల విషయంలో నిపుణులు, పౌర సమాజ సంస్థల ప్రతినిధులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. మాకు అభ్యంతరం లేదు. ఇట్లాంటివి ఉండటం వల్ల, స్టడీ చేయడం వల్ల , ప్రభుత్వం తరపున ఒక కమిటీ మానిటర్ చేస్తూ వుంటే మరింత మేలు జరుగుతుందని ఈ సిఫారసును కూడా అంగీకరిస్తున్నాము. అన్నీ చదవడానికి సమయం లేదు.

ప్రభుత్వం యాక్సెప్టు చేస్తున్నవి మెంబర్సుకు రెండు ప్రతులు ఇవ్వడం జరిగింది.

రంగారావు గారి కమిటీ ఇచ్చిన 104 సిఫారసులను ఒక జాబితా ఇవ్వడం జరిగింది. ఆ జాబితాలో 1లో5, 1లో10, 1లో12, 2లో1, 2లో2, 2లో4,2లో5, 2లో6, 2లో7, 2లో8, 2లో9, 3లో1, 3లో2, 4లో1, 4లో2, 4లో3, 4లో6, 4లో7, 4లో8, 4లో9, 4లో10, 4లో11, 4లో12, 13,14, 15, 5లో1,2, 6లో 1,2,3, 7లో1, 4, 8లో1 నుంచి 4, 9లో5, 7, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17.

9లో20,21,23,24,26,27,28,29,32,33,34,35,36,37,38,39,40. 10లో1 నుంచి 6. 11లో1లో1. 11లో1, 12లో1 నుంచి 4. ఈ 74 రికమెండేషన్సు యధాతథంగా ప్రభుత్వం అంగీకరించింది.

మిగతావాటిని ప్రభుత్వం రిజెక్టు చేయడం లేదు. వాటిని ఫరదర్‌గా ఎగ్జామిన్ కోసం తీసుకుంటున్నాము. వీటిలో ప్రజాసంఘాలలో జరిగిన మీటింగ్సులో గాని, హెచ్‌ఆర్‌డిలో జరిగిన పార్టీ మీటింగ్సులో గాని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కొన్ని విషయాల మీద అభిప్రాయాలు చెప్పారు. వాటి నన్నింటినీ పరిగణన లోకి తీసుకుని యునానిమస్‌గా పొలిటికల్ పార్టీస్ ఎలాంటి అభ్యంతరాలూ లేవని చేశాయో, వాటిని అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పరిశీలించడం జరుగుతుంది. మిగతావి చట్టాలు సవరించాల్సి ఉంది. అన్నింటినీ డెప్త్‌కి పోయి స్టడీ చేయడానికి క్యాబినెట్ సబ్‌కమిటీకి రిఫర్ చేయాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేశారు. అందుకొరకు పరిశీలన చేయడం జరుగుతోంది. అందులో మేలైన నిర్ణయాలు చేయడానికి అవకాశాలు ఉన్నాయి. వాటిని పరిశీలన చేశాక మరొకసారి చెప్పడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. చాలా సందర్భాలలో ఒక విషయం చెప్పారు. ఎక్కడైతే ప్రభుత్వ అవసరాల కోసం అసైన్డ్ భూమిని తీసుకుందో వాటి కాంపెన్సేషన్ విషయంలో డబుల్ స్టాండర్డ్ ఉందన్న విషయాన్ని సిపిఐ, సిపిఎం వారు కొన్ని సందర్భాలలో చెప్పారు. అటువంటి కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. ఒక్క ఎపిఐఐసి వారు అసైన్డ్ ల్యాండును తీసుకున్నపుడు కోర్టులో ఒక జడ్జిమెంటు వచ్చింది. ఆ జడ్జిమెంటును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లడం జరిగింది. దీనిలో ప్రాథమికంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పైన భూములు ఎక్కడైతే ప్రభుత్వ అవసరాల కోసం తప్పనిసరి పరిస్థితులలో తీసుకోవలసి వచ్చిందో అక్కడ ప్రైవేటు భూమికి సమానంగా కాంపెన్సేషన్ పే చేయాలని ప్రభుత్వ నిర్ణయం. ఆ విధంగా చెల్లిస్తామని మనవి చేస్తున్నాను. ఇక్కడ గడచిన కాలంలో ఈ రాష్ట్రంలో లేని విధంగా కొత్త సాంప్రదాయాన్ని పెట్టడం జరిగింది. అసైన్డ్ భూముల విషయం మీకు తెలియంది కాదు. ఒకసారి ఎవరికైనా పట్టా ఇస్తే అది కేవలం వ్యవసాయానికే తప్ప వేరే దానికి ఉపయోగించడానికి, మార్చడానికి లేదు. తరతరాలుగా ఎన్ని సంవత్సరాలైనా దానిని అమ్ముకునే హక్కు గతంలో ఉండేది. కాని నేడు ప్రభుత్వం కల్పించిన కార్యక్రమాల వల్ల ఎక్కడైతే ఎక్విజిషన్ యాక్టుని ప్రైవేటు ల్యాండుకి అప్లయ్ చేసి, ప్రైవేటు ల్యాండుకి ఎంత కాంపెన్సేషన్ ఇస్తున్నామో అదే కాంపెన్సేషన్ ఇలాంటి భూములకు కూడా ఇవ్వాలని అనుకుంటున్నాము. దీని ద్వారా మేము ఇచ్చిన దానితో పూర్తి హక్కులతో అంతే భూమిని కొనుక్కునే అవకాశం కొత్తగా పేదవాళ్లకు కల్పించాం. దీనిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. ఎక్కడైనా ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూమిని ఎన్ని తరాలైనా అనుభవించాలే గాని ఇతరులకు అమ్మడానికి వీలు లేదు.

కొన్ని సందర్భాలలో ఒకవైపు ఇండస్ట్రీస్ వచ్చి, కొంతమందికి ఉపాధి కలుగుతుంది. ఆ ప్రాంతంలో గతంలో సాగు చేసుకునే బీదలకు పూర్తి హక్కులతో మరొక భూమి కొనుక్కునే అవకాశం ఉంది. కాంపెన్సేషన్ ఇప్పించినపుడు ప్రైవేట్ ఏజెన్సీ వచ్చినపుడు మరింత లిబరల్‌గా ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము.

విజయనగరం గాని, గజ్వేల్ మెదక్‌లో గాని, ఎక్కడైనా ఒకటీ అరా ఎక్కడైనా చిన్న తప్పు జరగవచ్చు. ఎప్పుడూ ఇవ్వనంత ప్రైవేటు వారితో నెగోషియేట్ చేసి, వారికి ఎంప్లాయిమెంట్ ఫిక్సు చేసి, చాలా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. ఆ ప్రాంతంలో అందరికీ ఇష్టం ఉంటుందని చెప్పలేదు. మెజారిటీ పీపుల్ అంగీకరించేదాకా ఒప్పించే ప్రయత్నం చేస్తూ, చిన్న ఘర్షణ కూడా లేకుండా చేసే ప్రయత్నం చేస్తోంది ప్రభుత్వం. దీనిలో ఆందోళన చెందే అవసరం లేదు. ఎపిఐఐసి కోర్టుకు పోయిన సందర్భం ఏమిటంటే, భూమి మీద యాజమాన్య హక్కుకు సంబంధించి ఒక అంశం మీద సుప్రీం కోర్టుకు పోయింది. అంతే తప్ప కాంపెన్సేషన్ అనే

ప్రాతిపదికపై ల్యాండ్సు ఇచ్చే దానిలో ప్రభుత్వానికి అరమరికలేం లేవు. ఆ విధంగా చెల్లిస్తోంది. సభ్యులు భయపడాల్సింది లేదు. అర్బన్‌ల్యాండు సీలింగుకి సంబంధించి ప్రతిపక్షనాయకులు కొన్ని వ్యాఖ్యలు చేశారు. భూమికి సంబంధించి చాలా విధానాలు గడచిన మీ కాలంలో ఉన్నాయి.

అర్బన్‌ల్యాండ్ సీలింగ్ రెగ్యులరైజేషన్ చేస్తున్నారని చెబుతున్నారు. రెగ్యులరైజేషన్ ఎవరు ప్రవేశపెట్టారు? మీరే ప్రారంభించారు. కాదంటారా? ఒకవేళ మంచి అనుకుంటే ఆ మంచిని మేము కొనసాగిస్తున్నాము. చెడ్డ అనుకుంటే అదే చెడ్డను మేము చేస్తున్నాము. ఏం స్టాండో మీది చెప్పండి. మీరు ప్రారంభించారు. ఎందుకు చేయలేదు? మేము అదే చేస్తున్నాము. మాకు కొన్ని కనిపించాయి. ఈ చట్టం ఎక్సర్‌సైజు చేసినపుడు వేలాది ఎకరాల భూమి ఇంకా కోర్టు దశలోనే ఉన్నాయి. ఆ దశ దాటడానికి ప్రయత్నాలు ప్రారంభించాము. దాని కోసం ఈ కార్యక్రమం చేస్తున్నాము. అంతవరకూ 455, 456 కింద స్పష్టంగా విధానం ప్రకటించాము. అరమరికలు లేకుండా ఆ జీవోలు ఇచ్చి, మాగ్జిమం యుటిలైజ్ చేయాలని, కటాఫ్ డేట్ ఇచ్చి, ఓపెన్‌గా ప్రకటించి, అందరికీ చేసే కార్యక్రమం చేశాము. అది కూడా తప్పంటారా? దానిలో ఏం తప్పుంది? కొత్తగా మేమేం చేస్తున్నాము? అలాగే ఇండస్ట్రీస్‌కి సంబంధించి మీ ఆలోచన, వాదన చూస్తే కేవలం ప్రజల మధ్య అపఖ్యాతి చేయాలనే ఏకైక లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రీస్ నెలకొల్పడం ఒక సంఘ విద్రోహ చర్యగా అభివర్ణించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ధర్మమా అని అడుగుతున్నాను. ఈనాడు ఇన్ని ఇండస్ట్రీస్ రావడానికి మేము చేసిన ప్రయత్నాలను హర్షించకపోగా రెండవ వైపు దీనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. మీరు కేవలం ఒక్క ఐ.టి.తోనే కాలక్షేపం చేస్తే, మేము ఇన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ, ఐ.టి. ని కూడా పెద్ద ఎత్తున ఆకర్షించదలచుకున్నాం. ఒక స్టేబుల్ గవర్నమెంటుగా మంచి విధానాలతో ముందుకు వెళ్లడం వల్లనే పెద్ద ఎత్తున ఆకర్షించగలిగాము.

ఈ రాష్ట్రంలో భూముల ధరలు పెరిగాయి. దేశం అంతటా పెరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో మరింత పెరిగాయి. ఈ రోజు తీసుకున్న పెద్ద ప్రాజెక్టుల వల్ల ప్రయోజనం చేకూరిందే తప్ప, రాష్ట్ర ప్రజలకు ఎక్కడా నష్టం కలగలేదు. గతంలో రింగు రోడ్డుకు సంబంధించి డిస్కషన్ జరిగింది. ప్రభుత్వం వైపు నుంచి జవాబు చెప్పడం జరిగింది. ఒకటో అరో తప్పులు జరిగితే సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. ఆ ప్రాజెక్టుల వల్ల ఈవేళ హైదరాబాదుపై పెద్ద ఫోకస్ వచ్చింది. పెద్ద ఇండస్ట్రీస్ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో భూముల ధరలు పెరగడానికి ఉపయోగపడింది. రైతాంగం ప్రయోజనం పొందారు. పెద్ద ఎత్తున మనీ డంప్ అయింది. తద్వారా వేలాది, లక్షలాది ఉద్యోగాలు కలిగే పరిస్థితి. ఎక్కడ తప్పు చేశామని మనవి చేస్తున్నాను.
మ.1.30

ఎ.పి.ఐ.ఐ.సి., ఇతర సంస్థలు భూములను అమ్మేసి మీకు డబ్బు సమకూరుస్తున్నాయని అన్నారు. ఇది గత శాసన సభలో చర్చించుకున్న అంశమే. ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజక్టులకు కాని, ఇతర సంక్షేమ కార్యక్రమాలు కాని, వాటికి ప్రాధాన్యతలు పెట్టుకుని, వాటికి అవసరమైన నిధులను సమీకరించుకునే పరిధిలో మాత్రమే ఆ సంస్థలు కొన్ని యాక్టివిటీలు చేస్తున్నాయి. దానిని తప్పుగా చూపిస్తున్నారు. మేము ఆనాడే చెప్పాము, శాసన సభ ఆమోదం తీసుకున్నాము. అందరితో చర్చించే ఆ కార్యక్రమాలను చేసాము. మీకు ఇష్టం లేదని అంటే, ప్రాజక్టులు కట్టడం మీకు ఇష్టం లేకపోవచ్చు. లేక దీనిని వ్యతిరేకించవచ్చు.

ప్రాజక్టులు కట్టడం మీకు ఇష్టం లేదంటే అర్థం చేసుకోవచ్చు. ప్రాజక్టులు కట్టడం వల్ల ఈ ప్రభుత్వానికి మంచి పేరు రావడం మీరు సహించలేకపోవచ్చు. మీరు చెప్పినంత మాత్రాన ఆ కార్యక్రమం నిలిపివేసే సమస్య ఉత్పన్నం కాదు. ఇది మేము స్పష్టంగా చెప్పాము. స్పష్టంగా చెప్పిన కార్యక్రమాల విషయంలో ముందుకు సాగుతాము. ఇందులో విధానపరమైన నిర్ణయాలను అమలు చేస్తాము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

భూమికి సంబంధించి చాలా ఇనీషియేటివ్స్ తీసుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో రెవిన్యూ డిపార్ట్‌మెంట్ భూమి అంశానికి సంబంధించి పెద్దగా కృషి చేయవలసిన అవసరం వుంది. జవాబుదారీగా వుండవలసిన అవసరం వుంది. మీరు చూసారు, సర్వే రికార్డు ఈ రాష్ట్రంలో సరిగా లేనే లేదు. తెలంగాణా ప్రాంతంలో 70 శాతం సర్వే రికార్డు అంతా 10 దశాబ్దాల క్రితం రూపొందించిన సర్వే రికార్డు. ఆ రికార్డు సరిగా లేక చాలా ఇబ్బంది పడిన పరిస్థితి వుంది. ఆంధ్ర ప్రాంతంలో 1906, 1914 సంవత్సరాలలో జరిగిన సర్వే తరువాత సర్వే జరగకపోతే, రాష్ట్ర ప్రభుత్వం న్యూ కాన్‌సెప్ట్‌ను అప్రూవ్ చేసి భూభారతి అనే పేరుతో దానిని నిజామాబాదు జిల్లాలో ప్రారంభించాము.

రు.33 కోట్లతో ఆ పైలట్ ప్రాజక్ట్‌ను పూర్తి చేయాలనే ప్రయత్నంలో వున్నాము, అది సక్సెస్‌ఫుల్‌గా జరుగుతోంది. సర్వే ఎందుకు అవసరం అంటే, బీదవాడికి తన ఆస్థికి సంబంధించిన హక్కును రుజువు చేసుకోవాలంటే, సులువు గాను, త్వరగాను రికార్డు వచ్చే వాతావరణం రాష్ట్రంలో లేకపోతే, అటువంటి పరిస్థితులు లేకపోతే, పేదవాడు ధనవంతుడిని ఆశ్రయించే ప్రమాదం వుంది. దానికి కావలసిన రికార్డులను ప్రభుత్వ అధికారులు ఇవ్వలేకపోతే పేదవాడికి వేరే మార్గం లేక ధనవంతులను ఆశ్రయిస్తే, అ అవకాశాన్ని ఆ ధనవంతుడు సొమ్ము చేసుకునే అవకాశం వుంది. కాబట్టి మనకు సమగ్రమైన సర్వే రికార్డు వుండాలి.

గత ప్రభుత్వాలు దీనిపైన శ్రద్ధ పెట్టలేదు. ఎందుకంటే ఇది వారికి ఓట్లు తెచ్చిపెట్టే కార్యక్రమం కాదు. తరతరాలుగా, ఫ్యూచర్ జనరేషన్లకు సంబంధించింది. దీని మీద డబ్బు ఖర్చు ఎందుకని వదిలేసారు. అటువంటి కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం ప్రారంభించి, ఆ పైలట్ ప్రాజక్ట్‌ను నిజామాబాదులో ప్రారంభించారు. ఇంకొక రెండు జిల్లాలను కూడా దానికి జోడించి, మొత్తం 3 జిల్లాలలో భూ భారతి కార్యక్రమాన్ని అమలు చేయాలని పెట్టాము. ఇది సక్సెస్‌ఫుల్‌గా పూర్తయితే, మిగతా జిల్లాలలో కూడా ఇంప్లిమెంట్ చేసి, రాష్ట్రంలో వుండే అర్బన్, రూరల్ ప్రాంతాలు అన్నిటిలో సర్వే పూర్తవుతుంది.

సర్వే పూర్తవగానే కంక్లూజివ్ టైటిల్ వస్తుంది, సులువుగా యాక్సెసబిలిటీ వస్తుంది, పారదర్శకత వుంటుంది, ఇవన్నీ ఇంటెగ్రేట్ చేయబడతాయి. ఇన్ని ప్రయోజనాలతో వచ్చే కాన్‌సెప్ట్ మీద దృష్టిని పెడుతున్నాము. ఇవన్నీ చేయాలంటే, మనకు సర్వేయర్లు అవసరం. తెలుగుదేశం ప్రభుత్వం వున్నపుడు సర్వేయర్ల రిక్రూట్‌మెంట్ లేదు. ఉన్న పోస్టులనే వారు రద్దు చేసారు. రాష్ట్రంలో ఈ రోజు ఒక వైపు న ఇండస్ట్రీలు, ఒక వైపున ప్రాజక్టుల నిర్మాణం, బలహీన వర్గాల వారి గృహాల నిర్మాణం, వీటన్నిటికీ భూమిని సేకరించాలంటే, ఒక్కసారిగా సర్వేయర్లు లేని పరిస్థితి వచ్చింది.

ఇది టెక్నికల్ సబ్జక్ట్. అందువల్ల సర్వేయర్ల నియామకం కోసం అనుమతినిచ్చాము. ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా రిక్రూట్ చేసుకుంటాము, డిస్ట్రిక్ట్ లెవెల్‌లో రిక్రూట్‌మెంట్ చేసుకుంటాము. రెవిన్యూ వ్యవస్థలో గ్రామ

స్థాయిలో అధికారులు లేని పరిస్థితి వచ్చింది. రెవిన్యూ అధికారి ఒకరు అక్కడ వుండాలి. ప్రభుత్వ ఆస్థులను సంరక్షించే కార్యక్రమాలు చేయాలి. స్టాట్యుటరీ వర్క్ చేయాల్సి వస్తే, ఇతరులు నిష్పక్షపాతంగా చేయడం లేదనే విషయం దృష్టిలోకి వచ్చిన తరువాత క్రింది స్థాయిలో రెవిన్యూ వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించే కార్యక్రమం చేసాము, చాలా ఇనీషియేటివ్స్ తీసుకున్నాము. ఇది భూమికి సంబంధించిన పరోక్షమైన ప్రయత్నాలలో ఒక భాగము.

3 సంవత్సరాలలో సంక్షేమ కార్యక్రమాలు, ఫ్యూచర్ జనరేషన్‌కు అవసరమైన కొన్ని నిర్ణయాలను ఈ ప్రభుత్వం చేయగలిగింది. ఏ ప్రభుత్వమైనా ఈ 3 సంవత్సరాలలో ఇంత పెద్ద ఎత్తున నిర్ణయాలు చేయడం సాధ్యమని మీరు ఎవరైనా భావిస్తే, గతంలో వున్న వారు ఎందుకు చేసి చూపించలేదని అడుగుతున్నాను. మేము అమలు చేస్తున్న కార్యక్రమాలలో ఎక్కడైనా చిన్న చిన్న లోపాలున్నట్లయితే వాటిని సరిదిద్దుకోవడానికి మేము సిద్ధంగా వున్నాము.

స్పెసిఫిక్‌గా ఏమైనా క్లారిఫికేషన్ల సందర్భంగా అడిగితే, దానికి సంబంధించి, ఇప్పుడు నా దగ్గర వున్న సమాచారం వున్న మేరకు మీకు సమాధానాలు ఇవ్వగలుగుతాను. వక్ఫ్‌కు సంబంధించి ఎం.ఐ.ఎం. సభ్యులు చెప్పారు. ఇది కోర్టు వివాదాలలో వుంది. గతంలో ఒక మీటింగ్ పెట్టాలని వారు కోరారు, నేను అంగీకరించాను. వక్ఫ్ ఆస్తులను తప్పనిసరిగా ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం వుంది. వక్ఫ్ ఆస్తులను తీసుకుని ఇతర ప్రయోజనాలకు ఉపయోగించి, ఆ మతానికి సంబంధించిన వారి విశ్వాసాలను దెబ్బ తీసే పని చేయకూడదు. దేవాలయాలలాగే ఇతర మతాలకు సంబంధించిన ఆస్థులను ప్రొటెక్ట్ చేయాలి. ఒకవేళ వాటిని అక్వైర్ చేస్తే, వాటికి తప్పనిసరిగా కంపెన్సేషన్ ఇచ్చే పని చేస్తాము. ఈ వివాదాలు పూర్తయిన తరువాత పూర్తిగా వారికి రక్షణ కల్పించే ప్రయత్నం చేస్తుంది ఈ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను.

నరసింహారెడ్డి గారు ఒక కామెంట్ చేసారు, స్టార్ హొటల్స్ వచ్చాయని. వస్తాయి. హైదరాబాదు సిటీని ఇంటర్నేషనల్ స్థాయికి తెచ్చే ప్రయత్నం గతంలో కూడా జరిగినప్పటికీ, ఇప్పుడు బాగా పెద్దగా జరుగుతోంది. ఈ సందర్భంలో 1, 2 ఇన్‌సిడెంట్స్ చెప్పి ప్రభుత్వం అంతా అట్లాగే వుందని చెబితే హాస్యానికి చెప్పినట్లుగా వుంటుంది కాని, వాస్తవం చెప్పినట్లుగా వుండదు.

స్పెసిఫిక్‌గా సభ్యులు ఏమైనా అడిగితే ఇప్పుడు అవైలబుల్‌గా వున్న సమాచారాన్ని ఇప్పుడే ఇస్తాను. ఇతరత్రా అంశాల జోలికి వెళితే, ల్యాండ్ విశాలమైన సబ్జక్ట్, ఎన్నయినా మాట్లాడడానికి అవకాశం వుంది. ప్రతి చిన్న విషయాన్ని, వ్యక్తిగతమైన విషయాలను అడిగితే వెంటనే సమాధానం చెప్పడం కష్టం. చంద్రబాబు నాయుడు గారు కొందరు వ్యక్తుల పేర్లు చదివారు. పొరపాట్లు జరిగి వుంటే, సంబంధిత అధికారుల వల్ల పొరపాట్లు వుంటే వారిని శిక్షిస్తాము. అట్లా కాకుండా ఇటువంటి పొరపాట్లు సర్వసాధారణంగా జరిగే అవకాశం వుంటే వాటిని రెక్టిఫై చేస్తాము. అనర్హులైన వారికి ల్యాండ్ ఇచ్చేస్తే దాని మీద, తహసీల్దార్లు, శాసన సభ సంఘాల కమిటీలు ఇచ్చే నిర్ణయం మీద అపీల్ చేసుకునే అవకాశం వుంది.

అట్లాగే కమిటీ అధ్యక్షుని స్థాయిలో రెవ్యూ చేసుకునే అవకాశం వుంది. అక్కడ జరిగింది, ఇక్కడ జరిగిందని చాలా సందర్భాలలో చెప్పారు. ప్రభుత్వం ఏమీ అడ్డు పడడం లేదు. శాసన సభ రెవ్యూ కమిటీ ఏదైతే వుందో, దానికి కొన్ని అధికారాలు వున్నాయి. ఆ రెవ్యూ కమిటిలో చాలా విషయాలను వెలికి తీయవచ్చు. మీరు

కంట్రోల్ చేయవచ్చునని చెబుతున్నాను. ఇది ప్రభుత్వం వరకూ తీసుకురావలసిన అవసరం లేదు. మీ లెవెల్‌లో కంట్రోల్ అయ్యేవి అయిపోతాయి. జాయింట్ కలెక్టర్ వుంటారు, కలెక్టర్ వుంటారు. అప్పటికీ అది తేలకపోయినట్లయితే ప్రభుత్వంలో మేము ఇంటర్‌ఫియర్ కావడానికి సిద్ధంగా వున్నాము.

తప్పనిసరిగా, స్పెసిఫిక్‌గా ఏమైనా అడిగితే, నేను ఇన్‌ఫర్మేషన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాను. పాలసీ పరంగా విధానపరమైన నిర్ణయాలలో ఏమైనా లోపాలు వున్నట్లయితే, వాటిని సరిదిద్దుకుంటాము. లేకపోతే మా ఆలోచనలు ఏమున్నాయో, అవి చెబుతాను. హౌజింగ్‌కు సంబంధించి, ఇది రిలేటెడ్ సబ్జెక్ట్ అని హౌజింగ్ గురించి ఎక్కువగా మాట్లాడారు. నేను దాని జోలికి పోలేదు. హౌజింగ్ మినిస్టర్ గారు కూడా వున్నారు. ఏ సంవత్సరంలో ఎట్లా ఖర్చు చేసాము అనే విషయాలు హౌజింగ్ మినిస్టర్ గారు చెబుతారు. అవి విన్న తరువాత క్లారిఫికేషన్స్‌కు అలా చేయాలని కోరుకుంటూ, హౌజింగ్ మినిస్టర్ గారు మాట్లాడేందుకు అలా చేయాలని తమరిని కోరుకుంటున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః ఎ.పి. లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ చక్రపాణి గారు ఒక మెసేజ్ పంపించారు, అది చదివి వినిపిస్తాను.

" In accordance with Rule 147 the Adhoc Rules of Proceedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy in each of the following bills as passed by the AP Legislative Assembly at its sitting held on 23rd July, 2007 and transmitted to the A.P. Legislative Council for its recommendations duly signed be me and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the said bills passed by the Council:

1. The Hyderabad Municipal Corporations(Amendment) Bills, 2007.
2. The Andhra Pradesh Payment of Salaries and Pension and removal of Disqualifications (Amendment) Bill, 2007.
3. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2007.
4. The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2007.
5. The Andhra Pradesh District Planning Committees (Amendment) Bill, 2007.
6. The Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2007.
7. The Hyderabad Metropolitan Water Supply and Sewerage (Amendment) Bill, 2007.
8. The Andhra Pradesh Cotton Seeds (Regulation of Supply, Distribution, Sale and Fixation of Sale Price) Bill, 2007.
9. The Andhra Pradesh Reservation in favour of Socially and Educationally Backward Classes of Muslims Bill, 2007.

మ. 1..40

శ్రీ బొత్స సత్యనారాయణ :- అధ్యక్షా, ముఖ్యంగా విపక్షం నుండి, మా పక్షం నుండి భూ సమస్యలపై, ఇళ్ళు, ఇళ్ల స్థలాల విషయమై చాలా మంది చర్చించడం జరిగింది. అన్ని విషయాలు మాట్లాడడం జరిగింది. విపక్షాలు మాట్లాడిన అంశాలను చూస్తే వారు విషయాలు మాట్లాడారనే కంటే విమర్శలే ఎక్కువగా చేశారని

చెపితే బాగుంటుంది. మన ముఖ్యమంత్రి గారు, ఇందిరమ్మ రాజ్యం తీసుకు వస్తామని చెప్పి, దానికి అనుగుణంగానే ఈ పథకాన్ని ఏర్పాటు చేసి, అర్హులైన పేద వారందరికి, సంతృప్తి కరమైన రీతిలో ఇళ్లు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకారంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నప్పుడు, ఈ పథకం ప్రజల్లో ఎంతో ఆదరణ పొందుతున్నప్పుడు దాన్ని చూసి మా పార్టీలకు, మాకు భవిష్యత్తు ఉండదన్న ఉద్దేశ్యంతో, దుర్బుద్ధితో వారు ఈ కార్యక్రమంపై ఆరోపణలు చేస్తున్నారు. ఆరోపణలు చేస్తున్న పెద్దలు వారి గుండెపై వారు చెయ్యి వేసుకొని, నిజం చెప్పాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- పూర్తిగా వినండి.

శ్రీ బొత్స సత్యనారాయణ :- అధ్యక్షా, ఒక సారి వీరిని ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ఎన్నో సమీక్షా సమావేశాల్లో నేను పాల్గొనప్పుడు, ఎంతో మంది శాసన సభ్యులు కలిశారు. వారేమన్నారంటే, మేము అధికారంలో ఉన్నప్పుడు, ఇటువంటి ప్రజాదరణ కార్యక్రమాలను ఎందుకు చేయలేకపోయామా, అడిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు ఎందుకు ఇవ్వలేకపోయామా అని, బాధ పడుతున్న సందర్భాలు వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలు పరిపాలన చేసిన మీరు, సంవత్సరానికి రెండు లక్షల ఇళ్లు కూడా చేయడానికి ఎంత గగనమైపోయిందో మీకు తెలుసు. ఆ రెండు లక్షల ఇళ్లు కట్టినప్పటికి కూడా ఎన్నో అవకతవకలు, ఆరోపణలు ఉన్నారు. ప్రతి ఇంటిలో ఏ చొక్కా వేసుకొన్నారో చూసి ఇచ్చిన సందర్భాలు, ప్రతి యింటిలో వెయ్యి, రెండు వేల రూపాయలు ధర కట్టించి ఇచ్చిన సందర్భాలు, ఇవన్నీ వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మీరంతా గ్రామాల్లో తిరిగినప్పుడు, గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు, మీ కార్యకర్తలను మీ దగ్గర నిలబెట్టి, డబ్బు తీసుకొని మాకు ఇళ్లు ఇవ్వలేదని మిమ్మల్ని నిలదీయలేదా అని అడుగుతున్నాను. మీరు అధికారంలోకి వచ్చాక ఎంత ఖర్చు చేశారు, ఎంత బడ్జెటు కేటాయించారని మమ్మల్ని అడిగారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, ముఖ్యమంత్రి గారు బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడే, ఇళ్ల నిర్మాణానికి సుమారు ఐదు వేల కోట్లు బడ్జెటులో కేటాయించిన విషయ వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఆ మొత్తం సొమ్ముతో, ఇళ్ల స్థలాలు కేటాయించిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఇటువంటి సందర్భంలో, మీరు 500కోట్ల రూపాయలకు గాను వంద కోట్ల రూపాయలైనా ఖర్చు చేశారా అని అడుగుతున్నాను. మేము వంద కోట్ల రూపాయలు ఖర్చు చేసింది వాస్తవం. కాదు అనడం లేదు. మీరు 9 సంవత్సరాల కాలం అధికారంలో ఉండి, ఖర్చు చేసింది కేవలం రెండు వందల కోట్లు మాత్రమే. ఆ రోజు మీ ఆలోచనలు ఏమయ్యాయి. మా రెవెన్యూ మంత్రి గారు మాట్లాడుతూ, ఒక మాట చెప్పారు. 'కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు' అన్నట్లు, 'పెట్టే చెయ్యిని అడేగిది; అన్నట్లు ఈ రోజు ఇన్ని కార్యక్రమాలు చేస్తుంటే, ఇంతే ఎందుకు ఖర్చు చేస్తున్నారని అంటున్నారు. ఈ విషయాలు ఈ రోజు మీకు గుర్తు వచ్చిందా అని అడుగుతున్నాను. ప్రజలకు ప్రమాణం చేశాము. ప్రభుత్వం కృ త నిశ్చయంతో ఉంది. ఇందిరమ్మ గ్రామాలు ఫస్ట్ ఫేజ్ తీసుకొంటే 17లక్షల15వేలు మంజూరు చేస్తే దానికి సంబంధించి........

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మంత్రి గార్ని చెప్పనీయండి. మీరు తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. మీరు చెప్పాలన్నవే వారు చెప్పరు.

శ్రీ బొత్స సత్యనారాయణ :- మీరు అడుగుతున్నారు. ఈ రోజు పోరాటాలు చేస్తున్నారు. మీ మీ గ్రామాల్లో ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. మీ గ్రామ ప్రజలు మేము చేసే ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని అంటున్నారు. మీ అందరికి కూడా తెలుసు. మీ మీ గ్రామాల్లో మీరు ఒకసారి పరిశీలన చేసుకోండి.

(అంతరాయం)

మీరు తరువాత అడగండి. తరువాత అన్ని ప్రశ్నలకు సమాధానం చెపుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. అరుస్తే మీ మీ ఆరోగ్యాలు పాడైపోతాయి.

శ్రీ బొత్స సత్యనారాయణ :- ఒక విషయం. వారి నాయకులు మాట్లాడినప్పుడు ఎంతో ఓపికగా విన్నాము. వారు ఏదో చెపుతారు, ఎదో సలహాలు ఇస్తారు, వాటిని స్వీకరించి ఇంకా మంచి కార్యక్రమాలు చేయవచ్చని అనుకొన్నాము. మరి మేము మాట్లాడుతున్నప్పుడు విషయాలు తెలుసుకోవాలని కూడా లేకపోవడం శోచనీయం. దయచేసి మీరు వింటే మీకు ఏ విషయం కావాల్సి వచ్చినా అవన్నీ చెపుతానని మనవి చేస్తున్నాను.

ఇళ్ల స్థలాల విషయం చెప్పారు. రాష్ట్రంలో అందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. ఇళ్లు కట్టించి ఇవ్వలేదు అని చెప్పారు. ఇప్పటికి సుమారు 6లక్షల79వేల ఇళ్లు ఇందిరమ్మ గ్రామాల్లో పూర్తి చేశాము. గత సంవత్సరం, ఇంతకు ముందు సంవత్సరం మిగిలి పోయిన ఇళ్లు కలుపుకొంటే, నేటికి 9లక్షల43వేల 473 ఇళ్లు పూర్తి చేశామని తెలియజేస్తున్నాను. దీనిపైన ఖర్చు ఎంతైనదో మీకు చెప్పాలి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లక్షలపై ఇళ్లు చెప్పేవారు. ఖర్చు చూస్తే, వంద కోట్ల రూపాయలుగా ఉండేది. ఇంటి ఖరీదు 22వేల 500రూపాయలుగా ఉన్నప్పుడు, లక్షల్లో ఇళ్లు కట్టినప్పుడు, దానికి తగినట్లు ఖర్చు చూపే పరిస్థితి ఆ రోజుల్లో లేదని తెలియజేస్తున్నాను. ఈనాడు వాస్తవంగా ఏ కార్యక్రమమైతే చేస్తున్నామో, అంతా పారదర్శకంగా చూపించడం జరుగుతోంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ప్రతి సంవత్సరం ఆవరేజ్‌గా 1710 కోట్లు ఈ రోజు ఖర్చు చేస్తున్నామని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ కాలంలో సంవత్సరానికి రూ.360కోట్లు దీనిపై ఖర్చు చేశారు. ఈనాడు ఈ కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ఏ హక్కుతో మీరు మాట్లాడుతున్నారని అడుగుతున్నాను. ఈ విషయాల్లో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రతిపక్షనాయకులు అంటున్నారు, ఇళ్లు ఇస్తే ఖద్దరు చొక్కాలు వేసుకొన్న వారికో, ఖద్దరు టోపీలు పెట్టుకొన్నవారికో అని చెప్పారు. ఒకసారి ఆలోచన చేయాలి. ఆ నాయకుడు గారు ఇక్కడకు వచ్చి ఉంటే, వారికి కూడా చెప్పే వారం. అక్కడ టి.వి. చూస్తున్న వారిని అడుగుతున్నాను. అయ్యా, మీరు గానీ, మీరు కుప్పం వెళ్లి అడగండి మీ శాసనసభ్యులను గానీ అడగండి ఏ ఒక్కరికైనా సరే మొదటి విడత గ్రామాల్లో ఇంకా మాకు ఇళ్లు ఇవ్వలేదు అంటే....

(అంతరాయం)

ఏ ఒక్కరికైనా అడగండి. మాకు ఇళ్లు ఇవ్వలేదంటే, పచ్చ చొక్కా వేసుకొన్నాము కాబట్టి మాకు ఇళ్లు ఇవ్వలేదంటే ఏ ఒక్కరైనా చెపితే చూద్దాము. రాజకీయం చేయడానికి, రాజకీయ లబ్ధి పొందడానికి......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :-మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి. ఇదేమైనా ప్రశ్న జవాబుల సందర్భమా.

మ.1.50

శ్రీ బొత్సా సత్యనారాయణః ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ  ఇందిరమ్మ ఇళ్లను ఖద్దరు చొక్కాల వాళ్లకు,ఖద్దరు టోపీల వాళ్లకే ఇచ్చామన్నారు.  మొదటి విడత ఇళ్లలో మాకు కూడా కావాలని పచ్చ చొక్కాల వాళ్లు కూడా అడిగితే ఇచ్చిన సంగతి విస్మరించినట్లున్నారు. పచ్చ చొక్కాల వాళ్లు మాకు ఇళ్లు రాలేదని ఎక్కడా మా దృష్టికి తీసుకురాలేదని గుర్తు చేస్తున్నాను. వాళ్ల నాయకుడు ప్రస్తుతం ఇక్కడ కూర్చొని వుంటే ఆయనకే చెప్పేవాణ్ణి.  పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందన్నట్లు వాళ్లు వాస్తవాలు జీర్ణించుకోలేకపోతున్నారు.  కేవలం రాజకీయ లబ్దికోసం ఈ విధంగా మాట్లాడుతున్నారు.  కేవలం నకిలీ పనులు చేసేవారు కాబట్టి వాస్తవాలు మాట్లాడలేక నకిలీ మాటలు మాట్లాడుతున్నారు.  మొదటి విడత ఇందిరమ్మ గ్రామాల క్రింద నాలుగు లక్షల 13 వేల 420 ఇచ్చాము. ఇంకా 48,813 ఇవ్వాలనే విషయాన్ని తెలియజేస్తూ తప్పకుండా వాటిని కూడా ఇస్తామని తెలుపుతున్నాను. ఇవ్వాళ వామపక్ష సోదరులు పేదల ఇళ్లస్థలాల కోసం  పోరాటాలు చేస్తున్నారు. కాని మా ప్రభుత్వం పేదల ఇళ్లస్థలాల కోసం  ఇప్పటికే మూడు విడతలుగా పంపిణీ చేసింది. నాలుగవ విడత కార్యక్రమాన్ని కూడా చేపట్టబోతున్నాము.  కాని వామపక్ష పార్టీల వారు ఒక పది మందిని వెంటేసుకొని పోయి ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు చేస్తున్నామని చెప్పుకుంటూ ప్రభుత్వం ఎక్కడైతే ఇళ్లస్థలాలు ఇవ్వబోతున్నదో అక్కడికి వెళ్లి జండాలు పాతేస్తున్నారు.  పేదవాళ్ల బలహీనతలు ఆధారం చేసుకొని వాళ్లకు ఇళ్ల స్థలాలిప్పిస్తామంటూ నలుగురిని వెంటబెట్టుకొని జండాలు పాతినంత మాత్రాన ఇళ్లస్థలాలు వస్తాయా?  అర్హులైన ప్రతి పేద వారికి ఇళ్ల స్థలాలివ్వాలన్న ఈ ప్రభుత్వ విధానం మేరకు మేం అర్హులైన ప్రతి పేద వానికి ఇళ్లస్థలాలిప్పించే కార్యక్రమం చేస్తున్నాము.  వామపక్షాలంటే పేదవారి కోసం పని చేస్తారనరే నానుడి  పూర్వం వుండేది. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎలాంటి భేదాలు, వివక్షతలు లేకుండా అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్లు దక్కాలన్న ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు మేం ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేయటం జరుగుతున్నది.  ఆ విధంగా చేయటం వల్ల ఇళ్లు కావాలని ఏ పేద వాడు అడగకుండానే మేము అమలు చేస్తున్నందువల్ల  పేదవారు ఎక్కడ తమకు దూరమౌతారన్న ఆలోచనతోనే వామపక్ష సోదరులు పది మందిని వెంటేసుకుని వాళ్లకు ఇళ్లస్థలాలిప్పిస్తామంటూ  పేద వాడి అవసరాలను, బలహీనతలను ఆసరాగా చేసుకొని వాళ్లను పావులుగా ఉపయోగించుకుంటున్నారు. ఈ ఇళ్ల పట్టాల విషయంలో వాళ్ల బహీనతలను క్యాష్ చేసుకుంటున్నారు.  ఎక్కడైనా అర్హులైన పేదవారికి ఇళ్లస్థలాలివ్వలేదని మా దృష్టి తీసుకొస్తే అందరం కలిసి ఇందిరమ్మ గ్రామాల  కార్యక్రమం సంతృప్తికరంగా  చేద్దామని, ముఖ్యమంత్రి గారు చెప్పారు.  గతంలో బలం గలవానికే ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో  ఇళ్లు దక్కేవి. కాని ఈ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవానికి ఇల్లు దక్కాలన్న సంకల్పంతో పని చేస్తున్నది.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్(కర్నూ లే)ః  ఈ ఊకదంపుడు ఉపన్యాసమెందుకు కాని అర్బన్ ఏరియాస్‌లో మీరు ఎన్ని ఇళ్లిచ్చారో చెప్పండి.

శ్రీ బొత్స సత్యనారాయణః  అధ్యక్షా, నేను ఇంకుముందే చెప్పాను. మొదటి విడత ఇందిరమ్మ గ్రామాల క్రింద నాలుగు లక్షల13 వేల 400 ఇళ్లు పంపిణీ చేయటం జరిగింది.  ఇక వారు అడిగినట్లు అర్బన్ ఏరియాస్‌లో  ఒక లక్షా 13 వేల 375 అవసరమైతే 99 వేల 513 ఇప్పటి వరకు పంపిణీ చేయటం జరిగింది. వారికీ తెలుసు. ఈ మధ్య నెల్లూరు జిల్లాకు నేను వెళ్లినప్పుడు కొత్తూరు గ్రామంలో  అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్లస్థలాలివ్వటం కోసం స్థలాన్ని సేకరించి ఒక నెలరోజులో వాటిని పంపిణీ చేస్తామని చెప్పి నేను హైదరాబాదు వస్తే

వామపక్ష సోదరులు అదే భూమిలో జండాలు పాతి నాలుగు వెదురు బొంగులతో పాకలు వేయించటం జరిగింది. పేదలకు ఇవ్వాలని మేం ఒక వైపు ప్రయత్నిస్తుంటే రాజకీయ లబ్దికోసం వాళ్లు మేమివ్వ బోయే స్థలంలోనే వాళ్ల చేత పాకలు వేయించటం రాజకీయ లబ్ధికి కాక మరెందుకని నేను ప్రశ్నిస్తున్నాను. కాబట్టి మేం చేయబోయే ఈ కార్యక్రమానికి అవసరమైతే మీరు కూడా చేయూతనందించండి తప్ప రాజకీయ లబ్ధికి వాడుకోవద్దని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవ్వాళ యుపిఎ ప్రభుత్వం భారత నిర్మాణ పథకం క్రింద దేశవ్యాప్తంగా 20 లక్షల ఇళ్లు పేదవారికి అందించాలని సంకల్పించగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మా ప్రభుత్వం 20 లక్షల ఇళ్లను పేదవారికి అందించబోవటం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఇంత పెద్ద కార్యక్రమంలో ఎక్కడైనా చిన్న చిన్న తప్పులు జరిగితే ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినట్లయితే వాటిని సరిదిద్దటం జరుగుతుంది. గతంలో ఈ రాష్ట్రంలోపనికి ఆహారం పథకం అమలు చేస్తున్న సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి గారు 20, 30 శాతం తప్పులు జరగటం సహజమేనని దానిని పట్టించుకోకూడదని ఈ సభ సాక్షిగా అన్న మాటలు నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కాని మేం అలా కాదు. ఏవైనా తప్పులు జరిగాయని మా దృష్టికి వచ్చిన వెంటనే తప్పులు చేసిన 44 మందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం జరిగింది. తప్పు చేసిన వారిపై మేము చర్య తీసుకోవటం జరిగిందని చెపితే ఈ కార్యక్రమంలో తప్పులు జరుగుతున్నాయని వారంటున్నారు . ఈ విధంగా చర్య తీసుకుంటే తీసుకున్నారంటున్నారు. తీసుకోకపోతే తీసుకోలేదని విమర్శిస్తున్నారు. అంటే దొరికితే దొంగ దొరక్కపోతే దొర అని మాట్లాడుతున్నారు. కార్యక్రమం సక్రమంగా అమలు కావాలని మేము స్వచ్ఛందంగా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకొని రికవరీ చేయటానికి కూడా ప్రయత్నిస్తున్నాము. గత ప్రభుత్వ హయాములో గ్రామీణ గృహనిర్మాణ కార్యక్రమలో జరిగిన అవకతవకలవల్ల ఆ ప్రభుత్వానికి ఎంత చెడ్డపేరు వచ్చిందో అందరికీ తెలిసిందే. ఇళ్లు కట్టకపోయినా ఒకే ఇంటిమీద మూడు బిల్లులు తీసుకున్న సంఘటనలు కూడా వున్నాయి. అలా జరగకూడదనే మేం పారదర్శకతతో చేపట్టటం జరుగుతున్నది . ఒకేసారి 20 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టటం వలన దానికి తగ్గట్టు మూడు వేల మందిని ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో రిక్రూట్‌మెంట్ చేసుకొని అర్హులైన ప్రతి పేదవానికి కూడా గ్రామాలలో ఇళ్లు కట్టించటం జరుగుతున్నది తప్ప ఖద్దరు చొక్కా వేసుకున్నవారికో లేక ఖద్దరు టోపీపెట్టుకున్న వారికో కాదని తెలియజేస్తూ అలాంటివి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాములో జరిగాయి తప్ప ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అలాంటి సంఘటనలకు ఆస్కారం లేదని మనవి చేస్తున్నాను.

**మ.**2.00

మీకు పచ్చా జెండా ఉందని, పచ్చ చొక్కా వేసుకున్నారని మా ప్రభుత్వం ఇవ్వకుండా మానివేయలేదే. పేదవారి ఆకలితో రాజకీయం చేయకూడదని మా ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి, కులంతోకాని, మతంతో కాని సంబంధం లేకుండా చేస్తున్నాము. గ్రామీణ ప్రాంతంలోని పేదలకే కాకుండా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్న వారికి చిన్న చిన్న షాపులలో పని చేసి, రు.4000ల వరకు ఆదాయం వచ్చే వర్గాల వారి కోసం ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదు. పట్టణ ప్రాంతాలలోని వారి కోసం రాజీవ్ గృహకల్ప కార్యక్రమాన్ని రూపొందించాము. ఆంధ్ర రాష్ట్రంలో రు.66 వేల ఇళ్లు పూర్తి చేయాలని చూస్తున్నాము. రాజీవ్ గృహకల్ప 30 వేల మంది ధరఖాస్తు చేసుకున్న వారికి నెల రోజుల క్రింద సమావేశం ఏర్పాటు చేశాము. వారి కోసం 120 ఎకరాల స్థలాన్ని సేకరించాము. వారికి రంగారెడ్డి జిల్లాలో ఇళ్లు కట్టించే ఏర్పాటు చేస్తాము.

(అంతరాయం)

క్లారిఫికేషన్‌లో అడగండి. చెబుతాను. పట్టణ ప్రాంతాల్లో భూములకు ధరలు పెరిగాయి. అద్దెలు కట్టలేని పరిస్థితులున్నాయి. పట్టణ ప్రాంతాల్లో రాజీవ్ స్వగృహకు 1,75,000 ధరఖాస్తులు వచ్చాయి. వాటిని స్క్రూటినీ చేస్తున్నాము. దానికి కావలసిన స్థలాన్ని కేటాయించడం జరుగుతుంది. ఇప్పటి వరకు దానికి సంబంధించి రెండు, మూడు సమావేశాలు జరిగాయి. ప్లాన్ తయారుచేశాము.

ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు ఈ రోజు వ్యాపారం కోసం ఢిల్లీలో ఒక సంస్థ పెట్టిందని, దాని ద్వారా వందల ఎకరాలు దారాదత్తం చేసిందని వారు చెప్పడం జరిగింది. వారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఏ అధికారికి ఫోన్ చేసినా వాస్తవాలు చెప్పే పరిస్థితులున్నాయి. చట్టం వచ్చింది. దాని ద్వారా తెలుసుకోవచ్చు. ఢిల్లీలో సంసెను పెట్టి, వాటి రీసోర్సెస్ కోసం మూడు సంస్థల ద్వారా నిధులు సేకరించాలని ఆలోచన చేశాము. హౌసింగ్ బోర్డు ద్వారా, అర్బన్ డెవలప్‌మెంట్ ద్వారా ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. వీటి ద్వారా ఒక ల్యాండ్ బ్యాంక్‌ను పెట్టాలని ఢిల్లీలో ఏర్పాటు చేశాము. ఒక సెంటు భూమిని కూడా ఇప్పటి వరకు ఏ విధమైన జాయింట్ వెంచర్‌కు అలాట్ చేయలేదని మనవి చేస్తున్నాను. మూడు ప్రదేశాలలో టెండర్సు పిలిచాము. వాటి మీద నిర్ణయం తీసుకోలేదని వారికి మనవి చేస్తున్నాను. ఏదో విధంగా ప్రభుత్వం మీద బురద చల్లే కార్యక్రమం తో ఆరోపణలు చేస్తూ, ప్రజలలో అపోహలు సృష్టిస్తున్నారు. వాటితో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. పెద్ద పెద్ద ఇళ్లు కడుతున్నారని, ఏదో తప్పులు జరుగుతున్నాయని, చర్యలు తీసుకోలేదని అంటే ఎలా? మాకు తెలుసు. శ్రీకాకుళంలో సమీక్షా సమావేశం జరిపాము. మా పార్టీ వారు, ప్రతిపక్షం వారు , ఇక్కడున్న పెద్దలు చాలామంది సమావేశానికి రావడం జరిగింది. ఎక్కడా ఇల్లు ఇవ్వలేదని చెప్పలేదు. ఇచ్చిన ఇళ్లలో తప్పులు జరిగాయని, ఎంక్వైరీ చేయమని అడిగారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించమని, వారిని శిక్షిస్తామని వారికి చెప్పాము. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ స్పెషల్ అటెన్షన్ గురించి మాట్లాడడం జరిగింది. మంత్రిగారి ముందే దౌర్జన్యం జరిగిందని అన్నారు. అది వాస్తవం కాదు. వారికి తెలుసు. ఒక మాట మీద తేడా వచ్చింది. అభిప్రాయబేదాలు వచ్చాయి. అచ్చన్నాయుడుగారు లేచి వారిని సమన్వయ పరిచి పంపడం జరిగింది. దాని మీద వారు క్షమాపణ చెప్పమని కోరడం జరిగింది. మాట మాట జరుగుతున్నప్పుడు వారు వచ్చి మేము ఇలాంటి సభలో ఉండమని గౌరవంగా బయటకు వెళ్లడం జరిగింది తప్ప ఏమి లేదు. కావాలంటే సిడి చూడండి. ఏదైనా తప్పు జరిగితే వారి తరపున నేను క్షమాపణ చెబుతాను. వాస్తవాలను వక్రీకరించడం మంచి సాంప్రదాయం కాదు. వాస్తవాలు చెప్పి హుందాతనాన్ని పెంచుకోవాలి. ఇదొక్కటే కాదు, ప్రతి విషయం రాజకీయం చేసి మాట్లాడుతున్నారు. వామ పక్ష సభ్యులను కోరేదేమంటే , పేదల కోసం ఇళ్లు నిర్మించే కార్యక్రమంలో వారిని కూడా భాగస్వాములు కావాలని చెప్పాము. పేదవాడికి గూడు ఇవ్వడం కోసం చేసే కార్యక్రమంలో అందరం కలిసి ముందుకు వెళదామని మీ ద్వారా కోరుకుంటున్నాను. హైదరాబాదు గురించి మాట్లాడినప్పుడు వారు బయటకు వెళ్లారు. 50 లక్షల అప్లికేషన్సు వచ్చాయి. వారిలో 30 వేల మంది అర్హులున్నారని చెప్పడం జరిగింది. వారికి ఇళ్లు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలు కాకుండా ఏడు మున్సిపాలిటీలకు గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించిన ప్రాంతాల్లో 26, 382 ఇళ్లు పూర్తి చేయడం జరిగింది.డిసెంబర్ నెలాఖరు లోపల వారికి అందించే ఏర్పాటు చేస్తాము.

మ.2.10

కాబట్టి దయచేసి నా సోదరులను రమ్మనమని కోరుతున్నాను. మీ తాలూకా, మీరు చేస్తున్న పోరాటాలకు మీరు పోరాటాలు చేస్తున్నారు. ఎన్నో సందర్భాలలో కూడా చెప్పాము. మేము చేస్తున్న

కార్యక్రమాలలో మీరు కూడా భాగస్వాములు కండి, మీరు కూడా మాతో రండి. అందరమూ కలసి ఈ రాష్ట్రంలో పేదవాడికి గూడు ఇవ్వడం కోసం, ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వెళ్లడానికి ....

( శ్రీ నాయని నర్సింహారెడ్డి నుండి అంతరాయం )

హైదరాబాద్ గురించి వారు అడిగారు. నేను మాట్లాడినప్పుడు వారు బయటకు వెళ్లారు. హైదరాబాద్ పట్టణానికి సంబంధించి 50 వేల దరఖాస్తులు రాగా, అందులో అర్హులైన 30 వేల మందికి ఇళ్లు కట్టిస్తామని చెప్పడం జరిగింది. అంటే 30 వేల మంది అర్హులైన వారు వున్నారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి అంటే గ్రామీణ ప్రాంతాలు కాకుండా గ్రేటర్ హైదరాబాద్‌కు సంబంధించిన 7 మునిసిపాలిటీలకు సంబంధించి ఇప్పటికే 26,382 ఇళ్లను పూర్తి చేయడం జరిగింది. రేపు డిశెంబరు నెలాఖరు లోపల వీటన్నింటినీ వారందరికీ ఇచ్చే ఏర్పాటు చేయడమే కాకుండా, వారందరినీ ఆ ఇళ్లల్లో దించే ఏర్పాటు చేస్తామనే విషయాన్ని కూడా ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

( శ్రీ నాయని నర్సింహారెడ్డి నుండి అంతరాయం )

డిప్యూటీ స్పీకర్ : క్లారిఫికేషన్ అడుగుదురు గాని, ఇప్పుడు కూర్చోండి.

శ్రీ బొత్స సత్యనారాయణ : ఇంత పెద్దయెత్తున చేస్తున్న ఈ కార్యక్రమాన్ని దయచేసి నర్సింహారెడ్డి గారిని అర్థం చేసుకోమని కోరుతున్నాను.

( కర్నూలులో తప్పు జరిగిందంటూ టిడిపి పార్టీ తరపు నుండి అంతరాయం )

శ్రీ బొత్స సత్యనారాయణ : దయచేసి నాయని నర్సింహారెడ్డి గారిని అర్థం చేసుకోమని కోరుతున్నాను. హైదరాబాద్ పట్టణానికి సంబంధించి 50 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 30 వేల మంది అర్హులని తేలింది. ఆ 30 వేల మంది, ఎవరైతే అర్హులైన వారు వున్నారో వారందరికీ కూడా రంగారెడ్డి పరిసర ప్రాంతాలలో ఇప్పటికే 120 ఎకరాల స్థలాన్ని సేకరించాము. ఆ స్థలాలలో త్వరలోనే వారికి ఇళ్లు నిర్మించే ఏర్పాట్లు చేస్తున్నామనే విషయాన్ని తమ ద్వారా నర్సింహారెడ్డి గారికి తెలియజేస్తున్నాము. కాబట్టి ఇవాళ, ఇంత పెద్దయెత్తున చేస్తున్న ఈ కార్యక్రమానికి దయచేసి అందరూ కూడా ......

( అంతరాయం )

ఒక్క విషయం మీ ద్వారా సభ్యులందరి దృష్టికి తీసుకువస్తాను. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు, తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు తొమ్మిది సంవత్సరాలు గృహ నిర్మాణ పథకం ఏదైతే వుందో, అప్పుడు వున్న రాజకీయ నాయకుల తాలూకా పెద్దలకు ఇది ఒక ఆసరాగా, వారికి ఒక ధనాన్ని సమకూర్చే ఒక పథకంగా ఆ రోజున ఇది వుంది. ఈ రోజున ఆ పథకానికి ఆ ప్రకారంగా కాకుండా, రాజకీయాలకు తావు లేకుండా, పార్టీలకు తావు లేకుండా, కులానికి తావు లేకుండా అందరికీ కూడా సముచితమైన రీతిలో, సంతృప్తికరమైన విధానంలో సేకరించే పద్ధతిలో ఈ రోజు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని అందరికీ తెలిసిన విషయమని కూడా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

( శ్రీ నాయని నర్సింహారెడ్డి నుండి అంతరాయం )

డిప్యూటీ స్పీకర్ : కూర్చోండి. ఎవరికైనా క్లారిఫికేషన్ కావాలనుకుంటే వారిని క్లారిఫికేషన్‌లు అడగమనండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, జిల్లాలో జరిగే సమీక్షా సమావేశానికి నేను వెళుతున్నాను. అందరి శాసన సభ్యులకు నేను ఫోన్‌లు చేసి వారు ప్రతిపక్షం గాని స్వపక్షం అనుకుంటూ, వారిని సమావేశానికి పిలిచి మీ సలహాలు, సూచనలు వుంటే చెప్పండి. ఎక్కడైనా తప్పు జరిగితే ఆ తప్పును సరిదిద్దుకుందాం. మంచి సలహా అయితే ఆ సలహాను ఒక పాలసీ క్రింద చేసి ఇంకా విజయవంతంగా ఇది కొనసాగడానికి చేస్తున్నామనే విషయాన్ని మీ అందరికీ చెప్పాననే విషయాన్ని కూడా ఈ సందర్భముగా మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఇప్పటికే నేను 5 జిల్లాలకు వెళ్లాను. వెళ్లిన ప్రతి జిల్లాలో ప్రతి ఒక్కరితో మాట్లాడతాననే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఏదైనా తప్పు చేసి వుంటే, ఎవరైనా సరే ఈ పథకానికి తూట్లు పొడవాలనుకుంటే మిమ్ములను ఎందులకు ఈ కార్యక్రమానికి పిలుస్తాను. మీరు అధికారంలో వున్నప్పుడు ఎప్పుడైనా ఆ సాంప్రదాయం మీరు పాటించారా అని అడుగుతున్నాను. ఇది పేదల తాలూకా పథకం. పేదలకు పనికి వచ్చే పథకం. ప్రభుత్వం చేస్తున్న ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి ఈ సభలోవున్న అన్ని పక్షాలూ కూడా ముందుకు రావాలని చెప్పి కోరుకుంటూ, ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చెప్పి కోరుకుంటున్నాను. పేదల కోసం చేయడానికి మా ప్రభుత్వం, మా నాయకుడు రాజశేఖర రెడ్డి గారు చేస్తున్న ఈ ప్రయత్నానికి మీ చేయూతనివ్వండి తప్ప, ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే మీరు నిశ్శబ్దం వహించండి తప్ప అడ్డం రావద్దు, పేదలకు అన్యాయం చేయవద్దని ఈ సందర్భముగా వారిని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

డా. జి. చిన్నారెడ్డి : గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు చర్చలో పాల్గొంటూ ఇందిరా ప్రభకు సంబంధించినటువంటి కొన్ని విషయాలు వారు తప్పుగా ఈ సభలో చెప్పడం జరిగింది. ఆ శాఖను నిర్వహిస్తున్నటువంటి మంత్రిగా సరైనటువంటి సమాచారాన్ని ఇవ్వవలసిన బాధ్యత నా పైన వుంది. శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు భూ సంస్కరణలు తీసుకువచ్చి దేశవ్యాప్తంగా బీదలకు చాలా పెద్దయెత్తున భూ పంపిణీ కార్యక్రమం ఆ రోజున చేయడం జరిగింది. అలాంటి భూముల సాగుకు అనుకూలంగా లేకపోవడం వల్ల చాలా మంది ఆ పొలాలను సాగుకు చేసుకోలేకపోయారు. అలాంటిది ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఇలాంటి పొలాలను సాగుకు అనుకూలంగా చేయాలనే మంచి ఉద్దేశ్యంతో 448.91 కోట్ల రూపాయలను నాబార్డ్ బ్యాంకు అప్పు తీసుకువచ్చి ఒక్కొక్క ఎకరా పైన 8 నుండి 10 వేల రూపాయలు ఖర్చు పెట్టి ఆ పొలాలను బాగు చేయాలనే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయడం జరుగుతుంది. 2004-05, 2005-06 ఈ రెండు సంవత్సరాలలో దాదాపుగా 226.05 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మన నిర్దేశం 3 లక్షలా 79 వేల ఎకరాల పొలాన్ని బాగు చేయాలనే నిర్దేశం వుండేటటువంటి సందర్భాలలో ఈ రెండు సంవత్సరాలలోనే దాదాపు 2 లక్షల 60 వేల ఎకరాలను సాగుకు అనుకూలంగా చేయడం జరిగిందనే మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. కాని గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ కేవలం మీరు తీసుకుందేమో 450 కోట్ల రూపాయలు, ఖర్చు పెట్టింది కేవలం 130 కోట్ల రూపాయలు కూడా మీరు ఖర్చు పెట్టలేదు అనే మాట వారు చెప్పడం జరిగింది. 130 కోట్ల రూపాయలు కాదు, 226.52 కోట్ల రూపాయలు కేవలం రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టడం జరిగింది. ఇందిర ప్రభ కార్యక్రమాన్ని కూడా మీరు ఇందిరమ్మ ప్రభ అని కూడా చెప్పడం జరిగింది. ఎందుకంటే వారు ఇందిరమ్మ పేరును మర్చిపోలేదు. ఎందుకంటే

రాజకీయ భిక్ష పెట్టింది ఆ ఇందిరమ్మనే కాబట్టి అమ్మ పేరు ఇంకా మర్చిపోలేదు వారు. అలాంటి వారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుంటే ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం ఇచ్చినటువంటి ఈ పొలాలు సాగుకు అనుకూలంగా లేవనేటటువంటి విషయం తెలిసి కూడా ఒక్క నాడు కూడా స్పందించినటువంటి పాపాన పోలేదు. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టినటువంటి పాపాన పోలేదు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పొలాలను బాగు చేయాలి, ఈ బీదలను కూలీగా కాక ఒక రైతుగా బతికే అవకాశం కల్పించినటువంటి ఒక గొప్ప ప్రయత్నం చేయడం జరిగింది. మరలా 3 సంవత్సరం కూడా డబ్బు మిగిలివున్నా, ఆ డబ్బును కూడా వృథా చేయకూడదు అనే మంచి ఉద్దేశ్యంతో ఈ రోజున జాతీయ ఉపాధి హామీ కార్యక్రమం మన రాష్ట్రంలో పెద్దయెత్తున అమలవుతుంది. జాతీయ ఉపాధి హామీ కార్యక్రమంలో కూడా ఇందిరా ప్రభలో చేపడుతున్నామో, అంటే పొలాలను లెవల్ చేయడం గాని, బండింగ్ చేయడం గాని, చెట్లు తీసివేయడం గాని, రాళ్లు తీసి వేయడం గాని ఇట్లాంటి కార్యక్రమాలే ఈ జాతీయ ఉపాధి హామీ పథకం లో ఇలాంటి పనులు చేపట్టి ఆ పనులను బాగు చేయడం జరుగుతుంది. రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పొలాలన్నింటినీ బాగు చేయడం జరుగు తుంది. దాదాపు 220 కోట్ల రూపాయలు మిగిలి వున్నాయి. ఈ డబ్బుతో ఈ బాగుచేసేటటువంటి పొలం పైన ఆ రైతుకు కావలసిన పెట్టుబడికి, ముఖ్యంగా నీటి వసతి కల్పించాలని, బోర్లు వేయడానికి, మోటార్లు ఇప్పించడానికి ఈ రోజు సూక్ష్మ సేద్యాన్ని ప్రోత్సహించేందుకు, ఉద్యానవన పంటలు వేయించేందుకు ఈ రోజున ఈ డబ్బు వాడడం జరుగుతుందనే మాట కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందనే మాట కూడా మీతో మనవి చేస్తున్నాను. పూర్తి స్థాయిలో ఇందిర ప్రభ ద్వారా ఈ అసైన్డ్ పొలాలు ఏవైతే వున్నాయో, వాటన్నింటినీ బాగు చేయడానికి ఈ రోజు ప్రయత్నం జరుగుతుందనే మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు నన్ను రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా నియమించడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలో ఇన్‌ఛార్జ్ మంత్రి అయిన తరువాత నేను మొదటి డిడిఆర్‌సి సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాల కన్నా ఎక్కువగా కేవలం ఈ భూ సమస్యల పైన సమయాన్ని వెచ్చించి మాట్లాడడం జరుగుతుందనే మాట కూడా నేను సవినయంగా తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వాస్తవంగా తెలుగు దేశం ప్రభుత్వం ఆ రోజు అధికారంలో వున్నప్పుడు హైదరాబాద్ చుట్టూ వుండేటటువంటి 15 మండలాలు ఏవైతే వున్నాయో, రంగారెడ్డి జిల్లాలో ఈ ఇళ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమం పైన ఆ రోజు బ్యాన్ పెట్టింది వాళ్లే అనే మాట కూడా నేను తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఈ మండలాలలో ఇళ్ల స్థలాల పంపిణీ పైన వుండేటటువంటి ఏదైతే ఈరోజు బ్యాన్ వుందో దానిని వారు తొలగించి, వారు తీసుకున్న గొప్ప నిర్ణయం ఏమంటే ఏ గ్రామంలో ప్రభుత్వ పొలం వుంటే, అలాంటి పొలాన్ని ఫ్యాక్టరీలలో స్థాపించడానికి ఏపిఐఐసి గాని, లేకపోతే ఇండివిడ్యువల్‌గా ఫ్యాక్టరీని స్థాపించడానికి ప్రభుత్వానికి తొందర పెట్టకుండా, వాళ్లకు పొలాన్ని ఇవ్వడానికన్నా మొదలు ఆ గ్రామంలో వుండే బీదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి 10 ఎకరాల పొలాన్ని ఆ ఇళ్ల స్థలాలకు తీసిపెట్టడానికి కేటాయించాలనే నిర్ణయం గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకోవడం జరిగిందనే మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

మ.2.20

ఈ మాదిరిగా చాలా పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలు గానీ, ఈ భూ పంపిణీ కార్యక్రమం గానీ, ఇచ్చినటువంటి భూములను బాగు చేసే కార్యక్రమం జరుగుతుంటే కేవలం ఒక రాజకీయ కక్షతో, జరుగుతున్న వాస్తవాన్ని వక్రీకరించి, ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమం జరుగుతోందని సవినయంగా మనవి చేస్తున్నాను . భూమి విలువ బాగా పెరిగిన రంగారెడ్డి జిల్లాలో కూడా , ఏదైతే గౌరవ ముఖ్యమంత్రిగారు 15 మండలాలలో బ్యాన్

తొలగించడం జరిగిందో, ఒక్కొక్క గ్రామంలో కనీసం పది ఎకరాల భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించడం జరిగిందో, అవన్నీ కూడా అతి తొందరలో చేపట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ డెప్యూటీ స్పీకర్ గారూ, ముఖ్యంగా ఈ సమావేశాలలో ఒకే ఒక్క అంశం భూసమస్యపై చర్చ జరుగుతోంది. మధ్యలో కొన్ని అంశాలు అటు ఇటు వచ్చినా ఓవరాల్‌గా మొదటి రోజు నుంచి ఈరోజు వరకు, రేపు ఆఖరి రోజు, ఒకే ఒక్క అంశం మీద చర్చ జరుగుతోంది. బయట కూడా ఈ భూసమస్యపై ఉద్యమాలు నడుస్తున్నాయి. రెండు ప్రధానమైన రాజకీయపార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఇద్దరు ఈరోజు నిరవధిక నిరాహార దీక్షలో వున్నారు. గనుక ఖచ్చితంగా ప్రభుత్వం ఈ చర్చ సందర్భంలో కొంతవరకు ఆలోచన చేసి కొన్ని విషయాలకు సంబంధించైనా సరే ప్రకటన చేస్తుందని మేము ఊహించాం . కానీ ముగ్గురు మంత్రుల ఉపన్యాసాలు విన్న తర్వాత, ప్రతిరోజు చెప్పే విషయాలే చెప్పారే తప్ప , భూసమస్యకు సంబంధించి మేము స్పెసిఫిక్‌గా అడిగిన వాటికి ఒక్క దానికి కూడా వారి నుంచి మాకు సమాధానం రాలేదు. ఇక్కడ ఒక అలవాటైపోయింది. ఏదైనా అడిగితే మీరేమి చేశారంటూ ఎదురుదాడి చేసే పద్ధతిలో పోతున్నారే తప్ప సమస్యను పరిష్కరించాలని గానీ, అపోజిషన్ పార్టీలు అడిగారు కదా దానిపై ఆలోచన చేయాలనే స్పృహతో ఈ ప్రభుత్వం పని చేయడం లేదనే దానికి ఇది నిదర్శనమని మేము చెప్పదలుచుకున్నాం . ఈరోజు వీళ్లు ఏదో రకంగా ఉపన్యాసం చేస్తారని మేము చాలా స్పెసిఫిక్‌గా ఆరోజు డిమాండ్స్ అడిగాం, కానీ ఒక్క డిమాండుకు కూడా మాకు సమాధానం రాలేదు. వాళ్లు ఇచ్చిన స్టేటుమెంటు కూడా చదివాను, అందులో కూడా సమాచారం ఇవ్వలేదు. కనీసం వారు మాట్లాడేటప్పుడైనా ఏదైనా చెబుతారని అనుకున్నాం, మమ్మలను విమర్శించడానికే సమయం కేటాయించుకున్నారే తప్ప, ఒక ప్రధాన ప్రతిపక్షం అడిగిన దానికి సమాధానం చెప్పడానికి వాళ్లు ప్రయత్నం చేయలేదు. పిఓటి గురించి అడిగాను, స్పెసిఫిక్‌గా రైటింగులో చెప్పాం . ఈరోజు మీరు ఈ అమెండుమెంటు తీసుకొచ్చిన తర్వాత, బిల్లు నెంబర్-35 పెట్టిన తర్వాత మీరు ఏదైనా ల్యాండ్ ఐడెంటిఫై చేశారా? 5.15 లక్షల ఎకరాలు రమారమి రావచ్చని మీరంటున్నారు. దీంట్లో ఎన్ని నోటీసులు ఇచ్చారని నేను స్పెసిఫిక్‌గా అడిగాను. అప్పుడు కూడా చెప్పాను దీనికి ఆన్సర్ కావాలని. ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది నుంచి మీరు మళ్లీ అసైన్‌మెంటు ల్యాండ్స్ రెజ్యూమ్ చేశారు? ఆవిధంగా రెజ్యూమ్ చేసిన ల్యాండును ఏమి చేశారు? వాటిని ప్రిజర్వ్ చేశారా, లేక ఎలాట్‌మెంట్ చేశారా? మరొకసారి వాళ్లకి ఇవ్వడానికి అవకాశం వుంది కాబట్టి ఎంతమందికి ఇచ్చారు? దీంట్లో ఒక డేంజరస్ క్లాజు పెట్టారు. రాష్ట్రంలో గత 40, 50 సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వాలు పేద వర్గాల వారికి రాష్ట్ర వ్యాప్తంగా భూములు ఇవ్వడం జరిగింది. ఇందులో అమెండ్‌మెంటు తెచ్చి ఒక క్లాజు పెట్టారు. ఒక ఏరియాను నోటిఫై చేస్తే, ఆ నోటిఫైడ్ ఏరియాలో ల్యాండును రెజ్యూమ్ చేయవచ్చు . మళ్లీ రీఅసైన్ చేయడానికి వీలులేదు. అంటే ప్రభుత్వం భూమిని తీసుకోవచ్చు, ఇతరులకు ఇవ్వవలసిన అవసరం లేకుండా ఒక పవర్‌ను పెట్టుకున్నారు. ఆవిధమైన పవర్‌తో మీరు ఎన్ని మండలాలలో నోటిఫై చేశారు? ఒక్క కడప జిల్లాలోనే 23 నుంచి 26 మండలాలలో చేసినట్లు నాకు సమాచారం వుంది. వాటిని నోటిఫై చేసిన తర్వాత అక్కడ వున్న ప్రభుత్వ స్థలాలు కూడా తీసేసుకుని, మీ ఇష్టానుసారంగా పరిశ్రమలకో, ఇంకొక దానికో, రకరకాల పేరుతో ఎవరికి పడితే వారికి ఎలాట్ చేయడానికి, ఇన్‌క్లూడింగ్ హౌసింగ్ ప్రోగ్రామ్స్ అని, టౌన్‌షిప్స్ అని and other public purposes అని వేగ్‌గా పెట్టుకున్నారు. ఈ విధంగా ఎంత నోటిఫై చేశారు, ఎంతమందికి నోటీసులు ఇచ్చారో చెప్పాలని అడిగాం . మంత్రిగారు దానికి కూడా జవాబు చెప్పలేదు. కనీసం ఈరోజైనా చెప్పాలని కోరుతున్నాం . ఈరోజు మీరు ఏఏ ఇండస్ట్రీస్‌కు ఎలాట్ చేశారు? ఇంతవరకు ఎపిఐఐసి కి ఎంత ల్యాండ్

ఎలాట్ చేశారు, ఎపిఐఐసి ఎంత ల్యాండును ఆక్షన్‌కు పెట్టింది, ఎపిఐఐసి in turn ఎవరెవరికి ఎలాట్ చేసింది? చెప్పాలని చాలా స్పెసిఫిక్‌గా అడిగాం, దానికి కూడా జవాబు రాలేదు. స్పెషల్ ఎకనామిక్ జోన్లకు రాష్ట్రంలో ఎంత ల్యాండ్ అక్విజిషన్ జరిగింది? ఎంత వరకు ఎలాట్‌మెంట్లు జరిగాయో స్పెసిఫిక్‌గా ప్రభుత్వం ఒక స్టేటుమెంటు ఇవ్వవచ్చు కదా ? 40 లక్షల మంది పేదలు అప్లై చేసుకున్నారని మేము చెప్పాం . కానీ మూడు, నాలుగు లక్షల మంది మాత్రమే అప్లై చేసుకున్నారని గృహ నిర్మాణ శాఖా మంత్రి చెప్పారు. దగ్గర దగ్గరగా 40 లక్షల మంది వేరియస్ స్టేజెస్‌లో, వేరియస్ టైములో హౌస్ సైట్స్ పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు రికార్డుల్లో వుంది. దాని కోసం మీరు ఏమి ఆలోచన చేశారు? మీరు రూ. 5వేల కోట్లంటున్నారు, మీకసలు ఈ ఆలోచన ఏమైనా వచ్చిందా? అంటున్నారు. అసలు మీరు ఖర్చు పెట్టింది రూ. 70,80 కోట్లు కదా, ఈ రూ. 70,80 కోట్లతో మీరు ల్యాండ్ అక్వైర్ చేయడమే గాకుండా గవర్నమెంటు ల్యాండ్స్ కూడా వున్నాయి, ఎంతమందికి ఇచ్చారంటే, దానికి జవాబు లేదు. మా సరౌండింగ్ ఏరియాలో జనరల్ బ్యాన్ పెట్టారు. ఆవిధంగా జనరల్ బ్యాన్ పెట్టి ప్రతి ఇష్యూలో ప్రతి సారీ గవర్నమెంటు రిలాక్సేషన్ పవర్స్ పెట్టుకుంది. ఆవిధంగా రిలాక్స్ చేస్తూ 1.36 లక్షల మందికి మొత్తం రంగారెడ్డి జిల్లాలో పట్టాలు ఇచ్చాం . ఆవిధంగా రిలాక్స్ చేస్తూ every time you can give, కానీ మీరు వచ్చిన తర్వాత మూడు సంవత్సరాల కాలంలో మూడైనా పట్టాలు ఇచ్చారా? ఏమి కార్యక్రమాలు చేయదలుచుకున్నారు? ఇప్పుడు కొన్ని కడుతున్నామని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు గానీ, మంత్రులు గానీ వెళ్లి చూడండి. ఇళ్లు ఎవరికి ఇస్తున్నామో చూడండి వెళ్లి . పేద వర్గాల వారికి ఇద్దరు, ముగ్గురు పిల్లలుంటారు. ఆటో రిక్షాల వాళ్లు, తాపీ మేస్త్రీల లాంటి పేదవాళ్లు ఎక్కువగా వుంటారు. వారికి కనీసం సొంత ప్లాటు ఇచ్చినట్లయితే వాళ్ల పరికరాలు పెట్టుకుని, ఆ సరౌండింగులో పని చేసుకుంటూ వుంటారు. మనం కట్టేదీ ఒకే ఒక రూము . Only one single room, అది కూడా నాలుగు ఫ్లోర్స్ . మూడు, నాలుగు ఫ్లోర్స్ నీళ్ల బిందెలు పెట్టుకుని వాళ్లు పైకి, కిందకు దిగుతూ ఉండాలా? వాళు, వాళ్ల పిల్లలు కలిసి ఒకే రూములో ఏవిధంగా ఉంటారో ఆలోచన చేశారా? మేము రిక్వెస్ట్ చేశాం, అయ్యా 1 + 1 అయినా కట్టండి, క్రింద వుండే వాడు క్రింద ఉంటాడు, , పైన వున్న వాళ్లు రూఫ్ పైన సామాన్లు పెట్టుకోవడానికి అనుకూలంగా వుంటుంది, ప్రాక్టికల్‌గా వుంటుందని చెప్పాం . 1 + 1 కట్టమంటే లేదు, నాలుగు ఫ్లోర్స్ కడతామంటున్నారు. ఇంతవరకు ఎవరికీ ఎలాట్ చేయలేదు. అన్‌ప్రాక్టికల్‌గా దయచేసి ఉండకండి . Practical and implementable suggestions వున్నాయి, వాటిని ఆలోచించమని కోరితే, మా జిల్లాలో ఇంతవరకు చేయలేదు. పేదవారికి ఏదో తిండి ఎక్కువైందనో, ఏదో రాజకీయ పార్టీలు పిలుస్తున్నాయనే భ్రమలో వున్నారు, అది చాలా పొరపాటు . You will pay heavy price for that. మీరు దీనికి రాజకీయంగా చాలా పెద్ద మూల్యం చెలించవలసి వస్తుంది. ఇంతవరకు ఉభయ కమ్యూనిస్టులే పోయాయి, రేపు మేము కూడా ఎంటర్ కాబోతున్నాం . రెండు మూడు మాసాలలో, మీరు ఒకవేళ ఈ సరౌండింగు ఏరియాలో వున్న పేద ప్రజలకు గనుక ఇళ్ల పట్టాలు ఇచ్చే విషయం పరిష్కారం చేయకపోతే we will enter into the houses of your ministers along with the people . ఇది రేపు law and order problem కాబోతోంది. రేపు హైదరాబాదు సిటీలో మీరు చూడబోతున్నారు. ఇంకా మేము ఆశతో వున్నాం , ఏదో ఒక విధంగా పరిష్కారం అవుతుందని. మనం కూడా ఒక బాధ్యత గల వ్యక్తులం, గనుక దీని విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని మేము ఖచ్చితంగా చెప్పుకుంటూ వచ్చాం . నిన్న కూడా అనేక మంది నాదగ్గరకు వస్తే చెప్పాను, లేదు ఈరోజుఏదో ముఖ్యమంత్రిగారో, మంత్రిగారో ప్రకటన చేస్తారు, న్యాయం జరుగుతుంది, మీకు ప్రాబ్లం వుండదు, ప్రశాంతంగా వుండమని చెబుతున్నాను. ఓపిక నశించిన రోజు చాలా పెద్ద గొడవ జరుగుతుంది.

మ. 2.30

ఓపిక నశించేంతగా ప్రవర్తించొద్దు. ప్రాక్టికల్‌గా ఆలోచించి, సమస్యలను పరిష్కరించండి. అదే విధంగా భూపంపిణీ గురించి చెప్పారు. దేశంలో అత్యంత ఉన్నతమైన వ్యక్తి ప్రధానమంత్రి. ప్రధానమంత్రి గారిని పిలిపించి వారి చేతుల మీదుగా పట్టాలు ఇప్పించారు. 29.7.05 నాడు మెదక్ జిల్లాలో ప్రధానమంత్రి గారి చేతుల మీదుగా పట్టాలు తయారు చేయించి, ఇచ్చి, ఈనాడు వారికి పొసిషన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. దేశానికి ప్రధానమంత్రి గారిని పిలిపించి, ఫంక్షన్ పెట్టి వారి ద్వారా దళితులకు పట్టాలు ఇప్పించారు. అవి ఫ్రేమ్స్ కట్టుకుంటారా, ఏమి చేస్తారో తెలియదు. మీ పంపిణీ ఏ విధంగా ఉందో, ఒకసారి మీరు గవర్నమెంట్‌కు పంపించమని స్పీకర్ ద్వారా పట్టాలు పంపిస్తున్నాను.

అదే విధంగా, హౌసింగ్ గురించి, భూ భారతి గురించి ఒకసారి రెవెన్యూ మంత్రి చెప్పారు. ఒకసారి తమరు రెవ్యూ చెయ్యండి. సర్వే మీద మీరు చొరవ తీసుకోలేదని అన్నారు. మేమున్నప్పుడు మూడు ప్రాంతాలలో పైలెట్ ప్రాజెక్ట్స్ చేయించాము. భూ భారతి డిఫెక్టివ్‌గా జరుగుతుంది, రిజల్యూషన్ టెన్ థౌజెండ్ తీసుకుంటున్నారని తెలిసింది. దాని మూలంగా ప్రాబ్లమ్స్ వస్తాయి, క్లారిటీ ఉండదు. ముప్పై మూడు కోట్ల రూపాయలు అనవసరంగా వేస్ట్ అయ్యే ప్రమాదం ఉంటుంది. కనుక, సర్వే విషయంలో టెక్నికల్‌గా, కరెక్ట్‌గా అడ్వైజ్ తీసుకొని చెయ్యవలసిన అవసరం ఉంది. ప్రాపర్‌గా చెయ్యాలని నేను సజెషన్ ఇవ్వదలచుకున్నాను. అదే విధంగా అన్ రిజిస్టర్ సేల్ డీడ్స్ గురించి అగ్రీ అయ్యామని చెప్పారు. మంచిది. కాని, బీకేర్‌ఫుల్. స్టాంప్స్‌లో మనకు 4500 కోట్లరూపాయల ఆదాయం వస్తుంది. దీని మూలంగా పండోరా బాక్స్ ఓపెన్ కానివ్వకుండా చూడండి. కరెక్ట్‌గా అడ్మినిస్ట్రేషన్ పెట్టకపోతే, దానిని అడ్డం పెట్టుకొని స్టాంప్ డ్యూటీ ఎగదొబ్బడానికి ప్రయత్నం చెయ్యెచ్చు కాబట్టి అడ్మినిస్ట్రేటీవ్ సైడ్ నుండి కొన్ని సెటప్ చేసి ఆర్డర్స్ ఇచ్చుకుంటే బాగుంటుందని నా సజెషన్. హౌసింగ్ మినిస్టర్ గారు, హౌసింగ్ గురించి చాలా విషయాలు చెప్పారు. హౌసింగ్ విషయంలో బ్రహ్మాండంగా జరుగుతుంది చెప్పారు. ఎన్ని లోటుపాట్లున్నాయో, ఏ విధంగా ఇవ్వదలచుకున్నారో, ఏ విధంగా కట్టుకున్న ఇళ్లకిస్తున్నారో, మూడు మూడు ఇళ్లకి ఇస్తున్నారని ఈ విధంగా చాలా విషయాలు మా వాళ్లు చెప్పారు. దేశంలోనే కొత్త స్కీమ్‌ను ఏ రాష్ట్రం పెట్టలేదు, ఈ ప్రభుత్వానికి కొత్త ఆలోచన వచ్చిందని అన్నా రు. మనం బ్లాక్ మనీ గురించి విన్నాము. పొరపాటు చేసిన వారికి, క్రైం చేసిన వారికి వాలంటరీ డిస్‌క్లోజర్ అని మంత్రిగారు పెట్టారు. వాలంటరీ డిస్‌క్లోజర్ ప్రకారం, ఎవరు ఏ తప్పు చేసినా ప్రభుత్వం క్షమిస్తుంది. రేపు మర్డర్స్ చేసిన వారికి, దొంగతనాలు చేసిన వారికి, జేబు దొంగలకు మిగతా అందరికీ ఏదైనా డిస్‌క్లోజర్ పెడతారా? ప్రభుత్వం అవినీతిపరులందంకీ డిస్‌క్లోజర్ పెట్టదలచుకున్నారా? అవినీతి చేసిన ప్రతి ఒక్కరూ వచ్చి డిస్‌క్లోజ్ చేసినట్లయితే ఏ చర్యలు ఉండవని చెప్పదలచుకున్నారా? ఇది కోర్ట్ అఫ్ లా లో నిలబడుతుందా? ఈ విధంగా క్రైం చేసి, పొరపాట్లు చేసి, దొంగతనం చేసి, చెక్స్ ఇచ్చి, వాళ్లు వీళ్లు పంచుకుంటే, వాళ్లు డిస్‌క్లోజ్ చేస్తే మాఫీ చేస్తారంట. ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఇలాంటివి జరిగినట్లు నాకు తెలియదు. కొత్త స్కీమ్స్‌ని పెట్టి , కొత్త ఆలోచనలతో పోతున్న ప్రభుత్వ ఒరవడికి ఈ అవినీతి, అక్రమాలు ఎక్కడ జరిగినా ఏ విధంగా ప్రభుత్వం బిహేవ్ చెయ్యబోతుందో దీని మూలంగా తెలియజేస్తున్నారు. ఏమి చేసినా నడుస్తుందనడానికి ఇది ఒక నిదర్శనం. కనుక వాలంటరీ డిస్‌క్లోదర్ మీద ఫర్దర్‌గా క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు మేము చెప్పాము. ముఖ్యమంత్రి గారు, రెవెన్యూ మంత్రి గారు పాజిటీవ్‌గా వస్తారని మేము ఆశిస్తున్నాము. కోనేరు రంగారావు కమిటీ రికమండేషన్స్‌ను చాలా వరకు అంగీకరిస్తునట్లు రెవెన్యూ మంత్రి గారు చెప్పారు. చాలా సంతోషం. ఏది,

ఏమైనప్పటికీ ఈనాడు స్థలాల గురించి కమ్యూనిస్ట్ సోదరులు పోరాటం చేస్తున్నారు. ఆ విషయంలో మీకు, వాళ్లకు డిస్‌ప్యూట్ ఉంటే ఆల్ పార్టీస్‌ను పిలవండి. ఆల్ పార్టీ లీడర్స్‌ని కూర్చొబెట్టండి. ఏ ల్యాండ్ మీద డిస్‌ప్యూట్ ఉంది, ఏ ల్యాండ్ మీద తగాదా ఉంది, ఏ ల్యాండ్ పంచరానిది, ఏ ల్యాండ్ పంచగలిగేది అనే వాటిపై ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని, రెవెన్యూ మినిస్టర్ ద్వారా ఒక మీటింగ్ ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఈ సమస్యను జటిలం చేసి, పంతాలకు పోయి ఎవరమూ మంచి సాధించలేమని చెబుతున్నాము. దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది ఆషామాషి విషయం కాదు. ఈ ఉద్యమం చాలా పెద్ద ఉద్యమంగా మారబోతుంది. ఇళ్ల స్థలాలు లెని వారు చాలా మంది ఉన్నారు. మీ లెక్కల్లో కాకి లెక్కలున్నాయి. మిగతా దగ్గర లెక్కలు ఎక్కువ వస్తాయి, ఇళ్ల స్థలాల దగ్గరకు వచ్చేసరికి తక్కువ లెక్కలు వస్తాయి. ఇది కరెక్ట్ కాదు. వాస్తవ దృష్టితో ఆలోచించండి. ముఖ్యమంత్రి గారు మంచి చొరవ తీసుకొని ల్యాండ్ డిస్ట్రిబ్యూట్ చేసే కార్యక్రమం చేస్తున్నారు. చాలా సంతోషం. కమ్యూనిస్ట్ సోదరులు స్థలాల గురించి భూవివరాలు ఇచ్చారు. వారితో మీటింగ్ కూడా పెట్టారు. ఇద్దరితో కాకుండా మిగతా పార్టీలను కూడా ఇన్‌వైట్ చేసి అందరితో ఒక రౌండ్ టేబుల్ మీటింగ్ పెట్టండి. అన్ని విషయాలు చర్చ చేసి, ఇల్లు లేనివాడు ఈ రాష్ట్రంలో లేడనే క్రెడిట్ సంపాదించుకుంటే మీకే మంచిది. కాంగ్రెస్ పార్టీకే మంచిది, మీ ప్రభుత్వానికే మంచిది. ఆ విధంగా చెయ్యకపోతే, వచ్చే రోజులన్నీ గడ్డు రోజులు. మరో ఆరు నెలల్లో ఎలక్షన్ జ్వరాలు వస్తాయి. ఎలక్షన్ ట్రెండ్ వస్తుంది. అప్పుడు, నువ్వు, నేను ఏమి చెయ్యలేము. ఇప్పుడే ఎలక్షన్ జ్వరం వచ్చిందనుకుంట. కాబట్టి, ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి ఈ జటిలమైన సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్నటువంటి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రధాన సమస్యను పరిష్కరించాలని టి.ఆర్.ఎస్ పార్టీ తరపు నుండి నేను కోరుతున్నాను.

అదే విధంగా బద్వేల్‌లో 270 ఎకరాలు ఇరవై సూత్రాల పథకం ప్రకారం 66 మందికి ఇందిరా గాంధి గారిచ్చిన స్థలాలను తీసుకున్నారు. దయచేసి మళ్లీ ఆ దళితులకే ఇచ్చే కార్యక్రమం చెయ్యండి. ఆ స్థలాలు ఇవ్వకపోతే మంచిది కాదు. దీని మీద పెద్ద ఉద్యమం, పోరాటం వస్తుందని మనవి చేస్తున్నాను. 282/1 నుండి 299 ఎకరాల వరకూ 270 ఎకరాలు 66 మందికి పట్టాలిచ్చారు. 1973లో ఇచ్చారు. 2007లో ఇప్పుడు తీసుకుంటామంటే ఇది ఎక్కడి న్యాయం, ఇది ఎక్కడి ధర్మం అని అడుగుతున్నాను. దయచేసి ఇటువంటి పనులు చేసి, తప్పుడు లెక్కలకు పోయి అప్రతిష్ట పాలు కావొద్దని నేను కోరుతున్నాను. అదే విధంగా వక్ఫ్ ల్యాండ్ 108 ఎకరాలు ల్యాన్‌కోకి ఇచ్చారు. ఆయన అక్కడ వందంతస్తుల బిల్డింగ్ కడతాడంట. అది కోర్టులో ఉంది. హైకోర్ట్, సుప్రీంకోర్ట్ తీర్పు ఇచ్చారు. అంతేగాక, ఇన్‌ఫోసిస్‌కు, వేరే కంపెనీలకు కూడా ఇచ్చారు. ఆ కంపెనీల స్థలాలు కూడా వక్ఫ్ బోర్డు ల్యాండ్స్. ఇవి ముస్లిమ్స్ వెల్ఫేర్ కోసం ఆనాడు నవాబు ఇచ్చిన స్థలాలు. ముస్లిమ్స్‌కి న్యాయం చేస్తామని ఒక వైపు అంటున్నారు. ఇంకొక వైపు ఆ స్థలాలను తీసుకుంటున్నారు. ఇది ఎక్కడి న్యాయం? ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని, ముస్లిమ్స్ వెల్ఫేర్ కోసం ఇచ్చిన ల్యాండ్‌ను వాళ్లకేతిరిగి ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, మధ్యాహ్నం రెవెన్యూ మినిస్టర్ గారు చెబుతూ, కొన్ని ల్యాండ్స్ డిస్‌ప్యూట్‌లో ఉన్నాయి, వాళ్లకు నష్టపరిహారం ఇస్తామని అన్నారు. అది చాలా కాస్ట్‌లీ ల్యాండ్, మీరు నష్టపరిహారం ఇవ్వలేరు. మీరు ఇచ్చినా ఆ సమస్య పరిష్కారం కాదు. ఇన్‌ఫోసిస్‌కి, విప్రోకి, శాలివాహన బిల్డర్స్‌కి వక్ఫ్ బోర్డ్ ల్యాండ్ ఇచ్చారు. ఈ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా ముస్లిమ్స్ వెల్ఫేర్ కోసం ఉపయోగించడానికి ప్రయత్నం చెయ్యాలని

చెప్పి, ఈ విధంగా ల్యాండ్ సమస్యను పరిష్కరించాలి. భూమి లేని చిన్న రైతులకు భూములిచ్చే స్థలాల పై మీరు ఆల్‌రెడీ చొరవ తీసుకున్నారు.

మ.2-40

ఆ చొరవను కంటిన్యూ చేసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి ఈ జటిలమైన సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. ఒకవేళ మీరు చేయకపోతే ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రజల పక్షాన, ఇండ్ల స్థలాలు, ఇండ్లు లేని పేదల పక్షాన, బడుగు, బలహీన వర్గాల సక్షాన ఉంటుందని చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహ్మయ్యః అధ్యక్షా, సభ మొదలైన దగ్గరనుంచి అందరూ చూస్తున్నారు. భూమి మీద ప్రభుత్వం సభలో చర్చించడానికి ముందుకు వచ్చింది. నిన్ననే కోనేరు రంగారావు గారు చేసిన 104 సిఫార్సులు సభ ముందుంచారు. ఈ సిఫార్సులలో 74 సిఫార్సులను ఇప్పటికే అమలుచేశామని లిస్టు ఇచ్చారు. అది చూసి చాలా గొప్పగా ఉందని నేను అనుకున్నాను. ఇది ఎలా ఉందంటే ఒకతను మా పటేలుకు వంద అరకలు ఉన్నాయి, నాకు ఒక అరక ఉంది. ఎన్ని అరకలతో వ్యవసాయం చేస్తున్నావంటే 101 అరకలతో వ్యవసాయం చేస్తున్నానని చెప్పారు. మీరు 74 అంశాలు అమలు చేశామని చెబుతున్నారు. వారి రిపోర్టు ప్రకారమే నేను చెప్పదలచుకున్నాను.

భూమి నిర్వహణకు చాప్టర్.1 ఎంత ప్రధానమైనది, కీలకమైనది. వాటిలో ఎవరెవరికి భూమి ఉండాలని చెప్పారు. దాని గురించి ఒక మాట చెబుతాను. 1.3లో ఒక వ్యక్తికి కేటాయించే గరిష్ట విస్తీర్ణం భూమి, అతనికి ఇదివరకే వున్న భూమితోపాటు అతనికి కేటాయించిన భూముల మొత్తం విస్తీర్ణం ఒక ఎకరా మాగాణి లేదా రెండు ఎకరాల మెట్ట భూమి మించకుండా వుండేందుకోసం, కేటాయింపుదారు సొంత భూములను భూమి ప్రాంతాన్ని లెక్కించడంలో పరిగణనలోకి తీసుకోవాలన్న నిబంధనకు లోబడి, ఒక ఎకరా మాగాణికి లేదా రెండు ఎకరాల మెట్ట భూమికి పరిమితమై వుండాలి. ఇది లేదు.

ఇక ప్రభుత్వ భూమి కేటాయింపు ఎక్కడ జరగాలి. గ్రామసభలో జరగాలి. దీని గురించి లేదు. తరువాత ప్రభుత్వ కేటాయింపు ఎక్కడ జరగాలి. ఇందులో ప్రధానమైనది. ఆ జిల్లా మంత్రి గుర్తిస్తాడు, ఆ జిల్లా మంత్రి అనుమతిస్తాడు. శ్రీ కోనేరు రంగారావుగారి సిఫార్సులు అమలుచేస్తామన్నారు. ఇందులో ప్రధానమైనది. మండల కేంద్రం కైవారం నుండి రెండు కిలోమీటర్ల లోపల నెలకొనివున్న ప్రభుత్వ భూములన్నింటినీ ప్రొహిబిటివ్ ఆర్డరు బుక్‌లో నమోదు చేయించాలి. కలెక్టరు నిర్దిష్ట పూర్వామోదంతో ఇళ్ల స్థలాల విషయంలో మినహా, ఆ భూముల కేటాయింపును నిషేధించాలి. లేదు. దీనికి సంబంధించి నాకొక సామెత గుర్తుకు వస్తుంది. మా ఇంటి పేరు కస్తూరి వారు. మా ఇల్లు చూస్తే గబ్బిలాల వాసన అన్నట్లు లేదా. కోనేరు రంగారావుగారి సిఫార్సుల గురించి ఇంత కిరాతకంగా, మరీ గిరిజనులకు సంబంధించి........

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, రంగారావుగారి కమిటీ చేసిన 74 సిఫార్సులను యథాతథంగా అంగీకరించామని ప్రభుత్వం చెప్పింది. మిగతా సిఫార్సులలో తొమ్మిదింటిని తిరస్కరించడానికి అవకాశాలున్నాయి. 21 సిఫార్సులను తదుపరి పరిశీలించి ఆమోదించవలసిన అవసరముంది. తిరస్కరించవలసిన వాటిని స్పష్టంగా చెప్పలేదు. అపార్డ్‌లో జరిగిన సమావేశంలో గానీ, హెచ్ఆర్‌డీలో అన్ని

రాజకీయ పక్షాలతో జరిగిన సమావేశాల్లో గానీ మీరు అభ్యంతరం చెప్పారు. అర్హత ఒక ఎకరానికి మించి ఉండకూడదంటే మేం కూడా అందుకు అంగీకరిస్తున్నాం. సిఫార్సులను మరింత పరిశీలిస్తామని చెప్పలేదు. పరిశీలించేటపుడు అపార్డ్‌లోగానీ, హెచ్ఆర్‌డీలో గానీ చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని చేయడం జరిగింది. వాటిని తిరస్కరించినట్లుగా భావించవద్దు. ఆమోదించిన 74 సిఫార్సులపై ఏమైనా అభ్యంతరాలుంటే చెప్పండి. వినడానికి మాకు అభ్యంతరం లేదు. తిరస్కరించిన వాటి విషయంలో కుడా తదుపరి పరిశీలన జరిపి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని చెప్పాను. తిరస్కరించవలసినవి ఒక్కటి కూడా లేదు. తదుపరి పరిశీలనకు ఉన్నాయి.

(శ్రీ చాడ వెంకటరెడ్డి, శ్రీ నోముల నర్సింహ్మయ్య నుంచి అంతరాయం)

ఇంతవరకు తిరస్కరించిన సందర్భం లేదు. అవన్నీ పరిశీలనలో ఉన్నాయి. అఖిల పక్ష సమావేశంలోగానీ, హెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో మీరు కొన్ని విషయాలు చెప్పారు. ప్రజాసంఘాలు కూడా కొన్ని చెప్పాయి. అందరూ అభ్యంతరం వ్యక్తం చేసిన అంశాలు తొమ్మిది ఉన్నట్లుగా గుర్తించాము. తదుపరి పరిశీలన జరుపుతున్నాం. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటాం. ఇంతవరకు తుది నిర్ణయం తీసుకోలేదు. తప్పకుండా మీరు చేసిన సూచనలను గౌరవిస్తాం, వాటిని పరిశీలించడం జరుగుతుంది. అవసరమైనపుడు మరొక సందర్భంలో సభ ముందు ఉంచడానికి ప్రభుత్వానికి అభ్యంతరమేమీ లేదని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహ్మయ్య: అధ్యక్షా, మంత్రిగారు తిరస్కరించినవని చెప్పడానికి వీలులేదని అనడం కోసం వారు మధ్యలో జోక్యం చేసుకున్నారు. అందుకు ధన్యవాదాలు. మేం ముందే చెప్పాము. ప్రభుత్వానికి ముందు అభినందనలు తెలిపినది ఉభయ కమ్యూనిస్టు పార్టీలే. అయ్యా, నాలుగు లక్షల ఎకరాలు పంచినారు, ఇప్పటికి పది శాతం మాత్రమే పంచినారు. అందులోనూ పంచినవారిలో తొంబై శాతం మందికి ఇంతవరకు పాస్‌బుక్‌లు రాలేదని చెప్పాం. ఆ పది శాతం మినహా మిగిలిన తొంబై శాతం భూములు అనగా సుమారు 40, 50 లక్షల ఎకరాల భూముల విషయంలో మేం ముఖ్యమంత్రిగారికి మెమొరాండం ఇచ్చిన తరువాత కోనేరు రంగారావుగారి కమిటీ వేసి ఆరు నెలల్లో రిపోర్టు వస్తుంది, ఆ రిపోర్టు వచ్చిన తరువాత అమలుచేయడానికి పూనుకొంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కమిటీ వేసి ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి అయింది. మీ పరిపాలనా కాలం ఇప్పటికి మూడు సంవత్సరాలు పూర్తి అయింది. ఆఖరి సంవత్సరం ఎవరి కుర్చీ వారు చూసుకోవడమే.

మీకు భూ సమస్య మీద చిత్తశుద్ధి ఉంటే ఆరు మాసాలలో పూర్తి చేసేవారు. మేం భూ పోరాటాలు చేస్తుంటే కోనేరు రంగారావుగారి సిఫార్సులు ఇప్పటికి సభ ముందుంచారు. ఈ పరిస్థితి ఎలా ఉందంటే కడుపులో పడినప్పటి నుంచి కాన్పు అయ్యేవరకు అన్నీ అరిష్టాలతో అయినట్లుగా చేశారు. ఇంతకన్నా వారు చేసిన గొప్ప పని ఏమిటి? ఎందుకంటే నేను ఎంతో కష్టపడి రిపోర్టు ఇస్తే ఏమీ చర్య తీసుకోలేదని కోనేరు రంగారావుగారు రేపు బాధపడవచ్చు. వారు చేసిన సిఫార్సులను మూలకు పెట్టినచో, ఆశించిన ప్రజలకు భూమి కావాలనుకున్న ప్రజలకు చేరకపోతే ఆ సిఫార్సులవలన ఉపయోగం ఉండదు. ఈ విషయం నూటికి నూరు శాతం వాస్తవం. మంత్రిగారు మరలా అవసరమైతే సభలో పెడతారట. ఈ రిపోర్టులు ఎప్పుడు పరిశీలించాలి, ఎప్పుడు అమలుచేయాలి.

అధ్యక్షా, మంత్రిగారు చెప్పినప్పుడు ఈ సిఫార్సులన్నీ చాలా గొప్పగా ఉన్నాయని, అమలవుతాయని ప్రజలు ఊరుకున్నారు. ఎమ్మార్వో ఆఫీసుల ముందు ప్రజలు పికెటింగ్ చేస్తుంటే తలలు పగలగొట్టి, కాళ్లు విరగగొట్టి రోడ్లను రక్తసిక్తం చేశారు. ఇంత కంటె కిరాతకం, దారుణం ఏముంటుందో మంత్రిగారు చెప్పాలి. పికెటింగ్‌కు వచ్చిన వారు డబ్బులు తీసుకొని వచ్చినవారు కాదు. వారికి ఉన్న ఆందోళనకోసం వచ్చారు. ఈ విషయాన్ని మంత్రిగారు మసి పూసి మారేడు కాయ చేయవద్దని మీద్వారా మనవిచేస్తున్నాను. మంత్రిగారిచ్చిన సిఫార్సులలో రికార్డ్ ఆఫ్ రైట్స్ చాప్టర్ రెండును ఒకసారి చూడండి. తమరు కాదన్నది ఒకటి ముఖ్యమైన అంశం ఉంది. చిన్న, సన్నకారు రైతుల భూములను ఆ భూముల యాజమాన్యం విషయమై బోనఫైడ్ రుజువు చేసుకొన్న మీదట, ఎటువంటి రిరిస్ట్రేషన్ మొత్తం లేకుండా అంటే భారతీయ రిజిస్ట్రేషను చట్టం, భారతీయ స్టాంపు చట్టం రెండింటి క్రింద వరుసగా రిజిస్ట్రేషను ఫీజు, స్టాంపు డ్యూటీల చెల్లింపు నుండి మినహాయిస్తూ, రిజిస్టరు చేయాలి అని ఉన్నది. ఇవన్నీ రెండో దఫా అయినా చేస్తారా. మొదటి కృష్ణుడు పోయి రెండో కృష్ణుడు వచ్చిన తరువాతైనా చేస్తారా? ఇది ముఖ్యమైనది. దీనిని వదలి మిగిలినవి అమలు చేశారు. మరో దారుణమేమంటే ల్యాండ్ రిఫార్మ్స్‌కు సంబంధించి 15 సిఫార్సులలో 13 చేస్తామన్నారు. వీనిలో అతి కిరాతకమైనవాటిని, వెంటనే చేయవలసినవాటిని మీరు పక్కకు పెట్టారు.

4.5 లో భూసంస్కరణలకరణలకు సంబంధించి ఏమి సిఫార్సు చేశారంటే ఒక వ్యక్తికి కేటాయించే గరిష్ట విస్తీర్ణం భూమి, అతనికి ఇదివరకే వున్న భూమితోపాటు అతనికి కేటాయించిన భూముల మొత్తం విస్తీర్ణం ఒక ఎకరా మాగాణి లేదా రెండు ఎకరాల మెట్ట భూమి మించకుండా వుండేందుకోసం, కేటాయింపుదారు సొంత భూములను భూమి ప్రాంతాన్ని లెక్కించడంలో పరిగణనలోకి తీసుకోవాలన్న నిబంధనకు లోబడి, ఒక ఎకరా మాగాణికి లేదా రెండు ఎకరాల మెట్ట భూమికి పరిమితమై వుండాలి. దీనిని కాదన్నారు. మీరు చెప్పింది ఏమిటి? ప్రధానమైన, దారుణమైన భూసంస్కరణకు సంబంధించి మిరు చెప్పిన దానిని ఒకసారి పరిశీలించండి. మీరు కోనేరు రంగారావుగారి సిఫార్సులను చిత్తశుద్ధితో అమలు చేయడానికి సిద్ధంగా లేరు. ఉంటే గిరిజనుల భూముల మీద ఏ విధమైన ప్రేమ లేదు. వారి మీద ప్రేమ ఉంటే రంగారావు గారి కమిటీ పలు రంగాలలో అనుభవజ్ఞులైన వ్యక్తులతో, అధికారులతో మాట్లాడి, క్షుణ్ణంగా పరిశీలన చేసి సిఫార్సులు చేస్తే వాటిలో 26 సిఫార్సులను మాత్రమే అమలుచేసేవారు.
మ.2.50

అవి అన్ని నామ మాత్రం చేసినారు. అననివి వదిలి వేశారు. ఏమిటండీ, గిరిజనుల భూమి సమస్య (9.1) 1917 నుండి ఆంధ్రప్రాంతాలలోనూ, 1356 ఫసలీ నుండి తెలంగాణా ప్రాంతాలలోను ఎల్‌టిఆర్ చట్టాలన్నింటికి పూర్వం నుంచి వర్తింపజేసే అమలును ఇవ్వవలసి వుంటుంది. చేస్తారా? చెయ్యరా చెప్పలేదు. ఇంతకంటే ప్రధానం ఏమి వుంది. న్యాయస్థానాలు లేదా ప్రభుత్వం జారి చేసిన ఉత్తర్వులను ఖాతరు చేయని, ఎల్‌టిఆర్‌ను అమలు చేయడంలో ఉపేక్ష వహించిన అధికారులకు ఎల్‌టిఆర్‌లోని 6-ఎ విభాగాన్ని (పీనల్ క్లాజు) వర్తింప చేయవలసి వుంటుంది. ఇది అసలు మీకు పెద్దభయం గిరిజనేతరులు అంటే, గిరిజనులు అంటే నోరు లేని వాళ్లు వానికి ఏదైనా చెప్పవచ్చు . ఇది కూడా మీరు దాంట్లో పెట్టలేదు. (9.4) గిరిజన భూముల అన్యాక్రాంత నివారణ, అన్యాక్రాంతం చేయబడిన భూమిని పునరుద్ధరించే విషయంలో పి.ఇ.ఎస్.ఎ. చట్టంలోని నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడానికై, పి.ఇ.ఎస్.ఏ. చట్టంలోని 'గ్రామ సభ' నిర్వహించడానికి తగిన మార్పులను చేయవలసి ఉంటుంది. అసలు గ్రామ సభ కాదు గ్రామం పట్టలేదు, గిరిజనులు పట్టలేదు, గిరిజన దగ్గర గ్రామ సభకి పోవడం మీకు మోటు అయిపోయింది. ఇందిరమ్మ ఇల్లు ఇంటా, ఇంటా సౌభాగ్యం దాని

అంతటా అదే వస్తుంది. మరీ దారుణం ఏమంటే, ఎంత కోపం పాపం కోనేరు రంగారావుగారు ఏ జిల్లా అయితే నేమి బాగా చేశారు. (9.18) ఎల్‌టిఆర్ స్కానర్ క్రింద పట్టణీకరణ భూమిని స్వాధీనం చేసుకున్న గిరిజనుల హక్కులను మొదట క్షుణ్ణంగా పరిశీలించడం ద్వారా కాకుండా, ఎల్‌టిఆర్ అతిక్రమణలన్నింటిని నమోదుచేస్తూ, అట్టి ఆస్తులు, పారిశ్రామిక, వాణిజ్య సంస్థల విషయంలో ఏమి చేయలనే అంశాన్ని నిర్ణయించకుండా గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలలోకి మార్చరాదు. ఇంకా మీరు చేసింది ఏమిటి, ఇంకా దారుణం ఏమంటే 2004లో గౌరవ హైకోర్టులో 7గురు జడ్జిలు ఇచ్చిన తీర్పు ప్రకారం సెటిల్మెంటు పట్టాదార్లతో సమానంగా, డి.-నమూనా పట్టాదారులకు నష్టపరిహారం ఇవ్వాలి. దీనిని మీరు ఒప్పుకోలేదు. మరి భద్రాద్రిరాముడు మీద కోపం వుంటే ఎట్లా? మంత్రిగారికి? (9.25) భద్రాచలం చుట్టుప్రక్కల వున్న గ్రామాలలో శ్రీరామ మందిరానికి చెందిన దేవాలయ భూములను అక్రమంగా ఆక్రమించిన గిరిజనేతరులను తొలగించడానికి చర్య తీసుకోవాలి గిరిజనేతర ఆక్రమణ క్రింద వున్న గిరిజన దేవాలయాలకు చెందిన భూములకు అనుబంధంగావున్న భూములను ఎల్‌టిఆర్ క్రింద పునరుద్ధరించడానికి, ప్రజల వినియోగం కోసం వారికి ఉద్దేశించేందుకు వాటిని ఖాళీగా వుంచాలి. గిరిజనేతరుల జోలి అంటేనే ఎన్నిరకాలుగా భయం అవుతుంది ఏంది సార్, అన్ని రకాలుగా చమటలు వచ్చేశాయి. (9.30) గిరిజనేతరులకు జారీచేసిన రక్షిత కౌలుదారు ధృవపత్రాలను రద్దు చేయాలి. ఎందుకు సార్ మీకు అంత భయం . తరువాత (9.31) ఖమ్మం జిల్లాలోని గ్రామీణ అధికారులకు పొరపాటుగా జారీచేసిన ముక్తాదారు పట్టాలను రద్దు చేయాలి. మనకు భయం ఎందుకు? కోనేరు రంగారావుగారు అధ్యయనం చేసి ఇస్తే అందులో మీ ఉలికిపాటు ఎందుకు? మీ భయం ఎందుకు? నేను అనేది ఏమంటే ఇప్పుడు ఉన్న పరిస్థితులలో మీరు చాలా చేశామని చెబుతున్నారు. నేను మిమ్ములను కోరేది ఒక్కటే, ముఖ్యమంత్రిగారు కాని సభలో ఏ ఒక్కరు కాని దయచేసి Marxist పార్టీకి ఏదో ఒకరకమైనా ఎట్రిబ్యూషన్‌తోటి మేము అధికారంలో ఉంటామని లేకపోతే అధికారంలోకి వస్తామని ఎవరు భావించినా వాళ్ల అజ్ఞానం తప్ప మరొకటి కాదు చెప్పి నేను మనవి చేయదల్చుకున్నాను. మేము ప్రజల కోసం ఉన్నాము. ప్రజల కోసం పనిచేస్తున్నాము. గతంలో మేము వీరోచిత పోరాటాలు చేశాము. మున్సిపాలిటీలకు సంబంధించి కాలవ కట్టలపైన, రైల్ స్టేషన్‌ల ప్రక్కన, ఇక్కడ అక్కడ స్లమ్స్ వుంటే గుడెసెలు వేసుకున్నారు. 40,50 సంవత్సరాల నుంచి కూడా వాళ్లు వీధి దీపాలు అన్నీ రకాలుగా సౌకర్యాలు ఈ మున్సిపాలిటీలు ఇస్తే తీసుకుంటున్నారు అంతో ఇంతో రెవెన్యూ కడుతున్నారు. వాళ్లని రెగ్యులర్ చేయమని చెప్పాము. కోనేరు రంగారావుగారు, జానారెడ్డిగారు మా శిబిరం దగ్గరకు వచ్చినారు. ముఖ్యమంత్రిగారు స్వయంగా వారు ఒప్పుకున్నారు. ఇది నోటి మాటలతో కాకుండా రాత పూర్వకంగా పెట్టమన్నాము. పాపం ఆ రాత మాత్రం బ్రహ్మరాత అయిపోయింది. వాళ్లని పరిశీనలన జరగలేదు, వాళ్లు ఇవ్వలేదు. ఇది ఏమంటారు చెప్పండి. మేము పోరాటం చేయడం తప్పా, వాళ్లు మాట తప్పడం తప్పా చెప్పమనండి. మేము ఏవరి కోసమో పోరాటం చేస్తున్నామట, వీరికి అధికారం పోతున్నట్టు ఇంకొకరికి అధికారం వస్తుందట, ఆంజనేయులు, ఆంజనేయులు అని అంటే, నా పేరు నీకేమి ఎరుక అంటే, నీ చేష్టలను బట్టి తెలుస్తుంది. నీ అధికారాన్ని మీరు పోగొట్టుకుంటున్నారు, మీ అధికారానికి సంబంధించి తప్పుడు పనులు మీరు చేస్తున్నారు. దానికి ఏదో మార్కిస్టులను అపాదించే పనిచేస్తూ మార్కిస్టులు ప్రజల పక్షాన వుండి పనిచేస్తున్నారు, ప్రజల కోసం పనిచేస్తున్నారు తప్ప మరొకటి కాదని చెప్పదల్చుకున్నాను. ముఖ్యమంత్రిగారికి స్వయంగా మనవిచేయదల్చుకున్నాను. మీరు కోనేరు రంగారావు కమిటి సిఫార్సులకు ప్రత్యేకమైన ప్రతిపత్తికల్గినటువంటి ఒక అంశం మీరు ప్రకటన చేయడానికి సిద్ధ పడుతున్నాము అన్నారు. నేను ముఖ్యమంత్రిగారిని కాస్త మంచి హృదయంతో ఆలోచించమని చెబుతున్నాను. తాసీల్దార్ దగ్గర నుంచి కలక్టరు దాకా అందరి అధికారులు అక్కడ ఉన్నటువంటి పారిశుద్ధ్యం అంటే తెలంగాణాలో మోరిలు అంటారు. ఏదైనా అతిసారంవస్తే మోరీలు సాఫీ చేయడానికి తాసీల్దార్ పోయి చేసి

రావాలి అసవరం అయితే కలక్టరు రావాలి. 98 పనులు పెట్టి ఈ రకంగా 3 లక్షల ఎకరాలు భూమి పంచుతున్నామని ఇప్పుడు మంత్రిగారు చెప్పినారు. 3 లక్షల ఎకరాల భూమి పంచుతారా? 30 లక్షల ఎకరాల భూమి పంచుతారా? మేము అనేది ఏమంటే ఒక స్వతంత్ర ప్రతిపత్తికల్గిన ఒక సిష్టమ్‌ను ఏర్పాటు చేయండి. మీ మంత్రుల కోసం ఇతరుల కోసం కాపాలా కాయడమే సరిపోతుంది. మీ మర్యాదలు చూడడమే సరిపోతుంది అధికారులకు. స్వతంత్రప్రతిపత్తి గల్గిన ఒక ఏజన్సీ వుంటే ప్రజల కోసం కావలసిన భూములను, గుర్తించిన భూములకు సంబంధించి వాళ్లు ఆక్రమించుకొని గుడెసెలు వేసుకున్నవారికి, సేద్యం చేస్తున్న భూములకు సంబంధించి ఉపయోగం జరుగుతుంది. మీరు మంచి హృదయంతో ఈ విషయాన్ని ఆలోచిస్తే ఇది ప్రయోజనం జరుగుతుందని చెప్పదల్చుకున్నాము. ముఖ్యమంత్రిగారితో వేరే ఉద్దేశ్యంతో మేము మాట్లాడడం లేదు. మాకు ఏమి అట్రిబ్యూట్ చేయకండి, మీరు మొన్న చెప్పినారు మా మిత్ర పక్షాలని మీరు అది యెస్ మేము అంతా మిత్రపక్షాలమే. ప్రపంచబ్యాంక్ దుర్మార్గమైన విధానాలను వ్యతిరేకించిన మార్కిస్టు పార్టీగా ముందు ఉన్నాము. రాష్ట్రంలో కాని ,దేశంలో కాని అందుకే స్వతంత్రంగా వ్యవహారించే శక్తి ఉన్నవాళ్లము. అందుకే మేము అంటున్నాము మీరు చేస్తున్నది తప్పుని, మీరు పట్టణ ప్రాంతాలలో ఇళ్లు ఇస్తామన్నారు, ఇళ్ల స్థాలాలు ఇస్తామన్నారు. మీరు ఒప్పుకున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేశారు. నిరాహార దీక్షలకు వచ్చి పంపించారు. ప్రక్కకు పడేశారు.దీనిని మేము అడిగితే తప్పు ఎట్లా అవుతుంది. ఈ రోజు విజయవాడ కొండ మీద ఉన్న వాళ్లను చూడండి, రైలు పట్టాల ప్రక్కన కాలువ గట్టుల మీ ద ఉన్న వాళ్లను చూడండి, వాళ్ల తండ్రి, తాతా,వాడు, మూడు తరాల నుంచి వస్తున్నారు. వీటికి సంబంధించి ఆలోచించకపోతే రెగ్యులర్ చేయకపోతే ఎట్లా? ఇది రెగ్యులర్ చేయరు. పట్టణ ప్రాంతాలలో తలలు పగిలి చచ్చిన వాళ్లు, ఈ రోజు భూముల కోసం వచ్చినవారు ఎవరండి? వచ్చిన వాళ్లు అంతా మీ గొప్పతనమా లేకపోతే ప్రకృతి సహకారం కొని తెలియదు కాని ముట్టుకుంటే 3 వేలు పట్టుకొంటే 10 వేలు గతంలో ఉన్నది. ఇప్పుడు హైద్రాబాదులో భూమి ముట్టుకుంటే లక్షలు, పట్టుకోడానికి వీలు లేదు కోట్లు. అందుకని ఈ పరిస్థితిలలో పేదవాడు తన ఇంటికోసం, మేము గుడిసెల రాజకీయాలు చేయవచ్చు, మేము గుడిసెల వాళ్లమే, ఈ ప్రభుత్వానికి సంబంధించి వందలాది ఎకరాలు కిరాతకులు దుర్మార్గులు ఆక్రమించుకుంటున్నారు. మాకు ఒక గుడిసె ఇవ్వండి చెబితే , మీరు బంగ్లా కట్టిస్తామంటున్నారు. రాజీవ్‌గృహ కల్ప క్రింద 60 లక్షల ఇళ్లు కడతామని మంత్రిగారు అన్నారు. మా క్వార్టర్సు ప్రక్కన ఒక దళిత అమ్మాయి వుంటుంది. ఆమె అన్ని రకాలుగాదరఖాస్తు పెట్టుకుంది. ఈ రోజు ఉదయం కోనేరు రంగారావుగారి దగ్గరకు తీసుకొని వచ్చి చూపించినాను ఆయ్నా ఆ సబ్జెక్టు నాదగ్గర లేదు బొత్సా సత్యనారాయణ దగ్గరకు పోయింది అని చెప్పినాడు. అందుకని అలాంటి అభాగ్యులకు మీరు ఇచ్చింది లేదు, మేము పుచ్చుకున్నది లేదు, ఇచ్చినాయనమ: పుచ్చుకుంటున్నాయనమహ: మీరు ఇచ్చింది లేదు, వాళ్లు పుచ్చుకున్నది లేదు పెళ్లిళ్లలో. మీకు కావలసినటువంటివి అన్ని వెరిపై చేసుకోండి, బ్యాంక్ లింకేజి పెట్టినారు, ఒక బ్యాంకు అధికారి చెబుతున్నాడు ముఖ్యమంత్రిగారి దృష్టికి పోలేదని, నేను ఏమి చేయాలి. 5 వేల మందిని అక్కడకు పిల్చినారు, వివరాలు ఇచ్చినారు, ఏ ఏరియా వానికి ఆ ఏరియా బ్యాంక్ కన్‌సెంట్ ఇవ్వాలని చెబుతారు. ఆ ఏరియా వాడు నేను ఎందుకు ఇస్తా, ఆ ఏరియాలోకడితే కన్‌సెంట్ వీడు అంటాడు. పేరుతొటే ప్రక్కకు పోయింది, మంత్రిగారి నోటీసుకు రాలేదు, ముఖ్యమంత్రిగారికి చెప్పలేదు. ప్రతిసారి ఏమిటండీ, బాగా వుంది నిమ్మకాయ వాటంలాగా సాగిపోతుందని చెబుతున్నారు. నిమ్మకాయ వాటం సాగడంలేదండీ, అనేక రకాలుగా అవకతవకులు ఉన్నాయి. మీరు ఇవి అన్ని ఆలోచించకపోవడంవల్ల చాలా నష్టం జరుగుతుంది, మీరు గమనించడం లేదు.

మ.3.00

ఈ విషయాల్ని అర్థం చేసుకోవడంలో  మీరు అనేక రకాలుగా విఫలమవుతున్నారు.

ఇకపోతే గ్రామీణ ప్రాంత ఇళ్లు. దీని గురించి నేను ప్రతిసారి చెపుతున్నాను చాలా వినయపూర్వకరగా మీ ముఖ్యమంత్రిగారికి, మంత్రులకు చెపుతున్నాను. రు.500 నుండి 1500 వరకు పేమెంట్ చేసే విషయంలో గాని, సిమెంట్ ఇచ్చే విషయంలో గాని అవినీతి జరుగుతోంది. దీనితో మంత్రులకు గాని, ముఖ్యమంత్రికి గాని డైరక్టుగా సంబంధం ఉందని ఎవరన్నా తప్పే. నేను అనను. వాడికి ఇచ్చేది ఏడు వేల రూ.ల సబ్సిడీ. అది అరికట్టకపోతే ఎట్లావుతుంది? అరికట్టడానికి మెషినరీ ఏది? కనీస పరిజ్ఞానం లేని ఆ వర్క్ ఇన్స్పెక్టర్లందర్నీ ఎ.ఇ.లుగా చేస్తిరి. మండలానికి ఒకర్ని పారేస్తిరి. వారికి రికార్డులు వ్రాయడం రాదు, దస్తావేజులు చూడటం రాదు. సరే దీనికి సంబంధించి కంప్యూటర్లు పెట్టారు. అదొక భాగం. అయితే మీ సిస్టమ్ బాగోలేదు. ఎస్....మీరు చాలా గొప్ప పని చేస్తున్నారు. ఎందుకని? 20 వేల కోట్ల రూ.లతో 60 లక్షల ఇళ్లు కట్టిస్తామంటున్నారు. దీనికి సంబంధించి మీరేమి చేయాలి? మనం ఏదో నామోషీ అనుకోవడానికి వీల్లేదు. అడ్డగోలుగా ఓటర్లను నమోదు చేస్తే, కె.జె.రావు ఏ విధంగా అయితే వెస్ట్ బెంగాల్లోనూ, ఉత్తరప్రదేశ్లోనూ వాటన్నింటిని తొలగించి ఎన్నికలు జరిపించి వచ్చారు. అందుకని మీరు ఒక స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన అంబుడ్స్మన్ వంటి కమిటీని, మేము చెప్పిన కమిటీ పేరుతో వేయకండి స్వతంత్ర ప్రతిపత్తి కమిటీ వేయండి. మీరు అంత డబ్బు ఖర్చు పెడుతున్నారు. That should be verified by this Committee. మీరేదైనా తప్పు చేస్తున్నారు అని అంటున్నామా? మీకు ఉన్న అధికారులకు శక్తి సరిపోవడం లేదు. మీరు పెట్టుకున్న కార్యక్రమం కోసం చూడండి. ఇరిగేషన్ అని చెప్పి మీరు చాలా మందిని పెట్టుకున్నారు కదా ! మరి ఇంత ఖర్చు పెడుతున్న ఈ ప్రోగ్రామ్కి ఎవరు రెస్పాన్సిబిలిటి? నా దగ్గర రెండు వేల సిమెంట్ బస్తాలు మాయమయ్యాయి. ఎవర్రా అంటే, వాడికి ఇల్లు లేదు, వీడికి ఇల్లు లేదు. ఎవర్ని సస్పెండ్ చేశారు? వాచ్మన్ను చేశారు. అందుకనే మనం ఆలోచించేది ప్రాక్టికల్గా ఆలోచించమని. అందుకని సిపిఎం పార్టీ వాస్తవిక విషయాలపై వెంటపడి పోరాడుతున్న పార్టీ. 80 రోజులు దాటిపోయింది భూ పోరాటం మొదలు పెట్టి. అందుకని ఇప్పుడున్న పరిస్థితుల్లో మీరు ఏమి చేసినా, మీరు అనుకుంటున్నవంటి భూ యజ్ఞం, భూ యజ్ఞం అని ఒక మాట ఇక్కడ అన్నారు, తర్వాత బయట ఎక్కడా రాలేదు. ఈ భూయజ్ఞం భూస్వాముల యజ్ఞం అయింది, భూకామందుల యజ్ఞం అయింది, భూ రాక్షసుల యజ్ఞం అయింది. అది మీకు చెడ్డ పేరే కదా ! దీన్ని సరిదిద్దవలసిన బాధ్యత లేదా? నోటీసులు ఇచ్చామంటున్నారు? ఎవరికీ ఇచ్చారండీ నోటీసులు? బలం ఉన్న వారికి ఎవరికీ ఇవ్వలేదు. గుడ్లు ఉరిమి చూస్తే ఎం.ఆర్.ఓ. అంగీ, లాగు తడిసిపోయి, బయటకు వెళ్లిపోతాడు. అటువంటి వాళ్లకు నోటీసులివ్వరు. ఇంతకు ముందు మా గఫూర్ చెప్పాడు. నల్గొండ జిల్లాలో కోకొల్లలు. నా దగ్గర మహబూబ్ అలీ కట్ట అని ఉంది. 129 ఎకరాలు. హైదరాబాద్ను ఆనుకుని ఉంది. ఏమి సంబంధం లేదు, రోడ్డు పోశాడు. ఏందిరా అంటే, సీలింగ్ కదా అంటాడు. ఎమ్.ఆర్.ఓ. దగ్గరకు పోయి ఏమి సీలింగు అంటే, సీలింగు లేదు సార్, ఉత్తగా నామినల్గా వేస్తున్నారు అంటాడు. మేము పోయి జండాలు పాతాము. నేరమే. చట్టాల్ని మా చేతిలోకి తీసుకుంటున్నాము. రంగారావుగారి కమిటీ వేసిన తర్వాత, ఆరు నెలల్లో చూస్తామన్నారు. మీరు గుర్తించడం లేదు కాబట్టి మేము పాతాము. ఆయన సాయంత్రం ఫోన్ చేసి ఏమంటాడు అంటే, అయ్యా మేము కలెక్టరుకు ఈ భూమి ఇచ్చేస్తున్నామంటాడు. మీరు ఎందుకు ఒత్తిడి పెట్టలేకపోతున్నారు?

ఈ రోజున నార్నే ఎస్టేట్ వాళ్లు నాలుగు వేల ఎకరాల భుదాన భూములు స్వాధీనం చేసుకున్నాడు. పేదల భూములు, అసైన్డ్ భూములు. అక్కడ నాలుగైదు, ఎనిమిది వందల ఎకరాల్లో గొర్రెలు కాసుకునే

భూములు ఉన్నాయి. వాటిలోకి పోకుండా చుట్టూ గోడ కట్టేశాడు. లోపలికి పోతే, మా జానారెడ్డిగారి డిపార్టుమెంట్ ట్రెస్‌పాస్ కింద కేసు పెడతామంటారు. భూదాన భూమి కొనుక్కొనే హక్కు వీడెవడికి ఇచ్చాడు? అసైన్డ్ భూములు కొనే హక్కు వీడెవడికి ఇచ్చారు? ఇది అడిగింది మార్క్సిస్టు పార్టీ. ఈ భూముల మీద జండాలు పాతింది మార్క్సిస్టు పార్టీ. మేము చెప్పేది ఒక్కటే ఉద్యమాలు చేసేటప్పుడు లక్షలాది మంది వచ్చేటప్పుడు, పట్టా భూమిలో పాతారా ఇంకొక దగ్గర పాతారా అనేది మేము సహించం, మేము దాన్ని ఒప్పుకోము.

మా పోరాటానికి అందరం కలిసి వస్తామంటున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రత్యక్షంగా వస్తునంటున్నది. టిఆర్ఎస్ వస్తానంటున్నది. తప్పేమి? మీరు రాలేదా? మీరు అధికారం కోసం గతంలో రాలేదా? మీకు ఉండవలసిన జాగ్రత్త మీకు లేదు. మీ పరిపాలనకు సంబంధించి మీకు స్పృహ లేదు. ఈ అంశాల్ని ఆలోచించకపోవడం వల్లనే ఇతరులకు ఆ రకమైన పరిస్థితి ఏర్పడుతున్నదని అనుకోకపోవడ వల్లనే . ఇది మీ అజ్ఞానం కాకపోతే సుజ్ఞానం ఎట్లా అవుతుంది?

కోనేరు రంగారావు కమిటీ యొక్క రిపోర్టును మీరు యధాతథంగా అమలు చేయాలి. అమలు చేయడానికి మూడు మాసాలో, ఆరు మాసాలో ఒక నిర్దిష్ట టైమ్ పెట్టుకుని స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన సంస్థను నెలకొల్పి చేయండి. ఎమ్.ఆర్.ఓ., జె.సి.లు అంటే అయ్యేది కాదు. మీక తెలుసు భూసంస్కరణలు రాగానే భూములన్నీ ఇసుకులో పోసినట్లు మాయమైపోయాయి. అందుకనే స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన మెషినరీ పెట్టండి. అప్పుడు మాత్రమే మీరు భూములు పంచగల్గుతారు. ఇప్పటికే మేము లిస్టు ఇచ్చాము. ఆ లిస్టులకు సంబంధించి అనేక రకాల భూములు, మేము ఆక్రమించిన భూములు ఇస్తామంటున్నాడు వాడు. మీరు వెంటపడితే, మీ స్వతంత్ర ప్రతిపత్తి అధికారులు వెంట పడితే వీరు రెవ్యూ చేస్తే వెంటనే వంగి వస్తారు. ఆ మంచి పేరు మీకే వస్తుంది కదా ! మిగిలిన వాళ్లంతా మా ఉద్యమంలోకి ఎందుకు వస్తారు? ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు. ఇక్కడ ఆయన చాలాసార్లు చెప్పారు. బెంగాల్‌లో వీరోచితమైన పోరాటాలు చేస్తున్నారు, ఇక్కడ తెలంగాణ గడ్డ మీద ప్రాణాలు అర్పించిన చరిత్ర ఉందని, సుందరయ్యగారి పేరును పదే పదే పదే మీరు వాడారు. మేము అంటున్నాము--సుందరయ్య వారసులం, అవును పది లక్షల ఎకరాలు పంచాము, నాలుగు వేల మందిని బలిదానం చేసిన వారసత్త్వం మాది. చాకలి అయిలమ్మ ఎవరి కోసం పోరాటం చేసింది? తమ భూమిని భూస్వామి కబలిస్తుంటే, ఖబడ్దార్, నీ సంగతి తేలుస్తాను అని చెప్పితే, అక్కడి నుండి మొదలయింది. దొడ్డి కొమరయ్య మరణం నుండి మొదలయింది. నాలుగు వేల మందిని బలిదానం చేసిన చరిత్ర గల్గిన వాళ్లము. వారి కోసం, వీరి కోసం తాళాలు, తప్పెట్లు కొట్టడం కోసం మార్కిసిస్టు పార్టీ లేదనే విషయాన్ని గమనించమని చెప్పదలచుకున్నాను. భూపోరాటం అనేది ప్రజలకు సంబంధించినది. కుప్పలు తెప్పలుగా ప్రజలు లేచి వస్తున్నారు. ముఖ్యమంత్రిగారూ, దాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను. అందుకని ఈ భూ సమస్యను పరిష్కరిస్తారా లేదా? కోనేరు రంగారావు సిఫార్సులన్నింటిని అమలు చేస్తారా లేదా చెప్పండి.

నా సోదరుడు చెపుతున్నాడు వక్ఫ్ ప్రాపర్టీలన్నీ అన్యాక్రాంతమయిపోతున్నాయని. అందుకు విజయవాడే ఒక ఉదాహరణ. నేను మొట్టమొదటి సెషన్‌లోనే చెప్పాను. పెద్దలకేమో నామినల్ రేటుకు ఇచ్చారు. పేద ముస్లింలు ఇళ్లు వేసుకుంటే తన్ని తరిమేశారు. అదేమి న్యాయమండీ? తన్ని తరిమేస్తిరి, రకరకాల కేసులు పెడితిరి. రాజద్రోహం కేసులు పెడితిరి. ప్రజల కోసం దేనికైనా సిద్ధపడి ఉన్నాము. వక్ఫ్

భూముల దగ్గరకు పోతే కూడా అదే పరిస్థితి కదా ! కాబట్టి ఈ భూములన్నింటి రక్షణ కోసం స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన సంస్థను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. కోనేరు రంగారావుగారు సవివరంగా చెప్పి పెట్టారు. స్వతంత్ర కమిటీ ఏర్పాటును మీరు accept చేసినట్లుగా లేదు. కాబట్టి ఈ విషయాన్ని మీరు చూడవలసిన అవసరం ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏదైనా సరే, మనంతట మనం చేసుకునే పరిస్థితి లేదు. నేను ఒకటే ముఖ్యమంత్రిగారిని డిమాండ్ చేసేది. రిఫామ్స్‌కు సంబంధించి మీరు కమీషన్ వేశారు. అది అట్లే పోయింది. అది సక్రమంగా అమలు జరిగేటట్లు చేయండి. పట్టణ ప్రాంతాల్లో కావలసిన భూములు, గుడిసెలు వేసుకున్న వాళ్లకు సంబంధించిన భూములకు సంబంధించి ఇప్పటి దాకా, రాత్రి టి.వి.లో చూశాం సార్ మొత్తం బుల్‌డోజర్లతో తోసేస్తున్నారు. ఎంత పాపం సార్? ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే అప్పటి చీకటి రాజ్యం లాగా ఉండొద్దు కదా ! పాపం స్వర్గస్తురాలైంది కాబట్టి మంచిగా ఉండాలి కదా ! ఆ రకంగా కాకుండా ఉండవలసిన అవసరం ఉంది. అర్హత ఉన్న వారికే ఇళ్ల స్థలాలు ఇవ్వండి. మేమేమి మీకు లిస్టు ఇవ్వం. అర్హులకే ఇవ్వండి. ఆ రకంగా ఇవ్వమని చెపుతున్నాం.

అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితుల్లో మీరంటునువంటి అనేక కార్యక్రమాలకు ఒక భూ కమిషన్ ఒక్కటే పరిష్కారం. మా సోదరుడు అంటున్నాడు మీకీ ఈ లెక్క ఎట్లా వచ్చింది? 40 లక్షలు ఒకరంటున్నారు, 30 లక్షలని ఒకరు అంటున్నారు. మా సోదరుడికి తెలియాలి. ప్రతి ఎమ్.ఆర్.ఓ. ఆఫీసులో మొత్తం భూమి ఎంత, ప్రభుత్వ భూమి ఎంత, పంచింది ఎంత, యోగ్యం కాని భూమి ఎంత అనే లెక్కలు ఉన్నాయి. ఆ లెక్కల ఆధారంగానే నల్గొండ జిల్లాలో ప్రతి అంశం తీసాము. సరే కొంత మందికి బాధ ఉండొచ్చు, కొంత మందికి లేకపోవచ్చు. అదొక భాగము. నేను అనేది ఏమిటంటే ప్రతి లెక్క ప్రభుత్వం దగ్గర ఉంది. కాబట్టి స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన కమీషన్ వేయండి. పూర్తి సమాచారం బయటకు వస్తుంది. ఈ రోజున లక్షలాది ఎకరాల భూమి ఉంది. ఎక్కడ చూసినా భూమి ఉంది. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆల్ పార్టీస్ మీటింగ్స్ పెట్టండి.

మ.3.10

మీకు అవమానం కాదది. ఆ భూములను గుర్తించేట్లు చూడండి.

అధ్యక్షా, నేను గుంటూరు వెళ్లాను. వెడితే అర్బన్ ల్యాండ్ సీలింగ్ వాళ్లు 16 ఎకరాల భూమిని ఇచ్చామన్నారు. తీరా అక్కడకు వెడితే వేరే వాళ్లు అక్కడ కడీలు పాతుతున్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలు వచ్చారు. ఎంతోమంది ముస్లిం మహిళలు వచ్చారు. వాళ్లు జెండాలు పాతితే అక్కడి రియలెస్టేట్ వ్యాపారి విపరీతంగా దెబ్బలు కొట్టేడు. నేను కలెక్టరుకు లెటర్ రాశాను. ఏమయ్యా ఈ భూములను రక్షించాల్సింది నువ్వు, గుర్తించాల్సింది నువ్వు. మా పార్టీ తప్పు చేసిందనుకుంటే అది తప్పో ఒప్పో తేల్చి చెప్పండి. తేల్చి చెప్పే శక్తి లేకపోతే మీ ఇష్టం. ఆలోచించండి.

ఛైర్మన్ : క్లారిఫికేషన్సు అడగండి. ఎంత టైము తీసుకుంటారు?

శ్రీ నోముల నర్సింహయ్య : నేను అనేది, మీకు అనుభవం తక్కువ కాదు. కోనేరు రంగారావు సిఫారసులను దాటి చెబుతున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : మీరేమీ అనుకోకపోతే, అధ్యక్షా, అడ్జర్న్ చేయండి. మళ్లీ రేపు పెట్టుకుందాం. 1.30 గంటలకు అయిపోతుందనుకున్నాం. 3.15 అయింది. రేపు పెట్టుకుందాం. మాకేం అభ్యంతరం లేదు.

SRI AKBARUDDIN OWISI: If we can finish this subject today itself, tomorrow we can have a discussion on the Sachar Committee's report

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : క్లారిఫికేషన్సు అంటే స్పీచిలు చెబితే ఎట్లా? కొంచెం అయినా పద్ధతి ఉండాలి కదా సార్. క్లారిఫికేషన్సు అని స్పీచిలు మొదలు పెడితే ఎట్లా? క్లారిఫికేషన్సు అంటే క్లారిఫికేషన్సుగా ఉండాలి. లేదంటే రేపు పెట్టండి. ఒక పద్ధతి ఉండాలి. ఒకటిన్నరకు హౌసు అయిపోవాలి. చాలా రోజుల నుంచి పెండింగు అని మరో గంట అనుకుంటే, గంటన్నర అయిపోయింది. ఆయన పూర్తి చేయడానికి ఇంకో గంట అయ్యేట్లుంది. మాకు అభ్యంతరం లేదు సార్. రేపు పెట్టుకోండి.

ఛైర్మన్ : పాయింట్‌వైజ్ క్లారిఫికేషన్సు ఒకటి రెండు అడగండి. సీనియర్సు మీరు. ఇంత టైము తీసుకుంటే ఎట్లా?

శ్రీ నోముల నర్సింహయ్య : ముఖ్యమంత్రి గారు చెప్పిన దానికి నేను కట్టుబడి ఉంటాను. నిన్న కూడా చాలా సేపు ఉన్నామండీ. ప్రధాన ప్రతిపక్షం లేకపోయినా మీరు ఏకపక్షంగా చెప్పినా పక్కకు కదలకుండా కూర్చున్నాం.

ప్రధానమైన రాజకీయ పార్టీలకు చెందిన ఇద్దరు అన్ని రకాలుగా ఆరోగ్యం కోల్పోయే పరిస్థితిలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తలలు, చేతులు పగిలి, కాళ్లు విరిగితే అది మంచిది కాదు. ముగ్గురు మినిస్టర్సు మాట్లాడినా వారు సబ్జెక్టు మాట్లాడలేదు. మాట్లాడితే క్లారిఫికేషన్సు అడిగేవాడిని. కోనేరు రంగారావు గారి సిఫారసులు 74 కాదు. ఇంపార్టెంటువి వదిలేశారని చెప్పాను. కోనేరు రంగారావు గారి సిఫారసుల్లో 104కి 104 స్వచ్ఛంద కమిటీ ద్వారా అమలు చేస్తారా లేదా? పట్టణ ప్రాంతాలలో ఇళ్లు లేని వాళ్లకు ఇళ్ల కోసం ఆక్రమించిన భూములలో ఇళ్ల స్థలాలు ఇస్తారా లేదా? ఇందిరమ్మ గ్రామాలలో రూ. 24 వేల కోట్లు, 60 లక్షల ఇళ్లు. అన్ని రకాలుగా అవినీతి జరుగుతోంది. అంబుడ్సుమన్ వంటి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమిషన్ వేస్తారా లేదా? వేస్తామంటే కాదనం. తలలు పగలగొట్టారు. కేసులు పెడతారు. నిర్బంధిస్తారు. అందుచేత, కేసులు ఎత్తివేయాలని మా డిమాండు.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు త్వరగా పూర్తి చేయాలని ఉన్నారు. సమస్యేమో చాలా తీవ్రంగా ఉంది. ఏలూరులో లాఠీ ఛార్జి చేసి, తలలు పగిలి ఆసుపత్రులలో చేరారు. రెవెన్యూ కార్యాలయాలు, కలెక్టరు కార్యాలయాల ముందు ఘర్షణ వాతావరణం ఏర్పడి ఉంది. సమస్య ఈ రోజు పరిష్కరించబడాలని సిపిఐ తరపునుంచి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రధానంగా భూమికి సంబంధించిన కొన్ని అంశాలు, నేను ప్రస్తావించిన అంశాలు మంత్రి గారి నుంచి సమాధానాలు వస్తాయని ఆశించాను. అయితే వారి నుంచి ఒక్కదానికి కూడా సరైన సమాధానం రాలేదు. నేను ఆశించిన దానికి సమాధానాలు రాలేదు.

భూసంస్కరణల విషయంలో 1982లో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. దానికి సంబంధించి ప్రభుత్వం సవరణలు తీసుకువచ్చిందా లేదా అని అడిగేను. ఆయన చెప్పిందేమిటంటే, కాయలున్న చెట్టుకే రాళ్లు విసురుతారని. అది వాస్తవమే. కాయలు లేకపోతే రాళ్లెందుకు విసురుతారు? నేను మినిస్టరు గారిని అడుగుతున్నాను, భూములు పంచుతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. 1982లో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ చట్టానికి సవరణ తీసుకువస్తే అనేకమంది పేదలకు భూములు పంచే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం దీనిపైన ఏమైనా ఆలోచన చేసిందా అంటే, ఒక స్పష్టమైన వైఖరి ఇక్కడ చెప్పకపోవడం విచారకరం.

నేను ఇంకా కొన్ని స్పెసిఫిక్‌గా అడిగేను. నా ప్రశ్నలో ఈ రోజు పొద్దున్న కూడా చర్చ వచ్చింది. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ సిపిఐ నాయకుడు నారాయణ గారి మీద పెట్టిన 124ఎ రాజద్రోహం గురించి చెప్పారు. రోశయ్య గారు దానికి సంబంధించిన డెఫినిషన్‌ను చదివి వినిపించారు. నేను స్పెసిఫిక్‌గా అడిగేను. మండల రెవెన్యూ అధికారి లేదా తహసిల్దారుకు ఎవరిచ్చారు హక్కు? ఆ రకమైన కేసులు పెట్టడానికి ఎస్ఐ గాని, అక్కడ కేసులు పెట్టే వారికి ఎవరిచ్చారీ అధికారం? రాజకీయ వ్యవస్థ ఎక్కడ ఉందని అడిగేను. దానికి సంబంధించి ఎలాంటి జవాబు రాలేదు. అంతేకాకుండా, రాజద్రోహం కేసు ఎత్తేశారు గానీ, ఆ ఎమ్మార్వో మీద ఎందుకు చర్య తీసుకోలేదు? జరిగింది అడిగితే జవాబు రాలేదు. అలాగే ఇన్‌ఛార్జి కలెక్టరుగా ఉన్న దుర్గాదాస్ గారు చాలా స్పష్టంగా ' చెయ్యి తెగుద్ది ' అని స్టేట్‌మెంటిచ్చారు. దానిని గురించి విచారణ జరిపిస్తారా అంటే స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. అలాంటి క్లారిఫికేషన్సు అడగక తప్పదు.

అసెంబ్లీలో మేము ప్రస్తావించిన అంశాలకు సమాధానం రాకపోతే మాది అరణ్య రోదన అవుతుంది. మేము మాట్లాడిన దానికి అర్థం ఉండదు. అధ్యక్షా, వారు ఇప్పుడు కూడా నోట్ చేసుకోవడం లేదు. అసలు మేము ఎందుకు మాట్లాడుతున్నామో అర్థం కావడం లేదు. మా సీరియస్‌నెస్‌ని అర్థం చేసుకోకపోతే చాలా అన్యాయం. రాజద్రోహం కేసు పెడతారు, తర్వాత తీసేస్తారు. చెయ్యి తెగుద్ది అన్న అధికారి మీద చర్య తీసుకునే పరిస్థితి లేకపోతే యంత్రాంగం మీద మీ కంట్రోల్ ఉందా? ఆ ప్రశ్న మీరు వేసుకోకపోతే, ప్రజలు వేసే పరిస్థితి వస్తుంది.

అనేక క్లారిఫికేషన్సు ఈ సందర్భంగా ప్రస్తావించడం జరిగింది. భూదాన యజ్ఞం విషయానికి సంబంధించి, కీసర మండలంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ.బి. బర్ధన్ గారు ఆక్రమించిన దానికి 3 వేల గుడిసెలకు చాలా స్పష్టంగా ఉదాహరణలతో సహా వివరంగా చెప్పాను. దానికి సమాధానం రాలేదు. ఇటువంటి విషయాలకు సమాధానం రాబట్టవలసిన బాధ్యత మా పైన ఉంది. ప్రజలను ఇక్కడ పంపించారు మమ్మల్ని. ప్రభుత్వం వైపు నుంచి తప్పనిసరిగా ఆన్సరు రాబట్టవలసిన అవసరం ఉంది. మంత్రి గారిని అడుగుతున్నాను. అనేక అంశాలు ఉన్నాయి గానీ, చెప్పిన అంశాలనే చెప్పి సమయం తీసుకోదలచుకోలేదు. కొన్ని విషయాలు మాత్రమే మీ దృష్టికి తేదలచుకున్నాను. ప్రధానంగా కోనేరు రంగారావు సిఫారసుల్లో 104/74 అంగీకరించారా?

మ . 3 . 20

కొంతమేరకు ఫరవాలేదు అనే అభిప్రాయం ఉంది . 30 సిఫారసులలో కొన్ని తిరస్కరించాము . వర్క్‌షాప్‌కు వెళ్లినపుడు కూడా 1, 2 అయితే తిరస్కరించాము . సరైనవి కాదని చెప్పాము . అలాగే

కొన్నింటిని నిర్ద్వంధంగా తిరస్కరించాము . అలాగే కొన్నింటిపైన అభ్యంతరం ఉందని చెప్పాము . ఈ 30 సిఫారసులలో కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదు . ఎప్పటివరకు వీటిపైన అంగీకారమైన ఆమోదయోగ్యమైన నిర్ణయానికి వస్తారు అనేది తమదారా మంత్రిగారిని అడుగుతున్నాను . శాసనసభలో చర్చ జరుగుతున్నపుడు మనము మాత్రమే వున్నామని అనుకోవడం చాలా పొరబాటు . చాలామంది ప్రజలు చూస్తున్నారు . భూసమస్య చాలా తీవ్రమైనదిగా, జాతీయ గ్రామీణ సమస్యగా జరుగుతున్న విషయం . దీనికి సంబంధించిన విషయాలలో టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టాలి . ఈ 74 సిఫారసులకు సంబంధించి వీటి ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి మంత్రిగారు టైం బౌండ్ పెట్టాలి . ఎప్పటిలోగా అమలుచేస్తారు ? చాలా స్పష్టమైన పద్ధతిలో అమలుచేయడానికి స్పెసిఫిక్‌గా టైం బౌండ్ కార్యక్రమం పెట్టాల్సిన అవసరం ఉందని తమరిద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . ఎసైన్‌మెంట్ ల్యాండ్స్‌కు సంబంధించి 54 లక్షల ఎకరాలు పంపిణీ చేశాము . అందులో అన్యాక్రాంతమైన భూములకు సంబంధించి నోటీసు ఇచ్చామని అన్నారు . నోటీసులు ఎవరికి ఇచ్చారు ? ఎక్కడ ఆక్రమించుకున్నారు ఎక్కడ స్వాధీనం చేసుకున్నారు అనే విషయం స్పెసిఫిక్‌గా చెప్పలేదు . చాలా విషయాలు పత్రికలలో చూస్తున్నాము . రాష్ట్రంలో ప్రధానమైన పత్రికలకు సంబంధించి , పారిశ్రామిక వేత్తలకు సంబంధించి వారి దగ్గర కూడా ఎసైన్‌మెంట్ ల్యాండ్స్ ఉన్నాయని చాలా స్పష్టంగా పత్రికలలో చూశాము, లేదా ప్రభుత్వపరంగా చెప్పగా విన్నాము . ఏమి జరుగుతుంది అనే విషయం ఈ సభకు చెప్పాల్సి ఉంది . రామోజీ ఫిలిం స్టూడియో, సంఘీ లకు సంబంధించి అందులో ఎసైన్‌మెంట్ ల్యాండ్ ఉందా లేదా ? పరిస్థితి ఏమిటి ? ఏమి చేస్తున్నారు ? దీనిపై ప్రచారం జరిగింది . దీనిపై ఎటువంటి చర్యలు చేపడుతున్నారనేది ప్రభుత్వం వైపు నుండి స్పష్టంగా చెబితే బాగుంటుంది . అన్యాక్రాంతమైన ఎసైన్‌మెంట్ భూములలో స్వాధీనం చేసుకున్న భూముల వివరాలు ప్రభుత్వం ఈ సభకు తెలిపితే పారదర్శకత ఉంటుంది అని తమదృష్టికి తెస్తున్నాను . మంత్రిగారు మాట్లాడుతూ గ్రామాలలో ఇండ్లస్థలాల సమస్య చాలా తక్కువగా ఉందని అన్నారు . పెద్దగా లేదని చెప్పారు . నగరాలలో, పట్టణాలలో ఎక్కువగా ఉండడానికి కారణం ఏమిటనేది విశదీకరించి చెప్పారు . దీనికి సంబంధించి రియల్ ఎస్టేట్ పెరిగిపోయిందని చెప్పారు . పట్టణాల చుట్టూ 10 నుండి సుమారు 50, 100 కిలోమీటర్ల వరకు పెరిగింది అని చెప్పారు . రియల్ ఎస్టేట్ పెరిగిపోతుందని తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశారు . సాగుభూమి తగ్గిపోతూ, రియల్ ఎస్టేట్ పెరగడం పట్ల తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు . అందుకని మహారాష్ట్రలో ఒక చట్టం పెట్టారు . ఎవరయినా భూమి కొనుగోలు చేస్తే వ్యవసాయం కోసమే చేసుకోవాలి . రియల్ ఎస్టేట్ చేయడానికి కొనకూడదు అని చెప్పారు . ఇక్కడకూడా అలాంటి చట్టం తేవడానికి ప్రభుత్వం ఏమన్నా ఆలోచిస్తుందా ? ప్రభుత్వాన్ని అడుగుతున్నాము . దానికి సంబంధించిన విషయాలకు సరైన ఆన్సర్ రాలేదు . ఆకుల రాజయ్యలాంటి వారు 7 వేల ఎకరాలు కొన్ని అమ్మడం, మారుబేరాలకు కొని అమ్మడం, దళారీ విధానానికి సంబంధించి ప్రభుత్వవైఖరి స్పష్టంగా చెప్పాలి . ఇండ్లస్థలాలకు సంబంధించి గుడిసెలు వేసుకునేదానికి మేము గుడిసెలు వేసేవాళ్లం, మీరు ఇండ్లు కట్టేవారు అని చెబుతున్నారు . విజయవాడకు సంబంధించి విస్తీర్ణం చాలా తక్కువ ఉన్నప్పటికీ గత 30, 40 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు . విజయవాడ భౌగోళికంగా చూస్తే చుట్టూ నాలుగు కొండలు ఇంద్రకీలాద్రి, గొల్లపాలెం గుట్ట, గాంధీహిల్ మొదలైనవి ఉన్నాయి . అక్కడ గుట్టల మీద 30, 40 వేలమంది ఇండ్లు కట్టుకున్నారు . వారికి బి ఫారం పట్టాలు ఇచ్చారు రెగ్యులేట్ చేయలేదు . దానికి సంబంధించి చెప్పండి దానికి గజం రు . 50 లు అన్నారు . దానికి దిగువున ఉన్న పేదవాళ్లకు సంబంధించి ఇందిరమ్మ రాజ్యం అని

చెప్పుకునే ప్రభుత్వం ముందుకు వచ్చి గత ప్రభుత్వం చేయని పని చేస్తే ప్రజల నుండి మంచిపేరు తెచ్చుకోడానికి అవకాశం ఉంటుంది కదా ? మేము గుడిసెలు వేయించేవాళ్లం, మీరు ఇండ్లు కట్టించేవారు, ఆ విధంగానయినా వారికి ఇండ్లు కట్టించి ఇవ్వండి అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . అనేక అంశాలకు సంబంధించి ప్రధానంగా ఈ రోజు మేము గుడిసెలు వేయించినా, ఎక్కడెక్కడ గుడిసెలు వేసుకున్నారో, నివసిస్తున్నారో ఆ వివరాలన్నీ ప్రభుత్వానికి ఇచ్చాము . జిల్లా కలక్టర్ల దగ్గర వున్నాయి . మేము వేయించినవన్నీ ప్రభుత్వభూములే . అంటే ప్రభుత్వభూములు ఇంకొ కొంతమంది అక్రమార్కుల దగ్గర వున్నవాటిని కూడా వెలికితీశాము లేదా భూ సంస్కరణల చట్టాన్ని ఉల్లంఘించిన వారి భూములను బయటకు తీశాము . వీటిపై తక్షణ చర్య తీసుకుని టైంబౌండ్ కార్యక్రమం పెట్టండి . సభకు హామీ ఇవ్వండి . మూడు నాలుగు మాసాలలో ఎసైన్‌మెంట్ ల్యాండ్స్‌కు సంబంధించి పరిష్కారం చేస్తామని చెప్పండి . మేము గుడిసెలు వేయించిన వారు కూడా సోషియో ఎకనామిక్ సర్వేలో అర్హులైన వారికే ఇవ్వండి . లేనివారికి ఇవ్వకండి . వాస్తవంగా పేదవారికి ఇవ్వాలని కోరుతున్నాను . ప్రధానంగా కోరేది ఈ భూసమస్యలు పరిష్కారం చేయడం కోసం ఒక స్వతంత్రమైన స్పెషల్ కమీషన్ ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని మీద్వారా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . ఈరోజు దేవాదాయ శాఖ భూములకు సంబంధించి అనేక సంవత్సరాలుగా కౌలుకు తీసుకున్న వాళ్లకు భూమి పంపిణీ చేయడానికి, పెండింగ్‌లో ఈ సమస్య ఉంది . సెలక్ట్ కమిటీకి వెళ్లింది దానిని త్వరగా పరిష్కారంచేసి , చట్టం చేసి సాధ్యమైనంత త్వరగా ఎవరైతే చిన్నకారు, సన్నకారు రైతులు కౌలుకు చేసుకుంటున్నారో వారికి కూడా దీనిని అమలుచేసేదానికి చర్యలు తీసుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . అలాగే ఎసైన్‌మెంట్ భూములు దళితులు, పేదలకు ఏదయితే ఇచ్చివున్నామో, అవి స్వాధీనం చేసుకుంటూ, వాటిపైన మనమే నష్ట పరిహారం ఇవ్వడానికి కొన్ని ఆంక్షలు పెడుతున్నాము . హైకోర్టు కూడా చాలా క్లియర్‌గా చెప్పింది . 50 పర్సంట్ నుండి 70 పర్సంట్ ఇవ్వాలని చెబుతోంది. ఇది సుప్రీంకోర్టుకు కూడా వెళ్లింది . ఈ మధ్య ల్యాండ్ ఎక్విజిషన్ సమస్య వచ్చినపుడు జిల్లా కలక్టరుగారితో మాట్లాడితే ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెబుతున్నారు . ఇది ఎసైన్‌మెంట్ ల్యాండ్ లబ్ధిదారుల పట్ల నిర్లక్ష్యం చేసినట్లుగా, కించపరచినట్లుగా అవుతుందా కాదా అని ఈ సందర్భంగా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . పట్టా భూములకు ఇచ్చినవిధంగానే ఎసైన్‌మెంట్ భూములకు కూడా నష్టపరిహారం ఇవ్వాల్సిన అవసరం ఉందని మీ దృష్టికి తెస్తున్నాను . ప్రధానంగా కొన్ని డిమాండ్లు మీద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . ఇప్పటివరకు ప్రభుత్వస్థలాల్లో గుడిసెలు వేసుకున్న వాటిని సర్వేచేసి అర్హులకు ఇవ్వాలనేది ఒక డిమాండ్ . ఈ భూ ఉద్యమంలో సాగుచేస్తున్నవాటిని ఏదయితే గుర్తించామో వాటికి పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలనేది రెండవ డిమాండ్ . అలాగే రెండు మూడు సంవత్సరాల నుండి అనేకమంది ఇండ్లస్థలాల సర్టిఫికెట్లు ఇవ్వాలని దరఖాస్తులు చేసుకున్నారు . వారికి అర్హులైనవారికి పట్టాలు ఇవ్వాలని మీద్వారా డిమాండ్ చేస్తున్నాను .
మ.3.30

అట్లాగే ఇందాక గృహ నిర్మాణ శాఖా మంత్రి గారు చెప్పారు, ఇళ్ల నిర్మాణం విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి, చర్యలు తీసుకుంటామని. దానికి సంబంధించి ప్రత్యేకమైన ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి, ఒక అధికారిని ఎప్పటికప్పుడు చెకప్ చేయడానికి నియమించినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే, లక్షలాది గృహాలను నిర్మాణం చేస్తున్నారు కాబట్టి సహజంగా అటువంటివి జరగడానికి అవకాశం

వుంది కాబట్టి, వాటిని ' అంబుడ్స్‌మన్ ' వంటి సంస్థలు చెక్ చేసే విధానం ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమకు విజ్ఞప్తి చేస్తున్నాను.

పట్టణాలలో వుండే పేదలు, మధ్య తరగతి వారిని దృష్టిలో వుంచుకుని, పట్టణ భూ విధానాన్ని ప్రకటించాలని కోరుతున్నాను. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులపై చర్యలు 6 నెలల్లో పూర్తి చేయాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అసైన్‌మెంట్ భూములకు నష్టపరిహారం పూర్తిగా ఇవ్వాలని, ఇందాక చెప్పినట్లుగా రెవిన్యూ శాఖలో వుంచకుండా భూ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఇటువంటి అనేక సమస్యలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. భూ ఉద్యమాలలో అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ వున్న పరిస్థితులలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, వారితోపాటుగా అనేకమంది నిరాహార దీక్షలు చేస్తున్నారు. జిల్లా కలెక్టరేట్ల ఎదురుగాను, మండల కార్యాలయాల ఎదుట రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు చేస్తున్నారు. గౌరవ సభ్యులు ఎవరికీ ఓపిక లేనట్లుగా వుంది. లాఠీ ఛార్జీలు జరుగుతున్నాయి. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వుంది. అటువంటి పరిస్థితులలో చాలా మంది పైన కేసులను పెట్టారు, ఈ సందర్భంగా భూ ఉద్యమాన్ని మహా ఉద్యమంగా ప్రభుత్వం కూడా గుర్తించింది కాబట్టి వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతున్నాము. మా డిమాండ్ల పైన ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కారం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayangutta): Hon'ble Panel Speaker Sir, firstly, I would like to come on record and say that after seeing the Koneru Ranga Rao Committee's recommendations, it is very sad to say that of the 104 recommendations, not even a single recommendation is there about the wakf lands or how to protect the wakf lands or how the wakf lands could be used for the betterment of the poor muslims. Not a single recommendation has been given. But in the last, it has been mentioned about giving opportunity for enhancing access to the poor to the lands in the State. This is 101 recommendation at 12.1. I hope that the Minister is making a note of this point. Sir, in this it has been mentioned that for ensuring the same, the Government shall explore the various options of assessing the lands by resuming lands and resorting to the poor, converting category of lands, etc. In that, there has been a mention of service lands or Bhoodan lands, ceiling surplus lands and also there has been a mention of wakf lands. But not even a single recommendation has been given as to how you would protect the wakf lands. Here the recommendation says that wakf lands should also be seen to be allotted or given to the poor. Sir, this is against the Central Wakf Act and also against the Mansha-e-Wakf. Like, if I donate the land, I donate the land for a purpose. It is against that. The Hon'ble Minister, in his reply has said that out of 104 recommendations, 73 or 74 recommendations are accepted by the Government and that by tomorrow, a G.O. would be issued. Through you, I would request the Government to please convey a meeting of All Parties on the follow up of the recommendations of the Koneru Ranga Rao Committee. And also, there was one more Committee which was constituted, i.e. Girglani Committee to look into the allotments of lands to the tribals. Please table that Report and also convey a meeting. Let All Party Meeting be called and opinions of all parties be taken. I request the Government to convey a meeting before the issuance of G.O. Or else, let all the political parties give their opinion regarding the recommendations of the Koneru Ranga Rao Committee. After eliciting the opinion from all political parties, then a meeting could be called for. The Government could look into the opinions given by all the political parties before issuing a G.O. accepting the 74 recommendations.

Also Sir, the Girglani Committee Report should be tabled. Secondly, I would like to know as to when the Government, which has taken up three phases of land distribution to the landless poor, would take up the fourth and subsequent phases of this programme. What are the targets and achievements for construction of houses for the poor under INDIRAMMA Programme taken up in urban and rural areas of the State in the last two years? What are the targets in the current financial year?

The Andhra Pradesh Assigned Lands (Prevention of Transfer) Act has been amended and the Government has taken an extensive survey of assigned lands in the State. Physical verification of an extent of 47.96 lakh acres has revealed that 5.15 lakh acres are in the possession of illegal occupants. I would like to know as to the action the Government is going to take in this regard.

Sir, both the Congress and the Telugu Desam Party regimes have merrily allotted large extents of lands, running into thousands of acres, to various individuals, particularly, precious lands of Telangana to Indian Companies and Multi National Corporations in the name of promotion of Industries, Pharma, and Bio-Tech Units, Information Technology, and I.T. -enabled services and Special Economic Zones.

Through you, I would request the Hon'ble Chief Minister and the Hon'ble Minister for Revenue to table in this august House the details of the extents of land allotted, the locations where the allotments were made and the names of allottees both during the TDP and Congress rule for industries, I.T., BPO and other units, Special Economic Zones, institutions like Indian School of Business and other Non Governmental Organizations and individuals in Hyderabad and Ranga Reddy District and other places in the State.

Sir, I have already cited the details of prime wakf lands occupied illegally by the Government itself and unauthorizedly allotted to APIIC, HUDA as well as a host of other private companies, Indian Corporates, Multi National Companies and Real Estate Promoters and construction consortia and institutions such as ISB, IIIT. I would like the Hon'ble Chief Minister to please spell out the measures being initiated to reclaim these lands and restore them or vest their ownership back to the Wakf Board.

CHAIRMAN: Please conclude Mr.Owaisi.

SRI AKBARUDDIN OWAISI: I am just concluding sir.

CHAIRMAN: You ask clarifications. Already, discussion is over. Budget discussion is already over.

SRI AKBARUDDIN OWAISI: It is not Budget discussion sir.

CHAIRMAN: Already, discussion is over. You ask clarifications.

SRI AKBARUDDIN OWAISI: I am asking only clarifications point by point. If that also, I should not ask, I leave that. People are seeing. I am just going point by point wise. I am not going anywhere. The Hon'ble Chief Minister is also not here. We wanted the Chief Minister to be here so that he will listen as to what we are saying. You adjourn the House. We will take it up tomorrow.

CHAIRMAN: He has been here all the while.

SRI AKBARUDDIN OWAISI: I am telling that right now he is not here.

CHAIRMAN: You ask clarifications.

మ.3.40

SRI AKBARUDDIN OWAISI : Sir, I am not giving a political speech. If I am saying that not a single recommendation is about the wakf, is it right or wrong. Sir, right from the main opposition, the two Communist Parties and one TRS party have also spoken about the recommendations one by one. But Sir, it is so sad to say that in these recommendations none of the political parties has pointed out this point as to wakf land or muslim land has not been addressed. The Most important thing is that the Hon'ble Revenue Minister has said that the recommendations are accepted by the Government. In that few recommendations are there which are very important. The recommendation about endowment is there. But no recommendation about endowment land has been given. Sir, my humble request is that in that recommendation, recommendation about endowment land……. land of each Temple shall be comprehensively mapped by launching a special drive and inventory of all these lands shall be prepared for conducting a joint survey by revenue and endowment functionaries. The encroachments shall be immediately removed. A half yearly periodical institution- wise action shall be prescribed to check the position of land. Business plan should be made to get the optimum returns of the land that remained in the temple. Sir, in this lease include wakf also. Endowments include wakf also in that This recommendation is very much suitable for protection of wakf. This is what my submission . In 7.2, the 45 recommendation reads as : The list of leasing agriculture land…. so on so, for 3 years…………. This recommendation can also be for wakf . I request to please include wakf also with the endowments in this and again Sir 7(4) in that also, the functioning of Endowments department shall be thoroughly trained on the land related matters to improve their functional efficiency leading to better administration of endowment land and wakf land. Please include this. Because once the GO is issued later on, this will not be included. That is the reason why I am requesting the Government.

About unsettled inam, Hon'ble Minister said that the recommendation has been accepted by the Government and tomorrow GO would be issued. In that the 4th recommendation reads as : " After issuing Occupancy right certificate to the occupants of the inam land due enquiry is necessary and after due enquiry pattadar pass book and the title deeds shall be issued. This is against the High Court and Supreme Court orders. Sir, on many Wakf lands, ORCs have been issued I will quote one example Alisaab Asurkhana which is situated just opposite International Airport. There the ORC was issued. Later I raised that issue in this House and I raised that issue in the Minority Welfare Committee. After the Committees intervention and after the Committee Members going and visiting that place, the Collector had cancelled the occupational right certificates issued. Now if the occupational certificate is issued again it has to be entered, then the claim of wakf on inam land will not be there because Hon'ble Chief Minister had told that he would issue GO tomorrow. This should be omitted because Inam Abolition Act clearly says that "provided that where inams are held or for by the benefit of religious or charitable institutions no person…. I need your concentration of this " no person shall be entitled to be registered as an occupant U/s.5,6,7,8 and the institution alone shall entitled to be registered as an occupant of all inam lands other than those specified in clause (a) and (c) without restriction of an extent of 4 ½ times of family holdings. And also the next paragraph says : " provided further that there were any person other than the concerned Charitable or Religious Institutions has been registered and occupied U/s.5,6,7 and 8 after the commencement of Andhra Pradesh Telangana Area Abolition of Inam Act, 1935………. Sir, now it is important……. "

registration shall and shall be deemed to have been null and void and no effect shall be given to such registrations. This is very important. That is the reason why I request the Government, please do not be in haste to issue the G.O., on the recommendation. Please call for an all party meeting, take our opinion in that and appoint a Commission and then issue a G.O., on the recommendation because, once that is issued again the Wakf property will be at loss.

About Wakf property, the Hon'ble CM has not spelled out clearly. Yesterday in the Council a question was admitted about the LANCO land. Does it belong to wakf or not? The Hon'ble Minister came on record and said that …….no, that land is not wakf. Sir, I have the Gazette which was furnished by none other than the Government of Andhra Pradesh which says that 108 Acres of land allotted to Lanco in S.No 201, 108 acres is the wakf land. A gazette was issued in 2006. The land allotted was in 2005. Atiyat Court has given a judgement in 1957. In this Atiyat Court judgment a muntakab was issued by the Government saying that entire 1600 Acres of Manikonda Jagir is a wakf. Then again this was challenged in the High Court and the High Court gave a judgment in 1958 stating that the entire Manikonda village is a wakf land where ING is there, where Wipro is there, where Microsoft is there where IFB is there and now where the LANCO is coming. The then Hon'ble Chief Minister in 1956 gave an order. I have that order copy also with me. In that it is clearly mentioned that till the land issue is finalized by the Hon'ble High Court, the Government is the custodian of that land . After the High Court Judgment also that land was allotted . How is it possible Sir. This is a very sad state. I have been screening and shouting from the last 3 years saying that all the Manikonda jagir is a Wakf land. I wrote a letter to APIIC. The APIIC has given me details. In 2006 I asked them what is the land which is available with them . They have given written reply that they have allotted the land to Lanco 100 acres, Wipro 30 acres, VJIL Limited 5 acres, Polaris Soft ware Limited 7.87 acres, Infosis 50 acres Microsoft 54.80 acres, Imar town ship 110 acres, Urdu University 200 acres. I asked them what is the left over land they told the left over land is 600 acres which has not been allotted. My submission is that when the APIIC has not been allotted that 600 acres to anybody please divert that land to Wakf Board or, if not, until the issue is settled please do not allot further land to anybody. But the Government is not listening. Sir, is my demand wrong? For the last 3 years I was saying Sir, Please call for a meeting. Again I request Sir, please call for a meeting. Wakf property is worth Rs. 35,000/- crores at Alur village. IT park is coming at Alur village on , 1200 acres. Government has fixed a rate for that land. How can Wakf land go away like this. Wakf Board does not have a Special Officer. Wakf Board has not been constituted. There is no staff there. That is the reason why I am saying Sir, please save these wakf properties. The Hon'ble Ex Chief Minister Mr.Chandra Babu Naidu was saying in the morning about the mining land. Rs. 5000/- crores money could be brought But this is more money. This is Rs.35,000/- crores of money. Most of the land was allotted when you were in the power. Now they came. They are also allotting the land. When it comes to our land everybody wants to allot and when the land has to be given, only 1% of share in the 3 phases of land allotment is for muslims. Only 1% Sir.
మ.3.50

(అంతరాయం)

శ్రీ ఎమ్. ఏ. గఫూర్ :- పేద వారు ఆసుపత్రుల్లో ఉన్నారు.

MR, AKBARUDDIN OWAISI : You have given 5% reservation in education and employment but not in allotment of land for housing I have given figures of allotment. Muslims share was only 5.4% For this, nothing has been answered. I am again reminding . 10% of land has to be made to Muslims. We welcome it. White Paper on ceiling of agricultural land should be provided with all the details of land distributed to the poor.

I also request you that a House Committee should be appoin ted to go into the implementation of the ceiling Act, exemption granted by Government . I also equest the Hon(ble C.M. to appoint a Commission how much a ssigned land is in the occupation and how much is reclaimed by the Government so lfar. How much time will it take for evicting all the illegal occupan ts? Who are pro minent people in the society? Lastly what is the total number of cases booked against the left party leaders? How many leaders have been booked, arrested and let off by Police? What is the extent of land forcibly occupied? What is the fate of those occupants who are sitting on those lands. Will those occupants be made legal possessors? of the land? Will those occupants are issued new pattas? I would like to know that CLP has visited Ibrahimpatnam. What are the findings of CLP Some anti social e lements were there in the name of struggle which is being carried out by CPI and CPI(M). What is the action taken by the Government? Poor people are not going to their work on daily wages but sitting on these lands till evening and in the evening they are asked to go away. The poor man is becoming poorer rand poorer. Government should come with a clear answer Will those poor men be given house sites? There is a need that Government should come with a clear land policy. Poor men should be given house pattas . There is a need for that..

کیونکہ اس حیدرآباد میں، رنگاریڈی میں، ریاست آندھراپردیش میں کئی غریب ہیں جنکے سروں پر چھت نہیں ہے، ان کو گھر دینا ضروری ہے، انکو زمین دینا ضروری ہے لیکن اس کے ساتھ ہی ساتھ جولوگ انکا استحصال کررہے ہیں اوران غریبوں کی معصومیت کا غلط استعمال کرتے ہوئے اپنے سیاسی اغراض کے لئے ان کا استحصال کررہے ہیں، ایسی چیزوں پر حکومت کو چاہئے کہ وہ غور کریں کہ کیا صحیح ہے اور کیا غلط ہے اور فیصلہ لیں اور غریبوں کے استحصال کو روکیں اور دیکھیں کے کس طریقے سے بے زمین کو زمین دی جائے اور بے گھر کو گھر دیا جائے۔ شہر میں آج بہت سے لوگ ہیں جن کے پاس گھر نہیں ہے۔ میں حکومت سے مطالبہ کروں گا کے سرکاری زمینات کی تقسیم میں مسلمانوں کو سات فیصد کے حساب سے اوردس فیصد کے حساب سے رورل اوراربن ایریاز کے جی اوکو implement کیا جائے۔زمین میں دس فیصد حصہ مسلمانوں کو دیا جائے، اوقافی جائدادوں کا تحفظ کیا جائے۔

Lastly, once again I say, please do not be in haste. Please call for a meeting of all parties. . Write a letter . We will give our opinion. See our recommendation and then issue the G.O. Place the details of Girglani Committee report. Thank you very much for giving me this opportunity.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య :-సి.పి.ఐ. మరియు సి.సి.ఐ.ఎమ్. పార్టీల గురించి మాట్లాడారు. మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ :- దయచేసి కూర్చోండి. వారు మాట్లాడాల్సింది వారు మాట్లాడుతున్నారు. ఆయన గవర్నమెంట్‌ని అడిగారు. మిమ్మల్ని కాదు.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య :- అక్కడ ప్రజలపై లాఠీచార్జి చేస్తున్నారు. తలలు పగిలాయి. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

MR, AKBARUDDIN OWAISI : I have not mentioned any name. I just said CPI and CPI(M)

శ్రీ నోముల నర్శింహయ్య :- సి.పి.ఐ., సి.పి.ఎమ్. పార్టీల పేర్లను ప్రస్తావించారు. మాకు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

ఛైర్మన్:- మీరు కూర్చోండి. కిషన్‌రెడ్డి గారు మీరు మాట్లాడండి.

(అంతరాయం)

సా. 4.00

( సిపిఐ, సిపిఎమ్ పార్టీల సభ్యులు తమ సీట్లలో నిలబడి సభకు అంతరాయం కలిగించారు. )

ఛైర్మన్ : మీరు కూర్చోండి. నర్సింహయ్య గారూ రెండు నిమిషాలు కూర్చోండి. రెండు నిమిషాలలో పూర్తి చేస్తామంటే ఇస్తాను.

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో నేను అడిగేది ఒకటే. ఒక వైపు నుంచి ప్రభుత్వం విశాలమైనటువంటి దృక్పథంతో బయటకు వస్తున్నానని మాటలు చెబుతుంది. రెండో వైపు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మందికి తలలు పగిలాయి, కాళ్లూ చేతులూ విరిగాయి. నేను అడిగేది పోలీసు మంత్రి గారిని ఈ విషయమై కనీసం ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ముఖ్యమంత్రి గారిని ఇన్వాల్వ్ అవమని చెప్పండి. ఆ విధంగా పేదల తలలు పగలగొట్టి , కాళ్లుచేతులు విరగ్గొట్టి, ఉస్మానియా హాస్పిటల్‌లో ఉన్నారండీ.

ఛైర్మన్ : గవర్నమెంట్ చెబుతుంది అండీ.

శ్రీ నోముల నర్సింహయ్య : మేం అడిగేది ఒకటే. భూ సమస్య మాకు సంబంధించింది కాదు. ప్రజలకు సంబంధించి భూ సమస్య. నేనడిగేది ఒకటే అక్కడ ప్రజలకు విపరీతమైన దెబ్బలు తగిలాయండీ. కాళ్లూ చేతులూ విరగ్గొట్టుకున్నారండీ. నేను చెప్పేది ఒకటేనండీ. ముఖ్యమంత్రి గారు క నీసం సమాచారం తెప్పించుకుని, ఆ రకమైన చర్యలకు సంబంధించి యాక్షన్ తీసుకోమనండి. ఏదో ఒక పద్ధతిలో మాట్లాడమనండి. మేమనేది ఒకటే ఆ రకంగా కాళ్లూ చేతులూ విరిచేయడం గొప్పతనం అవుతుందా సార్? ఈ రకమైన పాశవికమైన దాడులు జరుగుతున్నప్పుడు, అసెంబ్లీ జరిగేప్పుడు వెంటనే ఒక స్టేట్‌మెంట్ ఇస్తారండీ. అది ఆనవాయితీ సార్. నేను కొత్తగా ఏమీ అడగడం లేదు. అంత భీభత్సం జరుగుతూ ఉంటే, ఇక్కడ హౌస్ జరుగుతూ ఉంటే, ఈడ అదే అంశం మీద చర్చ జరుగుతూ ఉంటే ఇంతకంటే అప్రజాస్వామికం ఏముంటుంది సార్? మీరే చెప్పండి. ఇక్కడ హౌస్ నడుస్తోంది. ఇక్కడ రాష్ట్ర వ్యాప్తంగా బోలెడంత మంది తలలు పగిలాయి, విపరీతమైన దెబ్బలు తగిలాయి. కాళ్లూ చేతులూ విరిగాయి. గుర్రాలతో తొక్కించారు సార్. నేనేమడుగుతున్నాను సార్? ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని అడుతున్నాను సార్.

అలాగే, సిపిఐ, సిపిఎమ్‌ల గురించి వాళ్లు మాట్లాడుతున్నారు. దానిని గురించి నేను పట్టించుకో దలచుకోలేదు. కానీ, అసలు స్వాతంత్ర్యం రావడానికి గానీ, తెలంగాణా విముక్తికి గానీ కొన్ని కోట్ల రూపాయల విలువైన ఆస్తులు పోయాయి , ప్రాణాలు పోయాయి . కానీ చరిత్ర లేకుండా కమ్యూనిస్టులు ఏదో చేస్తున్నట్లు అంటున్నారు. నేను దానికోసం ఎవరినీ ఉద్దేశించి ఏమీ మాట్లాడదలచుకోలేదు. చరిత్ర లేకుండా మాట్లాడటానికి మరీ నేను చరిత్ర హీనుణ్ణి కూడా కాదలచుకో లేదు. నేను చెప్పేదేమంటే , ఇది ప్రధాన మైన సమస్య. ఈ రోజు సభ నడుస్తున్నది. మనం ఈ రోజు ఈ సమస్య మీద చర్చిస్తున్నాం . అయినా అన్ని ఎమ్ఆర్‌ఓ ఆఫీసుల ముందూ, ఏమిటి సార్ మా వాళ్లు ఏమైనా తుపాకులు పట్టుకు పోయారా? గొడ్డళ్లు తీసుకు పోయారా? ఏమిటి తలలు పగలగొట్టించి, గుర్రాలతో తొక్కించి , లాఠీ చార్జీలు చేయవలసిన అవసరం ఏముంది? నేను అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు దయచేసి అటువైపు నుంచి కూడా కాస్త ఇంటర్వీన్ అయితే మంచిది. ఆ రకంగా కాకపోవడం వల్ల అన్ని రకాలుగా అనర్థాలు వస్తాయి సార్ రాష్ట్రానికి. అందువల్ల నేను ముఖ్య మంత్రి గారిని ఇంటర్వీన్ అయి కనీసం చెప్పమనండి. ఆ రకమైన దాడులు జరిగాయి. వీటికి సంబంధించి మేము పరిష్కారాలు చూస్తున్నామని చెప్పమనండి. ఏదీ జరగకుండా, అనకుండా ముఖ్యమంత్రి గారు అక్కడ కూర్చుని, మేము ఇక్కడ కూర్చుని ఏమి ప్రయోజనం ఉంది సార్? దయచేసి మీరు ఆలోచించండి సార్. దాని గురించి మీరు చెప్పండి సార్.

( గౌరవ ప్రతిపక్ష సభ్యులందరూ తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ సభ జరగనీయకుండా అంతరాయం కల్పించారు. )

(అంతరాయం )

ఛైర్మన్: వారు మాట్లాడారు. మీరు చెప్పదలచుకున్నది చెప్పారు. ఒక పని చేయండి. మినిష్టరు గారిని రిప్లై చెప్పనీయండి. తర్వాత మీరు మళ్లీ అడుగుదురుగాని.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : స్పీకర్ సార్, టిడిపి తరఫు నుంచి ప్రధానంగా డిఓటి అండ్ వయలేషన్స్ గురించి దేవేంద్ర గౌడ్ గారు ప్రస్తావన తెచ్చారు. టోటల్‌గా ఈ రాష్ట్రంలో 49 లక్షల 82 వేల 450 ఎకరాలు ఎక్వైర్ చేయబడితే అది 29 లక్షల 95 వేల 975 కి లైసెన్సులు ఇవ్వడం జరిగింది అధ్యక్షా. ఫిజికల్ వేరిఫికేషన్ గతంలో ఈ రాష్ట్రంలో ఎప్పుడూ చేయలేదు. మొట్టమొదటిగా ఫిజికల్ వేరిఫికేషన్ చేయించాలి , వాస్తవంగా ఎంత ఎక్స్‌టెంట్ చట్టానికి వ్యతిరేకంగా ఎంతమంది దగ్గరకు వెళ్లిందనే విషయాన్ని నిర్ధారించుకోవాలని ప్రభుత్వం వెరిఫై చేయిస్తే 47 లక్షల96 వేల 768 ఎకరాలు వెరిఫై చేస్తే ఇప్పటికి 5, 15,708 లక్షల ఎకరాల భూమి వయలేట్ అయినట్లుగా డిటెక్ట్ చేయడం జరిగింది అధ్యక్షా. ఈ వయలేషన్ అయిన భూమి 3,17,557 మందికి సంబంధించింది. వాలంటరీగా ప్రభుత్వం పిలిపించిన తార్వాత సరెండర్ చేసిన భూమి 4 వేల 93 ఎకరాలు అయితే, ఇప్పటి వరకూ వయలేట్ చేసిన వారికి నోటీసులు పంపించింది 3 లక్షల 52 వేల 463 ఎకరాలకు. ఇప్పటి వరకూ 63 వేల 140.97 కేసులు డిస్పోజ్ చేయడం జరిగింది. ల్యాండు ఇప్పటి వరకూ రిస్టోర్ చేసింది , ఒరిజినల్ ఎసైనీకి ఇచ్చింది 11 వేల 878.37 ఎకరాలు అధ్యక్షా. ల్యాండ్స్ రెస్యూమ్డ్ అండ్ రీఎసైండ్ టు ల్యాండ్ లెస్ పూర్ 22 వేల 671.1 ఎకరాలు అధ్యక్షా. ల్యాండ్ రెస్యూమ్డ్ అండర్ పబ్లిక్ ....పర్పస్ 12,043.42 ఎకరాలు ఉంది అధ్యక్షా. ఇది 5,686 పర్సన్స్‌కు సంబంధించింది. అలాగే నోటిఫై చేసిన మండల్స్ గురించి తెలుగు దేశం పార్టీ అడిగింది ఇప్పటివరకూ హైదరాబాదులో 16, రంగారెడ్డిలో 20, రంగారెడ్డిలో పార్షీ రెండు , మెదక్ జిల్లాలో 9, అలాగే పార్షీ ఒకటి., మహబూబ్ నగర్‌లో 1, 1 పార్షీ, నల్గొండలో 4, కడప జిల్లాలో 26 మండలాలను నోటిఫై చేయడం జరిగింది. ఈ నోటిఫై చేయడం

గురించి చాలా మంది ప్రజలకు కన్ఫ్యూజన్ ఉంది అధ్యక్షా, నేను చెప్పేదేమంటే ఒక మండలాన్ని నోటిఫై చేసినంత మాత్రాన ఇప్పటివరకూ ఆ మండలంలో ఎసైన్ చేసిన భూమంతా తీసుకునేటువంటి కార్యక్రమం జరగదు. ఆ మండలంలో ఇంతకు ముందు ఎసైన్ చేయబడిన భూమి ఎక్కడైతే వయలేట్ చేయబడిందో , అక్కడ రెజ్యూమ్ చేసుకునేప్పుడు ఇంకొక బెనిఫిషరీకి ఇవ్వకుండా పబ్లిక్ పర్పస్‌కు ఉపయోగించుకునే కార్యక్రమం అక్కడ చేయడం జరుగుతుంది. అలాగే ఎపిఐఐసి ల్యాండ్సు గురించి కూడా టిడిపి వారు అడిగారు. నా దగ్గర వివరాలున్నాయి.31-1-2004-05 సంవత్సరంలో ఇప్పటి వరకూ 1, 489.24 ఎకరాలు ఇవ్వడం జరిగింది. అలాగే 2005-06 సంవత్సరంలో 1,932.89 ఎకరాల భూమిని చేయడం జరిగింది. 2006-07 సంవత్సరంలో 3,342.16 ఎకరాల భూమిని ఎపి ఐఐసికి అలాట్ చేయడం జరిగింది. అలాగే అక్బరుద్దీన్ ఒవైసీ గారు వక్ఫ్ ల్యాండ్సుకు సంబంధించి రెకమెండేషన్సుకు సంబంధించి స్పెసిఫిక్‌గా అడిగారు. ఎక్కడైతే దేవాదాయ భూములను ప్రొటెక్టు చేయడం జరిగిందో, ఎక్కడైతే దేవాదాయ భూములని కలిపి చేయడం జరుగుతుంది. వక్ఫ్ ఆస్తులు కూడా ఒక మతానికి సంబంధించినవి. మత విశ్వాసానికి సంబంధించినవి. కాబట్టి ఆ మత విశ్వాసాన్ని ఎక్కడా దెబ్బతీసే ప్రయత్నం ప్రభుత్వం చేయదని మీకు మనవి చేస్తూ ఆ అన్ని విషయాలనూ దృష్టిలో పెట్టుకుని, వక్ఫ్ ఆస్తులను ప్రొటెక్టు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. జిపిఐకి సంబంధించి వెంకట రెడ్డి గారు అడిగారు, 1985 వ సంవత్సరంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆర్డరు ప్రకారం ల్యాండు సీలింగు యాక్టును పరిశీలిస్తారా అని అడిగారు. ఇది చాలా విశాలమైన సబ్జెక్టు. చాలా కాలం , అంటే 1973 వ సంవత్సరంలో వచ్చిన ల్యాండు సీలింగ్ యాక్టు అమలు చేస్తాము, ఇప్పటికి కూడా అది కోర్టు లిటిగేషన్‌లో ఉంది. ఫర్దర్‌గా దీనిని మళ్లీ పరిశీలించడం అంటే చాలా ఫరోగా ఆలోచించవలసిన విషయం . దానిని దృష్టిలో పెట్టుకుని పరిశీలించడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సా.4.10

నర్సింహయ్య గారు విధానపరమైన నిర్ణయాల గురించి కొన్ని విషయాలు చెప్పారు. కోనేరు రంగారావు గారి కమిటీ గురించి చెబితే అంగీకరించారు. 74 రెకమెండేషన్స్ అందుచేత అంగీకరించాము. మిగతా రెకమెండేషన్స్ డీటెయిల్డ్‌గా ఎగ్జామిన్ చేయాల్సిన అవసరమున్నది. కేబినెట్‌సబ్ కమిటీ ఆ రెకమెండేషన్స్‌ను ముఖ్యమంత్రి గారికి పంపించటం జరిగింది. మీరు కూడా కొన్ని రెకమెండేషన్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయటానికి వీల్లేదని చెప్పారు. అందుచేత అవి పరిశీలిస్తామని చెప్పాను తప్ప ఏ ఒక్క రెకమెండేషన్‌నూ రిజెక్ట్ చేసిన సందర్భం లేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మరింత మెరుగైన విధంగా భూమి పేదలకు దక్కటం కోసం అవసరమైన ప్రతి రెకమెండేషన్ ప్రభుత్వం ఫరోగా ఆలోచన చేసి పేదలకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటుంది. అక్బర్ గారు హైదరాబాద్ ల్యాండ్స్‌కు సంబంధించి, మరియు నర్సింహయ్య గారు వక్ఫ్ ఆస్తుల గురించి చెప్పారు. వక్ఫ్ మం త్రి గారితో మీటింగ్ పెడతామని లాస్ట్ టైం చెప్పాం కాని ఆలస్యం జరిగింది. ఇప్పుడు మీటింగ్ పెట్టటానికి సుముఖంగా వున్నాము. వక్ఫ్ ఆస్తులను రక్షించటం ప్రభుత్వం కర్తవ్యంగా భావిస్తాము. కొన్నిసందర్భాలలో అది ప్రభుత్వ భూమే అని అధికారులిచ్చిన ఇన్‌ఫర్మేషన్ ఆధారంగా చెబుతాము. వక్ఫ్ ఆస్తుల సమాచారం ఇస్తే దానికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇతర విషయాలకు సంబంధించి చాలా లోతుగా డిబేట్ మాదిరిగా క్లారిఫికేషన్స్ అడిగారు. అవన్నీ చెప్పటానికి నాకు అభ్యంతరం లేదు. కాని మరొక రోజు వచ్చినప్పుడు అన్ని చెప్పగలము. అందులో దాచుకునేది ఏమీ లేదు. ప్రతి విషయం మీద చెప్పాలనుకున్నాము. ఇళ్లస్థలాల గురించి దేవేందర్ గౌడ్‌గారడిగారు. అలాగే ఇతర విషయాలు కూడా

అడిగారు. ఇళ్లస్థలాలకు సంబంధించి ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్నాము. ఈ రాష్ట్రంలో ఇళ్లస్థలాల పంపిణీ కార్యక్రమం ఇకముందు వుండదని చాలా స్పష్టంగా చెప్పాము. ఇళ్లు కట్టే కార్యక్రమం మాత్రమే వుంటుంది. గతంలో కొన్నిసందర్భాలలో ఇళ్ల పట్టాలిచ్చినా నిర్మాణం జరగలేదు. ఆ కార్యక్రమం కొన్ని సందర్భాలలో దుర్వినియోగమయ్యింది. మాఫియాగా తయారు చేసే వ్యక్తులు తయారయ్యారు. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందరికీ శాచురేట్ చేయాలనే ఉద్దేశంతో పూర్తిగా అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కట్టించే కార్యక్రమం చేపట్టాలని ఈ ప్రభుత్వ విధానం . ఎక్కడైనా ఇళ్ల పట్టాలిచ్చివుంటే, ఫిజికల్ పొసెషన్ ఇచ్చివుంటేవాటిని డిస్టర్బ్ చేసే కార్యక్రమం వుండదు. అన్యాక్రాంతమైన హౌస్‌సైట్స్ విషయంలో కాని అక్బర్ గారు, సిపిఐ,సిపిఎం సభ్యులు చెప్పినట్లు జండాలు పాతిన వాటికి సంబంధించి నేననుకునేదేమంటే అది ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమమని. ప్రభుత్వ భూముల్లో జండాలు పాతినంతమాత్రాన వాళ్లకు రైట్స్ ట్రాన్స్‌ఫర్ అయ్యే అవకాశముండదు. ఈ ప్రభుత్వం పేదలకు ఇళ్లిచ్చే విషయానికి అత్యంత ప్రాధాన్యత వున్న అంశంగా తీసుకున్నది. ఈ రాష్ట్రంలో పంచటానికి అనుకూలమైన భూమిని, చట్టపరమైన అవరోధాలు లేని భూమిని ఆఖరి ఎకరం వరకు పంచటమే ప్రభుత్వ ప్రధాన విధాన నిర్ణయంగా తీసుకున్నాము. ఇళ్లు లేని పేదవారికి ఇళ్ల స్థలాలిచ్చే కార్యక్రమం చివరి లబ్దిదారు వరకు ఇవ్వటమే మా ప్రభుత్వ ప్రధానమైన విధాన నిర్ణయంగా ప్రకటించాము. అందుచేత మీరు ఎక్కడైనా ఆక్రమణ చేసివుంటే రైట్స్ ట్రాన్‌ఫర్ కావు. అందులో వారు ఏమేసినా తీసేసి ఇళ్లిచ్చే కార్యక్రమం చేయటం జరుగుతుంది. ఎవరు ఆకుపై చేసుకున్నా అలాంటి వాటిని ప్రభుత్వం ఆమోదించదని మనవి చేస్తున్నాను. దయచేసి మీరు ఇళ్ల స్థలాల కోసం ఇప్పటికే ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారు. దానిపై ప్రభుత్వం తన విధాన నిర్ణయం ఇప్పటికే ప్రకటించింది. అమలు చేస్తున్నది. మీరు ఫర్దర్‌గా నిరాహార దీక్షలు చేయాల్సిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం కూడా లేదని భావించాలని నేను మీ ద్వారామీ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. నిరాహార దీక్షలు విరమించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ ఫర్దర్ డీటెయిల్స్ ఇంకా కావాలంటే మరొక రోజు ఈ అంశంపై డిబేట్ పెట్టండి. రోజూ ఒకటిన్నరకు ముగిసే సభ ఈ రోజు నాలుగుంబావు వరకుఎక్సెటెండ్ అయింది. అంతే కాక ముఖ్యమంత్రి గారికి మరియు మా మంత్రులకు కొన్ని ముఖ్యమైన వేరే కార్యక్రమాలున్నాయి కాబట్టి మీరడిగిన వాటికి క్లారిఫికేషన్స్ ఇవ్వటానికి సిద్ధంగా వున్నప్పటికి టైం సరిపోకపోవటం వల్ల ఇవ్వలేకపోతున్నానని మనవిచేస్తున్నాను. సిపిఐ,సిపిఎం మరియు ఇతర పార్టీలకు సంబంధించి నిరాహార దీక్షలు చేస్తున్న వారు తమ దీక్షలు విరమించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మంత్రి గారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంటి జాగాలివ్వం, ఇళ్లే కట్టిస్తామంటున్నారు. ఇది అయ్యే పని కాదు. ఎందుకంటే మీరిచ్చే డబ్బు చూస్తే రు. 25 వేలకు మించడం లేదు. కాని ఖర్చు రు. 60, 70 వేలవుతుంది. జెన్యూన్‌గా కట్టుకునేవారు అప్పులపాలై అప్పు ఊబిలో కొట్టుకుపోతున్నారు. ఇంకొకపక్కన మీరిచ్చే ఇళ్లన్నీ బోగస్ అయ్యాయి. కట్టిన ఇళ్లకే డబ్బిచ్చే పరిస్థితి వస్తుంది. నేను ముఖ్యమంత్రి గారిని చాలా స్పష్టంగా అడుగుతున్నాను. మీరు భూములు అమ్మేది మానండి. ఆక్షన్ వేసేది మానండి. ఇంటి జాగాలివ్వండి. పేదవారికి ఇంటి జాగా ఇచ్చిన తరువాత అప్పుడు మిగిలితే ఆలోచించండి కాని అంతలోపల ఆక్షన్ వేయబోమని హామీ ఇవ్వండి. అదేమాదిరిగా ఎవరైతే ఇళ్లస్థలాల కోసం అప్లికేషన్ పెట్టుకున్నారో, అలాగే ఎవరైతే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నారో వారందరికీ పట్టాలిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందా చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా అసైన్డ్‌ల్యాండ్స్ పేదవారి నుండి తీసుకొని మీరు కోటీశ్వరులకిస్తున్నారు. అది మానమని కోరుతున్నాను. వాటికి సంబంధించి హైకోర్టు ఆర్డర్స్‌పై మీరు

సుప్రీం కోర్టుకి వెళ్లారు. దానిని ఇమ్మీడియట్‌గా విత్‌డ్రా చేసుకోండి. ఈ రోజు ఉదయం నుండి చూస్తుంటే ముఖ్యమంత్రి గారు కాని మంత్రులు కాని చాలా ఇదిగా వున్నారు. కాని బయట చాలా హాట్ హాట్‌గా వుంది. పోలీసులు లాఠీఛార్జ్ చేసినప్పుడు కాళ్లు, తలలు విరిగిపోయిన పరిస్థితి వుంది.చాలామంది ఉస్మానియా ఆసుపత్రిలో వున్నారు. చాలా భయంకరంగా వుంది పరిస్థితి.ఈ అసెంబ్లీలో గడచిన వారం రోజులుగా ఈ సమస్యపైన మాట్లాడుతున్నాము. విచక్షణారహితంగా పోలీసులు లాఠీఛార్జ్ చేసినప్పుడు ఎంతోమందికి దెబ్బలు తగిలాయి. మాకు ఆందోళనగా వుంది. మీరు లాఠీఛార్జ్, వాటర్ క్యాననింగ్ ఎందుకు చేయవలసివచ్చింది? అదేమాదిరిగా పేదవారిపైన పోలీసు జులుం చేయించి గుర్రాలతో ఎందుకు తొక్కించారు? చాలా మంది మహిళలనైతే జుట్టుపట్టుకొని ఈడ్చి లాఠీ ఛార్జ్ చేశారు. పోలీసులు మహిళలపైన, పేదలపైన తమ ప్రతాపం చూపించి దౌర్జన్యం చేస్తున్నారు. ఎందుకు ఇంత భయంకరంగా పోలీసులు మహిళలపైన దౌర్జన్యం చేశారు? ఎందుకు ప్రతాపం చూపించారు? ఎందుకు లాఠీఛార్జ్ చేశారు? ఈ ఉద్యమాన్ని వాళ్లు ఇంకా ఉధృతం చేసేముందు మీరు ఒక్కసారి ఆలోచించి పేదవారికి ఒక ఆశ కల్పించండి. ఈ రోజు అసెంబ్లీ సమావేశాల తరువాత వారికి ఏదైనా ఒక మంచి ఊరట కలుగుతుందని, వారికి ఏదైనా ఒక హామీ లభిస్తుందని ఆశిస్తున్నారు. మీరు అసెంబ్లీలో సమాధానం చెప్పకపోతే వాళ్లకు నిరాశ కలుగుతుంది. మేం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్లస్థలాలివ్వమని మంత్రి గారు చెప్పారు. మీరు అలాంటివి ఎన్ని చేసినా మేం ఎంతమాత్రం ఈల్డ్ కాము, మీరు పోరాటాలతో ఏమీ సాధించలేరని ఇండైరెక్ట్‌గా మంత్రిగారు చెబుతున్నారు. మంత్రి గారు మా మీద కోపం పేదవారిపైన చూపిస్తున్నారు. మీరు పేదల భూములను లాక్కుని పెద్దలకు అమ్ముకుంటున్నారు. అలాంటి పెద్దల మీద మీరు మీ ప్రతాపం చూపించివుంటే నేను అభినందించేవాణ్ణి. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను పేదవారికి ఇచ్చే విషయం ఆలోచించాలని కోరుతున్నాను.

సా.4.20

ఒక నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్) : అధ్యక్షా, హైదరాబాదు రింగు రోడ్డు విషయంలో రైతుల దగ్గర సేకరించినటువంటి భూమికి మాత్రం తక్కువ రేటు ఇచ్చారు. నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను, ఎవరైతే ప్లాటింగ్ చేసే రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల వుంటారో వారి దగ్గర సేకరించిన భూమికి పుప్పాలగూడలో ఎకరానికి రూ. 16 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఇచ్చారు. అదే ప్రక్కన వుండే గౌడపల్లి, బొల్లారంలో రైతులకు ఎకరానికి రూ. 8 లక్షలు మాత్రమే ఇచ్చారు. గవర్నమెంటు ఇచ్చిన రిపోర్టు ప్రకారమే చెబుతున్నాను. రైతులకు ఇచ్చిన విషయంలో చాలా డిస్క్రిమినేషన్ వుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల భూములు, పెద్దపెద్ద నాయకుల భూములున్న చోట అంటే గచ్చిబౌలి నుంచి నానక్‌రామ్‌గూడ వరకు రింగు రోడ్డు విడ్త్ 250 అడుగులు మాత్రమే వుంది. నార్సంగి జంక్షన్ నుంచి శంశాబాదు వరకు అక్కడ 417 అడుగులుంది ఎక్కడైతే రైతులు భూములున్నాయో అక్కడ 500 అడుగులు వుంది. ఈ రింగు రోడ్డు నిర్మాణంలో నానా రకాల అవకతవకలు జరిగాయి. ప్రభుత్వం ప్రింట్ చేసిన రికార్డు వుంది, దాన్ని చూడవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

హైదరాబాదు విషయం నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. హైదరాబాదులో పేదల ఇళ్ల నిర్మాణం జరుగుతుందా? ఎప్పుడు జరుగుతుంది? రాజీవ్ గృహ కల్ప క్రింద 53 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆ 53 వేల మందికి ఇళ్లు కట్టిస్తున్నారా లేదా? భూమి ఎప్పుడు గుర్తిస్తున్నారు? భూమి

గుర్తించిన తర్వాత ఎప్పుడు నిర్మాణం ప్రారంభిస్తారు? మీ టెర్మ్ లోపల అంటే 2009 లోపల రాజీవ్ గృహకల్ప క్రింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇళ్లు ఇస్తారా, ఇవ్వరా? జెయన్‌యుఆర్‌ఎం అన్నది కేంద్ర ప్రభుత్వ స్కీము, దీని క్రింద సిటీలో 20 వేల ఇళ్లు కట్టవలసి వుంది. రూ. 80 వేల రూపాయలు కేంద్రం ఇస్తే, ఎనిమిది నెలల నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాదులో యూనిట్ కాస్ట్ ఇంతవరకు డిసైడ్ కాలేదు, పెండింగులోనే వుంది. ఎప్పటిలోగా యూనిట్ కాస్ట్ నిర్ణయించి హైదరాబాదులో జెయన్‌యుఆర్‌ఎం క్రింద ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తారు? హైదరాబాదుకు సంబంధించి ' ఇంటింటా ఆనందం ' అని చెప్పి ముఖ్యమంత్రి, హుడా ఛైర్మన్, మున్సిపల్ మినిష్టర్‌గారి ఫోటోలతో బోర్డులు పెట్టారు. హోర్డింగుకు ఒక ఇళ్లు కూడా కట్టలేదు. హుడా ఇళ్లు కడతారా కట్టరా? రాజీవ్ స్వగృహ పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల కోసం 1.70 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంతవరకు యూనిట్ కాస్ట్ ఫిక్స్ చేయలేదు. రాజీవ్ గృహకల్పలో యూనిట్ రేటు ఫిక్స్ చేయలేదు, జెయన్‌యుఆర్‌ఎం క్రింద చేపట్టే ఇళ్లకు సంబంధించి యూనిట్ రేటు నిర్ణయించలేదు . యూనిట్ రేటు ఫిక్స్ కాకపోతే ఎప్పటిలోగా ఏవిధంగా ఎప్పటిలోగా ఇళ్లు కడతారు? హౌసింగు బోర్డు తరపున హైదరాబాదులో ఇళ్లు ఏమైనా టేకప్ చేస్తున్నారా?

అధ్యక్షా, ఈరోజు 'కార్గిల్ డే ' . మనం పాకిస్తాన్‌తో యుద్ధం చేసిన సందర్భంగా, ఈ కార్గిల్ డే ను దేశవ్యాప్తంగా పాటిస్తున్నాం . ఈ డే సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యుద్ధంలో చనిపోయిన సైనికులకు ఐదు ఎకరాల భూమి ఇస్తామని గతంలో చెప్పడం జరిగింది. ఈ రాష్ట్ర నుంచి కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న యుద్ధ వీరులకు, అలాగే అమరవీరులకు భూములు ఇవ్వలేదు. ఈరోజు భూముల మీద చర్చ జరుగుతోంది కాబట్టి వారికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా హైదరాబాదులో ఇళ్ల నిర్మాణం గురించి స్పెసిఫిక్‌గా చెప్పాలి . చెప్పకపోతే హైదరాబాదులో చాలా ఆందోళన వస్తుందని, ఆ విషయాన్ని ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకుని చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఈవాల్టి డిస్‌కషన్‌కు సంబంధం లేకపోయినా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుగారు అడిగారు కాబట్టి ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించిన విషయం మళ్లీ చెబుతున్నాను. ఓబులాపురం మైనింగుకు సంబంధించి ఈవాళో రేపో మళ్లీ మైనింగ్ లీజు రెన్యువల్/ఎక్స్‌టెన్షన్ చేయబోతున్నారు, ఒక రూ. 50వేల కోట్ల ఆస్తి మళ్లీ పరాక్రాంతం అయిపోతుందని, ముందు రూ. 5కోట్లన్నారు, తర్వాత రూ. 50వేల కోట్లన్నారు, ఈ రూ. 50వేల కోట్ల ఆస్తులు నిలబెట్టుకోగలిగితే రాష్ట్రానికి అప్పు చేయవలసిన అవసరం వుండదు, రాష్ట్రానికి సంబంధించి రిసోర్స్ మోబిలైజేషన్ కోసం ప్రభుత్వ భూములు అమ్ముకోవలసిన అవసరం ఉండదు, కావలసిన ఆదాయం ఉంటుందని అన్నారు. అధ్యక్షా, విషయం ఏమంటే, ఈరోజు గానీ రేపు గానీ దీనికి సంబంధించిన మైనింగ్ లీజు రెన్యువల్ గానీ, ఎక్స్‌టెన్షన్ గానీ చేయనవసరం లేదు. కారణం ఏమంటే mining lease of Obulapuram Mining Company is valid till 2017.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అది కరెక్ట్ కాదు.

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : ఇది నాదగ్గర వున్న సమాచారం . ఇదేమైనా తప్పయితే, నేనే మళ్లీ అసెంబ్లీకి ఇన్‌ఫార్మ్ చేస్తాను. ప్రస్తుతం నా దగ్గర వున్న సమాచారం ఇది. మీదగ్గర ఏదైనా సమాచారం వుంటే ఇవ్వండి, I will get it verified.

డాక్టర్ నాగం జనార్థన్ రెడ్డి : (ఆవేశంగా) ఒట్టిగా ఏదో చెబితే ఎలా?

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : జనార్థన్‌రెడ్డిగారూ, ఆవేశాలు అవసరం లేదు, దయచేసి కూర్చోండి. ఎందుకు అంతగా ఆవేశపడుతున్నారు, బిపి పెరుగుతుంది, ఆవేశపడకండి. The Forest Clearance is valid up to 3.8.2007. The lessee is entitled for temporary working permission for one year after 3rd August since the lessee has already filed extension renewal application and paid all the fees including NPL (net profit value) of Rs.1.81 crore to the Forest Department and complied with all the conditions under Guideline No.417. The application seeking extension of Forest Clearance was filed to the Government of India and the same was cleared by the Ministry of Environment and Forests, New Delhi. The concerned application was filed and also cleared by the Ministry of Environment and Forests. Such clearance reached Andhra Pradesh Government. Necessary amounts were paid by the lessee for such clearance. The file was sent to Bangalore for issue of formal extension order. This is the information that I have.

ఇంకొకటి కూడా అన్నారు. అసలు ఇటువంటి లీజు ఇవ్వకూడదు, ఎక్స్‌టెన్షన్ ఇవ్వకూడదు, రెన్యువల్ ఇవ్వకూడదు, ఇదంతా గవర్నమెంటే చేస్తే బాగుంటుంది, గ్లోబల్ టెండర్స్ పిలవండని అన్నారు. ఇవన్నీ వారు ఎందుకు చేయలేదో, ఎందుకు పిలవలేదో నాకు తెలియదు మరి . 2017 వరకు వున్న మైనింగ్ లీజు ఇది. ఈరోజు దేవేందర్‌గౌడు గారు, చంద్రబాబు నాయుడుగారు చెబుతున్నారు, వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని . మైనింగ్ లీజులు ఇవ్వడం కాని, మైనింగ్ లీజులు ట్రాన్స్‌ఫర్ చేయడం గానీ ఇవన్నీ వాళ్లు అధికారంలో వున్నపుడు జరిగినవే . వారు అధికారంలో వున్నపుడు చేస్తే అన్నీ సక్రమంగా జరిగినట్లు, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తే తప్పు జరిగినట్లు భావించడం కరెక్ట్ కాదు.

సా.4.30

గవర్నమెంట్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం ఇచ్చిన మైనింగ్ లీజు దీని పక్కన ఉన్నది. దీనికి సంబంధించిన మైనింగ్ యాక్టివిటీస్ ఇంకా మొదలు కాలేదు. మొదలై ఉంటే ఇనీషియల్ స్టేజెస్‌లో ఉన్నాయి. గవర్నమెంట్ మైనింగ్ చేసే ఆలోచన లేదు. ఆ అవసరం లేదు. స్టేట్ ట్రేడింగ్ కార్పోరేషన్ ద్వారా ఐరన్ ఓర్ ఎక్స్‌పోర్ట్ చేద్దామని ఒక షిప్‌మెంట్ చేసి అందులో రు. 15 కోట్లు చేతులు కాల్చుకున్న విషయం మేము అధికారంలో ఉండగా జరిగిందా? మీరు అధికారంలో ఉండగా జరిగిందా? ఎప్పుడు జరిగింది?

(అంతరాయం)

దానికి సంబంధించి సిండికేట్ బ్యాంక్, స్టేట్ ట్రేడింగ్ కార్పోరేషన్‌కు గొడవలు జరుగుతున్నాయి. ది గవర్నమెంట్......... మైన్సుకు సంబంధించిన విషయాలన్నీ కూడా. దీని గురించి జవాబు చెప్పినప్పుడు చెప్పాను. మైన్సుకు సంబంధించిన మినరల్స్ వాల్యూ ఎడిషన్ మన రాష్ట్రంలో చేస్తే ఒక టన్ను ఐరన్ ఓర్........... అంటే టన్నుకు రు.2000 నుండి రు.2500 మధ్యలో ఉన్నాయి. ఫినిష్డ్ ప్రాడక్ట్ విలువ రు.30వేలు పైన ఉంటుంది. దానికి గాను గవర్నమెంట్‌కు వచ్చే టాక్సు నాలుగుశాతం వ్యాట్, పది శాతం సెంట్రల్ గవర్నమెంట్‌కు వెళ్లి ఎక్సైజ్ డ్యూటీ ద్వారా మన షేర్ మనకు వస్తుంది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ రెండు బిలియన్ టన్ను స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించిన సుమారు రు.800 కోట్లు ప్రతిసంవత్సరం ఆదాయం ఉంటుంది. అందుకు ఫ్యాక్టరీలు రావాలి. ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. గవర్నమెంట్‌కు ఆదాయం వస్తుందని చాలా గట్టిగా అంటున్నాము. బ్రాహ్మణి స్టీల్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా వారు అనుకున్న మేరకు పది

మిలియన్ కెపాసిటీతో స్టీల్ ఫ్యాక్టరీ పెడితే ప్రతి సంవత్సరం రు.5వేల కోట్లు ట్యాక్సు వస్తుంది. ఆ విధంగా టాక్సేషన్ పెంచుకునే ప్రయత్నం చేయాలి. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ఐరన్ ఓర్ డిపాజిట్సు చాలా లిమిటెడ్‌గా ఉన్నాయి. ఓబుళాపురంకు సంబంధించి ఈ మధ్య కాలంలో గవర్నమెంట్ మైనింగ్ లీజు ఇచ్చింది. దానికి సంబంధించి డిపాజిట్సు నాట్ ఈ వెన్......

(టిడిపి సభ్యులు ప్రతిపక్ష నాయకునికి మైకు ఇవ్వాలని వెల్ వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

నన్ను పూర్తి చేయనివ్వండి.

ఛైర్మన్ః దయచేసి కూర్చోండి. ముఖ్యమంత్రిగారిని పూర్తి చేయనివ్వండి. దిసీజ్......ఇందాక ఇచ్చాను. ప్రతిసారీ ఇలా చేయడం బాగలేదు. సి.ఎమ్.గారి రిప్లై తరువాత మాట్లాడండి.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR. SPEAKER: When Leader of the House is speaking, he will have certain privileges you should not disturb him. మీరు దయచేసి కూర్చోండి. వారిని పూర్తి చేయనివ్వండి. After that you can ask clarifications.

(టిడిపి సభ్యులు వెల్ వద్ద నుండి వారి వారి సీట్లకు వెళ్లి కూర్చున్నారు.)

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేని విధంగా ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు ఇవ్వాలని ఇందిరమ్మ కార్యక్రమంలో అత్యంత ప్రధానమైన అంశం ఇల్లు కట్టించే కార్యక్రమం . దానిలో భాగంగా ఈ మూడు సంవత్సరాలలో పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం లోపల అప్రతి ఇల్లు లేని కుటుంబానికి ఇల్లు కట్టించాలి. కొంతమందికి స్థలాలుంటే ఇల్లు లేకుండా ఉంది. వారికి ఇల్లు కట్టించాలి. కొంతమందికి స్థలం, ఇల్లు ఉండదు. వారికి స్థలంతోపాటు ఇల్లు నిర్మించే కార్యక్రమం చేయాలని చూస్తున్నాము. పోయిన సంవత్సరం 19 లక్షల ఇళ్లు మొదలు పెట్టే కార్యక్రమం చేస్తున్నాము. ఇందిరమ్మ ఫేజ్-1లో ఇప్పటికే దాదాపు ఏడు లక్షలు ఇళ్లు పూర్తి అయ్యాయి. కం .

సా.4.40

అధ్యక్షా, అట్లాగే ఇందిరమ్మ ఫేజ్-2కి సంబంధించిన వెరిఫికేషన్ మొదలైంది. మరొక రెండు నెలలకల్లా ఇందిరమ్మ ఫేజ్-2 వెరిఫికేషన్ పూర్తవుతుంది. అది పూర్తవుతూనే, పూర్తయిన మండలాలల్లో మొదలు పెట్టించే కార్యక్రమం చేస్తున్నాము. ఇందిరమ్మ ఫేజ్-3 కూడా, వచ్చే ఏప్రిల్‌లో తీసుకోవలసిన ఫేజ్-3 కూడా ఈ సంవత్సరం డిసెంబరు ఆఖరుకల్లా వెరిఫికేషన్ కార్యక్రమం పూర్తి చేసి .....

( '' గాడ్ బ్లెస్ యూ '' అని సభ్యుల నుండి ఆశీస్సులు )

థ్యాంకూ యూ, థ్యాంకూ యూ. ఇందిరమ్మ ఫేజ్-3కి సంబంధించిన వెరిఫికేషన్ ఈ డిసెంబరు లోపల పూర్తి చేసి ......

మిస్టర్ స్పీకర్ ః ఈవెన్, గాడ్ బ్లెస్ యూ అని మాట్లాడేటప్పుడు ఇంటరప్షన్ వద్దు, ఆ తరువాత చెప్పండి.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి ః ఇందిరమ్మ ఫేజ్-3కి సంబంధించిన వెరిఫికేషన్‌ను ఇప్పుడే ఎందుకు చేస్తున్నామంటే ముఖ్యంగా పట్టణాలకు సంబంధించిన ల్యాండ్ ఎక్విజిషన్ .....

('' ఎలక్షన్స్ వస్తున్నాయి కదా '' అని తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

సరేనయ్యా, ఎలక్షన్‌ల కోసమైనా మేము మంచి పనులు చేస్తున్నాము, మీకేమైనా అభ్యంతరమా? ఒక్కటి గమనించండి. మీరు ఎన్నికలు వచ్చినప్పుడు, తీరా ఎన్నికలకు నెలా, రెండు నెలల ముందు కోటి వరాలు మీరిచ్చారు. మేము అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల నుంచీ మంచి పనులు చేస్తూనే వున్నాము. మరి మేము మంచి వాళ్లమా, మీరు మంచి వాళ్లా? అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచీ చెప్పిన కార్యక్రమాలు చేస్తున్నామా, లేదా? ఉచిత కరెంటు నుంచీ మొదలు పెట్టాలా?

( అంతరాయం )

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః '' ఉచిత కరెంటు నుంచీ ఓబుళాపురం వరకూ ''

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ఇందిరమ్మ కార్యక్రమంలో ప్రధానమైన రెండు అంశాలలో మొదటిది హౌసింగ్. రెండవది పెన్షన్స్. బీద ప్రజలకు సంబంధించి ఈ రెండూ చాలా ప్రధానమైన అంశాలుగా వున్నాయి. ఎక్కడైనా, ఏ గ్రామానికి అయినా వెళ్లినప్పుడు ఇంతకు ముందు కాలంలో ఇళ్లు లేవు, పెన్షన్స్ లేవు అని ముందుకు వచ్చే వాళ్లు చాలామంది ప్రతి గ్రామంలో కనబడేవాళ్లు. రేషన్ కార్డులు కూడా. రేషన్ కార్డులు, పెన్షన్‌లు, ఇళ్లు అనేవి చాలా ప్రధానంగా చాలా గ్రామాలలో ఈ మూడు అంశాలూ కనబడేవి. ఎంత కష్టమైనా, వ్యయమైనా, ప్రయాస అయినా తప్పకుండా వీటిలో స్టాచ్యురేషన్ చేయాలని మేము అనుకున్నాం. ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేయాలి. పెన్షన్ రాని ప్రతి ఒక్కరికీ, అర్హత వున్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేయాలి. వృద్ధులకు గాని, వికలాంగులకు గాని, వితంతువులకు గాని అట్లాగే రేషన్ కార్డులు కూడా. అర్హత వున్న ప్రతి వారికీ కూడా రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం చేయాలి. రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేశాము అధ్యక్షా. ఇందిరమ్మ ఫేజ్-1లో కొత్తగా పది లక్షల పెన్షన్‌లు ఇచ్చాము.

( '' హైదరాబాద్‌లో ఇవ్వలేదు '' అని శ్రీ నాయని నర్సింహారెడ్డి నుండి అంతరాయం )

ఇస్తాము, హైదరాబాద్‌లో కూడా ఇస్తాము. వెరిఫికేషన్ జరుగుతుంది హైదరాబాద్‌లో. హైదరాబాద్‌లో, విజయవాడలో ఇంకా కొంత పెండెన్సీ వుంది. ఇళ్లు నిర్మించే కార్యక్రమం కూడా అంత సీరియస్‌గానే తీసుకున్నాము. పట్టణాలకు సంబందించి ల్యాండ్ ఎక్విజిషన్ కొంత కష్టంగా వుంటుందనే ఉద్దేశ్యముతోనే పోయిన సంవత్సరము పట్టణాలలో మొదలుపెట్టిన హౌసింగ్ కార్యక్రమం ఇళ్ల స్థలాలు ఎక్విజిషన్ చేయవలసి వచ్చి లేటయ్యి, దాదాపు అర్బన్ ఏరియాలలో ఒక లక్షా ఇరవై వేలు అనుకుంటూ, దాదాపు ఇంటి స్థలాలు అవసరమొచ్చి, ఒక లక్షా తొంభై మూడు వేలు అర్బన్ ఇందిరమ్మకు అదర్ దాన్ విశాఖ పట్టణం, విజయవాడ మరియు హైదరాబాద్ కాక. ఈ లక్షా పదివేలు, లక్షా ఇరవై వేలు ఇంటి స్థలాల ఎక్విజిషన్ కొంత లేటు అయినందు వలన ఈ అర్బన్ ఇందిరమ్మ ప్రోగ్రాం టేకప్ చేయడానికి కొంత లేటు అయింది. దీనిని దృష్టిలో

పెట్టుకొని ఇందిరమ్మ ఫేజ్ –3 కూడా ఈ సంవత్సరం డిశెంబరు లోపల మొదలుపెడుతున్నాము. కాబట్టి ల్యాండ్ ఎక్విజిషన్ కూడా తొందరగా పూర్తి కావాలనే ఉద్దేశ్యంతోటి నేను కోరుతున్నాను ఇందిరమ్మ ఫేజ్–1కి సంబంధించి ప్రతి బెనిఫిషియరీకి సంబంధించిన ఫోటోతో సహా వారికి సంబంధించిన డీటైల్స్ అంటే ఆ గ్రామం, లేకపోతే వార్డు, హౌస్ నెంబరు, వారికి సంబంధించిన ప్రధానమైన డీటైల్స్‌తో వెబ్‌సైట్‌లో పెట్టే కార్యక్రమం కూడా చేస్తున్నాము. గడచిన 5,6 మాసాలుగా రెండు,మూడు సార్లు ఎక్కడైనా పొరపాట్లు జరిగాయా? ఏ ఒక్క చోటైనా తప్పులు జరిగివుంటే చెప్పండి అని అన్ని న్యూస్ పేపర్లలో అడ్వర్టైయిజ్‌మెంట్ ఇచ్చాము. ఎవరికైనా ఇళ్లు లేకపోతే ఫేజ్–1లో మళ్లీ అడగండి. మళ్లీ అప్లయ్ చేసుకోండి, మరలా ఎంక్వయిరీ చేసి ఇస్తామని కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా లిస్ట్ అప్‌డేట్ చేసుకుంటున్నాము. ఈ రోజున చాలా మంది ప్రతిపక్ష పార్టీ నాయకులు అసలు 19 లక్షల నెంబరే టోటల్ బోగస్, కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబందించిన వాళ్లే దోచుకుంటున్నారు, లేకపోతే ఖద్దరు చొక్కాలు వేసుకున్న వాళ్లకు దోపిడీ కార్యక్రమం అయిపోతుంది.

( '' ఖద్దరు చొక్కాలు లేవులే '' అని టిడిపి సభ్యుడు శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి నుండి అంతరాయం )

మీ లీడరే చెప్పారయ్యా, కనుక్కో.. టోపీలు వున్నాయో, లేదో. అధ్యక్షా, నేను మనవి చేసేదల్లా ఒక్కటే. ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నప్పుడు, ఏ ఒక్క చోట అయినా సరే చిన్న పొరపాటు జరిగినా, మా దృష్టికి వచ్చినా వెంటనే యాక్షన్ తీసుకొనే కార్యక్రమం చేస్తున్నాము. మొత్తం మీద ఒకటి దయచేసి గమనించాలని కోరుతున్నాను.

రైతుల ఆత్మహత్యల దగ్గర నుండి కూడా మొదలుపెట్టి, ఎక్కడైనా రైతుల ఆత్మహత్య జరిగినప్పుడు, ఆత్మహత్య జరిగిందని ఒప్పుకోడానికి ఇబ్బంది వుండదు అధ్యక్షా మా ప్రభుత్వానికి. కాని ఇంతకు ముందు వున్న ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలు జరగలేదు అని చూపించే ప్రయత్నాలు చేశారు. మేము అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రైతుల ఆత్మహత్యలను కరెక్ట్‌గా రిజిస్టర్ చేసే కార్యక్రమం చేశాము. కాబట్టి మేము అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు మాసాలలో రైతుల ఆత్మహత్యలు చాలా ఎక్కువగా వున్నాయి. మేము తీసుకొనే మంచి కార్యక్రమాల వల్ల రైతుల ఆత్మహత్యలు తరువాత, తరువాత బాగా తగ్గిపోయాయి. కాని రైతుల ఆత్మహత్యలు ప్రాపర్‌గా రిజిస్టర్ చేసినందువల్లనే మొత్తం భారతదేశంలో యుపిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంతకు ముందు రైతాంగం తీవ్రమైన ఇబ్బందుల్లో కరువులో పడితే రైతుల యొక్క ఆర్థిక స్థితిగతులు బాగా తగ్గిపోయి, మొత్తం దేశంలో 31 జిల్లాలు ఈ ఫార్మర్స్‌కి సంబంధించి డిస్ట్రెస్ డిస్ట్రిక్ట్స్‌గా ఐడెంటిఫై చేస్తే, ఆ 31 జిల్లాలలో, మొత్తం భారతదేశంలోని 31 జిల్లాలలో 10 జిల్లాలు మన రాష్ట్రంలో వున్నాయి. దాదాపు 9,500 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేకమైన ప్యాకేజీగా ఈ 16 జిల్లాలకు అదనంగా సహాయం వచ్చింది. మేము నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నాము కాబట్టి వున్నది వున్నట్లు రైతుల ఆత్మహత్యలు జరిగాయని చెప్పి పారదర్శకంగా వ్యవహరించాము కూడా. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుండి అదనంగా ఒక ప్రత్యేకమైన ప్యాకేజీ వచ్చింది. అదే విధంగా హౌసింగ్‌లో కూడా ఎక్కడ తప్పులు జరిగినా కూడా ఇవాళ, రేపట్లో మొదటి ఫేజ్‌కి సంబంధించి ప్రతి బెనిఫిషియరీకి సంబంధించి డీటైల్స్ అన్నీ వెబ్‌సైట్‌లో పెడుతున్నాము. విలేజ్ వైజ్‌గా, వార్డ్ వైజ్‌గా, మునిసిపాలిటీ వైజ్‌గా వీటిని దయచేసి మీరూ చూడండి.
సా. 4.50

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి : సుబ్బారాయుడు గారు కూర్చోండి. పాలకొల్లు రైస్ మిల్ అనుకంట, నర్సాపురమా ! O.K పాలకొల్లు పోలీస్ స్టేషనా! Whatever it is. వరి ధాన్యం బియ్యం అయ్యేవి చూసాము కాని, బియ్యం వరి ధాన్యం అయ్యేవి చూసామా?

ఎందుకండీ? ఎందుకు ఊరికే మాట్లాడుతారు. కూర్చోండి సార్. ఎందుకంత ఉలిక్కి పడతారు. దయచేసి కుర్చోండి .

(అంతరాయం)

MR. SPEAKER: We are completing now. వారు పూర్తి చేస్తారు. Please sit down.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా,

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఆల్‌మోస్ట్ రెండు గంటలు క్లారిఫికేషన్స్‌కి అయ్యింది. Let the reply be completed. Please sit down. అవునండీ. నేను అందుకే చెప్పాను. ఒక వైపు ఆయన మాట్లాడుతుంటే ఇంటరప్ట్ చేస్తే ఎట్లా? Why do you create a situation to deviate? Subbarayudu garu, will you please sit down?

(అంతరాయం)

సుబ్బారాయుడు గారు మీరు కూర్చోండి. Why do you create a situation to deviate?

(INTERRUPTIONS)

ఇప్పుడు సమాధానం చెబుతున్నారు కదా. Almost రెండు గంటలు క్లారిఫికేషన్స్‌కి అయ్యింది. Let the reply come. Please sit down. సుబ్బారాయుడు గారు, బలరాం కృష్ణమూర్తి గారు, చెంగల వెంకట్రావు గారు please sit down. All of you please sit down. ఇప్పుడు సాయంత్రం 5.00 గంటలు అయ్యింది.

(INTERRUPTIONS)

డీవియేషన్స్ రాకుండా ఉండడానికి let us create cordial atmosphere. Please sit down.

(INTERRUPTIONS)

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఉన్నది ఉన్నట్లు మాట్లాడే ప్రభుత్వం, ఉన్నది ఉన్నట్లు అంగీకరించే ప్రభుత్వం, తప్పులు ఎక్కడైనే జరిగితే, తప్పులు తెలుసుకొని సరిదిద్దుకునే ప్రభుత్వం .......

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధనరెడ్డిచే అంతరాయం)

MR. SPEAKER: What is this Mr. Janardhan Reddy? This is not proper. If you want to say anything, you can seek permission and go on record. The Leader of the House is trying to enlighten the House. You cannot interrupt like this.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఎక్కడైనా తప్పు జరగొచ్చు. ఇంత పెద్ద ప్రోగ్రామ్‌లో ఏ చిన్న తప్పు జరిగినా, తప్పును వెంటనే తెలుసుకొని, దానిని సరిదిద్దుకునే ప్రయత్నం చెయ్యడం తప్పా? మా దృష్టికి వచ్చిన ప్రతి తప్పును సరిజేసే కార్యక్రమం చేసాము. సమస్యలు ఎక్కడ వస్తున్నాయంటే, ఇవ్వాళ సాచురేషన్ అనే కాన్సెప్ట్‌కి వెళ్లాము. ఏ గ్రామంలో అయినా ఇళ్లు లేని వారు ఎంత మంది ఉంటే, అంత మందికీ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేసాము. అందులో పార్టీలు, కులం అనేవి లేవు. అన్ని పార్టీలకు సంబంధించి ఉన్నాయి. గ్రామాలలో ఏడు శాతం గాని, పట్టణాలలో పది శాతం గాని ముస్లిమ్ మైనారిటీలకు ఇస్తున్న విషయాన్ని పట్టించుకోవడం లేదని మా అక్బరుద్దీన్ అన్నయ్య అన్నారు. అదేమి లేదు. సాచురేషన్ వచ్చినప్పుడు, ఎవరెవరికీ ఇళ్లు లేవో, వారికి... అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి, అన్ని పార్టీలకు రావాలని మా అభిప్రాయం. పచ్చ చొక్కాలు వేసుకున్నా సరే, మాకు ఏ విధమైన అభ్యంతరం లేకుండా చేస్తున్నాము. గ్రామాలలో ఎవరెవరికి అయితే ఇళ్లు లేవో అని ఎంక్వయిరీకి వెళ్లినప్పుడు మేము చూసాము. కొన్ని చోట్ల గ్రామాలలో గూడు మిద్దెలని ఉంటాయి. పేరుకే మిద్దలవి. గోడలు మట్టి గోడలు, పైన నాపరాళ్లు ఉంటాయి, ఆ నాపరాళ్ల మీద మట్టి పోసుకున్న ఇళ్లు . వాటిని గూడు మిద్దెలంటారు. తెలంగాణాలో ఏమంటారో నాకు తెలియదు. అటువంటి మట్టి మిద్దెలున్నవారు, మేము మరో ఇల్లు కట్టుకుంటాము, ఈ ఇల్లు డెమాలిష్ చేస్తామని రాయించుకుంటున్నారు. ఇల్లు డెమాలిష్ చేసుకొని అదే స్థలంలో ఒక మంచి సింగిల్ రూం కట్టుకోడానికి అయినా నలభై ఒక్క వేల రూపాయలు ఇస్తున్నాము. తనకున్న ఇంటిని తీసేసి అదే స్థలంలో సిమెంట్‌తో, కాంక్రీట్‌తో కట్టుకున్న 41 వేల రూపాయల ఇల్లు వేసుకోడానికి కూడా వెసులుబాటు కల్పించాము. సమస్య ఎక్కడొస్తుందంటే, కొన్ని చోట్ల నాది గూడు మిద్దె అని చెబుతుంటారు, ఆ గూడు మిద్దెను అట్లాగే పెట్టుకొని, దాని పక్కన గవర్నమెంట్ ఇచ్చిన ఇల్లు కట్టుకోవడమో లేదంటే గూడు మిద్దె పేరుతో అది ఒక మంచి మిద్దె అయినా కూడా అది మట్టి మిద్దె అని చూపించుకొని వచ్చిన అధికారులకు చెప్పుకొని, మేమిచ్చిన 41 వేల రూపాయలతో .....

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ కె. సుబ్బారాయుడిచే అంతరాయం)

సుబ్బారాయుడు ! దయచేసి, కామెంట్రీ ఆపితే బాగుంటుంది.

MR. SPEAKER: Mr. Subbarayudu please sit down now.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ కె. సుబ్బారాయుడిచే అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి : చెయ్యి ఇట్లా పెట్టావు కదా అందుకని అన్నాను. వేరే ఉద్దేశ్యంతో కాదు.

అధ్యక్షా, ఏదో విధంగా తప్పుడు లెక్కలు రాయించుకోడానికి అవకాశం ఉంది. ఇంకొక డేంజర్ ఉంది. ఎక్కడైనా గ్రామ సభలు పెట్టినా లేక మరొకటి పెట్టినా నిజంగా ఇల్లు లేని వారు నాకు ఇల్లు లేదని తప్పనిసరిగా రాయించుకుంటాడు. ఈ బార్డర్ లైన్ కేసులలోనో లేక మరో విధంగానో , గ్రామాలలో బాగా డామినేట్ చేసేవాడో, ఆ గ్రామంలో ఇల్లు ఉన్నవాడు రాయించుకుంటే గ్రామ సభల ద్వారా రాయించుకుంటే, అతనిని ఎందుకు వ్యతిరేకించాలని కొంతమంది ఉంటారు. ఎందుకులే అనవసరంగా రబస, వాడికి వస్తే వచ్చిందిలే, నాకైతే వస్తుంది కదా అని సంతోష పడే వారు ఉంటారు. ఇటువంటి చోట్ల తప్పులు జరగడానికి అక్కడక్కడా అవకాశలుంటాయి. తప్పులు జరిగాయి, మాకు ఇంటలిజెన్స్ రిపోర్ట్ వచ్చింది. మేము చేసిన ర్యాండమ్ సర్వేలో మూడు శాతం ఇటువంటి తప్పులు జరిగాయని రిపోర్ట్ వచ్చింది.

సా.5-00

మేం ఊరుకోలేదు.  దాదాపు మూడు శాతమైనా తప్పులు జరిగితే దానిని సరిదిద్దుకోవలసిన అవసరముందనే ఉద్దేశంతో బొత్స సత్యనారాయణగారు, వారి శాఖాధికారులు ఆలోచించి తప్పులు జరగకుండా చూస్తున్నారు. ఏ ఒక్క చోటైనా ఇటువంటి పొరపాట్లు జరిగితే అల్టిమేట్‌గా బాధ్యత వహించాల్సింది అధికారులే. ఆ పొరపాటు రేపుగానీ, ఎల్లుండిగానీ తెలిసినా కూడా దానికి బాధ్యత వహించాల్సింది స్థానికంగా ఉండే హౌసింగ్ శాఖకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ మాత్రమే. కానీ తరవాత ఎప్పుడో ఎంక్వయిరీ జరిగి అందులో అతను చేసిన లబ్దిదారుల ఎంపికలో పొరపాటు జరిగిందని అతనిమీద చర్య తీసుకొంటే పాపం చిన్న ఉద్యోగి ఇబ్బంది పడతాడనే ఉద్దేశంతో లబ్దిదారుల గురించి వాలంటరీ డిక్లరేషన్ తీసుకోమని నిబంధన పెట్టాం. ఎందుకంటే సిస్టంలోనే ఆ విధానం ఉంది కావున తప్పులు జరగకుండా ఉండడంకోసం వాలంటరీ డిక్లరేషన్ పెట్టడం జరిగింది. ఇది తప్పా అధ్యక్షా? మా దృష్టికి వచ్చిన ప్రతి చిన్న పొరపాటుకు కారణమైన అధికారిమీద చర్య తీసుకొన్నాం, ఇది తప్పా? పారదర్శకంగా పనిచేసే ప్రయత్నం మేం చేస్తున్నాం కాబట్టి దేనికీ భయపడాల్సిన పని మాకు లేదు. గడచిన మూడు సంవత్సరాలలో భూములకు సంబంధించి గానీ, ఇతర ఆరోపణలు ఎన్ని వచ్చినా కూడా మేం జంకలేదు. మేం ఎన్నో సీబీఐ ఎంక్వయిరీలు వేశాం. ఔటర్ రింగ్‌రోడ్ విషయంలో సీబీఐ ఎంక్వయిరీ మరియు జుడిషియల్ ఎంక్వయిరీ కలిపి వేశాం.

(కానీ రిపోర్టులు రాలేదు అంటూ తెలుగుదేశం సభ్యులు కామెంట్ చేశారు)

ఎంక్వయిరీ జరుగుతోంది, రిపోర్టు వస్తుంది. ఎండోమెంట్ భూములకు సంబంధించి అవకతవకలు జరిగాయంటే ఎంక్వయిరీ వేసిన తరువాత ఆ రిపోర్టు కూడా వచ్చింది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఆ రిపోర్టులు సభ ముందు ఉంచమనండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః గత అసెంబ్లీ సమావేశంలో మూడు ఎంక్వయిరీలు వేశాం. రఘురాం సిమెంట్స్ మీద, సూర్యప్రకాశరావుగారి గురించి ఈరోజు చంద్రబాబు నాయుడుగారు చెప్పారే, దాని గురించి ఎంక్వయిరీ వేశాం. తప్పులు జరిగాయంటే చూడడానికి మాకేమీ అభ్యంతరం ఏమీ లేదు. మేం చిత్తశుద్ధితో పనిచేస్తాం కాబట్టి లోపాలు ఒకటి రెండు జరిగినా భయపడాల్సిన అవసరం మాకు లేదు. వారు ఏ ఎంక్వయిరీ కావాలంటే ఆ ఎంక్వయిరీ వేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో నాకు తెలిసి ప్రభుత్వంపైన వచ్చిన ఆరోపణలపైన కనీసం 12, 14 ఎంక్వయిరీలు వేశాం. ప్రాజెక్టుల మీద గానీ, లేకపోతే భూముల మీద గానీ, ఎండోమెంట్స్ భూముల విషయంలో గానీ, మైనింగ్ లీజుల విషయంలోగానీ, ఔటర్ రింగ్‌రోడ్ విషయంలోగానీ దాదాపు పన్నెండు, పద్నాలుగు ఎంక్వయిరీలు వేశాం. తొమ్మిది సంవత్సరాలు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా వారిమీద వచ్చిన ఎన్ని ఆరోపణలకు ఎన్ని ఎంక్వయిరీలు వేశారో దయచేసి చెప్పమనండి. పొరపాటున కోర్టుద్వారానో, మరో విధంగానో ఏదైనా ఎంక్వయిరీ వస్తే దానిమీద స్టే ఉత్తర్వులు తెచ్చుకొని, టెక్నికల్ గానో, మరో విధంగానో కోర్టులకు వెళ్లి ఆపుకొనే ప్రయత్నాలు చేశారా? లేదా? అని మీద్వారా అడుగుతున్నాను. మాకు ఏ విధమైన భయం లేదు కాబట్టి వచ్చిన ప్రతి ఆరోపణపై ఎంక్వయిరీ వేశాం. ఉదయం చంద్రబాబు నాయుడు గారు చాలా సేపు మాట్లాడారు. క్యాష్ అండ్ క్యారీకి ఇచ్చిన లీజు విషయాన్ని, ఉప్పల్‌లో టెక్స్‌టైల్ పార్క్‌కు ఇచ్చిన విషయం మాట్లాడారు కానీ ఐఎంజీ విషయమే మాట్లాడలేదు. ఆ కేటాయింపు చాలా కరెక్ట్‌గా జరిగింది. వెయ్యి ఎకరాలు ఎకరం కేవలం ఇరవై ఐదు వేల రూపాయలకు ఇచ్చారు.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను మరలా మనవి చేస్తున్నాను. మేం పారదర్శకంగా కార్యక్రమాలు చేస్తున్నాం, చిత్తుద్ధిగా చేస్తున్నాం కావున మేం ఎవరి దగ్గర పాఠాలు నేర్చుకోవలసిన పనిలేదు. ఆ విధంగా పనిచేస్తున్నాం కాబట్టే రాష్ట్రం సుభిక్షంగా ఉంది, దేవుడు కూడా ఆశీర్వదిస్తున్నాడు.

(కాంగ్రెస్ సభ్యులనుంచి చప్పట్లు)

ఆ విధమైన స్ఫూర్తితో ఇందిరమ్మ ఫేజ్-1ను మొదలుపెట్టాం. మా మిత్ర పక్షాలను కోరుతున్నాను. మనమందరం కూడా కలిసి ఎన్నికల్లో పోటీ చేశాం.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ కె.సుబ్బారాయుడు నుంచి అంతరాయం)

మీ కామెంట్స్ కొంచెం ఆపవయ్యా. కొంచెం ఆపు.

మిస్టర్ స్పీకర్: సుబ్బారాయుడుగారూ, మీరు ముందు సీటులో కూర్చున్నారు. ఆ సీటు ప్రభావం మీమీద పడుతుంది. దయచేసి మీరు మీ సీటుకు వెళ్లండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇవాళ నేను మా మిత్ర పక్షాలను కోరుతున్నాను. అప్పటి అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై మనం కలసి పోరాటాలు జరిపి, కలసి ఎన్నికల్లో పోటీ చేసి అధికారంలోకి వచ్చాం. ఇప్పుడు మా ప్రభుత్వం ఏమైనా తప్పుడు కార్యక్రమాలు చేస్తుంటే దయచేసి మాకు చెప్పండి. We will rectify.

శ్రీ నాగం జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు చెప్పాం కదా సర్.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: మిమ్ములను కాదు, మా మిత్రపక్షాలను అడిగాను.

(ఈ దశలో శ్రీ నాగం జనార్ధనరెడ్డి సభ నుంచి నిష్క్రమించారు)

Big relief. అధ్యక్షా, నేను కమ్యూనిస్టు పార్టీలకు చెందిన శాసనసభ్యులను కోరుతున్నాను. ఇందిరమ్మ గ్రామాలు మొదటి దశ, రెండవ దశ, మూడవ దశ – అలా మూడు విడతలుగా చేపడుతున్నాం. మొదటి దశ కింద ఎంపికైన లబ్ధిదారులపేర్లు వెబ్‌సైట్లో పెడుతున్నాం. రెండవ దశ మరో నెల రోజుల్లో మూడవ దశ డిసెంబర్ నెలలో తప్పనిసరిగా వెబ్‌సైట్లో పెడతాము. ఏ ఒక్కరికైనా కూడా పొరపాటు జరిగినా మీకు ప్రతి గ్రామంలో మీకు ఆర్గనైజేషన్స్ ఉన్నాయి కావున వెరిఫై చేయించుకోవచ్చు. వెబ్‌సైట్‌ను కూడా బాగా పాపులరైజ్ చేస్తున్నాం. అన్ని రాజకీయ పార్టీలవారిని కూడా వెరిఫై చేసుకోమని చెబుతున్నాను. వెబ్‌సైట్ చూసుకొని ఏ ఒక్క చోటైనా ఒక చిన్న పొరపాటు జరిగినా మాకు తెలిపినచో అందుకు కారకులమీద చర్యలు తీసుకుంటాం. అల్టిమేట్‌గా మా ఉద్దేశమేమంటే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలంతోబాటు ఇల్లు ఇవ్వాలి. అర్హత లేని ఏ ఒక్కరికీ గృహం కేటాయించబడరాదు. సాచ్యురేషన్ అర్థం అదే. ఇందులో మొత్తం అంచనా పందొమ్మిది లక్షలు. రెండవ దశ, మూడవ దశ కలుపుకుని రెండు లక్షలు ఎక్కువ కావచ్చు, తక్కువ కావచ్చు. ఇప్పుడున్న ప్రధాన సమస్య ఇండ్లు, ఇండ్ల స్థలాల గురించి. దీనికి కారణమేమంటే గడచిన కొన్ని సంవత్సరాలుగా గ్రామాల నుంచి ప్రజలు పట్టణాలకు ఎక్కువగా వలస వచ్చారు. దీనితో పట్టణాలలో ధరలు ఎక్కువగా పెరిగాయి. గ్రామాలలో కూడా పెరిగాయి. పట్టణాలలో మధ్యతరగతికి చెందినవారు కనీసం ఇంటి స్థలం కొనాలన్నా అందుబాటులో లేకుండా ఉన్నాయి కాబట్టి మధ్యతరగతివారితోబాటు బలహీనవర్గాలకు కూడా ప్రత్యేకమైన ఇండ్లు నిర్మించే కార్యక్రమం

చేపట్టాం. పట్టణాలకు సంబంధించి కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లు రాజీవ్ గృహకల్ప మొదలుపెట్టాం. తరువాత దానిని అప్‌గ్రేడ్ చేసి రాజీవ్ స్వగృహ అని అంటున్నాం. రాజీవ్ గృహకల్పలో ముందుగా రెండు లక్షల ఇల్లు నిర్మాంచాలని ప్రయత్నం చేశాం. కానీ బ్యాంకర్స్‌కు సంబంధించి లబ్దిదారులకు సంబంధించిన సమస్యలవలన అల్టిమేట్‌గా రాజీవ్ గృహకల్పలో 66 వేల ఇల్లు మాత్రమే మొదలుపెట్టాం. అప్లికేషన్లు తీసుకున్న వారి దగ్గర మిగిలిన గృహాలను రాజీవ్ గృహకల్ప ద్వారా ఇవ్వలేకపోతే రెగ్యులర్ వీకర్ సెక్షన్స్ హౌసింగ్‌లోకి తీసుకున్నాం. రెండు లక్షల గృహాలు కడదామనుకున్నది హైదరాబాదులోనే మాత్రమే కాదు రాష్ట్రం మొత్తంలో కట్టాలని అనుకున్నాం .

సా.5.10

66వేల ఇళ్లు గ్రౌండ్ చేశాము, రాజవ్ గృహ కల్ప ద్వారా ఇందులో 30 వేల ఇళ్లు ఇప్పటికే పూర్తి అయ్యాయి. మిగిలినవి అన్ని కూడా పూర్తి చేసి 4,5 మాసాల్లో 66 వేల మందికి ఇళ్లు హ్యాండ్‌ఓవర్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. దాదాపు 860 కోట్ల రూపాయల ప్రోగ్రాము. ఇప్పుడు రాజవ్ గృహకల్పకు ఇంకొంత ముందుకుపోయి రాజీవ్ స్వగృహ అనే కార్యక్రమాన్ని పెట్టాము. మీరు కలలు కనండి, మేము సాకారం చేస్తామన్నాము. ఎస్సైన్‌మెంటు ఇచ్చాము వాస్తవమే, మేము కాదనడం లేదు. రాజవ్ స్వగృహ అనేది కాస్ట్లీ . వీకర్ సెక్షన్సు హౌసింగ్ టోటల్ ఫ్రీగా వచ్చేది అది చేస్తున్నాము. అదిగాక దాంట్లో ఎల్జిబుల్టి లేని వాళ్లు ఉంటారు. వాళ్ల గురించి ఈరాజవ్ స్వగృహ ప్రోగ్రాము. వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రాము పూర్తిగా ఆదాయం తక్కువ ఉన్న వర్గాల వారికి సంబంధించినదే అది. వాళ్లకి సంబంధించి జె.ఎన్.యు.ఆర్.ఎం .ప్రోగ్రాము జరుగుతున్నాయి. సిటీస్‌లో విశాఖపట్టణం, విజయవాడ, గ్రేటర్ హైద్రాబాదు గురించి ఇంతకు ముందు మాట్లాడారు. గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడుతూ ఇంతకుముందు వాంబేలో అంతో, ఇంతో జరగేది ఇప్పుడు ఎక్కడ జరగడంలేదని పద్ధతిలో కొంతమంది మాట్లాడినారు అది నిజం కాదు. 1995 నుంచి 2004 వరకు చూసుకుంటే గ్రేటర్ హైద్రాబాదులో ఆ 10 సంవత్సరాల కాలంలో కట్టిన మొత్తం ఇళ్లు 27,389. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 3 సంవత్సరాలలో గ్రేటర్ హైద్రాబాదులో రాజవ్ గృహ కల్పకు సంబంధించిన ఇళ్ల గురించి మాట్లాడడం లేదు. ఇప్పటికి పూర్తి అయిన ఇళ్ల మటుకే details of the houses completed in the last three years - 50,906. అంతకు ముందు 9,10 సంవత్సరాల కాలంలో27,389 ఇళ్లు కడితే ఈ మూడు సంవత్సరాలలో50,906 ఇళ్లు కట్టాము. విశాఖపట్టణంలో అంతకుముందు 10 సంవత్సరాలలో 11,738 ఇళ్లు కడితే ఈ 3 సంవత్సరాలలో 21,402 ఇళ్లు కట్టాము. విజయవాడకు సంబంధంచినంతవరకు అంత బాగాలేదు. విజయవాడలో mostly because of land acquisition problem. విశాఖపట్టణంలో ల్యాండ్ ఎక్విజిషన్ ప్రాబ్లమ్ అంతలేదు. హైద్రాబాదులో అంతలేదు. విజయవాడలో బాగా ఎక్కువగా వున్నది. కాబట్టే విజయవాడలో అంత ప్రోగ్రాము బాగా జరగలేదు. విజయవాడలో అంతకుముందు 10 సంవత్సరాలలో 10,085 ఇళ్లు కడితే ఈ 3 సంవత్సరాలలో 6,030 ఇళ్లు కట్టాము. మా కాన్‌సెప్టు ఏమంటే బీదవానికి ఇల్లు రావాలనే ఉద్దేశ్యంతో ఇది పైలెట్ ప్రోగ్రాముగా చేస్తున్నాము. ఇంత ప్రోగ్రాములోనేను అల్లా మనవిచేసేది ఏమంటే ఎక్కడైనా తప్పులు జరిగితే మాకు చెప్పండి వుయివిల్ రెక్టిఫై మరి ముఖ్యంగా మిత్రపక్షాలకు సంబంధించి ప్రత్యేకంగా కోరుతున్నాను. ఈ 3 ఫేజ్‌లకు సంబంధించిన లిస్టులు అన్ని మీకు వచ్చేస్తున్నాయి. ఈ నెలాఖరుకు అల్లా ఫస్టు ఫేజ్‌కు సంబంధించిన లిస్టు వెబ్‌సైట్‌లో వుంటుంది. వచ్చే నెలాఖరికి 2వ ఫేజ్ సంబంధించిన లిస్టు వెబ్‌సైట్‌లో వుంటుంది. 3వ ఫేజ్‌కు సంబంధించిన లిస్టు డిసెంబరు చివరికల్లా వుంటుంది. హైద్రాబాదు, విజయవాడ, విశాఖపట్టణం తప్ప మిగిలిన మొత్తం స్టేట్ వాటికి సంబంధించిన లిస్టు. కాబట్టి మీరందరు దయచేసి చూడండి. అసెంబ్లీ నియాజకవర్గాలకు సంబంధించిన శాసన సభ్యులు,

ప్రజాప్రతినిధులు చూడండి. రాజకీయ పార్టీలు అన్నిటికి సి.డి.లు  కూడా సప్లయి చేస్తాము.   చాలామటుకు సమస్య పోతుంది. వీకర్‌సెక్షన్సు హౌసింగ్ ఎంటైర్ స్టేట్ ఎక్కడైనా తప్పులు జరిగివుంటే మాకు చెప్పండని కోరుతున్నాను. తప్పులు జరిగితే చెప్పండి కరెక్టు చేసుకుందాము.   ఇందులో ఏ మాత్రం తేడా వుండకూడదు. రెండవది వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్య. ఈ వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్య రెవెన్యూ శాఖ మంత్రిగారు చాలా డిటేల్డుగా చెప్పారు.   ఒక ప్రత్యేకమైన కార్యక్రమంగా భూయజ్ఞం తీసుకున్నాము.  ఇది గడిచిన 4,5 మాసాలుగా చెప్పిన మాట మేరకు గవర్నమెంటు ఎసైండ్ ల్యాండ్స్ దాదాపు 48 లక్షల ఎకరాలు వుంటే ఇప్పటికే దాదాపు 46 లక్షల ఎకరాలకు ఎసైండ్ భూములకు సంబంధించి వెరిఫికేషన్ పూర్తి చేశాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు ఎసైండ్ భూములు డిస్ట్రిబ్యూషన్ గురించి చెబుతున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, భూములకు సంబంధించిన సమస్య నేను అల్లా మనవిచేసేది ఏమంటే ఈ 5 లక్షల  ఎకరాలకు సంబంధించి అన్యాక్రాంతం  అయినాయని అనుమానం వచ్చింది.  వీటికి సంబంధించిన కార్యక్రమం జరుగుతోంది. నోటీసులు ఇచ్చే మంచి  కార్యక్రమం జరుగుతుంది.   ఇప్పటికే 4 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. 20వేలకు పైగా ఇప్పటికే ఫిజికల్‌గా పొసిషన్ తీసుకోవడం జరిగింది.   మళ్లీ రైట్‌ఫుల్ ఓనర్సుకు ఇవ్వడం కాని లేకపోతే ప్రభుత్వం తీసుకోవడం కాని కార్యక్రమాలు జరుగుతున్నాయి.  నేను మనవిచేసేది మా మిత్ర పక్షాలకు వీటికి సంబంధించిన పోరాటలు ఎందుకు చేస్తారు. మీరు పోరాటాలు అంటే ఇంకొరికి ఇన్‌కన్‌వీయన్స్‌లేని పోరాటాలు చేస్తే ఫర్వాలేదు, మాకు అభ్యంతరం లేదు. సమ్ సార్ట్ ఆఫ్ రాస్తారోకోలు అటువంటివి కాకుండా ఇంకొకరి పొలాల్లోకి పోయి జండాలు అటువంటివి పాతకుండా సత్యాగ్రహం చేయడం మంచిది. మహాత్మాగాందీగారు చూపించిన పద్దతి నేను కాదనడం లేదు.  కాని సత్యాగ్రహంతోపాటు మళ్లీ తాసీల్దార్ ఆఫీసు మీద దండ యాత్రలు, అవి ఇవి వీటితోనే ఇబ్బంది వస్తుంది.  మేము అల్లా కోరుతున్నది పోరాటాలు చేయవలసిన అవసరంలేదని కోరుతున్నాను.   ఇది స్పందించే ప్రభుత్వం కాదా అంటున్నాము మేము. మీరు భూములను ఐటింటిఫై  చేయండి, ఫలనా భూములు  అన్యాక్రాంతం అయ్యాయిఅని చెప్పి మాకు చెప్పండి, అన్నిటికంటే ప్రధానమైన సమస్య ఎక్కడ వుంది అంటే, మా రెవెన్యూశాఖ మంత్రిగారు చెప్పారు.  ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులోను ప్రతి మండలంలోను ఈ ఎసైన్‌మెంటు కమిటీస్ ఉన్నాయి. ఈ ఎసైన్‌మెంటు కమిటీలు సక్రమంగా పనిచేస్తే సమస్య చాలా మటుకు తగ్గిపోతాయి. ఎక్కడైనా తప్పులు జరిగితే మండల లెవెల్లో తెలియకుండా పోయే సమస్యనే వుండదు. ఈ మండలాల్లో అన్ని పార్టీలకు సంబంధించిన ఎసైన్‌మెంటు కమిటీలు ఉన్నాయి. అసైన్‌మెంటు కమిటీల్లో చైర్మన్‌లుగా  ఎం.ఎల్.ఏలు, చాలామంది ఎం.ఎల్.ఏలు మా పార్టీకి సంబందించిన వాళ్లు ప్రతిపక్షానికి సంబంధించిన వాళ్లు కొంతమంది ఉండవచ్చు.

శ్రీ నోముల నరసింహ్మయ్య: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పేది ఏమంటే ఎసైన్‌మెంటు కమిటీల్లో నియోజకవర్గ స్థాయిలో అన్నిటిని తీసుకువెళుతుందని చెబుతున్నారు.  అసలు భూమి వుంటే కదా? మీ అధికారులు భూములు అన్నిటిని ఎసైన్‌మెంటు కమిటి లోపలకి తేవడంలేదు.  96 పనులు పెట్టిన తరువాత అన్యాక్రాంతమైన భూములు గురించి  పట్టించుకోకపోతేనే కమ్యునిస్టులు విధిలేక  జండాలు పాతున్నారు.  అది తప్పు పడితే ఎట్లా? అందుకని స్వతంత్ర ప్రతిపత్తి గల ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ కోసం, మేము గుర్తించిన దానిని

చూడమని చెబుతున్నాము. ఇళ్లలో జరిగిన దగా కోసం మేము చెబుతున్నాము. మీవల్ల అయిందనడం కాదు, మీరు 20 వేలో, 60వేలో, ఇళ్లకు సంబందించి ఒక స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన కమిటిని వేయమంటున్నాము.
సా.5.20

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మేము అన్నీ చేస్తున్నాం కదా పోరాటాలు ఎందుకు అంటున్నారు. అసలు మేము అనేక రిప్రజేంటేషన్స్ చేసిన తర్వాతేనే, మేము పోరాటలు చేయవలసి వస్తోంది. ఈ సభ ద్వారా మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి చెప్పదలచుకున్నాను. అసలు వేము వెళ్లిన భూముల్లో పట్టా భూములు ఉన్నాయా? మేము వెళ్లిన భూములు ప్రభుత్వ భూములు, ఎవరికీ పంచకుండా అన్యాక్రాంతమైన భూములు. పెద్ద పెద్ద వాళ్లు ఆక్రమించుకున్న భూముల్ని వెలుగులోకి తీసుకుని వచ్చాము. వాటి గురించి మీరు పట్టించుకుని, ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల్గిన ఒక కమీషన్‌ను వేయండి. భూమి లేదంటే, భూమి చూపిస్తున్నాము. దానికి సంబంధించి, మరియు గృహ నిర్మాణాలకు సంబంధంచి కమీషన్ వేయండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, చాడా వెంకటరెడ్డిగారికి తెలిసి జరిగిందో, తెలియక జరిగిందో నాకు తెలియదు కాని, నేను కరీంనగర్ జిల్లా పర్యటనకు వెళ్లినపుడు అక్కడ కొంత మంది నాతో చెప్పారు ఏదో హైస్కూల్ గ్రౌండులో కూడా జండాలు పాతారన్నారు. అనవసరంగా ఎందుకు చేస్తున్నారు? కృష్ణా జిల్లాలో -- మీరు కాదు, సిపిఐ(ఎం)పార్టీకి సంబంధించిన భూఆక్రమణలో అన్యాయంగా ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఒకరు హార్ట్ అటాక్‌తో, మరొకరు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు....

(శ్రీ పి. రామయ్య, శ్రీ నోముల నర్సింహయ్యల నుండి అంతరాయం)

I am not trying to make it a political issue with you in this House. వాళ్లు అర్హత గల్గిన వాళ్లే. వాళ్ల కుటుంబ సభ్యుల్ని పిలిచి ఎంక్వయిరీ చేసి, కలెక్టరుతో మాట్లాడి ఆ కుటుంబాలకు సంబంధించి ల్యాండ్స్ రెగ్యులరైజ్ చేయమని చెప్పాను. వాళ్లు పేద వాళ్లు. వాళ్లు అర్హత కల్గిన వాళ్లు. అటువంటి వారు చచ్చిపోవలసిన పరిస్థితి వచ్చింది. I don't want to make it a issue here.

శ్రీ పి. రామయ్య : కావాలంటే ఎంక్వయిరీ జరిపించండి........

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : నేను అందుకే చెపుతున్నాను రామయ్యగారూ. I am not trying to make it a issue here. దాన్ని వదిలివేద్దాము. ప్రధానంగా మా మిత్రపక్షాలు కోరుతున్నది ఏమిటంటే, ఒక కమీషన్‌ను ఏర్పాటు చేయమని. మాకేమి అభ్యంతరం లేదు. ఛీఫ్ కమీషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో ఒక ప్రత్యేక కమీషనర్‌ను అపాయింట్ చేయడం జరుగుతుంది. ఇప్పుడే మా మంత్రిగారు చెప్పారు ఇప్పటికే అయిదు లక్షల ఎకరాల్ని ఐడెంటిఫై చేశామని. ఈ అయిదు లక్షల ఎకరాల గురించి మాకెవ్వరూ చెప్పలేదు కదా ! ఇప్పుడున్న ప్రభుత్వ యంత్రాంగమే కదా చేసింది. దీన్ని ఇంకా ఫోకస్డ్‌గా చేయడానికి ప్రయత్నం చేయండని అంటున్నారు. మాకేమి అభ్యంతరం లేదు. స్పెషల్ కమీషనర్‌ను అపాయింట్ చేస్తాము. ఫైన్.

(శ్రీ టి. వీరభద్రం నుండి అంతరాయం)

MR. SPEAKER: You have put forward a demand. ప్రభుత్వం నుండి వచ్చే అనౌన్స్‌మెంట్ ఏముందో పూర్తిగా వినండి. Let the CM reply.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అంతేకాక, మరో ప్రధానమైన డిమాండ్ అడుగుతున్నారు అధ్యక్షా. ఎక్కడెక్కడ అయితే ఆక్రమణలు చేసి ఇళ్లు నిర్మించుకున్నారో, ఎవరయితే పేద వాళ్లు నిర్మించుకున్నారో వాటన్నింటిని రెగ్యులరైజ్ చేసే కార్యక్రమం చేయమంటున్నాము. నిన్న కూడా మా కంకిపాడు ఎమ్మెల్యే నెహ్రూ నాతో మాట్లాడుతూ విజయవాడలో కాల్వ గట్ల మీద, కొండల మీద ఇళ్లు కట్టుకున్నారు వాటన్నింటిని రెగ్యులరైజ్ చేయండని అడిగారు. అధ్యక్షా, సమస్యల్లా ఏమిటంటే, వాటిని రెగ్యులరైజ్ చేయడానికి there is a High Court Order which is coming in the way. దాన్ని వెకేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఎంత తొందరగా ఆ హైకోర్టు ఆర్డర్‌ను ఓవర్‌కమ్ చేసుకోగల్గితే, వెకేట్ చేసుకోగల్గితే అంత తొందరగా గవర్నమెంట్‌కు అభ్యంతరం లేని వాటిని,రెగ్యులరైజ్ చేయగల్గిన ప్రభుత్వ భూములు, పేద వాళ్ల ఆక్రమణలో ఎక్కడెక్కడ అయితే ఉన్నాయో వాటిని, అవే కాకుండా మిడిల్ క్లాస్ వరకు 200,400,500,600 గజాల వరకు కూడా ఆక్రమణలో ఉన్న వాటిని కూడా రెగ్యులరైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. హైదరాబాద్ చుట్టుప్రక్కల అయితే ఇవి చాలా ఎక్కువుగా ఉన్నాయి. ఇవన్నీ గత పది, ఇరవై సంవత్సరాల నుండి ఆక్రమణలో ఉన్నాయి. కొందరు తెలియక కొన్నారు, కొందరు అమాయకంగా కొన్నారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల అయితే ఓనర్‌షిప్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. అలా ఇళ్లు కట్టుకున్న వాటన్నింటిని తప్పకుండా రెగ్యులరైజ్ చేయవలసే వస్తుంది.

అధ్యక్షా, కేసులకు సంబంధించి మాట్లాడారు. ఏ ఒక్కరి మీద అయినా కేసులు పెట్టాలని మాకెందుకు ఉంటుంది అధ్యక్షా? వాళ్లను జైలుకు పంపించి, వాళ్లను ఇబ్బంది పెడితే మాకేమి వస్తుంది అధ్యక్షా? కాని గవర్నమెంట్‌కు ఒక బాధ్యత ఉంటుంది కదా . శాంతిభద్రతలు మేయిన్‌టేయిన్ చేయవలసి ఉంటుంది కదా ! ఈవేళ చాల చోట్ల ఎమ్ఆర్ఓ ఆఫీసుల మీద దాడులు చేస్తున్నారు. లేకపోతే పోలీసుల మీద దౌర్జన్యాలు చేయడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అధ్యక్షా అటువంటివి జరిగినపుడు కేసులు పెట్టకుండా ఎట్లా ఉంటాము? కేసులు పెట్టకుండా ఉంటే మరి ముఖ్యంగా శాంతిభద్రతల ఇబ్బందులు వస్తే మళ్లీ మీరే అంటారు ఈ గవర్నమెంట్ శాంతిభద్రతలు మేయిన్‌టేయిన్ చేయలేకపోయిందని.

శ్రీ టి. వీరభద్రం : మూడేళ్ల కిందట మనమేమి అన్నాము?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఏమన్నామండీ?

శ్రీ టి. వీరభద్రం : ఆ కేసులు పెట్టడం తప్పు అని ఆనాడు మనమిద్దరం అన్నాము....

(అంతరాయం)

MR. SPEAKER: Final reply is coming from the Government.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పటికైనా ఇటువంటి కార్యక్రమాలు కాకుండా, మీ పోరాటాలు అప్రజాస్వామిక పద్ధతుల్లో కాకుండా, ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకుని రండి. ఇది స్పందించే ప్రభుత్వం. స్పందిస్తాము. కాని మీరు అప్రజాస్వామిక పద్ధతుల్లో పోయి ఏదో ఒక చోట గవర్నమెంట్ ల్యాండ్

కానీయండి, ప్రయివేట్ ల్యాండ్ కానీయండి, ఎండోమెంట్ ల్యాండ్ కానీయండి, వక్ఫ్ ల్యాండ్ కానీయండి ఆక్రమణలు చేసుకునో, జండాలు పాతో, లేకపోతే, ఎమ్ఆర్ఓ ఆఫీసుల మీద, ఆర్డీఓ ఆఫీసుల మీద , కలెక్టరు కార్యాలయాలపైకి పోయో , దౌర్జనాల్లో మరొకటో చేస్తే కేసులు పెట్టకుండా పోవడం ఎట్లా వీలవుతుంది అధ్యక్షా? మీరు వెంటనే ఆపండి. కొంత కాలం పాటు నార్మల్సీ వచ్చే వరకు. ఆ తర్వాత ఇటువంటి కేసులు ఏవైనా ఉంటే, **we can review them.** వీటి గురించి ఆలోచిద్దాం. ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంలో మేము ఉండం అధ్యక్షా. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత నక్సలైట్ల సానుభూతిపరులపైన అంతకు ముందు పెట్టిన కేసుల్ని దాదాపు పది, పన్నెండు వేల కేసుల్ని తీసివేశాము. నక్సలైట్లకు అన్నం పెట్టారని, నక్సలైట్లకు షెల్టర్ ఇచ్చారనే పేరుతో పది, పన్నెండు వేల వరకు కేసులు పెడితే, వాటిని రద్దు చేయించాము. అదే విధంగా కరెంటు బిల్లులు కట్టలేదని రైతుల మీద గత ప్రభుత్వ హయాంలో పది, పదిహేను వేల కేసులు పెడితే మేము వాటిని తీసివేశాము. సాధారణ ప్రజల మీద కేసులు పెట్టవలసిన అవసరం మాకు లేనే లేదు. కొన్ని కేసులు పెడుతున్నామంటే ఇష్టం లేకనే పెడుతున్నాము. బాధతో పెడుతున్నాము. ఎంతో కొంత దీని వల్ల ఆగుతుందనే పద్ధతిలో పెడుతున్నాము. నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను--ఇది స్పందించే ప్రభుత్వం. మీరు పోరాటలు చేయవలసిన ప్రభుత్వం కాదు. అన్ని విధాలుగా మీరు అనుకుంటున్న లక్ష్యాలకు ఏ మాత్రం తేడా లేని లక్ష్యాలు మాకూ ఉన్నాయి. ఇందిరమ్మ రాజ్యం అంటున్నాము. ఈ దేశంలో పేద వర్గాలకు ఇళ్లు కానివ్వండి, భూములు కానివ్వండి, బ్యాంకు రుణాలు కానివ్వండి ఇవన్నీ అసలు రాగల్గుతాయని ఈ దేశంలో చూపించింది ఎవరు అధ్యక్షా? ఇందిరా గాంధీ తప్ప మరొకరు ఎవరైనా ఉన్నారా? విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకున్నది ఎవరు అధ్యక్షా? అటువంటి ఇందిరమ్మ పేరుతో జరుగుతున్న రాజ్యం ఇది అధ్యక్షా. తప్పనిసరిగా ప్రతి పేదవాడికి ప్రతి మేలు జరగాలని కోరుతున్నాను. అదే విధమైన లక్ష్యం, విధానంతో కమ్యూనిస్టు పార్టీలు కూడా ప్రయత్నాలు చేస్తున్నాయి. కాబట్టి, స్పెషల్ కమీషనర్ ఒకరిని సిసిఎల్ఏ ఆఫీసులో వేసే కార్యక్రమం చేస్తాం .

సా.5.30

అసైన్‌మెంట్ కమిటీలు రెగ్యులర్‌గా పని చేయడం లేదు. అసైన్‌మెంటు కమిటీలు రెగ్యులర్‌గా పని చేసే విధానాన్ని ఆలోచన చేయాలి మినిస్టరు గారూ. అసైన్‌మెంటు కమిటీలు కానిస్టిట్యుయెన్సీ లెవెల్లో సరిగా పని చేయకపోతే, డిస్ట్రిక్ట్ లెవెల్లో ...

శ్రీ తమ్మినేని వీరభద్రం : అటానమస్ అథారిటీ కావాలి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అటానమస్ అథారిటీయా? బేసిక్‌గా అది అటానమస్ అథారిటీయా లేక సిసిఎల్ఏ కింద పనిచేసే అథారిటీయా అన్నది డిసైడ్ చేస్తాము. ఏది ఏమయినప్పటికీ ప్రత్యేకమైన ఈ పనే తప్ప, మరి వేరే పని ఏదీ దానికి లేకుండా, ఇదొక్కటే పని అతడికి ఉండేలా చూస్తాము. అన్యాక్రాంతమైన భూములు చెక్ చేయడం. అన్యాక్రాంతమైన భూములు వెనక్కు తీసుకునే కార్యక్రమాలు చూస్తాము. కేవలం భూములు, పేదలకు సంబంధించిన విధులు చూడటానికి ఒక స్పెషల్ కమిషనరును పెడతాము. అది అటానమస్‌గానే పెడదామా, సిసిఎల్ఏ కింద పెడదామా అన్నది ఆలోచన చేద్దాము. మొత్తం మీద మీ ఆలోచనా విధానానికి సరిపడే, గవర్నమెంటు ఏ విధంగా పని చేయాలి అనే విధంగా చేస్తాము.

అక్బరుద్దీన్ ఒవైసీ గారు మాట్లాడేరు. ఎండోమెంట్సు ల్యాండ్సును ఏ విధంగా ప్రొటెక్టు చేస్తున్నారో అదే విధంగా వక్ఫ్ ల్యాండ్సును కూడా ప్రొటెక్టు చేయాలని కోరుతున్నారు. తప్పకుండా చేద్దాము. ఎండోమెంట్సు ల్యాండును ప్రొటెక్టు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఏ విధంగా వుందో అదే విధంగా వక్ఫ్ ల్యాండ్సును కూడా ప్రొటెక్టు చేసే కార్యక్రమం తప్పకుండా చేద్దాం.

ఇందిర ప్రభకు సంబంధించి ఏం చేశామన్నది మా చిన్నారెడ్డి గారు చెప్పారు.

20 పాయింట్ ప్రోగ్రాములో గడచిన 2 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ మొత్తం భారతదేశంలోనే అన్ని రాష్ట్రాలతో పోలిస్తే నెంబర్ వన్ ప్లేసులో వచ్చింది. దానిని గురించి మా మంత్రి గారు డీటెయిల్డుగా చెప్పారు.

ఒకటి ఆలోచించండి. ఎక్కడైనా పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలు రావలసి వచ్చినపుడు అవి భూమి మీదనే రావాలి అని జ్యోతిబసు గారు అన్నారు. ఎవరైనా అదే మాట అంటారు. పరిశ్రమలు భూమి మీదనే రావాలి. నేను రెండు చిన్న విషయాలు చెబుతాను. అన్యథా భావించవద్దండీ నర్సింహయ్య గారూ. మీ ఆలోచనా విధానాలు, మా ఆలోచనా విధానాలలో తేడా లేవని చెప్పడానికే చెబుతున్నాను.

(చదివి వినిపించారు) బెంగాల్ పారిశ్రామికీకరణపై మీడియా రాద్ధాంతం అన్నారు. ప్రజాశక్తి, తేది 16-7-2006. బెంగాల్‌లో సాగు భూములను పరిశ్రమలకు కేటాయించడంపై మీడియాలో కొంత భాగం గొంతు చించుకుంటోంది. ప్రతిపక్ష పార్టీ తృణమూల్ కాంగ్రెస్ దీనికి శృతి కల్పింది. ఇటీవల ఎన్నికలలో చావు దెబ్బ తిన్న తృణమూల్ కాంగ్రెస్, ప్రజలకు దూరమైన మావోయిస్టులు ఈ భూముల విషయంలో పెద్ద దుర్మార్గమేదో జరిగిపోతున్నట్లు పెద్ద గొడవ చేస్తున్నారు. వ్యవసాయ భూములను పరిశ్రమలకు కేటాయిస్తే ఆహార వ్యవస్థ దెబ్బ తింటుందని వాదిస్తున్నారు. పారిశ్రామికీకరణ, ఆహార భద్రత ఏది ప్రధానం అన్న అంశంపై సిపిఎం బెంగాల్‌లో విభేదాలు పొడసూపినట్లు మీడియా చిత్రీక రిస్తోంది. వ్యవసాయంలో కన్న పరిశ్రమలలో ఉపాధి కల్పన అనేక రెట్లు ఎక్కువ ఉంటుంది. బాగా అభివృద్ధి చెందిన అమెరికాలో 2 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. జపాన్, ఇంగ్లండు దేశాలలో ఇది 5 శాతం. అదే మన దేశంలో 60 శాతం కనుక పారిశ్రామికీకరణ ఇంకా వేగవంతం కావాలి. అప్పుడే సంపద పెరుగుతుంది.

( ప్రతిపక్షం వైపు నుంచి అభ్యంతరాలు)

ఇదేదో కోట్ చేసి అఫిషియల్ డాక్యుమెంటు అని చెప్పడం లేదు. ఈ విధంగా ఉంది అని చెబుతున్నాను. అదే సమయంలో ఆహార ఉత్పత్తి కూడా పెరగాలి. ఇదెలా సాధ్యం అనే అనుమానం అక్కరలేదు. చైనాలో ఎకరానికి 5,600 కిలోలు ఉత్పత్తి అవుతూ వుంటే, ఇండియాలో 2,400 కిలోలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. మెరుగైన వ్యవసాయ పద్ధతులు, మెళకువలు రావాలి అంటున్నారు.

అట్లాగే అధ్యక్షా, బెంగాల్ లో ప్రతిపక్షాల తిరోగమనవాదం అని సిపిఎమ్ మాత్రమే కాదు, అమర్త్యసేన్ కూడా అన్నారు. అమర్త్యసేన్ విమర్శ. పరిశ్రమలు వద్దని ప్రజలకు ద్రోహం చేస్తారా అంటారాయన. ప్రజాశక్తి తేది 25-7-2007. బెంగాల్ పారిశ్రామికీకరణకు అడ్డుతగులుతున్న ప్రతిపక్ష వైఖరిని నోబుల్ ప్రైజు గ్రహీత, ఆర్థిక వేత్త అమర్త్యసేన్ తీవ్రంగా ఖండించారు. ఒక ప్రముఖ ఇంగ్లీషు పత్రికకు ఇంటర్వ్యూ లో ఈ విషయం

ప్రస్తావించారు. వ్యవసాయం ఆర్థిక ప్రగతికి పరిశ్రమల ఏర్పాటు అనుబంధంగా ఉంటుందని, పరిశ్రమల ఏర్పాటును అడ్డుకుంటున్న వారు ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నట్లే అని ఆయన విమర్శించారు. పరిశ్రమల ఏర్పాటుకు భూముల సేకరణ తప్పని సరి, దీనిని అడ్డుకోవడం ఏ ప్రయోజనాలను ఆశించి చేస్తున్నారనే ప్రశ్న వస్తుందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ భూములలో పరిశ్రమలు నెలకొల్పరాదనే నినాదం నిజానికి పరిశ్రమల ఏర్పాటు సాగనివ్వకపోవడమేనని సేన్ చెప్పారు. ప్రతిపక్షాలు సాగిస్తున్న విధానాలను ఆయన ఖండించారు. నదీ పరీవాహక ప్రాంతాలలో పరిశ్రమలు ఉంటాయి. ఇందులో తప్పేమీ లేదని, ప్రపంచంలో అనేక చోట్ల సారవంతమైన భూములలో పరిశ్రమలు ఉన్నాయని, దీనికి ఉదాహరణగా మాంచెస్టర్, లాంక్‌షైర్ నగర సమీప ప్రాంతాలలో పరిశ్రమలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్షాలు నందిగ్రామ్‌లో సాగిస్తున్న హింసాకాండను ఆయన ఖండించారు. భయోత్పాతాలను సృష్టించి, ప్రతిపక్షాలు స్వేచ్ఛా ప్రాంతాలను ఏర్పాటు చేసుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వాటిలో ఇతరులు ప్రవేశించడానికి వీలు లేకుండా చేయడమా, ఇది దారుణమని ఇంటర్వ్యూలో తెలిపారు. ఇతరులను అడ్డుకోవాలని ప్రయత్నించడం, హింసాత్మక చర్యలకు పూనుకోవడం భారతీయత అనిపించుకుంటుందా అని ప్రశ్నించారు. బెంగాల్‌లో ప్రతిపక్షాలతో చర్చలతో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై అమర్త్యసేన్ ఇంటర్వ్యూలో తొలిసారిగా గళమెత్తారు. వ్యవసాయంలో వృద్ధిని సాధించిన వామపక్ష ప్రభుత్వం పరిశ్రమలు నెలకొల్పడంపై దృష్టిని సారించి, ఉపాధికల్పనకు పూనుకోవడంలో తప్పేమిటని సేన్ అన్నారు.

( వామపక్షాల నుంచి అభ్యంతరాలు)

నేను మీకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. మీకు గాని, మీ విధానాలకు గాని వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. దయచేసి కూర్చోండి. నాకు ఆ అవసరమే లేదు. నేను కోరేది, మొన్న ఈ మధ్య కార్ల ఫ్యాక్టరీ రావడం కోసం శత విధాల ప్రయత్నం చేశాము. ఇంతకు ముందు ప్రభుత్వం కూడా ప్రయత్నం చేసింది. మేము వచ్చేక మేమూ చేశాము. ఎంత ప్రయత్నం చేసినా బయట నుంచి ఇంటర్నేషనల్ కార్ ఫ్యాక్టరీ రాలేదు. ఎంఎల్ఆర్ సంస్థ మన రాష్ట్రానికి సంబంధించింది. సుబ్బు అనే ఆయన ఇంతకు ముందు హుండయ్ కంపెనీ ఇండియా బ్రాంచ్‌కి ఎం.డీ.గా పని చేశారు. ఆయన కూడా తెలుగువాడే. అందరూ కలిసి మెదక్ జిల్లాలో కార్ల పరిశ్రమ పెట్టాలని ప్రయత్నం చేశారు.

డా. నాగం జనార్దన రెడ్డి : వోక్స్ వేగన్ కూడా రాలేదు.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : నేను కాదనడం లేదు కదా. మీరు 9 సంవత్సరాలు కష్టపడి పని చేశారు. ఒక్క కార్ల పరిశ్రమనైనా తీసుకురాగలిగారా? మీరూ చేయలేకపోయారు. మేమూ చేయలేకపోయాము. కాని ఇప్పుడు అవకాశం వచ్చింది. చేసే ప్రయత్నం వద్దంటారా? మేము ఈ ఎంఎల్ఆర్ కార్ల పరిశ్రమను తెచ్చే ప్రయత్నం చేస్తూ వుంటే, దానికి కొంత భూమి అవసరం ఉంటుంది. 400 ఎకరాలో, 500 ఎకరాలో అవసరం. ఎక్కడ పెట్టాలి అని ఆలోచన చేస్తే, చుట్టుపక్కల పరిశ్రమల మంత్రి గీతారెడ్డి గారి స్వంత నియోజకవర్గం గజ్వేల్‌లో కొంత అసైన్డ్ ల్యాండు ఉంది, అది అయితే బాగుంటుందని కలెక్టరు గారు ఒక ప్రపోజల్ ఇచ్చారు. దయచేసి ఆలోచించండి. అటువంటి కార్ల ఫ్యాక్టరీ రావడానికి ఎక్కడైనా భూమి కావలసి వచ్చినపుడు ఎసైన్డ్ ల్యాండు తీసుకునే కార్యక్రమం చేస్తే మంచిదా? లేకపోతే రైతులకు సంబంధించిన పట్టా భూమి తీసుకుంటే మంచిదా?

కాంపెన్సేషన్ ఇచ్చే విషయంలో పట్టా భూమికి ఏ మేరకు కాంపెన్సేషన్ ఇవ్వగలుగుతామో అదే కాంపెన్సేషన్‌ను ఒక్క రూపాయి కూడా తక్కువ కాకుండా, ఎసైన్డ్ ల్యాండు అయినా సరే, ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. తీసుకునే కార్యక్రమం జరిగినపుడు పట్టా కాకుండా అసైన్డ్ ల్యాండ్ తీసుకుంటే అసైనీకి ఎల్లకాలం ఆ అసైన్డ్ భూమిలో వ్యవసాయం తప్ప వేరే ప్రయోజనానికి వాడుకోడానికి వీలు లేదు.

పా. 5. 40

~~(అది)~~ ఈ ఎసైన్డ్ భూములు మరొకరికి అమ్మడానికి వీలులేదు. ఆ ఎసైన్డ్‌భూమికి ఈ రోజు సుమారు ఎకరాకి రు 4 లక్షల వరకు వస్తుంది. ఆ డబ్బుతో మరికొంత దూరం వెళ్లి అంతకు తక్కువ లేకుండా మరొక పట్టా భూమి ఈ ఎసైనీలు కొనుక్కుంటే, వారికి ఎసైన్డ్ భూమి వలన మేలు జరుగుతున్నదా లేదా ఆలోచించండి. ఒక వైపు భూమి తప్పకుండా అవసరం. పరిశ్రమలకు గానీ ఇంతకుముందు మీ ప్రజాశక్తి రిపోర్టులో చూశాను. పరిశ్రమల ద్వారా ఉద్యోగాలకు అవకాశాలు బాగా పెరుగుతున్నాయి. వ్యవసాయం మీద ఆధారపడేవారి సంఖ్య మొత్తం మీద తగ్గాల్సిన ఉంది అన్నారు. ప్రపంచ దేశాలలో అన్నిదేశాలు కూడా వ్యవసాయం మీద ఆధారపడేవారి సంఖ్య తగ్గుతున్నది. చైనా ప్రభుత్వం రకరకాల విధంగా ఎఫర్ట్‌చేసి వ్యవసాయం మీద ఆధారపడిన వారికి ఆల్టర్నేటివ్ ఎంప్లాయిమెంట్ కు ప్రతి సంవత్సరం టార్గెట్ పెట్టుకుని సర్వీసులకు, పరిశ్రమలకు పంపుతున్నారు. వ్యవసాయ రంగంలో ఎక్కువమందిని ఆదుకునే పరిస్థితి ఉండదు. కాబట్టి వారి సంఖ్య తగ్గించే ప్రయత్నం చేయడం మంచిదని ప్రజాశక్తి పత్రిక అంటుంది. అటువంటప్పుడు ఇండస్ట్రియల్ ప్రమోషన్‌కు మా ప్రభుత్వం పనిచేయాల్సిన అవసరం ఉందా లేదా ? ఎంఎల్ఆర్‌కు కావలసిన ల్యాండ్ ఎక్కడనుండి వస్తుంది ? ఆలోచించాలని కోరుతున్నాను. ఆ విధంగా ల్యాండ్ ఎక్వయిర్ చేయాల్సి వచ్చినపుడు ఎసైన్డ్ ల్యాండ్ తీసుకోవాలా ? తరతరాల నుండి తాత తండ్రులనుండి వచ్చిన పట్టా భూములు తీసుకోవాలా ? మీరే ఆలోచించండి. ఎసైన్డ్ ల్యాండ్ తప్ప మరొక మార్గం లేదని మీరు ఒప్పుకోవాలి. 20 సంవత్సరాల క్రిందట ఇందిరాగాంధీగారు ఇచ్చారని నర్సింహా రెడ్డిగారు చెబుతున్నారు. గవర్నమెంట్ రకరకాల అవసరాలకు తీసుకోవలసి వస్తే పట్టాభూములు తీసుకుంటే, ఆ గ్రామాలవారు ఇంకొకవిధంగా లీగల్‌గా యాజిటేట్ చేయడానికి అవకాశం లేదా ? ఎసైన్డ్ భూమిలో అటువంటి అవకాశం లేదు. అందువలన ఎసైన్డ్ భూములు తీసుకునే కార్యక్రమం చేస్తున్నాము. పట్టాభూమికి ఏ విధంగా కాంపెన్సేషన్, ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నామో అంతకంటే ఏ మాత్రం తక్కువ కాకుండా ఇస్తున్నాము. అంతకంటే ఏమిచేయాలి ? ఈ కాంపెన్సేషన్ గురించి ప్రత్యేకమైన ప్యాకేజ్ ప్రకటించాము. దానివలన పెద్ద సమస్య లేకుండా జరిగిపోతుంది. Whether it is irrigation projects, housing, roads, industries etc. గవర్నమెంట్ పర్పస్‌కు ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీలకు అవసరమైనపుడు గవర్నమెంట్ స్థలం తీసుకోవాలా, మరొకరిది తీసుకోవాలా ? దయచేసి మీరు చెప్పండి. మేము చేసే కార్యక్రమాలు పారదర్శకంగా చేస్తున్నాము. తప్పు లేకుండా చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఇంత పెద్ద కార్యక్రమం హౌసింగ్, పెన్షన్స్ జరుగుతున్నపుడు తప్పులు జరిగితే చెప్పండి. గవర్నమెంట్ భూమి ఇందుకు అమ్ముకుంటుంటే, ఎట్లా అమ్ముకుంటున్నారు అంటున్నారు. ఒకవైపు అభివృద్ధి జరగాలి. ఇక హౌసింగ్ ప్రోగ్రాం కు రు. 5500 కోట్లు ఈ ఒక్క సంవత్సరంలోనే ఖర్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నాము. ఇరిగేషన్‌కు సంబంధించి రు. 12 వేల కోట్లు ఖర్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నాము. స్కాలర్‌షిప్స్ అన్నివర్గాలకు పెంచాము. సంక్షేమానికి అన్నిరకాలుగా మేలు చేస్తున్నాము. ఆరోగ్యశ్రీ 3 జిల్లాల్లో పెట్టాము. వచ్చే సంవత్సరం అన్ని జిల్లాల్లో పెట్టే ప్రయత్నం చేస్తున్నాము. అన్ని రకాలుగా సంక్షేమం, అభివృద్ధి జరగాలి గానీ ట్యాక్సులు వేయకూడదు అంటారు. మా దగ్గర మింట్ ఏమన్నా ఉందా ముద్ర కొట్టడానికి? కేంద్రప్రభుత్వానికి సంబంధించి బడ్జెట్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. We cannot borrow the money from the Government of India beyond the level. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వానికి సంబంధించి నిరర్థకమైన ఆస్తులు అమ్మడం, పారదర్శకంగా

అమ్మడంలో తప్పు ఉందా ? ప్రభుత్వానికి సంబంధించి ఆస్తులు అమ్మి, పేదలకు ఇండ్లు కట్టించే కార్యక్రమం చేస్తే ఎవడికి ఇబ్బంది అని అడుగుతున్నాము. ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు అమ్మడానికి, ల్యాండ్ గ్రాబర్స్ నుండి వీటిని ప్రొటెక్ట్ చేసుకోలేకుండా వున్నాము ఇది ఎంత కష్టమో ఆలోచించండి. ఆ విధంగా కాకుండా ఆ భూములు చాలా పారదర్శకంగా అమ్మి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఈ సంవత్సరం బడ్జెటులో రు. 8750 కోట్లు ఈ విధంగా నిరర్థకమైన ఆస్తులు అమ్మడం ద్వారా గానీ, హౌసింగ్ బోర్డుకు సంబంధించిన డి ఐ ఎల్ ద్వారా గాని రు. 8750 కోట్లు మొబిలైజ్ చేయాలని ఎపి అసెంబ్లీ పాస్ చేసింది. మనందరం పాస్ చేసుకున్న బడ్జెట్ ఇది.

డా. నాగం జనార్థన రెడ్డి: నేను పాస్ చేయలేదు.

డా. వైఎస్ రాజశేఖర రెడ్డి: ఏమిటయ్యా, అర్థం లేని మాటలు మాట్లాడవద్దు జనార్థన రెడ్డి, జనార్థన రెడ్డి చేశారు అనలేదు. ఎపి అసెంబ్లీ పాస్ చేసింది అన్నాను. If you are a party, you will be part of it and if you do not think that you are the member, then I will leave it to them. మీరు అపోజ్ చేసినా కూడా ప్రజాస్వామ్యంలో majority's opinion will prevail. నేను మనవి చేసేది ఏమిటంటే మా ప్రభుత్వం చేస్తున్న ఏ ఒక్క చర్య కూడా పేదవాడికి అనుకూలంగా ఉండే చర్య తప్ప ఏ ఒక్కచోటయినా అన్యాయం జరిగినా మా ప్రభుత్వం చూస్తూ వూరుకునే ప్రభుత్వం కాదని మనవిచేస్తున్నాను. మేము చిత్తశుద్ధితో పనిచేస్తున్నాము. పారదర్శకంగా వ్యవహరిస్తున్నాము. మాది స్పందించే ప్రభుత్వం. ఏ ఒక్కచోట తప్పు జరిగినా కూడా హౌసింగ్ ప్రోగ్రాం, ల్యాండ్ ఎసైన్‌మెంట్‌లో తప్పు జరిగినా, ఎక్కడ తప్పు జరిగినా కూడా మా దృష్టికి తెండి. తప్పకుండా వాటిని కరక్షన్ చేసే కార్యక్రమం చేస్తాము. ఇంతమంచి ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు, ఇన్నిమంచి పనులు ఈ ప్రభుత్వం ద్వారా జరుగుతున్నపుడు మాతోపాటు ఎన్నికలలో కలిసి పోటీచేసిన మిత్రపక్షాలు ఈ రోజు యుపిఏ ప్రభుత్వం కేవలం మీ ఆదరాభిమానాలతో ఢిల్లీలో మనగలుగుతున్నది. We are aware of that and we are very much thankful to you. కాబట్టి యుపిఏ భాగస్వామ్య మద్దతుదారులుగా మీరు ఈ రాష్ట్రంలో ఎటువంటి పోరాటాలు చేయాల్సిన పని లేనే లేదు. మీరు అడగండి. మీకు కావలసిన మేలు చేసే ప్రభుత్వం ఇది. ఈ సభ తరపున కోరుతున్నాను నిరాహారదీక్ష చేస్తున్న రాఘవులు, నారాయణగారిని గానీ వారి పార్టీకి సంబంధించి కామ్రేడ్స్ అందరూ నిరాహారదీక్ష విరమించండి. పోరాటాలు విరమించండి. అన్ని రకాలుగా మీతో ఉంటాము. మీతో మాట్లాడిన తరువాత రెవిన్యూ మినిస్టరుగారు గానీ, మరొక మంత్రిగారు గానీ మీతో వచ్చి నిరాహారదీక్ష విరమింపజేసే ప్రయత్నంలో భాగస్వాములయే ప్రయత్నం చేయమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now the debate is closed. మినిస్టర్ నుండి రిప్లయి వచ్చింది. All the ~~clarfications~~ issues are clarified by the Government. అన్ని వివరాలు చెప్పారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడే సమయంలో చెప్పారు. This is the final reply from the Government. ఆ వైపు నుండి ఈ వైపు నుండి కూడా almost all the points have been clarified by the Government. నర్సింహయ్యగారు చాలా వివరంగా అడిగారు. గవర్నమెంట్ వాళ్ల స్టాండ్ చెప్పారు. Now the only option available for you all is that each party will be permitted to register their protest, otherwise the matter will stand .. మీరు శాటిస్ఫై అయ్యారని అనడంలేదు. ఇంకా సంతృప్తి పొందకపోతే

ఏ విధంగా మీ అభిప్రాయం తెలుపుతారో తెలపండి. Now it is already 6.00 p.m. The House cannot go on function for hours together. Now the issue is already closed.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఈ సబ్జక్టుకు వచ్చే ముందు మీ ద్వారా ..... దయచేసి ముఖ్యమంత్రిగారు వినాలి. అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు ఇంతవరకు మాది ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్, ఎక్కడా అసత్యాలు చెప్పము అని మాట్లాడుతూ అసత్యాలు ఆకాశమే హద్దుగా ఓబుళాపురం గురించి చెప్పారు. ముఖ్యమంత్రిగారూ, 10 . 5 . 2002 జీవో ఒకసారి చూడండి. ఆ రోజు ఇచ్చిన ~~జీవో మైన్స్ అండ్~~ ..........

(కం)

సా.5.50

Mines and Minerals transferred to M.I. for iron ore over an extent of 62.20 Ac. in Sy.No.1 of Obulapuram Village, Hirehal Mandal, Anantapur District. ఇందులో మీరు చూస్తే, transferred in favour of Messrs.Obulapuram Mining Private Limited - Transferred lease deed - Extended work order – issue – Reg..

The Government of Andhra Pradesh vide G.O.No.1 cited have issued transfer orders of the mining lease for iron ore over an extent of 64.2 Ac. in Sy.No.1/P of Obulapuram Village; Hirehal Mandal, Anantapur District from G.Ram Mohan Reddy to Messrs. Obulapuram Mining Private Limited ఇది చాలా ఇంపార్టెంట్ for the unexpired portion of the lease period upto 13-12-2004. ఇక్కడే ముఖ్యమంత్రి గారు చాలా ఆలోచించవలసిన అవసరం వుంది. రామమోహనరెడ్డి గారికి లీజు వచ్చింది 1964లో. 1984లో మళ్లీ రెన్యువల్ చేసారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

సర్, వారికి ఇష్టం లేదంటే కాంగ్రెస్ పార్టీ వారిని చెప్పమనండి, డాక్యుమెంట్లను వక్రీకరించి మాట్లాడడం కరెక్ట్ కాదు. వాస్తవాలను అర్థం చేసుకోవాలి. ప్రజల ఇంటరెస్ట్‌లను కాపాడే విధంగా ప్రభుత్వం ఆలోచించాలి కాని, వారి స్వార్థ ప్రయోజనాల కోసం కాదు. నేను ఆ ఉద్దేశ్యంతో చెబుతున్నాను.

1964లో ఫస్ట్ లీజ్ ఇచ్చారు, 1984లో రెన్యువల్ చేసారు. అదే మాదిరిగా ఇది 10-5-2005 నాడు చాలా క్లియర్‌గా పేరు మారుస్తూ ఇది తీసుకువచ్చారు. 13-12-2004 వరకూ ఏదైతే టైమ్ వుందో అప్పటి వరకూ మైన్‌ను వారికి ఇవ్వడం జరిగింది. నిన్న 18-7-2007 నాడు renewal of mining lease over an extent of .........

మిస్టర్ స్పీకర్ ః భూములపై చర్చ జరుగుతోంది. మీరు చెబుతున్నది మైనింగ్ లీజు గురించి.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః నేను వాస్తవాలు చెబుతున్నాను. ఆయన చెప్పారా లేదా ? వారు చెప్పారు ఇదే హౌజ్‌లో, మీరు రాకముందు మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్ ః మీరు మైనింగ్ లీజు మీద మాట్లాడుతున్నారు. నేను మార్నింగ్ కూడా చెప్పాను. ఇప్పుడు చర్చ భూ పోరాటం మీద నడుస్తోంది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆయన ఇదే హౌజ్‌లో చెప్పారు. ఆయన చెప్పి వుండకపోతే నేను కూడా చెప్పి వుండే వాడినే కాదు. దాని మీద వన్ మినిట్ క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ఆయనే చెప్పారు. మీరు చెప్పేది తప్పు, కరెక్ట్ కాదని అంటే, చెప్పమని ఆయనే అన్నారు.

( తిరిగి అంతరాయం )

అందుకే చాలా స్పష్టంగా 18-7-07 నాడు ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు ....

మిస్టర్ స్పీకర్ ః చంద్రబాబు నాయుడు గారూ, లీజింగ్ పైన మీరు మెన్షన్ చేసారు. You have already made a mention. Yes, you have made your point. You have just spoken.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః నేను మెన్షన్ చేయలేదు.

మిస్టర్ స్పీకర్ ః మీరు అన్ని వివరాలూ చెప్పారు. If there is anything else, you can.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ముఖ్యమంత్రి గారికి నేను చెప్పాలి. మీరు ముందు హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టండి.

( అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: This is the time given for you to register your protest.

( తిరిగి అంతరాయం )

ల్యాండ్స్ మీద మాట్లాడమని చెబుతున్నాను. Anything on the lands please. భూ పోరాటం గురించి మాట్లాడుతున్నారు. మీరు పూర్తి చేయండి. ఈ అంశం పైన, if you want to take it up, you have the other options. You can come in a different form. మీకు అవకాశం వచ్చినపుడు వాడుకోండి. ఇది భూ పోరాటం మీద జరుగుతోంది. ఈ సబ్జక్ట్‌ను కంప్లీట్ చేయండి. మీరు చెప్పిన మైనింగ్ లీజు అప్ టు 2017 అనేది తప్పు. ఫారెస్ట్ క్లియరెన్స్ 3-8-2007 తప్పు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, .............

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

MR.SPEAKER: Chandra Babu Naidu Garu, please listen to me.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, నేను మైనింగ్ ఇస్యూ గురించి చెప్పాల్సింది చెప్పాను. రాష్ట్ర ప్రయోజనాల కోసం, రు.50,000 కోట్ల విలువ చేసే మైనింగ్ కాబట్టి రేపు ఆ ఇస్యూ తీసుకుంటాము, ఇప్పుడు భూముల వరకే పరిమితం అవుతాను. నేను ముఖ్యమంత్రి గారికి ఎందుకు చెప్పానంటే ఆఘమేఘాల మీద విమానంలో ఆర్డర్స్ పంపించకండి, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడమని చెప్పాను.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

భూముల విషయంలో ముఖమంత్రి గారి పని తీరు చూస్తే, ట్రాన్స్‌పరెన్సీ వుందని, రేపో ఎల్లుండో మొత్తం డిటెయిల్స్ అన్నీ ఇంటర్‌నెట్‌లో పెడతామని రకరకాలుగా మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వంలో వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీమ్‌ను పెట్టారు. ఆ స్కీమ్‌ను పెట్టి ఏ విధంగా తయారయ్యారంటే, డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో " ప్లీజ్ ఈ సారికి వదిలెయ్యండి, ఇందిరమ్మ పనులలో తప్పు చేసింది మనం, శిక్ష అధికారులకా ? " కర్నూలు డిడిఆర్‌సి మీటింగ్‌లో శాసన సభ్యులు వేడుకునే పరిస్థితి వచ్చింది.

ముఖ్యమంత్రి గారూ మీరు గుర్తు పెట్టుకోండి, మీరు చెప్పిన విధంగా పనులు కావడం లేదు. ఇందిరమ్మ పనులు అవినీతిమయం అయ్యాయి. ఎవరికీ ఇవ్వడం లేదు. మీరు ఇచ్చే ఇళ్లు అంతా దగాగా వుంది. మీ మంత్రిగారే చెప్పారు. 42 మందిని ఇప్పటికే సస్పెండ్ చేసారు. 14వ తారీఖుకు సమాచారం తెప్పించుకున్నామని చెప్పారు. ఏమి సమాచారం తెప్పించుకున్నారో చెప్పాలని కోరుకుంటున్నాను.

( అంతరాయం )

MR.SPEAKER: Please conclude Chandra Babu Naidu Garu. ఈ చర్చ క్లోజ్ అయిపోయిందనే మాట చెప్పాను, మీరు క్లారిఫికేషన్లు అడిగారు. చర్చ 2 రోజులు జరిగింది.

( తిరిగి అంతరాయం )

ఏమి చర్చ జరిగిందంటే, అది మీ ఇష్టం. గవర్నమెంట్ రిప్లయ్ ఇచ్చిన తరువాత, the matter has been closed. ఇప్పుడు మాత్రం, మీ మీ అభిప్రాయాలు, మీ నిరసనను తెలుపమని చెబుతున్నాను. Whatever they have to say, they have said and it was a final reply from the Government. The reply from the Government was final. దాంట్లో మీ డిమాండ్స్ ఏమి కన్సీడ్ అయ్యాయి, ఏమి కన్సీడ్ కాలేదనేది మీరు విన్నారు. If you are happy with it, leave it. If you are not happy with the reply, kindly register your protest and leave. That is the issue before the House now. No further on that. Please register your protest. Whoever wants to register their protest, they can. Only protests now. No more on the subject now.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రాష్ట్రమంతా ఈ సమస్యపైన ఆందోళనలో వుంది. ఈ రోజు అసెంబ్లీ సమావేశాల ద్వారా ప్రజలంతా ఏదో మేలు జరుగుతుందని మనవైపు చూస్తున్నారు. ముఖ్యమంత్రి గారు మాట్లాడినా, మంత్రిగారు మాట్లాడినా, ఏ రకమైన రిలీఫ్ రావడం లేదు. ప్రజలందరూ ఆందోళనలో వున్నారు, అభద్రతా భావంలో వున్నారు. అందుకు కారణం, భూములన్నీ కాంగ్రెస్ నాయకులు కాని, కొంత మంది కబ్జాదారులు కాని, కబ్జా చేసేస్తున్నారు.

ఇప్పుడు కూడా మేము అడిగింది, మీరు భూములను అమ్మవద్దు, పేదలకు ఇవ్వండని అంటే కాదు అమ్మేస్తామని అంటున్నారు. ఏవైతే అసైన్డ్ భూములు వున్నాయో, వాటిని లాక్కోవడం మంచిది కాదు. పేద వారి భూములు లాక్కొని డబ్బులు వున్న వారికి ఇస్తామంటున్నారు. మీరు వారికి వేరే ఇన్సెంటివ్స్ ఇవ్వండి కాని పేద వారి భూములు తీసుకోవద్దని కోరుతున్నాను.

సా.6.00

ఒకవేళ తీసుకోవలసివస్తే, మార్కెట్ రేటు ఇవ్వమంటున్నాము. దానికి కూడా ముఖ్యమంత్రిగారు ముందుకు రావడం లేదు. మూడవది, స్వయంప్రతిపత్తి కలిగి ఇండిపెండెంట్ అథారిటి ద్వారా ఇవన్నీ డీల్ చేయాలంటున్నాము. దానికి ముఖ్యమంత్రిగారు ముందుకు రావడం లేదు. ఇండిపెండెంట్ అథారిటి ఏర్పాటు చేస్తే, వారు పరిశీలించి ఎప్పటికప్పుడు చేసుకుంటారని అన్నాము. దానికి ముఖ్యమంత్రి ముందుకు రావడం లేదు. ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, ఈ ఇళ్ల విషయంలో చాలా అవకతవకలు జరిగాయి. ఎంక్వయిరీ ఏజెన్సీని వేయండి. మొత్తం వాస్తవాలు వస్తాయి. దాని వల్ల పేద వారికి న్యాయం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు దానికీ ముందుకు రావడం లేదు. ఈ విషయం నేను చెప్పడం కాదు.వారి యం.పి., చెప్పారు. ఫ్యాక్షనిస్ట్ కనుసన్నులలో కబ్జాలు ఉన్నాయి. ఖద్దరు చొక్కా, పంచలోని వారిని చూస్తే, ప్రజలు భయపడుతున్నారు. హోమ్ మినిస్టర్ ఏమీ చేయలేకపోతున్నారు. వింటున్నారు. ఇవన్నీ చేయలేకపోతున్నారు. వారి యం.పి . హనుమంతరావుగారు చెప్పారు.

( అంతరాయం )

వారంతా అక్కడ అరుస్తున్నారు. వారంతా చాలా హుషారుగా బయట కబ్జాలలో ఉన్నారు, ఇక్కడ అరచే పరిస్థితి తెస్తున్నారు. దయచేసి వారిని కూర్చోమనండి. వారిని అంత ఈజీగా వదిలిపెట్టము. పేదవారికి చెందవలసిన భూములను పేదవారికి అప్పచెప్పేవరకూ పోరాటం ఆగదని తెలియచేస్తున్నాను. వారంతా ఏదో ముఖ్యమంత్రిగారి వెనక నిలబడి దౌర్జన్యం చేసి, వారి ఆటలు సాగుతాయని అనుకుంటున్నారు. వారిని ఒక్కటే గుర్తుపెట్టుకోమనండి.

( అంతరాయం )

ఈ రాష్ట్రంలో పేదవారంతా, ఐకమత్యంతో ముందుకుపోయి, ఎదురుతిరిగితే వారు పారిపోవడం ఖాయం. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి. ఇప్పటికయినా మించి పోయింది లేదు. ముఖ్యమంత్రిగారు చాలా హుందాగా, కమ్యూనిస్టువారు మా మిత్రులని అన్నారు. నేను తమ ద్వారా వారిని ఒకటే అడుగుతున్నాను. ఈ రోజు ఇక్కడ మిత్రులని మాట్లాడుతూనే, బయట వారి కాళ్లు విర గ్గొట్టుతున్నారు. వారు ముఖ్యమంత్రిని అడిగింది న్యాయమైన డిమాండ్స్. మేము అడిగింది న్యాయమైన డిమాండ్స్. ఈ రోజు రాష్ట్రంలో ప్రజాఉద్యమం జరుగుతోంది. పేదవారు రోడ్డున పడ్డారు. ఈ ప్రభుత్వం పేదవారికి వ్యతిరేకం. ప్రజలంతా నిరసన తెలుపుతున్నారు. డిమాండ్ చేస్తున్నాము.

( అంతరాయం )

MR.SPEAKER: Anybody who wants to register their protest? Chandra Babu Naidu Garu, please complete. Have you registered your protest? No more after this.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః రెండు విషయాల మీద చాలా స్పష్టంగా అడిగాము. పేదవారి కోసం కొన్ని డిమాండ్స్ పెట్టాము. రెండవది, ఓబులాపురం మీద ముఖ్యమంత్రిగారు నిర్దిష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాము.

MR.SPEAKER: TDP has registered its protest.

(INTERRUPTIONS FROM DR.G. VIJAYARAMA RAO)

I have closed the matter. You have to register your protest. You please register your protest.

( శ్రీ నోముల నర్సింహయ్య గారు మాట్లాడసాగారు )

MR.SPEAKER: This is final. ఇంతకుముందు ఒక క్లారిఫికేషన్ అయింది. నోముల నర్సింహయ్యగారూ మీ ఛాన్స్ రాలేదు. ఒక్కనిమిషం కూర్చోండి. I do not know where this House is heading to. I have said the Government's reply is final ముఖ్యమంత్రిగారుమాట్లాడే సమయంలో మధ్యలో చెప్పాను. మీరు చేసిన డిమాండ్స్ విన్నారు. Reply from the Government is final.. Now, the subject is closed. Keeping that in view, I have allowed this. Now, no more on this now.

(INTERRUPTIONS CONTINUED)

Do you want to continue me all the night? We have to close the House. The House cannot go on like this. We are working from 8.30 a.m. Now, it is almost 6.00 p.m. రెండు మూడు క్లారిఫికేషన్స్ అడగడానికి రెండు, మూడు గంటలయింది. అందరూ మాట్లాడారు. అన్ని విధాలా అలౌ చేశాను. Kindly listen to me. క్లారిఫికేషన్ ఏమిటి? నేను ఇందాక తెలుగుదేశాం పార్టీవారితో చెప్పాను.

చంద్రబాబునాయుడుగారితో మీ నిరసన రిజిష్టర్ అయిందని చెప్పాను. Your protest will be registered. After this, the House will be adjourned. I am making it very clear.

(INTERRUPTIONS)

You please register your protest. You have to register your protest. After that, I am closing the House.

(INTERRUPTIONS FROM Dr. G.VIJAYA RAMA RAO)

We have to close it somewhere. The House will be adjourned after this protest. No more on this. Whatever he says, we will treat it as a protest and the House will be adjourned.

డా. జి. విజయరామారావు(ఘనాపూర్)ః భూముల అంశానికి సంబంధించి మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః నేను హౌజ్ అడ్జర్న్ చేస్తే, ఎందుకు చేశారని అంటారు. లేదంటే, రిపిటేషన్ అవుతోంది. The House will be adjourned after this protest. No more on this.

డా. జి. విజయరామారావుః ప్రభుత్వం సమాధానంలో ఈవక్ఫ్ భూములకు సంబంధించి మణికొండ గ్రామంలో అనేక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకి అమ్మిన భూములు వక్ఫ్ బోర్డ్‌కి సంబంధించిన భూములు కాబట్టి, ప్రభుత్వం వాటిని తక్షణం సేకరించాలి. నిన్న, మొన్న ల్యాంకో వారికి 110 ఎకరాలు ఇచ్చారు. వారు అనేక నిర్మాణాలు చేపట్టబోతున్నారు. అడ్వాన్సు రూపేణా ప్రజల నుండి కోట్లాది రూపాయలు సేకరించారు. ముస్లిం ప్రాపర్టీకి సంబంధించిన భూములు. అక్కడంతా వ్యాపారాలు జరుగుతున్నాయి. ల్యాంకో, ఐఎస్‌బి., మైక్రో సాఫ్ట్, విప్రో మొదలయిన వారి నిర్మాణాలను ప్రభుత్వం ఆపబోతోందా? ప్రధానమైన అంశం ఏమంటే, మైదాన ప్రాంతానికి సంబంధించిన భూముల గురించి చర్చకు వచ్చింది. 1/70 గిరిజనులకు సంబంధించిన భూముల అంశం పట్ల ప్రభుత్వాన్ని అడిగినా స్పందించలేదు. ప్రభుత్వం నుండి సరైన సమాధానం, రానందుకు గిర్‌గ్లాని కమీషన్ రిపోర్ట్ , గిరిజనులకు సంబంధించిన భూమి 1/70 యాక్ట్ ఇంప్లిమెంటేషన్ గురించి ప్రభుత్వం ఎక్కడా మాట కూడా చెప్పనందుకు, ఇందిరమ్మ 20 సూత్రాల పథకంలో ఇచ్చిన భూములు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఒక గజ్వేల్ నియోజకవర్గంలోనే కాకుండా, రామచంద్రాపురం, పటాన్‌చెరువు, బద్వేల్ ఇతరత్రా సమావేశాల్లో చెప్పారు. ముఖ్యమంత్రి ఏదైతే చెప్పారో దానికి వ్యతిరేకంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ నిర్ణయం జరిగిన దానికి నిరసనగా, చివరగా వామపక్ష నాయకులు ఇద్దరు నిరాహారదీక్ష చేపట్టారు. ఐదు రోజులయింది. ఈ రోజు వారి దీక్ష విరమణకుగాను ప్రభుత్వం నుండి సమాధానం వచ్చినా, ప్రభుత్వం వారి దగ్గరకువెళ్లి వారి డిమాండ్‌లను చర్చించి, వారిని నిరాహారదీక్ష నుండి విరమింప చేసే ప్రయత్నం చేయనందుకూ, ప్రభుత్వం ముందుకు రానందుకూ టిఆర్ఎస్., పక్షాన తీవ్రంగా నిరసిస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

( గౌరవ టిఆర్ఎస్ శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ నోముల నర్సింహయ్యః ముఖ్యమంత్రిగారు చాలా సుదీర్ఘంగా, మిత్ర పక్షం, మిత్ర పక్షం అంటూనే, పై నుండి బెల్లం లాంటి మాటలు చెబుతూ, క్రింద నుండి తొడ పాయసాలు పెట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. స్వతంత్ర్య కమీషన్ అంటే, దానికి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ఉందా? రెండు, మూడు సంవత్సరాల తరువాత వేస్తారా? దానికి సంబంధించి స్పష్టత రాలేదు. ఇప్పుడున్న దానిలో అన్ని రకాలుగా, ప్రభుత్వ భూములకు సంబంధించి కోట్లాది రూపాయలు వచ్చే వాటిని అన్నింటిని అమ్ముకుంటున్నారు. పేదలు గుడిసెలు

వేసుకుంటే, వారికి ఆ జాగా కూడా ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఇంతకన్నా దుర్మార్గం ఏముంటుంది అధ్యక్షా? ఈ విషయం ప్రభుత్వం దాటవేసిందంటే, పేదలకు అనుకూలం కాదు. వ్యతిరేకం. ఈవిషయంలో మేము పూర్తిగా ప్రభుత్వ చర్యలను అన్ని రకాలుగా నిరసిస్తున్నాము. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎక్కడ చూసినా, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటున్నారు. దానికి సంబంధించి వివరాలు తీసి వాటిని సర్వే చేయడానికి ప్రభుత్వం సిద్ధపడడం లేదు. ఈ ఉద్యమానికి సంబంధించి అనేక రకాల భూములను గుర్తిస్తే, మేము లా అండ్ ఆర్డర్‌కి అడ్డం ఉన్నామని అంటున్నారు. ఈ విషయం వారు ( అధికార పక్షం ) ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుర్తుకు రాలేదా? ఇది అన్యాయంగా ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం కావాలనే రెచ్చగొట్టే ప్రయత్నంలో ఉంది.

సా.6.10

శ్రీ నోముల నర్సింహయ్య : – ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో, అవినీతి అడ్డగోలుగా జరుగుతోంది. ఎస్.సి. ఎస్.టి. బి.సి.లకు ఇళ్లు కట్టడం లేదు. పేదల ఇళ్ల నిర్మాణంలో 500 ల నుండి 1500 రూపాయల వరకు అవినీతి ఉంటే, దాన్ని నిరూపించడానికి కమిటి వేస్తే ప్రభుత్వానికి ఏమి పోతోంది. ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించాల్సిన విషయం ఉంది. ఇప్పటికైనా అన్ని విషయాలు ఆలోచించి, కమీషన్ వేసి, దానికి అటానమస్ పవర్స్ ఇచ్చి భూములు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎస్.సి. ఎస్.టి.లకు సంబంధించి, కోనేరు రంగారావు కమిటి, గిర్‌గ్లాని కమిషన్ నివేదికలను బుట్ట దాఖలు చేశారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతమయ్యాయి. మేము చూపించాము. మీరు మా మాట వినకుండా పోవడం అత్యంత బాధ కరం. నిరాహారదీక్షలు, పోరాటాలు విరమించుకొని కాంగ్రెస్ పార్టీకి డోలు కొట్టకొని తిరగాలా. మా పార్టీ ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్నది. ప్రభుత్వం భూ సమస్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నది. ఈ అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని మని చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి :– అధ్యక్షా, ముఖ్యమంత్రి గార్కి 12 డిమాండ్స్ పెట్టాము. వాటి విషయంలో ప్రభుత్వం నుండి సరైన సమాధానం రాలేదు. ప్రభుత్వం అన్నీ చేస్తున్నా, పోరాటాలు ఎందుకు చేస్తున్నారన్న ధోరణిలో వారు చెపుతున్నారు. మేము శాంతిభద్రతలకు బయట విఘాతం కల్గిస్తున్నామన్న ధోరణిలో వారు మాట్లాడుతున్నారు. ఏలూరు తదితర జిల్లాలో పోలీసులు లాఠీ ఛార్జీ చాలా దుర్మార్గమైన రీతిలో చేస్తున్నారు. పోలీసులు స్వైర విహారం చేస్తున్నారు. దీని విషయంలో స్పష్టమైన హామీ ప్రభుత్వం నుండి రాలేదు. పట్టణాల్లో ఇళ్ల స్థలాలకు సంబంధించిన సమస్య ఉంది. ఇక్కడ ఇళ్లు ఇచ్చే పరిస్థితి లేకపోతే సమస్య పరిష్కారం కాదు. మీరు ఇళ్లను ఎప్పుడు ఇస్తారు. మేము చాలా ఉదాహరణలు చెప్పాము. ముఖ్యమంత్రి గార్కి మెమోరండం ఇచ్చాము. మీకు రిప్రజంటే చేయకుండా, బలవంతంగా వెళ్లి భూములను మేము ఆక్రమించుకోలేదు. పట్టణాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. దానికి సంబంధించి, ఏ విధంగా ఇవ్వాలో కూడా మేము చెప్పాము. ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అవకతవకల గురించి చెప్పాము. ఆమ్‌బుడ్స్‌మ్యాన్ పెట్టి, ఇందులోని అవకతవకలకు సంబంధించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అసైన్డ్ ల్యాండ్స్‌కి నష్ట పరిహారం ఇస్తామని చెప్పి, సుప్రీం కోర్టుకి అప్పీల్ చేయడం చాలా అన్యాయంగా ఉంది. ఒకటి చెప్పి మరొకటి అమలు చేయడం చాలా బాధాకరంగా ఉంది. ప్రతి విషయంలో స్పష్టత రావాలి. కోనేరు రంగారావు కమిటి సిఫార్సుల విషయంలో ఒక టైమ్ బౌన్డ్ ప్రోగ్రామ్ లేదు. వీటికి సంబంధించి కూడా స్పష్టత కిపించడం లేదు. నిరాహార దీక్షలు చేస్తూ, పోరాటాలు చేస్తుంటే, అవి అవసరం లేదని చెపుతున్నారు. రాష్ట్రంలో, దేశంలో ఉద్యమాలు, పోరాటాలు లేకుండా లేకుండా సమస్యలు

ఎక్కడైన పరిష్కారమయ్యాయా అని అడుగుతున్నాను. ఈ విషయం అర్థం చేసుకొని స్పష్టమైన హామీ ఇస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య :- ముఖ్యమంత్రి గారిచే చెప్పించండి.

(అంతరాయం)

(సి.పి.ఐ. సి.పి.ఎమ్. మరియు తెలుగుదేశం పార్టీల వారు పోడియం వద్దకు వెళ్లారు.)

మిస్టర్ స్పీకర్ :- ప్రభుత్వం చెప్పాల్సిన సమాధానం చెప్పింది.

جناب اکبرالدین اویسی ۔ محترم اسپیکر صاحب! حکومت کی جانب سے موثر جواب نہیں ملا اور موثر جواب مسلمانوں کے اٹھائے گئے ان مسائل پر نہیں ملا ۔ سب سے بڑا اہم مسئلہ جو ہم نے ریاست میں اوقافی جائدادوں کے عدم تحفظ کے بارے میں اٹھایا تھا، وقف بورڈ کی عدم تشکیل کے بارے میں اٹھایا تھا اور اوقافی جائدادوں کو جو multi national companies کے حوالے کیا جارہا ہے، اس مسئلہ کے تعلق سے اٹھایا تھا، اس پر بھی موثر جواب نہیں دیا گیا، اور پھر جو بے گھر لوگوں کو گھر دینے کی بات تھی اس میں بھی ساڑھے پانچ لاکھ گھروں کی تعمیر میں صرف 54,000 گھر مسلمانوں کو دئے گئے جو کہ ناکافی ہیں، صرف پانچ فیصد ہیں۔ ہم نے مطالبہ کیا تھا کہ سات فیصد اور دس فیصد کے حساب سے rural اور urban ایریاز میں مسلمانوں کو گھر دئے جائیں۔ بے زمین لوگوں کو جو زمین دی گئی اس میں بھی مسلمانوں کا تناسب صرف ایک فیصد ہے۔ تو مسلمانوں کے ان تمام مسائل پر حکومت کے عدم اطمینان بخش جواب پر میں اپنی پارٹی کی جانب سے شدید احتجاج کرتا ہوں۔

(Interruptions)

MR.SPEAKER : From the Government side and on behalf of the entire House నిరాహార దీక్ష చేస్తున్న కమ్యూనిస్ట్ నాయకులకు, I appeal to them to withdraw their hunger strike.

The House is adjourned to meet again tomorrow the 27th July, 2007 at 8.30 AM

(The House then adjourned at 6.17 pm to meet again at 8.30 am on Friday, the 27th July, 2007 )